

పొగమంచు.. ముత్యాల అంచు

వేకువ జామున కురిసిన పొగమంచు గడ్డిపై నీటి బిందువులుగా మారింది. విమానాశ్రయ ప్రధాన రహదారికి ఇరువైపులా మంగళవారం ఉదయం సూర్యరశ్మికి మెరుస్తూ కనుచూపుమేర ముత్యాలను ఆరబోశారా.. అన్నట్లు కనువిందు చేశాయి.



మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సికింద్రాబాద్‌లోని గాంధీ విగ్రహం వద్ద కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు నివాళులర్పించారు.

ఈనాడు హైదరాబాద్

HMDA

గురువారం అక్టోబరు 3, 2024

వివరాలు సేకరించి.. కార్డులో నమోదు చేసి

- నేడు ముఖ్యమంత్రి చేతుల మీదుగా సర్వేకు శ్రీకారం
- కుటుంబ కార్డు ఉంటేనే రుణాలు, పథకాలు



ఈనాడు, హైదరాబాద్: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సవ్యంగా చేరేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డులను కుటుంబాలకు కేటాయించనుంది. ప్రతి నియోజకవర్గంలో రెండు ప్రాంతాలను ఎంపిక చేసి గురువారం నుంచి రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో సర్వే నిర్వహించనుంది. కర్ణాటక ప్రజలకు ఇచ్చిన 'కుటుంబ' కార్డుల తరహాలో ఫ్యామిలీ డిజిటల్ కార్డులు ఇక్కడ కూడా ఇవ్వనున్నారు. మరిన్ని కొత్త అంశాలను జోడించి ఫ్యామిలీ డిజిటల్ కార్డులను ఇవ్వాలని నివేదిక సమర్పించింది. సికింద్రాబాద్ జింఖానాగ్రౌండ్స్‌లోని హాకీ మైదానంలో గురువారం సీఎం రేవంత్‌రెడ్డి సర్వేకు శ్రీకారం చుట్టనున్నారు.

భవిష్యత్తు అవసరాలు... సులభంగా పన్నుల చెల్లింపు

- సంక్షేమ పథకాలు, పాస్‌పోర్టు దరఖాస్తులకు చిరునామాగా ఉపయోగపడనున్నాయి.
- సంక్షేమ పథకాల దరఖాస్తుకు ఆధార్, పాన్, ఇతర కార్డులు లేకున్నా.. డిజిటల్ కార్డు నంబరుతో దరఖాస్తు చేయొచ్చు.
- బ్యాంకు రుణాలు, సంక్షేమ పథకాలు తీసుకొని మరోసారి దరఖాస్తు చేస్తే డిజిటల్ కార్డులో తెలుస్తుంది.
- ఇంటి పన్నులు, ట్రాఫిక్ చలానాలు, విద్యుత్తు బిల్లులు చెల్లింపులు చేసుకొనే అవకాశం
- ఆరోగ్య వివరాల నమోదుతో వైద్యారోగ్యశాఖ హెల్త్ ప్రొఫైల్‌ను పర్యవేక్షించనుంది.

అర్హులైనవారికి న్యాయం..

ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నా అర్హులైనవారికీ అందడంలేదని వారికి న్యాయం చేసేందుకు ఈ డిజిటల్ కార్డులను ప్రవేశపెట్టనుంది. క్షేత్రస్థాయిలో ప్రతి కుటుంబం వివరాలు తెలుసుకునేందుకు వెళ్లే అధికారులకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసింది. ఇంటి యజమానిగా మహిళ పేరు నమోదు చేయాలని తెలిపింది. కుటుంబంలోని అందరి పేర్లు, వివరాలు, ఆధార్ కార్డుల నంబర్లు మాత్రమే తీసుకోనున్నారు. వారు ఒప్పుకొంటే కుటుంబ సభ్యులందరినీ కలిపి ఫొటో తీసుకుంటారు. ఒకే ఇంట్లో తల్లిదండ్రులు, కుమారులు, కోడళ్లు ఉన్నప్పుడు వారు రెండు కుటుంబాలు అని చెబితే.. అధికారులు అదే విధంగా వివరాలను నమోదు చేయనున్నారు. ప్రభుత్వం తరఫున ఇళ్ల స్థలాలు, ఇళ్లకు రుణాలు ఇచ్చేటప్పుడు వీరిని రెండు కుటుంబాలుగా భావించనున్నారు.

మూసీ నిర్వాసితులకు రూ.25వేల ప్రోత్సాహకం

పునరావాస ప్రక్రియను పర్యవేక్షిస్తున్న కలెక్టర్లు



నదీగర్భంలోని ఇళ్ల కూల్చివేత

ఈనాడు, హైదరాబాద్: మూసీ నిర్వాసితులకు రెండు పడక గదులు ఇస్తున్నా చోటుకు వెళ్లేందుకు ప్రభుత్వం బాధిత కుటుంబాలకు రూ.25 వేల ప్రోత్సాహకం అందించనుంది. ఇల్లు ఖాళీ చేస్తున్నప్పుడే రెవెన్యూ అధికారులు వారికి ఈ మొత్తం అందించనున్నారు. వారం రోజుల పాటువారికి ఉపయుక్తంగా ఉంటుందని ఈ నిర్ణయం తీసుకున్నారు.

దగ్గర్లో ఇళ్లిస్తేనే సుముఖత. నిర్వాసితుల్లో చాలామంది చిన్నచిన్న పనులు చేసుకునేవారే. రెండు పడక గదుల ఇళ్లు ఇస్తామంటున్నా వీరిలో చాలామంది వెళ్లేందుకు ఇష్టపడటంలేదు. అక్కడ పనులు దొరక్కపోవడం, చిరు వ్యాపారులు పండ్లు, కూరగాయలు విక్రయించుకోవడానికి అనువైన పరిస్థితులు ఉండకపోవడం వంటి కారణాలను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. తమకు సమీపంలోనే రెండు, మూడు కిలోమీటర్ల దూరంలో ఇళ్లు కేటాయించాలని కోరుతున్నారు. దీంతో హిమాయత్‌నగర్, అంబర్‌పేట, రాజేంద్రనగర్, గండిపేట మండలాల పరిధిలో ఉంటున్న వారికి పిల్లిగుడిసెలు, జియాగూడ, నార్సింగి ప్రాంతంలోని డబుల్ ఇళ్లను కేటాయిస్తున్నారు. ఇప్పటి వరకూ 40శాతం మంది మాత్రమే ఖాళీ చేయగా, మిగిలినవారు ఇష్టపడటం లేదు. రెవెన్యూ అధికారులు గురు, శుక్రవారాల్లో ప్రతి కుటుంబాన్ని కలిసి వారి ఇబ్బందులను తెలుసుకొనే ప్రయత్నం చేయాలని నిర్ణయించారు.





రవీంద్రభారతిలో..

ఒక్కేసి పువ్వేసి.. బతుకమ్మ ఆడేసి



తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టేలా బతుకమ్మ సంబరాలు బుధవారం నగరవ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలు సందడిగా జరిగాయి. మహిళలు బతుకమ్మ పాటలతో ఆడిపాడారు. యువతులు కోలాటాలతో ఉత్సాహంగా గడిపారు.



నిజాంపేట మిథిలానగర్ ఆలయం వద్ద..





విందుల్లో.. మందు బంద్




ప్రతిజ్ఞ చేస్తున్న హైదర్‌గూడ పెద్దలు


అత్తాపూర్: అత్తాపూర్ హైదర్‌గూడ వాసులు గాంధీ జయంతి రోజు ఓ వినూత్న నిర్ణయం తీసుకున్నారు. బస్తీలో జరిగే వేడుకల్లో మద్యం వినియోగించరాదని స్థానిక పెద్దలంతా తీర్మానించారు. దీనికి వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారు మద్దతు తెలపడం విశేషం. పెళ్లిళ్లు, విందుల్లో మద్యంతో మహిళలు, చిన్నారులు ఇబ్బందిపడుతున్నారని వారు పేర్కొన్నారు.

ఉక్కపోత.. విద్యుత్తు మోత



ఈనాడు, హైదరాబాద్: నగరంలో కొద్దిరోజులుగా సాయంత్రం వర్షాలు కురుస్తున్నా.. రోజంతా ఉక్కపోతగా ఉంటోంది. దీంతో నగరంలో సెప్టెంబరులో విద్యుత్తు వినియోగం గత ఏడాది పెరిగింది. గాలిలో తేమ శాతం కారణంగా ఉక్కపోత పెరిగింది.





సర్వం మారేలా సర్వే

- త్వరలో మూసీకి మాస్టర్ ప్లాన్
- ఆర్‌ఎఫ్‌పీ టెండరులో ఎంపికైన సింగపూర్ సంస్థ



ఈనాడు, హైదరాబాద్: మూసీ నదికి త్వరలో మాస్టర్‌ప్లాన్ రాబోతుంది. అందుకు సర్వే చేపట్టేందుకు తాజాగా ఎంఆర్‌డీసీఎల్(మూసీ నది అభివృద్ధి సంస్థ) సింగపూర్ సంస్థను ఎంపిక చేసింది. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే సర్వే ప్రారంభిస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. సంస్థ ప్రతినిధులు, నిపుణుల బృందాలు అనేక అంశాల్లో నదిని సర్వే చేస్తుందని, రెండు రకాల డీపీఆర్(పూర్తిస్థాయి ప్రాజెక్టు నివేదిక)లను రూపొందించనున్నట్లు యంత్రాంగం చెబుతోంది. వాటిలో నది కోసం ఒకటి. ఈస్ట్-వెస్ట్ కారిడార్ అభివృద్ధికి మరొక డీపీఆర్ ఉండనుంది.

పూర్తయిన ఆర్‌ఎఫ్‌పీ.. మాస్టర్ ప్లాన్ రూపొందించే ప్రక్రియ ఈఓఐ(ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్)తో మొదలైంది. టెండరు నోటిఫికేషన్ ఇవ్వగా.. పది సంస్థలు దరఖాస్తు చేసుకున్నాయి. ఏడింటికి ఎంఆర్‌డీసీఎల్ పేర్కొన్న అర్హతలున్నాయి. మూసీ నది అభివృద్ధికి సరైన ప్రతిపాదనలతో రావాలని ఆ ఏడు సంస్థలను ఆర్‌ఎఫ్‌పీ (రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్) నోటిఫికేషన్ ద్వారా ఆహ్వానించగా.. ఐదు మాత్రమే ముందుకొచ్చాయి. సాంకేతిక కారణాలతో ఆ టెండరు రద్దయింది. రెండోసారి ఆర్‌ఎఫ్‌పీ నోటిఫికేషన్ ఇవ్వగా.. రెండు సంస్థలే దరఖాస్తు చేసుకున్నాయి. వాటిలో ఉత్తమ విధానాలతో ముందుకొచ్చిన సింగపూర్ కన్సార్టియంకు ఎంఆర్‌డీసీఎల్ పచ్చజెండా ఊపింది.

- భారీ వర్షాలు, వరదలు వస్తే జంట జలాశయాల నుంచి మూసీకి 1.5లక్షల క్యూసెక్కుల వరద వస్తుంది. అంతవరద తట్టుకోవడం ప్రస్తుతం మూసీకి సాధ్యపడుతుందా? లేదా? అనే ప్రశ్నలకు సర్వేతో సమాధానం లభిస్తుంది.
- చెక్‌డ్యాంల నిర్మాణానికి, నది గర్భంలో పార్కుల అభివృద్ధికి అనువైన స్థలాలు, మహాత్మాగాంధీ బస్టాండును కొనసాగించాలా, మెట్రో రైలు పిల్లర్ల వద్ద ఎలా అభివృద్ధి చేయాలి, పురానాపూల్, ఇతర ఇరుకైన ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై స్పష్టత వస్తుంది.
- నదిలోని నేల స్వభావం, కలుషిత నీటి స్థితిగతులు, శుద్ధి చేయడానికి అవకాశాలు, నది వెడల్పు, బఫర్‌జోన్, ఎక్కడెక్కడ నదిపై వంతెనలు నిర్మించాలి, నీటిని నిల్వ చేసి పడవలు నడపొచ్చా అనేది విశ్లేషిస్తారు.
- ఎక్కడెక్కడ ఆకాశహర్మ్యాలు నిర్మించవచ్చు, పార్కులు, హోటళ్ల ఏర్పాటుకు అనువైన స్థలాల వంటి అంశాలపై సర్వేతో అధికారులు చెబుతున్నారు. అదే సమయంలో నదికి ఇరువైపులా కిలోమీటరు ప్రాంతానికి అభివృద్ధి ప్రణాళిక రూపుదిద్దుకోనుందని గుర్తుచేస్తున్నారు.
- తూర్పు, పడమర నగరాన్ని అనుసంధానిస్తూ మూసీ నదికి ఇరువైపులా రోడ్డు మార్గాన్ని అభివృద్ధి చేయడానికి రెండో ప్రణాళిక రూపుదిద్దుకోనుందని యంత్రాంగం చెబుతోంది.

డీపీఆర్‌తోపాటు పెట్టుబడిదారులనూ.. నదికి మాస్టర్‌ప్లాన్‌లను రూపొందించడమేగాక.. అవసరమైన పెట్టుబడిదారులను తీసుకొచ్చే బాధ్యత కూడా సింగపూర్ ఏజెన్సీ భుజానికెత్తుకుంది. ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉన్న పెట్టుబడిదారులను పీపీపీ లేదా ఈపీసీ పద్ధతుల్లో నది అభివృద్ధిలో భాగస్వామ్యమయ్యేట్లు మధ్యవర్తిత్వం వహించనుందని అధికారులు తెలిపారు.

MARGADARSI CHIT FUND PVT. LTD.

Chit Groups are available at our LAKDIKAPUL BRANCH.

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT D L	50	50,000	25,00,000
FT Z L	40	25,000	10,00,000
FT N L	40	12,500	5,00,000
FT BL	40	5,000	2,00,000
FT WL	40	2,500	1,00,000

Please Contact Branch Manager
Mr. N P MALAKONDAIAH, Sr.Br.Manager
for further Details. Mobile No: 9000771334
Land Line No's: 040-23442156/ 040-23442157, 8008265436.

మురుగు రహితంగా భాగ్యనగరి



ఇంకుడుగుంతలో మట్టి పోస్తున్న మేయర్

బంజారాహిల్స్: నగరాన్ని మురుగునీటి రహితంగా మార్చి ప్రజలకు సౌకర్యవంతమైన జీవన ప్రమాణాలను అందించేందుకు జీహెచ్‌ఎంసీ కట్టుబడి ఉందని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో 'సీవరేజీ పైపులైన్లలో వ్యర్థాల తొలగింపు, ఇంటింటా ఇంకుడుగుంతల నిర్మాణం' అంశాలపై చేపట్టిన 90 రోజుల ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమాన్ని బుధవారం బంజారాహిల్స్‌లో అధికారులతో కలిసి మేయర్ ప్రారంభించారు.



(c) eenadu

పేదలకు అండగా భారాస: ఎమ్మెల్యే


బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

ఫిలింనగర్, న్యూస్‌టుడే: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను బుధవారం రాత్రి ఫిల్మ్‌నగర్ కొత్త చెరువు వద్ద వైభవంగా నిర్వహించారు. బతుకమ్మలతో వచ్చిన మహిళలు, ఆటపాటలతో సందడి చేశారు. ఈ వేడుకకు భారాస నగర అధ్యక్షుడు, ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు పేదలు ఇళ్లను కూల్చకుండా నాలాలను అభివృద్ధి చేయాలి.. అభివృద్ధి పేరుతో అరాచకాలు చేయొద్దు అంటూ ప్లకార్డులతో నిరసన తెలిపారు. పేదలకు భారాస అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. పేదల ఇళ్ల జోలికి బుల్డోజర్లు వస్తే వాటికి భారాస అడ్డుగా నిలుస్తుందన్నారు.

ఖైరతాబాద్

• ఖైరతాబాద్ • జూబ్లీహిల్స్

'దేశాన్ని అతలాకుతలం చేస్తున్న దుష్ట శక్తి భాజపా'


మాట్లాడుతున్న సంజయ్ సింగ్, చిత్రంలో డా.సుధాకర్ తదితరులు

హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: దేశాన్ని అతలాకుతలం చేస్తున్న అతిపెద్ద దుష్ట శక్తి ఏదైనా ఉందంటే అది భాజపా అనీ.. లౌకిక ప్రజాతంత్ర వాదులు అందరూ ఏకమై ఆ పార్టీని తరిమికొట్టాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) పార్లమెంట్ సభ్యుడు సంజయ్ సింగ్ పిలుపునిచ్చారు. బుధవారం ఆప్ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర వ్యాప్త వాలంటీర్ల సదస్సు నిర్వహించారు. ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అధ్యక్షత జరిగిన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన సంజయ్ సింగ్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ దేశంలో అనేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు అదానీ, అంబానీలకు కట్టబెడుతూ.. దేశ సంపదను వారికి ధారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించిన ప్రతిపక్ష నేతలపై ఈడీ, సీబీఐ, ఐటీ కేసులు పెట్టి జైళ్లలో తోస్తున్నారన్నారు. రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

బంజారాహిల్స్ న్యూస్‌టుడే: వివిధ విద్యుత్తు ఫీడర్ల నిర్వహణ పనుల కారణంగా దిగువ తెలిపిన ప్రాంతాల్లో గురువారం ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్తుశాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ◆ ఉదయం 9.30-11 గంటల వరకు బంజారాహిల్స్ రోడ్డు నం. 10, వాటర్ వర్క్స్ కార్యాలయం, ఇన్‌కంట్యాక్స్ క్వార్టర్స్, ఐఏఎస్ క్వార్టర్స్, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ప్రాంతాలు * ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గ్రీన్ బంజారా, మసీదు, ఐఏఎస్ క్వార్టర్స్ ప్రాంతాలు ◆ మధ్యాహ్నం 12- 1 గంట వరకు నామ్‌ధారి టెంట్‌హౌస్, అజారుద్దీన్ నివాస ప్రాంతం, శ్రీ కంచి బిల్డింగ్ ప్రాంతాలు ◆మధ్యాహ్నం 2- 3 గంటల వరకు గౌరీశంకర్ నగర్, ఉదయనగర్ ప్రాంతాలు ◆ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బంజారాహిల్స్ రోడ్డు నం.1, 7, 8, 10, వాటర్ వర్క్స్ కార్యాలయం, జీవీకే వన్ మాల్ ఎదురుగా ఉన్న ప్రాంతం, సుబ్బిరామిరెడ్డి నివాసం ఎదురుగా ఉన్న ప్రాంతం, జెమినీ టీవీ ప్రాంతం, కల్ప స్కూల్ ప్రాంతాలు.

రూపు మారి.. ఉల్లాస ఝురి

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: ఒకప్పుడు చెత్తాచెదారం, మట్టి దిబ్బలతో నిండిన ప్రదేశాలు నేడు పచ్చని అందాలతో కళకళలాడుతున్నాయి. నడకదారులు, స్థానికులకు ఉల్లాసాన్ని కలిగిస్తున్నాయి. జూబ్లీహిల్స్‌లోని పలువు ఉద్యానాలు స్థానికులకు అందుబాటులోకి రావటంతోపాటు జీవ వైవిధ్యం క్రమంగా పెరుగుతోంది. కొత్తగా తీర్చిదిద్దిన ఉద్యానాల్లో సీతాకోకచిలుకలు, తూనీగలు వచ్చి చేరి సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. వాటిల్లో వానపాముల సంఖ్యా పెరిగింది.


జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 22లో ఉద్యానంలో పచ్చదనం

◆ జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 22లో జీహెచ్ఎంసీకి చెందిన దాదాపు 1.67 ఎకరాల ఉద్యాన స్థలం ఉంది. ఈ స్థలం మొత్తం మట్టిదిబ్బలతో, చెత్తాచెదారంతో నిండిపోయింది. దీంతో స్థానికులు పలుమార్లు జీహెచ్ఎంసీ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. ఉద్యాన శాఖ అధికారులు 2022 ఆగస్టులో ఇక్కడి చెత్త, మట్టి దిబ్బలను మొత్తం తొలగించి వివిధ రకాల దాదాపు 550 మొక్కలను నాటారు. సహజసిద్ధంగా ఉన్న రాళ్ల గుట్టలు, ఎత్తుపల్లంగా ఉన్న ఈ ప్రాంతం ఇప్పుడు అనేక రకాల మొక్కలు పెరిగి పచ్చదనంతో అలరారుతోంది. ఉద్యానంలో నడకదారులను తీర్చిదిద్దారు. కాలుష్యానికి దూరంగా ప్రకృతి అందాలను ప్రజలు ఆస్వాదిస్తున్నారు.


రోడ్డు నంబరు 36లో ఆహ్లాదం పంచుతున్న ఫ్రీడం పార్కు

◆ జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 36లో ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఉద్యాన స్థలాన్ని స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా 'ఫ్రీడం పార్క్' పేరుతో అందంగా తీర్చిదిద్దారు. నడకదారులను తీర్చిదిద్దారు. నీటి సౌకర్యాన్ని కల్పించి, కూర్చోవటానికి వీలుగా బల్లలు ఏర్పాటుచేశారు. రెండేళ్ల కిందట దాదాపు వెయ్యికి పైగా మొక్కలను నాటారు. అవి ఏపుగా పెరిగి రహదారి పక్కనే ఉన్న బస్టాపులో నిరీక్షించే ప్రయాణికులు, నడకదారులకు చక్కటి నీడ, చల్లగాలిని ఇస్తున్నాయి.

◆ గతంలో జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 10బిలో జీహెచ్ఎంసీకి చెందిన స్థలాన్ని స్థానికంగా ఉన్న ఉద్యాన స్థలంలో దాదాపు అయిదారేళ్ల కిందట మొక్కలు నాటారు. ఇప్పుడు అవి వృక్షాలుగా మారి చల్లదనాన్ని ఇస్తున్నాయి. బంజారాహిల్స్ రోడ్ నంబరు 12లోని వీ6 కార్యాలయం పక్కన ఉన్న ఉద్యాన స్థలాన్ని జీహెచ్ఎంసీ అందుబాటులోకి తీసుకురావడంతో కాలనీకి చెందిన దాదాపు మూడు వందలమంది ఉపయోగించుకుంటున్నారు.

మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి


మాట్లాడుతున్న జయప్రకాష్ నారాయణ

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు నడవాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి, లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకుడు డా.జయప్రకాష్ నారాయణ అన్నారు. శ్రీకృష్ణానగర్‌లోని శాస్త్రీ సేవా నికేతన్ గ్రంథాలయం 42వ వార్షికోత్సవాన్ని యూసుఫ్‌గూడలోని మొదటి పటాలం ప్రాంగణంలోని మంజీరాహాల్‌లో బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథి జేపీ మాట్లాడుతూ పుస్తకాలు మంచి నేస్తాలని అభివర్ణించారు. శ్రీకృష్ణానగర్‌లో రహదారిపై మురుగు పారుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని, ఎన్నుకునే నాయకులు విద్యావంతులైతే ఇటువంటి సమస్యలు ఉండవన్నారు. తనకు, తన భార్యకు చికెన్‌గన్యా వ్యాధి సోకిందని తాను కోలుకుని ఈ రోజు బయటకు వచ్చానన్నారు. నగరంలో దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు వ్యాధులు సోకకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. శాస్త్రీ సేవా నికేతన్ లైబ్రరీ సభ్యులు పేద విద్యార్థులకు, క్యాన్సర్ రోగులకు అండగా ఉండటానికి చారిటబుల్ ట్రస్టును ప్రారంభించారు. ఆకెళ్ల రాఘవేంద్ర, లైబ్రరీ అధ్యక్షుడు వి. రాంచందర్, వ్యవస్థాపక కార్యదర్శి పి.నర్సింహులు, కోశాధికారి ఇక్బాల్ అహ్మద్, ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి నారాయణ పాల్గొన్నారు.

నేలకొరిగిన భారీ వృక్షం

సోమాజిగూడ: కుందన్‌బాగ్‌లోని ఐఏఎస్ క్వార్టర్స్ కాంపౌండ్‌లో మంగళవారం రాత్రి భారీ వృక్షం నేలకొరిగింది. రాత్రి వేళ కావడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. సమాచారం అందుకున్న జీహెచ్ఎంసీ అటవీ విభాగం అధికారులు డీఆర్ఎఫ్ సహాయంతో కూలిన భారీ వృక్షాన్ని తొలగించారు.

సమస్యలు పరిష్కారం కాకుంటే వ్యవస్థలు వృథా


ప్రసంగిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

వెంగళరావునగర్, న్యూస్‌టుడే: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం కాకపోతే వ్యవస్థలు ఉండి వృథా అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్ సంక్షేమ సమితి 44వ వార్షికోత్సవం స్థానిక సాగి రామకృష్ణంరాజు సామాజిక భవనంలో బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రంగనాథ్ మాట్లాడుతూ.. మధురానగర్‌కాలనీతో నాలుగున్నర దశాబ్దాలుగా అనుబంధం ఉందన్నారు. ఒకప్పుడు ప్రశాంతతకు మారుపేరుగా ఉన్న కాలనీ నేడు కమర్షియల్‌గా మారిపోయిందన్నారు. ట్రాఫిక్, పార్కింగ్ ఇతరత్రా అనేక సమస్యలు ఉన్నాయన్నారు. సంక్షేమ సమితి ఒక్కరి వల్ల కాదని, అందరూ సంఘటితంగా కలిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. గత 20 ఏళ్లుగా కాలనీ సంక్షేమ సమితిలో సేవలందించిన వారిని సన్మానించారు. బోల్ బేబీ బోల్ ఫేమ్ గాయకురాలు ఆర్.ఎల్.రచిత గీతాలాపనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అమృత లహరి థియేటర్ ఆర్ట్స్ గుంటూరు కళాకారులు 'నాన్నా.. నేనొచ్చాస్తా' నాటిక ప్రదర్శించారు. కాలనీ ప్రధాన కార్యదర్శి కోడె సాంబశివరావు అధ్యక్షత వహించారు. కార్పొరేటర్ దేదీప్య, ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు, కాలనీ అధ్యక్షుడు మనోహర్‌రావు, సంయుక్త కార్యదర్శి హనుమంతురావు, కోశాధికారి కె.సుగుణ, బి-బ్లాకు ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేంద్రప్రసాద్, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పూల పండగ.. మది నిండుగ


రవీంద్రభారతిలో..


సిద్ధార్థ నగర్ సెయింట్ ఆల్ఫోన్సస్ పాఠశాలలో..


బషీర్‌బాగ్‌లో..


నారాయణగూడలో..

బతుకమ్మ వేడుకలు ప్రారంభమయ్యాయి. జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ నియోజకవర్గాల్లో బుధవారం ఎంగిలిపూల బతుకమ్మలను మహిళలు పేర్చి సంప్రదాయ దుస్తులు ధరించి ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం సమీపంలోని ఆలయాల వద్ద నిమజ్జనం చేశారు. - న్యూస్‌టుడే, బృందం


హిమాయత్‌నగర్‌లో..


బంజారాహిల్స్ నూర్‌నగర్‌లో..


శ్రీకృష్ణానగర్ ఎ-బ్లాకులో..


లక్ష్మీనరసింహ నగర్‌లో...


రహ్మత్‌నగర్‌లో బతుకమ్మ వేడుకల్లో మహిళల సందడి

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ.10 నుంచి మ.1 గంట మధ్య

ఖైరతాబాద్	80085 73345
జూబ్లీహిల్స్	80085 73352
బంజారాహిల్స్	80085 73348

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: ? బంజారాహిల్స్ రోడ్డు నం.3లోని గ్రీన్ మసీదు వద్ద ఒక వీధి దీపం నిత్యం వెలుగుతూనే ఉంది. సమస్యను పరిష్కరించండి. – కార్తిక్, విద్యార్థి, బంజారాహిల్స్

✓ టైమర్‌లో సాంకేతిక లోపం తలెత్తి ఉండొచ్చు. సిబ్బందిని పంపి సమస్య పరిష్కరిస్తాం. – సుష్మ, మున్సిపల్ ఏఈ (వీధి దీపాల విభాగం), సర్కిల్–18

విటీ లీక్స్ పుస్తకం ఆవిష్కరించిన సీఎం


పుస్తకం ఆవిష్కరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో మంత్రి పొంగులేటి, పాత్రికేయుడు సాయి శేఖర్

ఈనాడు, హైదరాబాద్: సీనియర్ పాత్రికేయుడు సాయి శేఖర్ రచించిన విట్టీ లీక్స్ పుస్తకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. 1988 నుంచి పాత్రికేయుడిగా తన అనుభవాలతో ఈ పుస్తకాన్ని రచించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్ఎంపీ భార్య కేసులో నిందితుడి కోసం గాలింపు

జూబ్లీహిల్స్: జూబ్లీహిల్స్ ఠాణా పరిధిలోని యూసుఫ్‌గూడ గణపతి కాంప్లెక్స్ సమీపంలోని నవోదయ కాలనీలో ఆర్ఎంపీ భార్య సుధారాణి(44)ని సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తి హత్య చేసి నగల పెట్టెతో ఉడాయించిన సంగతి తెలిసిందే. దర్యాప్తు చేపట్టిన పోలీసులు హత్యను నిందితుడు పక్కా పథకం ప్రకారమే చేశాడని నిర్ధారణకు వచ్చారు. ఆగంతుకుడికి ఇంట్లో ఎవరూ లేని సమయంలో వచ్చి ఆమెపై పదునైన ఆయుధంతో దాడి చేసి మృతిచెందే వరకు అక్కడే ఉండటం, వచ్చిన 20 నిమిషాల్లోనే హత్య చేసి అక్కడి నుంచి నడుచుకుంటూ వెళ్లడం మిస్టరీగా మారింది. నిందితుడు తనతోపాటు తీసుకొచ్చిన పదునైన ఆయుధాన్ని తన బ్యాగులోనే తీసుకెళ్లినట్లు, చేతికి సైతం తొడుగులు ధరించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతురాలి చెవిపోగులు తీసుకెళ్లడానికి ప్రయత్నించినప్పటికి ఒక చెవిపోగు ఆమె జుత్తులో ఇరుక్కొని రాకపోవడంతో అక్కడే వదిలేసి వెళ్లాడు. రక్తంతో ఉన్న దుప్పటిని వాషింగ్ మిషన్‌లో వేసినట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పటికే కొందరు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

మూడు ల్యాప్‌టాప్‌ల మాయం

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: గదిలోంచి మూడు ల్యాప్‌టాప్‌లు మాయమైన సంఘటన మధురానగర్ ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. జవహర్‌నగర్ ప్రాంతంలో అరుణ్‌నాయక్ అయిదుగురు స్నేహితులతో కలిసి అద్దెకుంటున్నాడు. మంగళవారం రాత్రి నిద్రపోయి ఉదయం లేచి చూసేసరికి మూడు ల్యాప్‌టాప్‌లు మాయమయ్యాయి. పక్క గదిలో ఉండే వారిని అడగ్గా.. ఉదయం 6గంటల సమయంలో గుర్తు తెలియని యువకుడు మాస్క్ పెట్టుకుని గదిలోంచి బయటకు వచ్చాడని, ఎవరు కావాలని అడిగితే తన స్నేహితుడి కోసం వచ్చానని చెప్పాడని అన్నారు. అరుణ్ నాయక్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలికపై ట్యూషన్ టీచర్ అసభ్య ప్రవర్తనపై కేసు

ఫిలింనగర్, న్యూస్‌టుడే: బాలికపై అసభ్యంగా ప్రవర్తించినందుకు ట్యూషన్ టీచర్‌పై ఫిల్మ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఫిల్మ్‌నగర్ వినాయక్‌నగర్‌కు చెందిన ఓ బాలిక (15) స్థానికంగా ఓ పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. కొంత కాలంగా స్థానికంగా ట్యూషన్‌కు వెళ్తోంది. ట్యూషన్ టీచర్ రాములు కొద్ది రోజులుగా బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు తెలపటంతో ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు బుధవారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ట్యూషన్ టీచర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది.

పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యం


బంజారాహిల్స్‌లోని యూపీహెచ్‌సీ వద్ద స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాజపా నేతలు

బంజారాహిల్స్, ఫిలింనగర్:, న్యూస్‌టుడే: గాంధీజీ జయంతి సందర్భంగా భాజపా ఆధ్వర్యంలో బుధవారం బంజారాహిల్స్ రోడ్డు నం.7లోని ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ) వద్ద 'స్వచ్ఛతా హి సేవ' కార్యక్రమం నిర్వహించారు. భాజపా నేతలు చీపుర్లు పట్టి ఆస్పత్రి, పరిసర ప్రదేశాలను శుభ్రపరిచారు. భాజపా కేంద్ర, రాష్ట్ర సమన్వయకర్త నూనె బాలరాజ్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు బంగారం చంద్రశేఖర్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఫణికుమార్ సాయి, నేతలు పాల్గొన్నారు.

ఖైరతాబాద్: గాంధీ జయంతిని పురస్కరించుకుని లక్డీకాపూల్‌లోని ఐఏఎంసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం చేపట్టారు. గాంధీ చిత్రపటానికి పూలమాల వేసిన అధ్యాపకులు, విద్యార్థులు అనంతరం కళాశాల ఆవరణ, పరిసరాలను శుభ్రం చేశారు.

యూసుఫ్‌గూడ: మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాన్ని బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించారు. వీధుల్లో చెత్తాచెదారాన్ని, వరద కాలువనుంచి తీసిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించే వాహనాలను కార్పొరేటర్లు బాబా ఫసీయుద్దీన్, సీ.ఎన్.రెడ్డిలు ప్రారంభించారు. రహ్మత్‌నగర్‌లోని వీధులను సీఎన్ రెడ్డి ఊడ్చి శుభ్రం చేశారు. భాజపా ఆధ్వర్యంలో ఫిల్మ్‌నగర్‌లోని రౌండ్ టేబుల్ స్కూలులో బుధవారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. భాజపా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.బోజిరెడ్డి, భాజపా శ్రేణులు పాఠశాల ఆవరణతో పాటు పరిసరాలను శుభ్రం చేశారు.

డా. అజయ్ అగర్వాల్‌కు జీవిత సాఫల్య పురస్కారం


పురస్కారం అందుకుంటున్న డా. అజయ్ అగర్వాల్ (మధ్యలో వ్యక్తి)

బంజారాహిల్స్ న్యూస్‌టుడే: పౌర సంబంధాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన రచయిత, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత, ఉపన్యాసకుడు, సామాజిక సేవకుడైన బంజారాహిల్స్‌కు చెందిన డా. అజయ్ అగర్వాల్ జీవిత సాఫల్య పురస్కారం అందుకున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యువశక్తి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కోల్‌కతాలో ఆ సంస్థ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ ఎడిటర్ సుధాంశు శేఖర్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ నేత డా. ధన్వంతరి తివారి, ఇతర ప్రముఖులు పాల్గొని ఆయనకు జీవిత సాఫల్య పురస్కారం అందజేశారు.



దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ దేవాలయాన్ని విద్యుద్దీపాలతో ప్రత్యేకంగా అలంకరించటంతో కళకళలాడుతోంది.

మంత్రి కొండా సురేఖకు భారాస క్షమాపణ చెప్పాల్సిందే


బంజారాహిల్స్‌లో కేసీఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మలు దహనం చేస్తున్న కాంగ్రెస్ నేతలు


ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో కేబీఆర్ పార్కు వద్ద కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: రాష్ట్ర మంత్రి కొండా సురేఖపై అనుచిత వ్యాఖ్యలకు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి డిమాండ్ చేశారు. మంత్రి కొండా సురేఖపై భారాస నేతలు వారి సామాజిక మాధ్యమాల్లో చేస్తున్న అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం బంజారాహిల్స్‌లో పలుచోట్ల కేసీఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. తొలుత కాంగ్రెస్‌నేత భల్లూ రాథోడ్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్ రోడ్డు నం.1లోని అంబేడ్కర్ విగ్రహం సమీపంలో కేసీఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మను కాల్చారు. ఈ సందర్భంగా కేసీఆర్, కేటీఆర్ డౌన్‌డౌన్ అంటూ కాంగ్రెస్ నేతలు నినాదాలు చేశారు. బుధవారం రాత్రి ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కు వద్ద కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. మంత్రి కొండా సురేఖకు వెంటనే భారాస నేతలు కేటీఆర్, హరీశ్‌రావులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

బోయి విజయభారతికి ఘన నివాళి

హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: ఇటీవల మరణించిన ప్రముఖ రచయిత్రి, ప్రజాస్వామికవాది, సామాజిక ఉద్యమకారిణి డా.బోయి విజయభారతి సంస్మరణ సభ బుధవారం దళిత, మహిళ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో లక్డీకాపూల్ సామ్రాట్ కాంప్లెక్స్‌లోని అంబేడ్కర్ రిసోర్స్ సెంటర్‌లో నిర్వహించారు. దళిత ఉద్యమకారిణి గెడ్డం ఝాన్సీ అధ్యక్షతన జరిగిన ఈ సభలో విజయభారతి ఆత్మీయులు, స్నేహితులు, ఉద్యమాభిలాషులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రయ్య, సామాజికవేత్తలు నిమ్మ నారాయణ, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, డా. కోయ కోటేశ్వరరావు, ప్రొఫెసర్ సుధారాణి, ప్రొఫెసర్ సుజాత సూరేపల్లి, జ్ఞానేశ్వర్ తదితరులు నివాళులర్పించారు.

సోమాజిగూడ: ఐఏఎస్ అధికారి రాహుల్ బొజ్జా తల్లి విజయభారతి ఇటీవల అనారోగ్యంతో మరణించగా భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కుందన్‌బాగ్‌లోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కేటీఆర్‌తో పాటు ఎమ్మెల్యేలు జగదీష్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్, పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.


మాట్లాడుతున్న ప్రొ. కోదండరాం, చిత్రంలో గెడ్డం ఝాన్సీ, సుజాత సూరేపల్లి తదితరులు


విజయభారతి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కేటీఆర్

సిల్క్ ఎక్స్‌పో వస్త్ర ప్రదర్శన



న్యూస్‌టుడే, యూసుఫ్‌గూడ: శ్రీనగర్ కాలనీలోని శ్రీసత్యసాయి నిగమాగమంలో నేషనల్ సిల్క్ ఎక్స్‌పో వస్త్ర ప్రదర్శన ప్రారంభమైంది. ఆగ్రాలోని జగదీశ్వర్ హస్తకళ ఎక్స్‌పో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రదర్శనలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన చేనేత కళాకారులు, ప్రముఖ డిజైనర్లు రూపొందించిన ఉత్పత్తులు కొలువు తీరాయి. అక్టోబర్ 6 వరకు వస్త్ర ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు జయేష్ గుప్తా తెలిపారు.

మహనీయులకు ఘన నివాళి


అంబేడ్కర్ వర్సిటీలో గాంధీజీ చిత్రపటం వద్ద అధ్యాపకులు, ఉద్యోగులు


బోరబండ బస్టాప్ వద్ద కార్పొరేటర్ బాబా ఫసీయుద్దీన్ తదితరులు

జూబ్లీహిల్స్, యూసఫ్‌గూడ, వెంగళ్‌రావునగర్, న్యూస్‌టుడే: గాంధీజీ, లాల్‌బహదూర్ శాస్త్రిల జయంతిని పురస్కరించుకొని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు బుధవారం పలు కార్యక్రమాలు నిర్వహించాయి. పలువురు గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ◆ నిమ్స్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో రక్తదాన శిబిరం నిర్వహించారు. దాదాపు వంద మంది శిక్షణలో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్‌లు రక్తదానం చేశారు. నిమ్స్ సంచాలకులు నగరి బీరప్ప, ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ ట్రైనింగ్ డైరెక్టర్ డా.మాధవి తదితరులు పాల్గొన్నారు. ◆ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.


రహ్మత్‌నగర్ రెండు బొమ్మల కూడలిలో..


జవహర్‌నగర్‌లో గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన కార్పొరేటర్ దేదీప్య


వెంగళరావునగర్‌లో నివాళులర్పించిన రవిశేఖర్‌రెడ్డి తదితరులు


నిమ్స్‌లో డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ లక్ష్మీ భాస్కర్ తదితరులు


నివాళులర్పిస్తున్న జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెంకటేష్


బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌లో భారాస నేతలు



(c) eenadu

దేవీశరన్నవరాత్రి వేడుకలు నేటి నుంచి



కూకట్‌పల్లి: నియోజకవర్గం పరిధిలో గురువారం నుంచి దేవీ శరన్నవరాత్రి వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే అమ్మవారి ఆలయాలను నిర్వాహకులు ముస్తాబు చేశారు. అమ్మవారు రోజుకో అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. కూకట్‌పల్లి ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి ఆలయం, చిత్తారమ్మ దేవాలయం, బాలానగర్ రాజుకాలనీలోని రోడ్డు కనకదుర్గాదేవి, ఫతేనగర్ జవహర్‌కాలనీలోని కనకదుర్గాదేవి, కాళికాదేవి, శీతలాదేవి ఆలయం, నేతాజీనగర్ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు జరగనున్నాయి. హోమం, అర్చనలు నిర్వహించనున్నారు. వేడుకలు ఈ నెల 12వ తేదీ వరకు కొనసాగనున్నాయి.

← ఫతేనగర్ జవహర్‌కాలనీలోని కనకదుర్గాదేవి అమ్మవారు

కూకట్‌పల్లి

వైద్య శిబిరానికి స్పందన

మూసాపేట, న్యూస్‌టుడే: మూసాపేట ప్రగతినగర్ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఎన్‌ఎస్‌యూఐ నేత జక్కా సునీల్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రమేశ్, నేతలు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ సంబరం.. ఊరంతా ఉత్సవం







కూకట్‌పల్లి, మూసాపేట, కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో బుధవారం బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. కూకట్‌పల్లి గ్రామంలో మూడోరోజు వేడుకలు కొనసాగాయి.. ఆయా డివిజన్లలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ఎమ్మెల్యే పాల్గొని మహిళలతో కలిసి దాండియా ఆడి ఆకట్టుకున్నారు.



కూకట్‌పల్లి గ్రామంలో ఆటపాటలతో సందడి





కేపీహెచ్‌బీకాలనీ ఇందూ ఫార్చ్యూన్ ఫీల్డ్స్ గేటెడ్ కమ్యూనిటీలో..



మూడోఫేజ్‌లో బతుకమ్మ కుంట పార్కు ప్రాంగణంలో..



కూకట్‌పల్లిలో మహిళలు



భారీ బతుకమ్మను ఇలా తీసుకొస్తూ..

సేవాభారతి సేవలు స్ఫూర్తిదాయకం

అల్లాపూర్, న్యూస్‌టుడే: మోతీనగర్‌లోని సేవాభారతి పబ్లిక్ ఛారిటబుల్ ట్రస్ట్ 18వ వార్షికోత్సవం స్థానిక శంకర్‌మఠ్ దేవస్థానం ప్రాంగణంలో బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన బొండాడ గ్రూప్స్ సీఎండీ డాక్టర్ బి.రాఘవేంద్రరావు, థర్‌డోస్ ఫార్మా కంపెనీ ఎండీ ఐ.ఆర్.శేఖర్‌రావు మాట్లాడుతూ. .60 నుంచి 70ఏళ్లు వయసున్న వాళ్లంతా విశ్రాంతి జీవితం గడపాల్సిన సమయంలో బృందంలా ఏర్పడి సమాజానికి మంచి చేయాలనే సంకల్పంతో సేవాభారతి సంస్థ స్థాపించి 18ఏళ్లగా సేవలందిస్తుండటం అభినందనీయమన్నారు. 120మంది పేద, మెరిట్ విద్యార్థులకు ఉపకార వేతనాలు, శిక్షణ పొందిన 15మంది మహిళలకు కుట్టు యంత్రాలు, ధ్రువపత్రాలు అందజేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు సీతారామయ్య, ఉపాధ్యక్షుడు ఎస్.ఎన్.భైరెడ్డి, కోశాధికారి జె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో విద్యార్థుల శ్రమదానం

కూకట్‌పల్లి: జేఎన్‌టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతిని పురస్కరించుకొని బుధవారం విద్యార్థులు శ్రమదానం చేశారు. ఈసీఈ, సైన్స్ విభాగం పరిసరాలను విద్యార్థులు శుభ్రం చేసి పిచ్చి మొక్కలు తొలగించారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రొటెక్షన్ ఫోర్స్ సభ్యులు శివకృష్ణ, సిద్ధార్థ, అనీష్, ప్రఫుల్, సిరి, మృదుల తదితరులు పాల్గొన్నారు.

నిఘా పెంచక.. నేరాల పరంపర



కేపీహెచ్‌బీ ఠాణా పరిధి లోధా రోడ్డు ఆనుకుని జంగల్ ప్రాంతం

కూకట్‌పల్లి-కేపీహెచ్‌బీ ఠాణాల సరిహద్దుల్లో అసాంఘిక కార్యకలాపాలు

☛ సుమారు 6నెలల క్రితం కేపీహెచ్‌బీ ఠాణా పరిధి మలేషియన్ టౌన్‌షిప్ వెనక లోధా రోడ్డుకు ఆనుకుని అర్ధరాత్రి యువతి, యువకుడు ద్విచక్ర వాహనంపై వచ్చారు. దుండగులు వీరిని అడ్డగించి డబ్బులు, ఫోన్ లాక్కుని భయభ్రాంతులకు గురిచేశారు.

☛ మోతీనగర్‌కు చెందిన వ్యక్తి భార్య, పిల్లలను వదిలి నాలుగోఫేజ్ మసీదు ఎదురు జంగల్‌లో అసాంఘిక కార్యకలాపాలు చేసేవారితో మెలిగేవాడు. గతేడాది ఉన్నట్టుండి ఇతను మృతిచెందాడు.

☛ తాజాగా బుధవారం లోధా రోడ్డు ఆనుకుని జంగల్‌లో యువతి హత్య సంచలనం కలిగించింది. స్థానికులు 100 వెంటనే డయల్‌కి ఫోన్ చేసి సమాచారం అందించడంతో దర్యాప్తు చేపట్టారు.

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే:

కూకట్‌పల్లి-కేపీహెచ్‌బీ ఠాణాల సరిహద్దులుగా ఉన్న నాలుగోఫేజ్ మసీదు ప్రాంతం, కైత్లాపూర్ రోడ్డు, 15వ ఫేజ్, లోధా రోడ్డులో ఊహించని విధంగా నేరాలు చోటుచేసుకుంటున్నాయి. చీకటి పడితే మొదలయ్యే అసాంఘిక కార్యకలాపాలు అర్ధరాత్రుళ్ల వరకు కొనసాగడమే నేరాలకు ప్రధాన కారణం. ఆ మార్గంలో రావాలంటేనే కాలనీలవాసులు హడలెత్తిపోతున్నారు. ఆ ప్రాంతమంతా నిర్మానుష్యంగా ఉండటంతో కొందరు అప్పటివరకు కాలిబాటలపై ఉండి జనం, వాహనాలు కనిపించగానే అడ్డగిస్తూ.. భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.

పట్టపగలే గుప్పుమంటోన్న గంజాయి

లోధా టవర్స్ ఎదురు నాలుగోఫేజ్ మసీదు మార్గంలో రహదారికి ఎడమవైపున ఉన్న జంగల్‌కు రక్షణ కంచె లేదు. గతంలో ఉన్నదే ధ్వంసమైంది. క్రమేణ ఆ ప్రాంతం పట్టపగలే గంజాయి బ్యాచ్, తీన్‌పత్తా, పలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. చీకటి పడితే అటువైపు రెండు ఠాణాల ప్యాట్రోలింగ్ అంతగా లేదనే చెప్పుకోవాలి. 100 డయల్‌కి పోటెత్తుతోన్న ఫిర్యాదులే ఇందుకు కారణం. కైత్లాపూర్ నుంచి నాలుగోఫేజ్ మసీదు, ఎంఎంటీఎస్ రైల్వేస్టేషన్ మార్గాలు కూడా చీకటి పడితే భయంకరంగా మారుతున్నాయి. హత్యలు, మానభంగాలు, దారిదోపిడీ వంటివి జరిగినా నిఘా నేత్రాలు లేకపోవడంతో నేరగాళ్లను పట్టుకోవడం చాలా కష్టమని ఓ పోలీసు అధికారి చెబుతుండటం గమనార్హం.



కైత్లాపూర్-నాలుగోఫేజ్ మసీదు మార్గంలో..

గస్తీ పెంచుతాం: శ్రీనివాసరావు, కూకట్‌పల్లి ఏసీపీ



అసాంఘిక కార్యకలాపాలు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతాం. ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటూ గస్తీ పెంచుతాం. జంగల్ వైపు కంచె ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటాం.

మేమున్నాం.. మీకు తోడుగా..

వివరాలు తెలపాల్సింది.. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకే

కూకట్‌పల్లి, బాలానగర్, ఓల్డ్‌బోయిన్‌పల్లి, బాలాజీనగర్: 8008573418

కేపీహెచ్‌బీకాలనీ:8008573195, మూసాపేట:8008573423, అల్లాపూర్:9491124918

మ్యాన్‌హోల్ మూత పునరుద్ధరణ



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి మెట్రోస్టేషన్ బాలాజీనగర్ రోడ్డులో మంజీరా స్లూయిజ్‌వాల్వ్ మూత ధ్వంసం కావడంతో గుంత ప్రమాదకరంగా మారింది. రోడ్డు పక్కన గుంతతో స్థానికులు ఇబ్బంది పడుతూ వస్తున్నారు. ఈ విషయాన్ని జలమండలి అధికారుల దృష్టికి 'ఈనాడు' తీసుకెళ్లగా వారు సత్వరమే స్పందించి సిబ్బందితో మరమ్మతులు చేయించి మూత పునరుద్ధరించి సమస్యను పరిష్కరించారు.

స్వచ్ఛతలో ప్రజలంతా భాగస్వాములవ్వాలి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో ప్రజా భాగస్వామ్యం అవసరమని కూకట్‌పల్లి సర్కిల్ ఉప కమిషనర్ కృష్ణయ్య అన్నారు. బుధవారం ప్రశాంతనగర్ పార్కులో పరిసరాలు శుభ్రం చేసి, స్థానికులు, కార్మికులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జోనల్ కార్యాలయంలో కార్మికులకు ట్రై సైకిళ్లు, డస్ట్‌బిన్లు పంపిణీ చేశారు. మూసాపేట సర్కిల్ పరిధిలో డీసీ రమేశ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హై సేవ కార్యక్రమం జరిగింది. పలుచోట్ల చెత్తకుప్పలు తొలగించి ముగ్గులు వేశారు. డీఈ శ్రీనివాసరావు, పారిశుద్ధ్య పర్యవేక్షకులు మనోహర్‌రెడ్డి, జమీల్, ఎస్‌ఆర్‌పీ వినయ్‌కాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: హైటెక్ సిటీ ఎంఎంటీఎస్ రైల్వేస్టేషన్ ప్రాంగణంలో బుధవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి హాజరై పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ప్లాట్‌ఫాం 1, 2 పరిసరాలను శుభ్రం చేసే చర్యలు చేపట్టారు. రామకృష్ణరెడ్డి, శివకిరణ్ తదితరులున్నారు.



జోనల్ కార్యాలయంలో ట్రై సైకిళ్లు పంపిణీ చేస్తున్న డీసీ కృష్ణయ్య



ఎంఎంటీఎస్ రైల్వేస్టేషన్ ప్రాంగణంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



బాలానగర్ రాజుకాలనీలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి



జోనల్ కార్యాలయంలో శ్రద్ధాంజలి ఘటిస్తున్న డీసీలు రమేశ్, కృష్ణయ్య



గాయత్రీనగర్‌లో కార్పొరేటర్ సబిహాబేగం

మహాత్ముడికి ఘన నివాళులు

కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీకాలనీ, మూసాపేట, అల్లాపూర్, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జయంతి వేడుకలు నియోజకవర్గం పరిధిలో బుధవారం ఘనంగా జరిగాయి. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు వివిధ పార్టీల నేతలు, అధికారులు, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



హెచ్‌పీ రోడ్డులో కేకు కోస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్



ఒకటో రోడ్డులో కార్పొరేటర్ శ్రీనివాసరావు

అత్యవసర సేవలపై అలక్ష్యం



కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐడీఎల్ ఖాళీ స్థలంలో హత్య జరగడంతో బుధవారం పోలీసులు డాగ్ స్క్వాడ్‌ను రప్పించారు. పోలీసు వాహనంలో కూర్చున్న డాగ్‌ను కిందికి దించేందుకు వెనకాల డోర్‌ను తెరవడానికి ప్రయత్నించారు. ఎంతకీ తెరుచుకోకపోవడంతో తాళాన్ని ఉపయోగించి ప్రయత్నించారు. అప్పటికీ తెరుచుకోకపోవడంతో మధ్యలో ఉన్న డోర్ తెరిచి బయటకు తీసుకువచ్చారు. పెట్రోల్ ట్యాంకుపైన మూత సరిగా లేకుండా కనిపించింది. అత్యవసర సేవల విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన పోలీసులు ఇలా పాత వాహనాన్ని ఉపయోగించడంతో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పార్కులో ఉత్సవాలపై వ్యతిరేకత

కేపీహెచ్‌బీకాలనీ: ధర్మారెడ్డికాలనీ ఫేజ్-1లోని మహాత్మాగాంధీ పార్కులో ఉత్సవాలపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఏటా పార్కు ఎదురు రహదారిలో వినాయకచవితి, లోపల దుర్గామాత విగ్రహం నెలకొల్పి నవరాత్రులు నిర్వహిస్తారు. ఈఏడాది పార్కు నిర్వహణ చూసే మహిళలు పార్కు చెడిపోతుందని ఉత్సవాలకు నిరాకరించారు. నిర్వాహకుడు పార్కు తాళం పగులకొట్టి ఏర్పాటుచేయడంతో కాలనీ అసోసియేషన్ ప్రతినిధి, మహిళలు అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌హెచ్‌వో వెంకటేశ్వరావు ఉత్సవాల నిర్వాహకుడిని పిలిపించి వివాదంగా మారితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గురువారం మరోసారి ఇరు వర్గాలను పిలిపిస్తామని ఎస్‌హెచ్‌వో చెప్పారు.

గుర్తు తెలియని యువతి హత్య

మూసాపేట: గుర్తు తెలియని యువతి హత్యకు గురైంది. కూకట్‌పల్లి సీఐ కొత్తపల్లి ముత్తు కథనం ప్రకారం.. కేపీహెచ్‌బీకాలనీ రోడ్డు నంబరు 1నుంచి హైటెక్‌సిటీ వైపు వెళ్లే దారిలో ఎడమవైపున ఉదాసీన్ మఠానికి చెందిన ఖాళీ స్థలం నిర్మానుష్యంగా ఉంటుంది. ఇక్కడి లోధా టవర్స్ ఎదురుగా ఉన్న ప్రదేశంలో మృతదేహం పడి ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. అక్కడికి వెళ్లగా చెదిరిన దుస్తులతో యువతి(30) మృతదేహం కన్పించింది. మూడు రోజుల క్రితం చనిపోయి ఉంటుందని భావిస్తున్నారు. హత్యాచారం విషయం నిర్ధారణ కావాల్సి ఉంది. తిలకం, ఎడమ ఛాతిపై లక్కీ పేరు, కుడిచేతిపై దుర్గామాత చిత్రంతోపాటు డాడీ, మామ్ అని పచ్చబొట్లు, వేళ్లకు రింగులున్నాయి. జాగిలాలు కేపీహెచ్‌బీకాలనీ నాల్గోఫేజ్ కూడలి వద్దకు వెళ్లి ఆగిపోయాయి. వేలిముద్రల నిపుణుల బృందం ఆధారాలు సేకరించింది. హిజ్రా అయి ఉంటుందని మొదట భావించినా వేషధారణను బట్టి ఉత్తర భారతదేశ యువతి కావొచ్చని భావిస్తున్నారు. ఘటనా స్థలాన్ని ఏసీపీ కె.శ్రీనివాసరావు సందర్శించారు.

90 రోజుల మురుగు సమస్య పనులు ప్రారంభం



కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీ, బాలాజీనగర్ డివిజన్ల పరిధిలో జలమండలి అధికారులు బుధవారం మురుగు సమస్యల పరిష్కార పనులు చేపట్టారు. 90రోజుల పాటు కొనసాగే ఈ పనులను కేపీహెచ్‌బీ తొమ్మిదోఫేజ్‌లో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, పగుడాల శిరీష ప్రారంభించారు. మ్యాన్‌హోళ్లల్లో పేరుకపోయిన వ్యర్థాల తొలగింపు, కొత్త మూతల ఏర్పాటు, మరమ్మతులు నిర్వహించనున్నట్లు జీఎం ప్రభాకర్‌రావు తెలిపారు. జలమండలి డీజీఎం శంషీర్, మేనేజర్లు శ్రీకాంత్‌రెడ్డి, వైష్ణవి, సిబ్బంది ఉన్నారు.

చెస్ విజేతలు చిద్విలాష్, సంస్కృతి

హైదరాబాద్, ఈనాడు: వారాస్ చెస్ అకాడమీ నిర్వహించిన ఓపెనర్ ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్లో చిద్విలాష్, సంస్కృతి విజేతలుగా నిలిచారు. బుధవారం జరిగిన పోటీల్లో చిద్విలాష్ ఓపెన్ విభాగంలో 6 పాయింట్లతో అగ్రస్థానం సాధించగా.. సంస్కృతి మహిళల విభాగంలో 4.5 పాయింట్లతో టైటిల్ అందుకుంది. అండర్-7 బాలుర విభాగంలో చేతన్ కార్తికేయ (3.5 పాయింట్లు), బాలికల్లో అన్విత పువ్వాల (3).. అండర్-9 బాలుర విభాగంలో వెంకట సాత్విక్ (4), బాలికల్లో అక్షర కళ్యాణి (3).. అండర్-11 బాలికల్లో షాన్ కంది (5), బాలికల్లో శ్రీ వర్షిణి తన్మయి (2.5).. అండర్-13 బాలుర విభాగంలో చల్లా సహర్ష (5), బాలికల్లో సాయి సుశీల (4).. అండర్-15 బాలుర విభాగంలో ప్రణయ్ ఆకుల (5), బాలికల్లో గాదె శరణ్య (3) విజేతలుగా నిలిచారు.

ముగ్గురు సైబర్ మోసగాళ్ల అరెస్టు

ఎండాడ (విశాఖపట్నం), న్యూస్‌టుడే: మనీ లాండరింగ్ కేసులో చిక్కుకున్నట్లు ఓ వ్యక్తిని బెదిరించిన ముగ్గురిని విశాఖ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ఆ వివరాలిలా.. నగరానికి చెందిన వ్యక్తికి ఓ బెదిరింపు ఫోన్‌కాల్ వచ్చింది. హైదరాబాద్‌కు చెందిన మనీ లాండరింగ్ కేసులో తక్షణమే హాజరు కావాలని అందులో సమాచారం. ఆందోళనకు గురైన అతడు హుటాహుటిన హైదరాబాద్ వెళ్లగా హోటల్‌లో ఒంటరిగా ఉండాలని, ఈ విషయం ఎవరికీ తెలియజేయవద్దని అగంతకులు సూచించారు. అంతేకాక తాము సూచించిన ఖాతాకు రూ.16.50 లక్షలు పంపించాలనడంతో ఆ మేరకు జమ చేశారు. తర్వాత తాను మోసపోయానని గ్రహించి బాధితుడు సైబర్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు లోతుగా దర్యాప్తు చేసి హైదరాబాద్‌కు చెందిన ఉదయకిరణ్, మోహనరెడ్డి, మల్లికార్జున్ అనే ముగ్గురిని అరెస్ట్ చేసి విశాఖ తీసుకొచ్చి రిమాండ్‌కు తరలించారు. ఈ నిందితులపై వేర్వేరు రాష్ట్రాల్లో 8 కేసులు ఇప్పటికే నమోదై ఉన్నట్లు సైబర్ పోలీసులు పేర్కొన్నారు.

నాడు అధ్వానం.. నేడు సుందరం



పార్కులో ఏర్పాటుచేసిన సైక్లింగ్, వాకింగ్ ట్రాక్

తుది మెరుగుల్లో బాలాజీనగర్ ఫ్రీడం పార్కు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: ఒకప్పుడు.. ఆ సువిశాలమైన అతిపెద్ద ఖాళీ స్థలాన్ని నిరుపయోగంగా వదిలేశారు. కాజేసేందుకు కొందరు ప్రయత్నాలు సైతం చేశారు. రూ.కోట్ల విలువైన ఈ స్థలం చాలాకాలం ప్రైవేటు పాఠశాల ఆట స్థలంగా కొనసాగింది. తర్వాత నర్సరీగా రూపాంతరం చెంది.. మరోసారి ఆక్రమణదారుల చేతుల్లోకి వెళ్లింది. 'ఈనాడు' కథనాలు ప్రచురిస్తూ రావడంతో స్పందించిన ఎమ్మెల్యే సీఎస్ఆర్ కింద ఓ సంస్థ అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకున్నారు. అలా.. అధ్వాన పరిస్థితి నుంచి.. ఆక్రమణలకు చేరువై.. చివరికి ప్రజోపయోగకరంగా మారి.. త్వరలో కాలనీవాసులకు ఆహ్లాదాన్ని పంచనుంది. బాలాజీనగర్‌లోని ప్రారంభానికి తుది మెరుగులు దిద్దుకుంటున్న ఫ్రీడం పార్కు గురించి తెలుసుకుందాం..

2ఎకరాలు.. రూ.2కోట్లు: బాలాజీనగర్‌లో హౌసింగ్‌బోర్డు అధికారులు 3.2ఎకరాల ఖాళీ స్థలాన్ని దశాబ్దాల క్రితమే మున్సిపాలిటీకి అప్పగించారు. మున్సిపల్ అధికారులు.. తర్వాత సర్కిల్ అధికారులు దీని పరిరక్షణను గాలికొదిలేశారు. దీంతో 1.2ఎకరం స్థలం మాయమైంది. చుట్టూ ఆలయాలు వెలిశాయి. మిగిలిన 2ఎకరాలకు ఎటువంటి ప్రహరీ లేకపోవడంతో కాజేసేందుకు కొందరు ప్రయత్నిస్తూ వచ్చారు. సర్కిల్ అధికారులు ప్రహరీ నిర్మించి నర్సరీ ఏర్పాటుచేయడం ద్వారా ఆక్రమణలకు అడ్డుకట్ట వేశారు. తర్వాత నర్సరీ తీసివేయడంతో మరోసారి ఆక్రమణదారులు కన్నేయడం.. రాత్రికి రాత్రి తీగలు చుట్టడంతో 'ఈనాడు' వెలుగులోకి తీసుకొచ్చింది. ఎమ్మెల్యే కృష్ణారావు స్పందించడం.. ఆయన చొరవతో ఫ్రీడం ఆయిల్ సంస్థ వారు సీఎస్ఆర్ కింద రూ.2కోట్లతో ఉద్యానాన్ని అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చారు. ఏడాదిన్నర క్రితం పార్కు అభివృద్ధికి శ్రీకారం జరిగింది. పనుల ప్రారంభంలో కొంత జాప్యం జరగడం.. పడుతూ.. లేస్తూ కొనసాగుతుండడాన్ని సైతం ఇటీవల 'ఈనాడు' వెలుగులోకి తీసుకురావడంతో వెంటనే పూర్తిచేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.



యోగా వేదిక

రెండు వారాల్లో ప్రారంభించే యోచన

2ఎకరాల సువిశాలమైన స్థలాన్ని పక్కా ప్రణాళికతో అభివృద్ధి చేశారు. చాలావరకు పనులు పూర్తికాగా.. తుది మెరుగులు మాత్రమే మిగిలాయి. ప్రధాన ద్వారం ముందు బోర్డులు, రంగులు వేయాల్సి ఉంది. ఇంకా కొన్ని మొక్కలు నాటాల్సి ఉంది. ఇప్పటికే యోగా, ధ్యానం వేదిక, ఫ్లవర్ గార్డెన్, పచ్చిక మైదానాలు, స్టేజీతో కూడిన యాంపీ థియేటర్, వాకింగ్, సైక్లింగ్ ట్రాక్ పిల్లల ఆట స్థలం, ఓపెన్ జిమ్, బ్యాడ్మింటన్ కోర్టు, బెంచీలు ఏర్పాటుచేశారు. ఈ పనులన్నీ మరో వారం, పదిరోజుల్లో పూర్తి కానున్నాయని ఏఈ శ్రీనివాస్ చెప్పారు. తర్వాత ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తామని వివరించారు.

డ్రగ్స్, గంజాయి విక్రేత అరెస్టు



నిందితుడితో ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ పోలీసులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: వ్యాపారంలో నష్టాలతో ఓ వ్యక్తి మాదకద్రవ్యాలు, గంజాయి విక్రయాలు ప్రారంభించి ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు దొరికిపోయాడు. వివరాల్లోకి వెళితే..మోతీనగర్ గాయత్రీనగర్‌కు చెందిన జి.రిషికేశ్వర్(35) కొంతకాలంగా ఇంట్లో డ్రగ్స్, గంజాయి విక్రయిస్తున్నాడు. ఎస్‌టీఎఫ్ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో బృందం బుధవారం దాడి చేసి ఇంట్లో సోదాలు చేశారు. ఇందులో 7గ్రాములు మాదకద్రవ్యాలు, 185గ్రాముల గంజాయి గుర్తించారు. కేసు నమోదు చేసి రిషికేశ్వర్‌ను అరెస్టు చేసి అతని నుంచి రెండు సెల్‌ఫోన్లు, ఒక స్కూటీని స్వాధీనం చేసుకున్నారు.

దుకాణంలో కొనుగోలుకు వచ్చిన వ్యక్తి మృతి

కేపీహెచ్‌బీకాలనీ: దుకాణంలో కొనుగోలు చేసేందుకు వచ్చిన ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన కేపీహెచ్‌బీ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..ప్రగతినగర్ పరిధి రాజీవ్‌గృహకల్పలో ఉంటున్న ప్రవీణ్ కృష్ణ(37) ప్రైవేటు ఉద్యోగి. మంగళవారం రాత్రి దుస్తులు కొనుగోలు చేసేందుకు వెళ్లి స్థానిక దుకాణంలోనే కుప్పకూలిపోయాడు. అప్రమత్తమైన దుకాణదారులు ఆసుపత్రికి తీసుకెళ్లే లోపే ప్రాణాలు కోల్పోయాడు. అతని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

(c) eenadu

శేరిలింగంపల్లి

•శేరిలింగంపల్లి • పటాన్‌చెరు

ఉత్సాహంగా క్యాన్సర్‌పై అవగాహన నడక



మాదాపూర్: క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్(ఫ్లో), కిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం అవగాహన నడక నిర్వహించారు. కొత్తగూడలోని బొటానికల్ గార్డెన్ నుంచి కొండాపూర్ కిమ్స్ ఆసుపత్రి వరకు నడక సాగింది. ఫ్లో సభ్యులు తమ కుటుంబసభ్యులతో కలిసి క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం, ఆరోగ్యకరమైన జీవనశైలీని అలవర్చుకోవడం వంటి అంశాలపై ప్లకార్డులు ప్రదర్శించారు. ఫిక్కీ ఛైర్‌పర్సన్ ప్రియాగజ్జర్, కిమ్స్ ఆసుపత్రి వైద్యురాలు శిల్పిరెడ్డి పాల్గొన్నారు.

తెల్లాపూర్‌లో శ్రమదానం

రామచంద్రాపురం రూరల్: స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం కింద బుధవారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధి మేఫేర్ రోడ్డులో కాలనీవాసులు శ్రమదానం చేశారు. రోడ్డు మధ్యలో పేరుకుపోయిన మట్టి తొలగించడం, గుంతలు పూడ్చడం వంటివి చేశారు. కమిషనర్ సంగారెడ్డి మాట్లాడుతూ శ్రమదానంతో చిన్నచిన్న సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. తేనా అధ్యక్షుడు రమణ తదితరులు ఉన్నారు.

భక్తి శ్రద్ధలతో పూజలు

రాయదుర్గం: నానక్‌రామ్‌గూడ బంగారు మైసమ్మ దేవాలయంలో బుధవారం అమావాస్యను పురస్కరించుకుని పూజలు చేశారు. అమ్మవారికి అభిషేకం చేశారు. ఎమ్మెల్యే గాంధీ అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీనివాస్‌యాదవ్, సత్యనారాయణ, డి.అనిల్‌కుమార్, దుర్గాప్రసాద్, శ్యామ్, మల్లేష్, శ్రీనివాస్, జయవంత్, దేవిరెడ్డి, మహేందర్, చంద్రశేఖర్, విష్ణు, రాజేందర్, సహదేవ్, పాల్గొన్నారు.

మహాత్ముడి స్ఫూర్తి | 90 రోజుల ప్రణాళిక ప్రారంభం

మురుగు సమస్యకు స్వస్తి


చందానగర్‌లో పూడిక తొలగిస్తున్న సిబ్బంది

చందానగర్, న్యూస్‌టుడే: మురుగు సమస్యలకు అడ్డుకట్ట వేసేందుకు జలమండలి ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. మ్యాన్‌హోల్స్ నుంచి మురుగు పొంగి పొర్లకుండా రాష్ట్ర ప్రభుత్వం 'సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ' లక్ష్యంగా చర్యలు చేపడుతోంది. అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా గాంధీ కలలు కన్న స్వచ్ఛత స్ఫూర్తిగా తీసుకొని డ్రైనేజీ పైపుల్లో వ్యర్థాల తొలగింపుకు శ్రీకారం చుట్టారు. డిసెంబరు 30 వరకు 90 రోజుల పాటు సీవరేజ్ పైపుల్లో పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపు చేపట్టనున్నారు.

తరచూ సమస్యలు తలెత్తే ప్రాంతాలపై దృష్టి..

శేరిలింగంపల్లి, పటాన్‌చెరు నియోజకవర్గాల్లో పలు చోట్ల పైపుల్లో పూడిక నిండిపోయి మ్యాన్‌హోల్స్ పొంగి పొర్లడంపై జలమండలికి ఫిర్యాదులు వస్తున్నాయి. వీటి పరిష్కారానికి క్షేత్రస్థాయిలో సిబ్బంది చిన్న, పెద్ద యంత్రాలతో మరమ్మతులు చేస్తున్నారు. ఫిర్యాదు వచ్చినప్పుడు కాకుండా 90 రోజుల వ్యవధిలో క్షేత్రస్థాయిలో అన్నిచోట్ల ఉన్న పైపుల్లో పూడిక తొలగించేందుకు కసరత్తు చేపడుతున్నారు. తరచూ ఫిర్యాదులు వచ్చే ప్రాంతాల్లోని సీవరేజ్ గొట్టపు మార్గాలను ఎంపిక చేసుకున్నారు.

ప్రతి సెక్షన్‌కు లక్ష్యం..

డివిజన్ 15 పరిధిలోని సెక్షన్లలో 200-400 ఎంఎం వరకు సామర్థ్యం గల పైపుల్లో నిండిన వ్యర్థాల తొలగింపు ప్రక్రియ చేపడతారు. ప్రత్యేక కార్యాచరణ లక్ష్యం చేరుకునేందుకు ఫిర్యాదులకు హాజరవుతూనే సిబ్బంది అదనంగా 2 గంటలు సిబ్బంది పనిచేసే పైపుల్లో వ్యర్థాలను తొలగించేలా డీజీఎం, మేనేజర్లకు సూచించినట్లు జలమండలి డివిజన్ 15 జీఎం బ్రిజేష్ 'న్యూస్‌టుడే' కి తెలిపారు.

- సీవరేజీ పై నిత్యం వచ్చే ఫిర్యాదులు: 120
- శుభ్రపరిచే జెట్ చిన్న, పెద్ద యంత్రాలు: 14
- డ్రైనేజీ వ్యవస్థ దూరం: 924 కి.మీ
- 90 రోజుల్లో పూడిక తొలగింపు సీవరేజీ మార్గం: 60 కి.మీ
- శుభ్రపరిచే మ్యాన్‌హోల్స్: 4900

అంతర్గత దారుల్లో ఆటంకాలు


శ్రీరాంనగర్ కాలనీ సీ బ్లాక్‌లో స్థానికుల వాగ్వాదం

- ఇరుకువీధుల్లో అడ్డదిడ్డంగా పార్కింగ్
- స్కూల్ బస్సులు, అంబులెన్సులకు అంతరాయం

మాదాపూర్, న్యూస్‌టుడే: అది కొండాపూర్ శ్రీరాంనగర్ కాలనీ సీ బ్లాక్. అసలే ఇరుకైన రోడ్లు. ఇళ్ల ముందు రోడ్డుపైనే ఇరువైపులా కార్లను పార్క్ చేశారు. ఉదయం స్కూల్ బస్సులు వీధిలోకి రాలేని పరిస్థితి. పిల్లల తల్లిదండ్రులు రోడ్డుపై నిలిచిన కార్లను తొలగించాలని యజమానులను కోరగా మా ఇంటి ముందు మా కారు పెట్టుకోకూడదా? అంటూ ఎదురు ప్రశ్నించారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం మొదలైంది. వివాదం ఎంతకు ముగియకపోవడంతో స్కూలుకు ఆలస్యమవుతుందని చిన్నారులను కొంత దూరం నడిపించుకొని తీసుకెళ్లి బస్సు ఎక్కించారు. ఇది కేవలం ఒక్క శ్రీరాంనగర్ కాలనీకి పరిమితమైన సమస్య కాదు. హైటెక్‌సిటీలోని చాలా కాలనీల్లో అంతర్గత రోడ్లపై అక్రమ పార్కింగ్ పెద్ద సమస్యగా మారింది. ఇరుకు రోడ్లపై ఇష్టానుసారంగా కార్లు నిలుపుతుండడంతో మిగితా వాహనాల రాకపోకలకు ఆటంకంగా తయారైంది.

నిబంధనలు ఉల్లంఘించి..

కాలనీలో అంతర్గత రోడ్లు 18-30 అడుగులు వెడల్పు ఉంటాయి. నిబంధనల ప్రకారం ఆయా వీధుల్లో జీ ప్లస్ టూ మాత్రమే ఇంటి నిర్మాణానికి అనుమతి ఉంటుంది. చాలామంది నిబంధనలు ఉల్లంఘించి వారి పాటి స్థలంలోనే 5-5 అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారు. ఒక్కో భవనంలో కనీసం పది కుటుంబాలు ఉంటున్నాయి. ఇందుకనుగుణంగా పార్కింగ్ సదుపాయం లేక ఆ ఇళ్లల్లో అద్దెకుంటున్న వారు యజమానులు కార్లను, ద్విచక్రవాహనాలను రోడ్లపై నిలుపుతున్నారు. చిన్న వీధిలో రెండు వైపులా వాహనాలు ఉండటంతో స్కూల్ బస్సులు, అంబులెన్స్, ఫైర్ ఇంజిన్ వంటి వాహనాలు వచ్చే అవకాశం లేదు.

చట్టప్రకారం చర్యలు

- రాజశేఖర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ గచ్చిబౌలి ట్రాఫిక్ రాజా

రాకపోకలకు ఇబ్బంది కలిగించేలా రోడ్లపై వాహనాలు నిలపొద్దు. వాహనాలు ఇళ్లలో పార్క్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇతరులకు ఇబ్బంది కలిగించేలా వ్యవహరిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చు. అలాంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.

అవగాహన కల్పించాలి

- వీవీఎస్ రెడ్డి, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ అడ్వైజర్

అపార్టుమెంట్స్ ఉన్న చోట సమస్య తక్కువగా ఉన్నా వ్యక్తిగత ఇళ్లున్న కాలనీల్లో, బస్తీల్లో చాలామంది ఇంటి లోపల పార్కింగ్ వసతి లేక బయట రోడ్డ మీద వాహనాలను పార్క్ చేస్తున్నారు. సమస్య తీవ్రంగా ఉన్న కాలనీల్లో ట్రాఫిక్ పోలీసులు సమావేశాలు ఏర్పాటు చేసి, రాకపోకలకు ఇబ్బంది కలగకుండా వాహనాల పార్కింగ్‌పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

మేమున్నాం.. మీకు తోడుగా

శేరిలింగంపల్లి: 8008573411 మాదాపూర్: 8008573414
మియాపూర్- 7569067467 ఆల్విన్‌కాలనీ -9154945201
రాయదుర్గం - 9848990352,
పటాన్‌చెరు(రూ) - 8008573228
చందానగర్ - 8008555322

మాదాపూర్, రామచంద్రాపురం రూరల్, మియాపూర్, శేరిలింగంపల్లి, న్యూస్‌టుడే:

? మాదాపూర్ గఫూర్‌నగర్ కాలనీలోని వీఎస్ఎస్ఆర్ స్క్వేర్ భవనం ఎదుట ప్రధాన రోడ్డుపై మూతలేని మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా తయారైంది. పైకప్పు విరిగిపోయి నెలలు గడుస్తున్నా కొత్తది ఏర్పాటు చేయడం లేదు. **- రామకృష్ణ, గఫూర్‌నగర్**

✓ సిబ్బందిని పంపించి కొత్త మూత ఏర్పాటు చేయిస్తాం. **-యాదయ్య, మేనేజర్ జలమండలి హైటెక్‌సిటీ**

? రామచంద్రాపురం డివిజన్ పరిధి బీరంగూడ కమాన్‌కు ఆనుకొని ఉన్న బస్టాప్‌లో కిష్టారెడ్డిపేట వైపు నుంచి వచ్చే వాహనాలు నిలిచి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది. బస్టాప్‌ను ముందుకు జరిపితే బీరంగూడ వైపు వాహనాలు సజావుగా జాతీయ రహదారి వైపు వెళ్తాయి. **- శ్రీనివాస్ కిష్టారెడ్డిపేట**

✓ బస్టాప్ ఏపీ ప్రభుత్వ అధికారులు నిర్మించారు. దానిపై ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాల్సి ఉంది. స్థలం చూపిస్తే జరుగుతారని ఉపకమిషనర్ సురేష్‌ను అడిగాను. నిర్ణయం ఇంకా రాలేదు. **- పవన్, ట్రాఫిక్ సీఐ రామచంద్రాపురం**

? మియాపూర్ జాతీయ రహదారిపై ఇంద్రారెడ్డి ఆల్విన్‌కాలనీ, బొల్లారం చౌరస్తా వద్ద ఫ్రీ లెఫ్ట్‌లలోనూ అడ్డదిడ్డంగా వాహనాలు నిలుపుతున్నారు. దీంతో ట్రాఫిక్ జామ్ అవుతుంది. **-రవికృష్ణ, మియాపూర్**

✓ ఫ్రీలెఫ్ట్‌లో వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటాం. అక్కడ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయడంతోపాటు సిబ్బంది పర్యవేక్షణ ఉండేలా చూస్తాం. **-ప్రశాంత్ కుమార్, ట్రాఫిక్ సీఐ మియాపూర్**

? శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని బీహెచ్ఈఎల్ పాత ఎంఐజీ కాలనీ రామాలయం సమీపంలో పెద్దఎత్తున చెత్త పేరుకుపోయి ఉంది. కుక్కల సంచారం ఎక్కువైంది. -యువీ రమణ, పాత ఎంఐజీ కాలనీ

✓ క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-శ్రీకాంత్‌రెడ్డి, సహాయ వైద్యాధికారి, శేరిలింగంపల్లి సర్కిల్**

భూగర్భ జలాల అభివృద్ధి జరగాలి: ఎమ్మెల్యే


జేపీఎన్‌నగర్‌లో వాహనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

వివేకానందనగర్‌కాలనీ, మియాపూర్, న్యూస్‌టుడే: భూగర్భ జలాల అభివృద్ధికి విస్తృత కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. జలమండలి ఆధ్వర్యంలో మురుగు శుద్ధి, పూడికతీత, ఇంకుడుగుంతల నిర్మాణం తదితరాలకు సంబంధించి నిర్వహించనున్న ప్రత్యేక డ్రైవ్ వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. బుధవారం నుంచి డిసెంబర్ 31 వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. స్వచ్ఛందంగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలన్నారు. కార్పొరేటర్లు దొడ్ల వెంకటేశ్‌గౌడ్, నార్నె శ్రీనివాసరావు, జలమండలి కూకట్‌పల్లి జీఎం ప్రభాకర్‌రావు, డీజీఎం నాగప్రియ పాల్గొన్నారు. ◆ మియాపూర్ డివిజన్ జేపీఎన్ నగర్‌లో సీవరేజ్ పైప్ లైన్ల వ్యర్థాల తొలగింపు, ఇంటింటా ఇంకుడు గుంత నిర్మాణం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, రాగం నాగేందర్ యాదవ్, జలమండలి జీఎం బ్రిజేష్ కుమార్, డీజీఎం వెంకటేశ్వర్లు, మేనేజర్లు సుబ్రమణ్యం, పూర్ణేశ్వరి, సునీత పాల్గొన్నారు.

నిర్లక్ష్య డ్రైవింగ్‌తో ప్రమాదాలు

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: మద్యం తాగి, ఫోన్లు మాట్లాడుకుంటూ డ్రైవింగ్ చేయవద్దని సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సూచించారు. పటాన్‌చెరు పట్టణంలో బుధవారం డీసీఎం డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్లక్ష్య డ్రైవింగ్‌తో ప్రమాదాలు జరుగుతాయన్నారు. అనేక ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోందని, వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని చెప్పారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు రాజయ్య మాట్లాడుతూ కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ గుర్తింపుకార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై ఆసిఫ్, డీసీఎం యూనియన్ నాయకులు రుషి, అతిక్, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసు పటాలంలో ముగిసిన క్రీడోత్సవాలు


బహుమతులు అందజేస్తున్న కమాండెంట్ సన్నీ

గచ్చిబౌలి, న్యూస్‌టుడే: కొండాపూర్‌లోని 8వ పోలీసు పటాలంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న క్రీడోత్సవాలు బుధవారం సాయంత్రంతో ముగిశాయి. ఆయా క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు పటాలం కమాండెంట్ సి.సన్నీ బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. రోజూ కొంత సమయం క్రీడలకు కేటాయించడం వల్ల శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. పటాలం అదనపు కమాండెంట్ కె.వీరయ్య, అసిస్టెంట్ కమాండెంట్లు బీవీ రెడ్డి, బి.సిత్రం, పార్థసారధిరెడ్డి, నాగభూషణం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

క్వారీలో ఈత కొడుతూ యువకుడి మృతి

పటాన్‌చెరు: క్వారీలో ఈత కొడుతూ ఓ యువకుడు మృతి చెందాడు. అమీన్‌పూర్ సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన ఎండీ అల్లావుద్దీన్(18) ఐడీఏ బొల్లారం వైఎస్ఆర్ కాలనీలో ఉంటూ కారు మెకానిక్‌గా పని చేస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం స్నేహితుడు ఇర్ఫాన్‌తో కలిసి అమీన్‌పూర్ మున్సిపల్ పరిధి సుల్తాన్‌పూర్ గ్రామం క్వారీలో ఈత కొడుతూ ఊపిరి ఆడక పైకి రాలేకపోయాడు. స్నేహితుడు ఇర్ఫాన్ చుట్టుపక్కల వారికి చెప్పారు. రక్షించే సమయానికి మునిగిపోయాడు. గజ ఈతగాళ్ల సాయంతో మృతదేహాన్ని బయటికి తీశారు. తల్లి షంషిదా ఖాటూన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

కార్మికురాలి ఆత్మహత్య

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: ఓ కార్మికురాలు ఆత్మహత్య చేసుకుంది. పటాన్‌చెరు సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళానికి చెందిన రవి తన కుటుంబంతో కలిసి పటాన్‌చెరు మండలం ముత్తంగి సాయిప్రియకాలనీలో ఉంటున్నారు. రవి, అతని భార్య ఓ పరిశ్రమలో పనిచేస్తుండగా వారి కుమార్తె శ్రావణి(23) అరబిందో యూనిట్-6లో కార్మికురాలిగా పనిచేస్తోంది. బుధవారం రాత్రి ఇంట్లో కుటుంబ సభ్యులు బయటకు వెళ్లిన సమయంలో ఉరేసుకొని ఆత్యహత్యచేసుకుంది. దీనిపై ఇంకా ఎవరూ ఫిర్యాదు చేయలేదని పోలీసులు తెలిపారు. ఫిర్యాదు వచ్చిన తర్వాత దర్యాప్తు చేపడతామని చెప్పారు.

డిగ్రీ విద్యార్థిని బలవన్మరణం..

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. పటాన్‌చెరు ఎస్సై వెంకటరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా టేక్మాల్‌కు చెందిన లక్ష్మయ్య కుటుంబం పటాన్‌చెరు మండలం రామేశ్వరం బండ వీకర్‌సెక్షన్ కాలనీలో ఉంటోంది. అతని కుమార్తె రాధిక(20) పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతోంది. కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతోంది. బుధవారం తల్లిదండ్రులు, సోదరుడు బయటకు వెళ్లిన సమయంలో ఆమె చున్నీతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తండ్రి లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

గుర్తుతెలియని వ్యక్తి..

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. పటాన్‌చెరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్‌చెరు ప్రయాణ ప్రాంగణంలో ఓ వ్యక్తి (60) పడిపోయి ఉండటంతో అతన్ని ప్రభుత్వాసుపత్రికి పోలీసులు మంగళవారం తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

కుమారుడితో కలిసి వివాహిత అదృశ్యం

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: సంసారం ఇష్టం లేక ఓ వివాహిత తన కుమారిడితో కలిసి అదృశ్యమైంది. పటాన్‌చెరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇస్నాపూర్‌లో ఉంటున్న సంతోష్‌కుమార్ ఓ ప్రైవేటు పరిశ్రమలో పనిచేస్తున్నాడు. సోమవారం విధులకు వెళ్లి వచ్చేసరికి భార్య రూపావతి(25), కుమారుడు తిలక్(7) కన్పించలేదు. తనకు సంసారం ఇష్టం లేక వెళ్లిపోతున్నానని రూపావతి రాసిన లేఖ లభ్యమైంది. ఆమె వెళ్తూ 10 తులాల బంగారం తీసుకుపోయిందని భర్త ఫిర్యాదు ఇవ్వడంతో పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైక్‌ల చోరీ.. దంపతుల సహా ముగ్గురి అరెస్టు

రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే: దంపతులుగా వచ్చి ద్విచక్ర వాహనాలు దొంగతనం చేసి జల్సాలకు అలవాటు పడిన భార్యాభర్తతోపాటు మరొకరిని పోలీసులు అరెస్టు చేశారు. కొల్లూరు సీఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ లాలాగూడకు చెందిన హరీశ్ గత నెల 26న ద్విచక్ర వాహనంపై తెల్లాపూర్‌కు వచ్చారు. అల్పాహారం తినేందుకు వెళ్లి హోటల్ వద్ద ద్విచక్ర వాహనాన్ని నిలిపారు. తిరిగొచ్చేసరికి వాహనం కనిపించకపోవడంతో కొల్లూరు ఠాణాలో ఫిర్యాదు చేశారు. పోలీసులు మంగళవారం కొల్లూరులో వాహనాల తనిఖీ చేపట్టారు. మోకిల ఠాణా పరిధి ఇంద్రారెడ్డి నగర్‌కు చెందిన భానుప్రసాద్ ఆయన భార్య కీర్తనతో కలిసి దొంగతనం చేసిన ద్వి చక్ర వాహనంపై వెళ్తుండగా గుర్తించి పట్టుకున్నారు. విచారణలో భానుప్రసాద్, కీర్తనతోపాటు అతని స్నేహితుడు సేలం సాయిలు కొల్లూరు, బోయగూడ, భువనగిరి, విద్యానగర్, కాజీపేట, జనగాం, కుషాయిగూడ ప్రాంతాల్లో 14 ద్వి చక్ర వాహనాలను దొంగతనం చేసినట్లు అంగీకరించారు. వాటిని సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండల కేంద్రానికి చెందిన కరుణాకర్ అనే వ్యక్తికి విక్రయించినట్లు తెలిపారు. ఆ డబ్బులతో జల్సాలు చేసుకున్నట్లు వివరించారు. పోలీసులు 9 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. భానుప్రసాద్, కీర్తన, కరుణాకర్‌లపై కేసు నమోదు చేసుకుని ముగ్గురిని బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మరో వ్యక్తి సాయి పరారీలో ఉన్నాడు.

పూల పండగ.. మది నిండుగ


అమీన్‌పూర్ శంకర్ గ్రీన్ హోమ్స్ కాలనీలో..


చందానగర్ అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ సాయిబాబా గుడి వద్ద..


నల్లగండ్ల హుడా రెసిడెన్షియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

బతుకమ్మ సందడి మొదలైంది. తెలంగాణ రాష్ట్ర సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ సంబురాల్లో తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా బుధవారం మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఒక్క చోట చేరి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడి పాడారు.

-న్యూస్‌టుడే, చందానగర్, శేరిలింగంపల్లి, పటాన్‌చెరు

మంజీరా రోడ్డు పనులు ఆరంభిస్తాం

చందానగర్: మై హోం జెవెల్ నుంచి హఫీజ్‌పేట్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి వరకు మంజీరా రోడ్డుకు మంజూరు అయిన రూ.3.92కోట్ల పనులు వారం రోజుల్లో మొదలయ్యేలా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం జగదీశ్వర్‌గౌడ్ హఫీజ్‌పేట్ డివిజన్ ఇంజినీర్స్ ఎన్‌క్లేవ్, ఆర్టీసీ కాలనీల్లో రోడ్డు దుస్థితిని పరిశీలించారు. లింగంపల్లి బస్టాండ్ నుంచి హుడాకాలనీ ఎక్సైజ్ ఠాణా వరకు పనులకూ మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు అయ్యేలా చూస్తామని తెలిపారు.

నవద్వీప ఫౌండేషన్ చేయూత

మాదాపూర్, న్యూస్‌టుడే: మాదాపూర్‌లోని నవద్వీప ఫౌండేషన్ ఇద్దరి చదువులకు తమ వంతు చేయూత అందించింది. ఖమ్మంలోని మమత వైద్య కళాశాలలో బీడీఎస్ 3వ సంవత్సరం చదువుతున్న లక్ష్మీప్రియ అనే విద్యార్థినికి కళాశాల ఫీజుకు రూ.40వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న హనుమంత్‌రెడ్డికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20 వేల చెక్కులు అందజేసినట్లు ఫౌండేషన్ అధ్యక్షులు సత్యనారాయణ తెలిపారు.

జోష్ ఇండియన్ ఫిల్మ్, బిజినెస్ అవార్డుల ప్రదానం 9న

మాదాపూర్: వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన వారిని గుర్తించి సన్మానించేందుకు ఈనెల 9న జోష్ ఇండియన్ ఫిల్మ్, బిజినెస్ నంది అవార్డుల ప్రదానోత్సవం నిర్వహిస్తున్నట్లు శిరీన్య గ్రూప్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ దేవరపల్లి చిరంజీవి తెలిపారు. కార్యక్రమ గోడపత్రికను అయ్యప్ప సొసైటీలో ఆవిష్కరించారు. చిరంజీవి మాట్లాడుతూ.. 9న ప్రసాద్ ల్యాబ్స్‌లో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబుతోపాటు సినీ ప్రముఖులు హాజరు కానున్నారని తెలిపారు. సినిమా, హాస్పిటాలిటీ, విద్య, వైద్య, సోషల్ సర్వీసెస్, రియల్ ఎస్టేట్ తదితర రంగాల్లో 50 మందికి అవార్డులు ఇస్తున్నట్లు వివరించారు. సంగీత దర్శకులు సంజోష్ తగరం, నృత్య దర్శకులు రవిక్రిష్ణ పాల్గొన్నారు.

చెస్ విజేతలు చిద్విలాష్, సంస్కృతి

హైదరాబాద్, ఈనాడు: వారాస్ చెస్ అకాడమీ నిర్వహించిన ఓపెనర్ ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్లో చిద్విలాష్, సంస్కృతి విజేతలుగా నిలిచారు. బుధవారం జరిగిన పోటీల్లో చిద్విలాష్ ఓపెన్ విభాగంలో 6 పాయింట్లతో అగ్రస్థానం సాధించగా.. సంస్కృతి మహిళల విభాగంలో 4.5 పాయింట్లతో టైటిల్ అందుకుంది. అండర్-7 బాలుర విభాగంలో చేతన్‌కార్తికేయ (3.5 పాయింట్లు), బాలికల్లో అన్విత పువ్వాల (3).. అండర్-9 బాలుర విభాగంలో వెంకటసాత్విక్ (4), బాలికల్లో అక్షర కళ్యాణి (3).. అండర్-11 బాలికల్లో షాన్ కంది (5), బాలికల్లో శ్రీ వర్షిణి తన్మయి (2.5). అండర్-13 బాలుర విభాగంలో చల్లా సహర్ష (5), బాలికల్లో సాయి సుశీల (4).. అండర్-15 బాలుర విభాగంలో ప్రణయ్ ఆకుల (5), బాలికల్లో గాదె శరణ్య (3) విజేతలుగా నిలిచారు.

సిల్క్ ఎక్స్‌పో వస్త్ర ప్రదర్శన



న్యూస్‌టుడే, యూసుఫ్‌గూడ: శ్రీనగర్ కాలనీలోని శ్రీసత్యసాయి నిగమాగమంలో నేషనల్ సిల్క్ ఎక్స్‌పో వస్త్ర ప్రదర్శన ప్రారంభమైంది. ఆగ్రాలోని జగదీశ్వర్ హస్తకళ ఎక్స్‌పో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రదర్శనలో చేనేత కళాకారులు, ప్రముఖ డిజైనర్లు రూపొందించిన ఉత్పత్తులు కొలువుతీరాయి. 6 వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు జయేష్ గుప్తా తెలిపారు.

మహాత్ముడికి ఘన నివాళి



కొండాపూర్ పోలీసు పటాలంలో..



మియాపూర్ మక్త గ్రామంలో ఎమ్మెల్యే గాంధీ


మహాత్మునికి నివాళులు అర్పిస్తున్న బీహెచ్ఈఎల్ ఈడీ కేబీ రాజా

పటాన్‌చెరు అర్బన్, ఆల్విన్‌కాలనీ, పటాన్‌చెరు, శేరిలింగంపల్లి, మాదాపూర్, చందానగర్, రాయదుర్గం, మియాపూర్, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం పలువురు ఆయనకు నివాళి అర్పించారు. పలు ప్రాంతాల్లో స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బందిని సన్మానించారు. స్వచ్ఛత పాటిద్దామని అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. గాంధీ సేవలను కొనియాడుతూ ఆయన ఆశయాలకు అనుగుణంగా పని చేద్దామని ప్రతినబూనారు.


పటాన్‌చెరు గాంధీ థీమ్‌పార్కువద్ద గాంధీజీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి


కాంగ్రెస్ పార్టీ నాయకుడు నీలం మధు


కొండాపూర్ సీఆర్ ఫౌండేషన్ ప్రాంగణంలో.. సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



తెల్లాపూర్‌లో ఉత్తమ ఉద్యోగులకు గుర్తింపు పత్రాన్ని అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి


అమీన్‌పూర్ మున్సిపల్ కార్యాలయంలో కార్మికులకు ప్రశంసాపత్రం అందజేస్తున్న ఛైర్మన్ పాండురంగారెడ్డి

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY
OS.No.282 OF 2019

BETWEEN:
Nakka Pochamma ...Plaintiff
AND
Kona Mallaiah & Others ...Defendants
To
1. Vishnu S/o. Late Shankaraiah, Aged about 18 years, Occ: Student, R/o. H.No.5-2-24, Beside Sri Chaitanya College, Near Hyderabad Biryani Hotel, Chanda Nagar, Hyderabad. (Defendant No.2)
2. M/s. Fortune 9 Estates, a Regd. Partnership Firm, Rep. by its Managing Partner, Tupakula Singa Rao, S/o. T.Anka Rao, Aged about 50 years, Occ: Business, O/o. Flat No.201, Madhu Residency, Sy.No. 78, Madhapur, Opp: Maxcure Hospital, Hyderabad – 500 081. (Defendant No.6)

Take notice that, the above case vide OS.No. 282/2029 stands posted to 18-10-2024 at 10.30 A.M. for your appearance before the Hon'ble Principal Junior Civil Judge, at Sangareddy. In default of your appearance on that day the matter will be heard ex-parte and decided accordingly.

//BY ORDER OF THE COURT//
B. ANIL REDDY, Advocate
SANGAREDDY

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT JUDGE RANGA REDDY DISTRICT AT :: KUKATPALLY
A.S. NO. 20 OF 2019

BETWEEN:-
Lingaiahgari Narender Reddy ...Appellant
And
G. Parameshwar Rao & Others ...Respondents

To,
M. Shankar, S/o. Ramaiah, Aged about 55 Years, Occ: Business, R/o. H. No. 2-4/1, Kothaguda, Serilingampally Mandal, Hyderabad.

Please take notice that the Appellant filed the above appeal aggrieved by the Judgment and Decree in **O.S. No. 214/2014**, Dated 30-04-2019 on the file of I Addl. Junior Civil Judge, Ranga Reddy District, Kukatpally. The above said Appeal is posted for your appearance on **15-10-2024 at 10:30 A.M.** kindly make it convenient to appear on the above said date either in person or through counsel, if you fails to appear the Hon'ble Court will decide the matter on merits.

// BY THE ORDER OF COURT //
Sd/- POLICE VENKAT REDDY
ADVOCATE
COUNSEL FOR PLAINTIFFS
H.No. 8-22/17/3, Flat No. 1 F2, S.S. Plaza, North Kamala Nagar, ECIL Post, HYDERABAD-500 062.
Mobile No. 9849923407
Email: policevenkatreddy@gmail.com

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE-CUM-VIII ADDL. CHIEF JUDICIAL MAGISTRATE. RANGA REDDY DISTRICT:: AT. CHEVELLA
O.S.No.107 OF 2023

BETWEEN:-
Smt. Boddu Padmamma and Another ...Plaintiffs
AND
Papireddygari Sathyamma and Others ...Defendants

NOTICE

To,
Def.No.7) **Dasari Sanjeev Kumar Reddy** S/o **Dasari Gangarajan Reddy**, R/o Flat No.104, Block No. 14, Home Vihanga Apartments, T.NGO's Colony, Financial District, Gachibowli, Serilingampally, Ranga Reddy District.

The Plaintiffs herein had filed the above suit in OS No.107 of 2023 for Partition and Separate Possession and Declaration against the Defendants. The Hon'ble Court was pleased to order for substitute service for your appearance and posted the matter to 22-10-2024.

Hence you are requested to appear before the above said Hon'ble Court at 10.30 a.m. on the said date either personally or through your authorized counsel, for submitting your claim or otherwise the matter will be adjudicated as per law

Hence, this Notice.
(BY ORDER OF THE COURT)
(D.ANIL KUMAR), Advocate
Flat No.303 A, Om Sai Swathi Avenue, Barkatpura, Hyderabad-27.

(c) eenadu

కుత్బుల్లాపూర్



జీడిమెట్లలో అన్నదానం

పేట్‌బషీరాబాద్, న్యూస్‌టుడే: జీడిమెట్ల గ్రామంలోని దుర్గామాత ఆలయం వద్ద అమావాస్యను పురస్కరించుకుని వాసవి సేవాదళ్ సుచిత్ర, కొంపల్లి ప్రతినిధులు బుధవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వారు దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వాసవి సేవాదళ్ సుచిత్ర, కొంపల్లి ప్రతినిధులు పాల్గొన్నారు.

రక్తదానానికి ముందుకు రావాలి

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: జగద్గిరిగుట్టలోని రాజీవ్‌గృహకల్ప కాలనీ వార్డు కార్యాలయంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని భాగ్యలక్ష్మి ఫౌండేషన్, అంజనీపుత్ర ఇన్‌ఫ్రాటెక్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కొలను హనుమంతరెడ్డి, భాజపా ఇన్‌ఛార్జి శేఖర్‌యాదవ్ ప్రారంభించారు. పలువురు యువకులు రక్తదానం చేశారు. రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. కార్పొరేటర్ రావుల శేషగిరి, నేతలు గణేష్, దుర్గాప్రసాద్, దేవేందర్, స్వాతి, నిర్వాహకులు మాణిక్యాచారి పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న యువకులు

మహాత్ముని బోధనలు అనుసరణీయం

మహాత్ముడి బోధనలు అనుసరణీయమని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం షాపూర్‌నగర్ ప్రధాన రహదారిలోని గాంధీజీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. మహాత్మాగాంధీ గొప్ప అహింసావాది అని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి ఆర్యవైశ్య సంఘం భవనంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆయన మాట్లాడారు. రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్‌లో స్థానిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు జల్ల రాములు అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల, దుండిగల్, షాపూర్‌నగర్, నిజాంపేట, పేట్‌బషీరాబాద్



షాపూర్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్, నాయకులు



నివాళులర్పిస్తున్న డీవైఎఫ్‌ఐ ప్రతినిధులు



సుభాష్‌చంద్రబోస్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్



జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ వద్ద కార్పొరేటర్ జగన్



నిజాంపేట నగర పాలక సంస్థలో మేయర్ నీలారెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్‌యాదవ్, కార్పొరేటర్లు, అధికారులు



నిజాంపేట రాజీవ్ గృహకల్ప సముదాయంలో కాంగ్రెస్ నేత కొలను శ్రీనివాస్‌రెడ్డి తదితరులు



జీడిమెట్ల గ్రామంలో కాంగ్రెస్ నియోజకవర్గ బాధ్యుడు కొలను హనుమంతరెడ్డి, డప్పుల శ్రవణ్‌కుమార్ తదితరులు



కొంపల్లిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బైర ప్రశాంత్‌గౌడ్, జెమ్మి దేవేందర్ తదితరులు



మున్సిపల్ కార్యాలయంలో కొంపల్లి మున్సిపల్ ఛైర్మన్ శ్రీశైలం యాదవ్, కమిషనర్ శ్రీహరి తదితరులు



దుండిగల్ పురపాలక కార్యాలయంలో కమిషనర్ సత్యనారాయణ తదితరులు



శంభీపూర్‌లో ఎమ్మెల్సీ రాజు



దూలపల్లి పీఏసీఎస్ కార్యాలయం వద్ద పీఏసీఎస్ ఛైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ రవీందర్‌రెడ్డి



గాంధీనగర్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తదితరులు



కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో సన్మానం పొందిన పారిశుద్ధ్య కార్మికులతో ఉప కమిషనర్ నర్సింహ

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

దుండిగల్, న్యూస్‌టుడే: బౌరంపేట చౌరస్తా నుంచి స్థానిక శివాజీ విగ్రహం వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను బుధవారం అధికారులతో కలిసి స్థానిక నాయకులు పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేపట్టాలని గుత్తేదారుకు సూచించారు. కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ బాల్‌రెడ్డి, పురపాలిక ఏఈ సురేందర్‌నాయక్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ బాల్‌రెడ్డి

సామాజిక సేవలో భాగస్వాములు కావాలి

దుండిగల్, న్యూస్‌టుడే: చదువుతోపాటు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని ఎంఎల్‌ఆర్ఐటీ కళాశాల ఛైర్మన్ లక్ష్మణ్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. దుండిగల్‌లోని సదరు కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ డేను ఘనంగా నిర్వహించారు. జాతీయ సేవా పథకంలో రెండేళ్లు పూర్తి చేసుకొని గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించిన విద్యార్థులకు ఆయన ధ్రువపత్రాలను అందజేశారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఇటీవల నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, డీన్ రాధిక, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో ఎంఎల్‌ఆర్ఐటీ కళాశాల ఛైర్మన్ లక్ష్మణ్‌రెడ్డి

బౌరంపేటలో వీధి కుక్కల పట్టివేత

దుండిగల్, న్యూస్‌టుడే: బౌరంపేటలో బుధవారం ఉదయం బాలుడిపై వీధి కుక్క దాడి చేసిన నేపథ్యంలో అధికారులు స్పందించారు. పురపాలిక కమిషనర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో బ్లూ క్రాస్ సొసైటీ సభ్యులు స్థానికంగా ఉన్న వీధి కుక్కలను పట్టుకున్నారు. అనంతరం కుక్కలకు సంతానోత్పత్తి కలుగకుండా ఆపరేషన్ చేయడంతోపాటు యాంటీ రేబిస్ టీకాలను వేయనున్నట్లు పురపాలిక అధికారులు తెలిపారు.



శునకాలను పడుతున్న బ్లూ క్రాస్ సొసైటీ సభ్యులు

మోర్చా ప్రతినిధికి సన్మానం

కొంపల్లి (పేట్‌బషీరాబాద్): మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఇటీవల నియమితులైన సరితారావును కొంపల్లిలోని నివాసంలో బుధవారం భాజపా నేతలు సన్మానించారు. భాజపా నేతలు రాజిరెడ్డి, అసెంబ్లీ కోకన్వీనర్ పొత్తూరి శివాజీరాజు, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి సతీష్‌సాగర్, కొంపల్లి పట్టణ భాజపా శాఖ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మహిళా మోర్చా నేత మాధురి పాల్గొన్నారు.

విటీ లీక్స్ పుస్తకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

ఈనాడు- హైదరాబాద్: సీనియర్ పాత్రికేయుడు సాయి శేఖర్ రచించిన విటీ లీక్స్ పుస్తకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. 1988 నుంచి పాత్రికేయుడిగా తన అనుభవాలతో ఈ పుస్తకాన్ని రచించారు. కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

తరచూ లీకేజీ.. తాగునీరు కలుషితం

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: గాజులరామారం సర్కిల్ పరిధిలో నీటి వృథాకు అడ్డుకట్ట పడడం లేదు. నిత్యం విలువైన తాగునీరు రోడ్డుపాలవుతోంది. దేవేందర్‌నగర్‌లోని నీటి ఉపరితల ట్యాంకు నిర్మించారు. అక్కడి నుంచి గాజులరామారం ప్రధాన రహదారి మీదుగా ప్రధాన పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. దీని ద్వారా గాజులరామారం ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న గాజులరామారం, దేవేందర్‌నగర్, సంజయ్‌గాంధీనగర్, నెహ్రూనగర్, మార్కండేయనగర్, ఇందిరానగర్, హెచ్ఏఎల్‌కాలనీ, శ్రీనివాసనగర్ కాలనీ ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తారు. ప్రధాన రహదారిపై ఏర్పాటుచేసిన ప్రధాన పైపులైన్ ద్వారా నీరు బస్తీలకు సరఫరా అవుతోంది.



మరమ్మతుల కోసం తవ్విన గుంత

నిత్యం ఏదో ఒక ప్రాంతంలో..

ప్రధాన పైప్‌లైన్ ద్వారా బస్తీలకు సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసిన వాల్వ్‌ఛాంబర్లు శిథిలం కావడంతో తరచూ లీకేజీలు ఏర్పడుతున్నాయి. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో లీకేజీలు సర్వసాధారణంగా మారాయి. గాజులరామారం రోడ్డులోనే ప్రతిరోజు కనీసం మూడు నుంచి నాలుగు ప్రాంతాల్లో లీకేజీలు ఏర్పడి తాగునీరు వృథా అవుతోంది.



గాజులరామారం ప్రధాన రహదారిలో సూచిక

మరమ్మతుల కోసం తవ్వకాలు..

లీకేజీల మరమ్మతుల కోసం తరచూ ఏదో ఒక ప్రాంతంలో తవ్వకాలు చేపడుతున్నారు. లీకేజీల వల్ల తాగునీటి పైపులైన్లలో మురుగు చేరి పలు బస్తీలకు కలుషిత జలాలు సరఫరా అవుతున్నాయి. ఇటీవల గాజులరామారం డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్‌లో మూడు నెలలపాటు కలుషిత నీరు సరఫరా అయ్యింది. సూరారం డివిజన్ పరిధిలోని కళావతినగర్, సంజయ్ గాంధీనగర్‌లలో కలుషిత జలాలు సరఫరా అయ్యాయని ఆయా ప్రాంతాల ప్రజలు పేర్కొన్నారు.

నిజాంపేట మున్సిపల్ కమిషనర్‌కు హైకోర్టు ముందస్తు బెయిలు

ఈనాడు, హైదరాబాద్: అక్రమ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేసి ప్రోత్సహించారన్న కారణంగా హైడ్రా ఫిర్యాదుతో సైబరాబాద్ పోలీసులు నమోదు చేసిన కేసులో నిజాంపేట మున్సిపల్ కమిషనర్ పి.రామకృష్ణారావుకు హైకోర్టు ముందస్తు బెయిలు మంజూరు చేసింది. రెండు వారాల్లో పోలీసుల ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. రూ.20 వేలు వ్యక్తిగత బాండ్‌తోపాటు అంతే మొత్తానికి మరో రెండు పూచీకత్తులు తీసుకొని విడుదల చేయాలని పోలీసులను ఆదేశించింది. ప్రతి శనివారం ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య 8 వారాలపాటు లేదంటే అభియోగపత్రం దాఖలు చేసేదాకా పోలీసుస్టేషన్‌లో హాజరుకావాలని రామకృష్ణారావుకు ఉత్తర్వులు జారీ చేసింది. సాక్ష్యాలను తారుమారు చేయడం, సాక్షులను బెదిరించడం వంటివి చేయరాదని షరతులు విధించింది. ఎర్రకుంట బఫర్‌జోన్‌లో, ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలకు అనుమతించారన్న కారణంగా హైడ్రా ఫిర్యాదుతో నమోదైన కేసులో ముందస్తు బెయిలు మంజూరు చేయాలంటూ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపు న్యాయవాది వి.సురేందర్‌రావు వాదనలు వినిపిస్తూ 1000 చదరపు గజాలలోపు స్థలాలకే అనుమతులు మంజూరుచేసే పరిధి పిటిషనర్‌కు ఉంటుందన్నారు. అదనపు అంతస్తులు తదితరాలన్నింటికీ హెచ్ఎండీఏనే అనుమతులు మంజూరు చేయాలన్నారు. సర్వే నం.48, 49లలో ఎర్రకుంట బఫర్‌జోన్ ఉందని, అనుమతులు మంజూరు చేసేముందు దీన్ని పరిశీలించాలంటూ పిటిషనర్ హెచ్ఎండీఏకు లేఖ రాశారన్నారు. ఈ లేఖ ఆధారంగా హెచ్ఎండీఏ మ్యాప్స్ ఇన్‌ఫ్రా నిర్మాణాలను నిలిపివేయాలని ఆదేశించిందన్నారు. కమిషనర్ అయిన పిటిషనర్ నోటీసు ఇచ్చారని, మ్యాప్స్ ఇన్‌ఫ్రా ఈ నోటీసుపై హైకోర్టును ఆశ్రయించి అధికారులు జోక్యం చేసుకోరాదంటూ మధ్యంతర ఉత్తర్వులు తెచ్చుకున్నారన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామచంద్రారెడ్డి వాదనలు వినిపిస్తూ అక్రమ నిర్మాణాలకు ప్రోత్సహించారని, దర్యాప్తు జరుగుతున్నందున బెయిలు మంజూరు చేయరాదన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి పిటిషనర్ లేఖతోనే హెచ్ఎండీఏ నిర్మాణాలను నిలిపివేసిందని, హైకోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా నిర్మాణాల్లో పిటిషనర్ జోక్యం చేసుకోజాలరన్నారు. అందువల్ల ఈ కేసులో పిటిషనర్ ముందస్తు బెయిలుకు అర్హుడంటూ, షరతులతో బెయిలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఉద్యానంలో షెడ్డు నిర్మాణంపై అభ్యంతరాలు

నిజాంపేట, న్యూస్‌టుడే: పార్కు ఆవరణలో షెడ్డు నిర్మాణంపై స్థానికులు అభ్యంతరం తెలిపారు. ప్రగతినగర్‌లోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పార్కు ఉంది. ఇందులో నిజాంపేట నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులు జరిగాయి. కొందరు వ్యక్తులు అందులో చేపడుతున్న షెడ్డు నిర్మాణంతో ఇబ్బందులు తలెత్తే అవకాశాలున్నాయని పేర్కొంటున్నారు. దీనిపై తాము ఇప్పటికే నగర పాలక అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు స్థానికులు బుధవారం నిరసనకు దిగారు.

దేవీశరన్నవరాత్రి ఉత్సవాలకు ఆలయాలు ముస్తాబు

పేట్‌బషీరాబాద్, న్యూస్‌టుడే: దేవీశరన్నవరాత్రి ఉత్సవాలకు దుర్గామాత ఆలయాలు ముస్తాబవుతున్నాయి. వేడుకలు గురువారం నుంచి ఈ నెల 11 వరకు కొనసాగుతాయి. కుత్బుల్లాపూర్‌లోని వేణుగోపాలస్వామి ఆలయం, పద్మానగర్ ఫేస్-2లోని గంగాలలితా కామేశ్వరీ సమేత సిద్ధేశ్వరాలయం, శ్రీదుర్గా ఎస్టేట్స్ కాలనీలోని దుర్గామాత ఆలయం, బౌద్ధనగర్‌లోని సాయి సన్నిధానం, ప్రాగాటూల్స్ కాలనీలోని కనకదుర్గామాత ఆలయంలో ఏర్పాట్లు చేస్తున్నారు. కొంపల్లి మున్సిపాలిటీలోని నోబుల్‌పార్కులో సరస్వతి ఉపాసకులు రవిచంద్రశర్మ ఆధ్వర్యంలో ఉత్సవాల నిర్వహణకు సన్నాహాలు చేశారు.

చింతల్‌లో దసరా, దీపావళి ఉత్సవ్ మేళా ప్రారంభం

జీడిమెట్ల, న్యూస్‌టుడే: కుత్బుల్లాపూర్ చౌరస్తా మున్సిపల్ మైదానంలో బుధవారం రాత్రి దసరా, దీపావళి ఉత్సవ్ మేళాను నిర్వాహకులు అలీ భాయ్, వలీ మహమ్మద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటా ఓ ప్రత్యేకమైన థీమ్‌తో మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. చిన్నారులను ఆకర్షించే జాయింట్ వీల్, ఆట పరికరాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వస్త్ర ప్రదర్శనలు, ఫుడ్ స్టాల్స్ ఉంటాయని పేర్కొన్నారు. ప్రతిరోజూ సాయంత్రం 5 నుంచి రాత్రి 11 గంటల వరకు మేళా కొనసాగుతుందని చెప్పారు.



మేళాను ప్రారంభిస్తున్న నిర్వాహకులు అలీభాయ్, వలీ మహమ్మద్.

మానసిక ఒత్తిడితో లా విద్యార్థి ఆత్మహత్య

పేట్‌బషీరాబాద్, న్యూస్‌టుడే: మానసిక ఒత్తిడితో లా విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. పేట్‌బషీరాబాద్ ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... అల్వాల్‌కు చెందిన దుండిగల్ నవీన్ రాహుల్ రాజు(21) కుటుంబ సభ్యులతో కలిసి కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాసనగర్‌లో నివాసం ఉంటున్నాడు. అతడు ప్రైవేటులా కళాశాలలో నాలుగో సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం ఉదయం 8 గంటలకు చదువుకుంటానని తన గదిలోకి వెళ్లి ఉరేసుకున్నాడు. కుటుంబ సభ్యులు సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మాంసం విక్రయించిన దుకాణ నిర్వాహకులపై కేసు

నిజాంపేట, న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా మాంసం విక్రయించిన దుకాణ నిర్వాహకులపై కేసు నమోదైంది. ప్రగతినగర్‌లోని ఇన్‌కాయిస్ చౌరస్తాలో 'గోదావరి కట్స్'లో మాంసం, చికెన్, చేపలు వంటివి విక్రయిస్తారు. బుధవారం గాంధీ జయంతిన వాటి విక్రయాలు చేపట్టారు. కొనుగోలుదారులు పెద్దఎత్తున రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు విక్రయాలను నిలిపివేయించారు. యాజమాన్యంపై కేసు నమోదు చేసినట్లు సీఐ జె.ఉపేందర్‌యాదవ్ తెలిపారు.

పూల పండగ.. సంబురం దండిగ

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బుధవారం బతుకమ్మ సంబురాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి. మహిళలు, యువతులు, చిన్నారులు ఆడి పాడారు. నిర్వాహకులు ఆయా ప్రాంతాల్లో ఏర్పాట్లు చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక కొలనుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. -న్యూస్‌టుడే, బృందం



స్ప్రింగ్‌ఫీల్డ్ కాలనీలో..



బౌరంపేట సింహపురి కాలనీలో..



జాస్మిన్ గార్డెన్స్‌లో..



చిత్తారమ్మ దేవాలయం వద్ద..



షాపూర్‌నగర్ ఉషోదయ టవర్స్‌లో..



బాచుపల్లి కేఆర్‌సీఆర్ కాలనీలో..



నిజాంపేట వజ్ర ప్రతీక్‌లో..



ప్రగతినగర్ ఎన్ఆర్ఐ కాలనీలో..



బ్యాంకు కాలనీలోని నాయకీ హైస్కూల్‌లో..



సుభాష్‌నగర్ వివేకానంద విద్యామందిర్‌లో ..



నార్త్ సిటీ పాఠశాలలో...



శ్రీసాయి విద్యానికేతన్‌లో...

ముగ్గురు సైబర్ మోసగాళ్ల అరెస్టు

ఎండాడ (విశాఖపట్నం): మనీ లాండరింగ్ కేసులో చిక్కుకున్నట్లు ఓ వ్యక్తిని బెదిరించిన ముగ్గురిని విశాఖ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. వివరాలిలా.. నగరానికి చెందిన వ్యక్తికి ఓ బెదిరింపు ఫోన్‌కాల్ వచ్చింది. హైదరాబాద్‌కు చెందిన మనీ లాండరింగ్ కేసులో హాజరు కావాలని సమాచారం. అతడు హుటాహుటిన హైదరాబాద్ వెళ్లగా.. హోటల్‌లో ఒంటరిగా ఉండాలని అగంతుకులు సూచించారు. తాము సూచించిన ఖాతాకు రూ.16.50 లక్షలు పంపించాలనడంతో ఆ మేరకు జమ చేశారు. తర్వాత మోసపోయానని గ్రహించి బాధితుడు సైబర్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు హైదరాబాద్‌కు చెందిన ఉదయకిరణ్, మోహనరెడ్డి, మల్లికార్జున్‌లను అరెస్ట్ చేసి విశాఖ తీసుకొచ్చి రిమాండ్‌కు తరలించారు. నిందితులపై వేర్వేరు రాష్ట్రాల్లో 8 కేసులు ఉన్నట్లు సైబర్ పోలీసులు పేర్కొన్నారు.

చెస్ విజేతలు చిద్విలాష్, సంస్కృతి

హైదరాబాద్, ఈనాడు: వారాస్ చెస్ అకాడమీ నిర్వహించిన ఓపెనర్ ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్లో చిద్విలాష్, సంస్కృతి విజేతలుగా నిలిచారు. బుధవారం జరిగిన పోటీల్లో చిద్విలాష్ ఓపెన్ విభాగంలో 6 పాయింట్లతో అగ్రస్థానం సాధించగా.. సంస్కృతి మహిళల విభాగంలో 4.5 పాయింట్లతో టైటిల్ అందుకుంది. అండర్-7 బాలుర విభాగంలో చేతన్ కార్తికేయ (3.5 పాయింట్లు), బాలికల్లో అన్విత పువ్వాల (3).. అండర్-9 బాలుర విభాగంలో వెంకట సాత్విక్ (4), బాలికల్లో అక్షర కళ్యాణి (3).. అండర్-11 బాలికల్లో షాన్ కంది (5), బాలికల్లో శ్రీ వర్షిణి తన్మయి (2.5).. అండర్-13 బాలుర విభాగంలో చల్లా సహర్ష (5), బాలికల్లో సాయి సుశీల (4).. అండర్-15 బాలుర విభాగంలో ప్రణయ్ ఆకుల (5), బాలికల్లో గాదె శరణ్య (3) విజేతలుగా నిలిచారు.

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE CUM IV M.M. MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: UPPAL/ LB.NAGAR
O.S. No: 178 OF: 2023

Between:
Smt. Bommapalli @ E. Seetha Rajya Lakxmi. ...Plaintiff
And
Bijili Satyanarayana, S/o. B. Narsimha & Others ...Defendants

To.
D1. Bijili Satyanarayana S/o B. Narsimha, Aged about: 52 years, Occ. Govt Service, R/o. Edulabad (V), Ghatkesar (M), Medchal-Malkajgiri District.
D2. B. Murali Krishna S/o B.Narasimha, Aged about: 41 years, Occ: Business R/o. Edulabad (V), Ghatkesar (M), Medchal - Malkajgiri District.
D6. Ranga Balaiah, S/o. Late Jangaiah, Aged about 62 years, Occ. Business, R/o. H.No.49-128/16/E, Plot No.34/A, Kalpana Society, Ganesh Nagar, Near Amma Bhagvan Temple, Chintal, HMT Township, Hyderabad.

Please take notice in the above said suit **O.S. No. 178 OF 2023** has been filed by the Plaintiffs, praying the Hon'ble Court to Suit For Declaration to declare the Registered Sale Deeds bearing Document Nos. 759 of 1995 Dated: 24-08-1995 & Consequential Registered Sale Deeds Bearing Document Nos. 1785 of 2002 Dated 09-03-2002, 1786 of 2002 Dated 09-03-2022, 1788 of 2002 Dated 09-03-2002 & AGPA Bearing Document No. 3023 Of 2020 Dated 09-06-2020 As Null And Void And Not Binding on The Plaintiff The Hon'ble Court has posted the said matter to **Dated: 21-10-2024.** If you have any objections in this regard please appear before the Hon'ble Prl Junior Civil Judge Cum IV MM Medchal- Malkajgiri District Court, at L.B.Nagar by 10.30 A.M. on 21-10-2024 by person or through your counsel failing which the matter shall be decided in your absence basing on the merits of the case.

SUIT SCHEDULE PROPERTY

All that the land bearing Sy.Nos. 883 admeasuring Ac.0-33 gts. and Ac. 0-32 gts. in Sy.No. 884 total admeasuring Ac.1-25 gts Situated at Edulabad Village. Ghatkesar Mandal. Medchal-Malakjgiri District, Telangana State, **and bounded by: North:** Land of Gondegoni Mallaiah **South:** Sy.No. 885 and 886, **East:** Land of Gudepu Anjaneyulu **West:** Sy.No.878.

Sd/- **M. RAMA SITA,** Advocate
H.No. 3-2-106, Road No.4,
Satavahana Nagar Colony, L.B. Nagar,
Hyderabad-500074. **Ph: 9949098172**

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE CUM IV M.M. MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: UPPAL/L.B.NAGAR
IA.No. 60 OF: 2023
IN
O.S. No: 178 OF: 2023

Between:
Smt. Bommapalli @ E. Seetha Rajya Lakxmi. ...Petitioner/Plaintiff
And
Bijili Satyanarayana. S/o. B. Narsimha & Others ...Respondents/Defendants

To.
R1. Bijili Satyanarayana S/o B. Narsimha, Aged about: 52 years, Occ. Govt Service, R/o. Edulabad (V), Ghatkesar (M), Medchal-Malkajgiri District.
R2. B. Murali Krishna S/o B.Narasimha, Aged about: 41 years, Occ: Business, R/o. Edulabad (V), Ghatkesar (M), Medchal -Malkajgiri District.
R6. Ranga Balaiah, S/o. Late Jangaiah, Aged about 62 years, Occ. Business, R/o. H.No.49-128/16/E, Plot No.34/A. Kalpana Society, Ganesh Nagar, Near Amma Bhagvan Temple, Chintal, HMT Township, Hyderabad.

Please take notice in the above I.A.No. 60 OF: 2023 in O.S. No. 178 OF 2023 has been filed by the Petitioners / Plaintiffs, For Declaration to declare the Registered Sale Deeds & Consequential Registered Sale as Null And Void and not binding on the plaintiff. And I.A. No. 60/2023 is filed for not alienate the petition schedule property in favour of third parties till disposal of the suit. The Hon'ble Court has posted the said I.A.No. 60/2023 to Dated: 21- 10-2024. If you have any objections in this regard please appear before the Hon'ble Prl. Junior Civil Judge Cum IV MM Medchal-Malkajgiri District Court, at L.B.Nagar by 10.30 A.M. on 21-10-2024 by person or through your counsel failing which the matter shall be decided in your absence basing on the merits of the case.

PETITION SCHEDULE PROPERTY

All that the land bearing Sy.Nos. 883 admeasuring Ac.0-33 gts. and Ac. 0-32 gts. in Sy.No. 884 total admeasuring Ac.1-25 gts. Situated at Edulabad Village, Ghatkesar Mandal. Medchal-Malakjgiri District, Telangana State, and bounded by: North: Land of Gondegoni Mallaiah; South: Sy.No. 885 and 886; East: Land of Gudepu Anjaneyulu; West: Sy.No.878.

Sd/- **M. RAMA SITA,** Advocate
H.No. 3-2-106, Road No.4,
Satavahana Nagar Colony, L.B. Nagar,
Hyderabad-500074. **Ph: 9949098172**

(c) eenadu

దసరా ఉత్సవాలు.. ట్రాఫిక్ మళ్లింపు

విజయవాడ మీదుగా నడిచే వాహనాల రాకపోకల్లో మార్పులు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాల సందర్భంగా.. నగరం మీదుగా వెళ్లే వాహనాలను దారి మళ్లిస్తున్నట్లు ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు తెలిపారు. ఆంక్షలు బుధవారం నుంచి అమలులోకి వచ్చాయి. ఈనెల 13 వరకు ఉంటాయి.

భారీ, చిన్న వాహనాలు ఇలా వెళ్లాలి..

● హైదరాబాద్ నుంచి చెన్నై వెళ్లే భారీ వాహనాలను నార్కెట్‌పల్లి, నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, పిడుగురాళ్ల, అద్దంకి, మేదరమెట్ల మీదుగా చెన్నైకు మళ్లిస్తారు. చిన్న వాహనాలను ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, స్వాతి కూడలి, కనకదుర్గా పైవంతెన, కృష్ణలంక, కనకదుర్గమ్మ వారధి, తాడేపల్లి మీదుగా చెన్నైకు మళ్లిస్తారు. తిరుగు ప్రయాణంలో ఇదే మార్గంలో వెను తిరుగుతాయి.

● హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే భారీ వాహనాలను ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, మైలవరం, నూజివీడు, హనుమాన్‌జంక్షన్, ఏలూరు మీదుగా విశాఖపట్నం వైపు మళ్లిస్తారు. అదే విధంగా చిన్న వాహనాలను ఇబ్రహీంపట్నం, గొల్లపూడి వై.కూడలి, కబేలా సెంటర్, సీవీఆర్ పైవంతెన, పైపులరోడ్డు, కండ్రిక, బోడపాడు ఆర్‌యూబీ, ఔటర్ రింగ్‌రోడ్డు, ముస్తాబాద, చిన అవుటపల్లి మీదుగా విశాఖపట్నం మళ్లిస్తారు. తిరుగు ప్రయాణంలో ఇదే మార్గంలో వెను తిరుగుతాయి.



పందిరి సాగు.. కాకర బాగు

నేలపై ఆకుపచ్చ తివాచీ పరిచినట్లు కనిపిస్తున్న ఈ చిత్రం రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కవాడిపల్లి గ్రామంలో దర్శనమిస్తోంది. గ్రామానికి చెందిన కందాడి కృష్ణారెడ్డి తన పొలంలో కాకర తోటను పందిరి వేసి సాగు చేస్తున్నారు. కవాడిపల్లి - బలిజగూడ రహదారి పక్కన ఆయన పొలంలోని కాకర తోట ఇలా ఆకు పచ్చ తివాచీ పరిచినట్లు కనువిందు చేస్తోంది. – అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే

డెంగీ లక్షణాలతో విద్యార్థిని మృతి



చెన్నారావుపేట, న్యూస్‌టుడే: డెంగీ లక్షణాలతో విద్యార్థిని మృతిచెందింది. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లిలో బుధవారం చోటు చేసుకుంది. సంగెం దేవేందర్, రమ దంపతుల కుమార్తె కల్యాణి(22) హైదరాబాద్‌లోని అమీర్‌పేటలో ఉంటూ ఓ కోచింగ్ సెంటర్‌లో ప్రభుత్వ ఉద్యోగాల కోసం కోచింగ్ తీసుకుంటోంది. ఆమెకు కొన్ని రోజుల క్రితం జ్వరం రావడంతో స్వగ్రామానికి వచ్చింది. హనుమకొండలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా డెంగీ వచ్చినట్లు వైద్యులు నిర్ధారించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది.

వీధి కుక్క దాడి.. బాలుడికి తీవ్ర గాయం



జశ్వంత్

దుండిగల్, న్యూస్‌టుడే: వీధి కుక్క దాడిలో బాలుడికి తీవ్ర గాయమైంది. దుండిగల్ పురపాలిక పరిధిలోని బౌరంపేటకు చెందిన జేమ్స్ కుమారుడు జశ్వంత్(7) స్థానిక ఇంగ్లిష్ స్కాలర్ స్కూల్‌లో రెండో తరగతి చదువుతున్నాడు. బుధవారం ఉదయం బాలుడు ఇంటి నుంచి నడుచుకుంటూ కిరాణ దుకాణానికి బయలుదేరాడు. మార్గమధ్యలో వీధి శునకం దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. తొడ భాగంలో కండ ఊడి పడింది. స్థానికులు కేకలు వేయడంతో అది పారిపోయింది. తీవ్ర రక్త స్రావం కావడంతో బాలుడిని అంబులెన్స్‌లో సూరారంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

ఇన్‌స్టాగ్రామ్ ప్రేమ.. ఇక్కట్లలో హైదరాబాద్ యువతి

కలబురగి, న్యూస్‌టుడే: ఇన్‌స్టాగ్రామ్‌లో 5 నెలల కిందట పరిచయమైన హైదరాబాద్ యువతి (24) బుధవారం ఇచ్చిన ఫిర్యాదుతో యల్లాలింగ (28) అనే కేఎస్‌ఆర్‌పీ కానిస్టేబుల్ చిక్కుల్లో పడ్డాడు. అతనిపై కర్ణాటకలోని కలబురగి మహిళా పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమై ఫోన్లలో మాట్లాడుకునేవారు. వివాహం చేసుకుంటానని నమ్మించి ఆమెను హైదరాబాద్ నుంచి కలబురగికి ఆగస్టు 13న పిలిపించుకున్నాడు. ఆమెను బస్టాండ్ సమీపంలోని ఒక లాడ్జ్‌లో ఉంచాడు. వివాహం చేసుకుంటున్నాం కదా అని అంటూనే ఆమె ఇష్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించాడు. వాంఛలన్నీ తీర్చుకున్నాడు. తనకు హుమ్నాబాద్‌లో బందోబస్తు ఉందని చెప్పి ఆమెను అక్కడే వదిలి వెళ్లి తిరిగి రాలేదు. ఫోన్ చేసినా స్పందించలేదు. వివాహానికి తల్లిదండ్రులు ఒప్పుకోవడం లేదని, కట్నం ఇస్తేనే వివాహం చేసుకుంటానని చెప్పడంతో ఆమె కంగు తింది.

రెస్టారెంట్లలో అపరిశుభ్రత

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: మియాపూర్‌లోని పలు హోటళ్లు అపరిశుభ్రంగా ఉన్నాయని ఆహార భద్రతాధికారులు తెలిపారు. వంటగది ఆవరణలో సాలెపురుగులు, బొద్దింకలు సంచరిస్తున్నట్లు పేర్కొన్నారు. అతిథి రెస్టారెంట్, అంగార రెస్టారెంట్, కోడికూర చిట్టిగ్యారే రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించినట్లు ఆహార భద్రతాధికారులు బుధవారం ఎక్స్‌లో వెల్లడించారు. ఆహార పదార్థాలలో రోజ్‌వాటర్, కాస్మొటిక్స్, రిఫ్రిజిరేటర్‌లలో నిల్వ ఉంచిన పదార్థాలు, నూడుల్స్ ప్యాకెట్లకు, పలు ఆహార పదార్థాలకు లేబుల్స్ లేకుండా వాడుతున్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. నాన్‌వెజ్ ఫుడ్ ఐటమ్స్‌లో సింథటిక్ కలర్స్ వాడినట్లు వివరించారు. ఫుడ్ సేఫ్టీ లైసెన్స్‌లు ప్రదర్శించలేదని తెలిపారు. మెడికల్ ఫిట్‌నెస్, పెస్ట్ కంట్రోల్ రికార్డులు అందుబాటులో లేవని, వంట గదులు అపరిశుభ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు.

కాసులపై ఆశతో..

జైలు ఊచలు!



సైబర్ మాయగాళ్ల వలలో నగర యువత

బతుకుదెరువుకు వరంగల్ నుంచి నగరం చేరిన యువకుడు. పనిచేసేచోట పరిచయమైన వ్యక్తికి తన బ్యాంకు ఖాతా నంబరు ఇచ్చాడు. అందులో జరిగే లావాదేవీలపై అతడు ప్రతినెలా రూ.5వేలు కమీషన్‌గా ఇచ్చాడు. ఖాతా అద్దెకిచ్చినందుకు డబ్బు వస్తుందనే ఉద్దేశంతో మరికొందరు ఆసక్తి చూపారు. కొద్దిరోజుల తరువాత పోలీసుల ఫోన్‌కాల్ రావడంతో ఉలిక్కిపడ్డారు.. పాతబస్తీకి చెందిన ఇంజినీరింగ్ పట్టభద్రుడు తన బ్యాంకు ఖాతా ద్వారా అక్రమ లావాదేవీలు నిర్వహిస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తనిఖీల్లో దొరికాడు. భారతీయ కరెన్సీని క్రిప్టోగా మార్చి విదేశాలకు చేరవేస్తున్నట్టు నిర్ధారించారు. రూ.5.3కోట్ల నగదు స్తంభింపజేశారు. ఇవి ఉదాహరణలు మాత్రమే. బ్యాంకు ఖాతాలను అద్దెకిచ్చిన వారిలో సుమారు 100 మంది నగరానికి చెందినవారే.

విదేశాల్లో కేటుగాళ్లు.. సింగపూర్, కంబోడియా, థాయ్‌లాండ్, చైనా తదితర దేశాలు కేంద్రాలుగా నేరగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు. పెట్టుబడులు, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, ఫెడెక్స్ మాయలతో కొట్టేసిన సొమ్మును నిల్వ చేసేందుకు భారతీయుల బ్యాంకు ఖాతాలు ఉపయోగించుకుంటున్నారు. మోసపూరితంగా సంపాదించిన నగదును ఆయా వాటిల్లో నిల్వచేస్తున్నారు. ఈ నగదును నేరుగా విదేశీ బ్యాంకు ఖాతాలకు చేరవేసే అవకాశం లేకపోవడంతో క్రిప్టోగా మారుస్తున్నారు. హవాలా రూపంలో విదేశాలకు తరలిస్తున్నారు. గతేడాది సుమారు రూ.4వేల కోట్ల నగదును క్రిప్టోగా చైనాకు పంపినట్టు పోలీసులు గుర్తించారు.

అసలు సూత్రధారులెక్కడ?

మాయగాళ్లు.. సహకరించే దళారులు విదేశాలనుంచే చక్రం తిప్పుతున్నారు. ఏజెంట్ల సహకారంతోనే రూ.కోట్లు కొట్టేస్తున్నారు. సైబర్ బాధితులు వెంటనే ఫిర్యాదు చేసినప్పుడే ఆయా ఖాతాలను ఫ్రీజ్ చేస్తున్నారు. క్రిప్టోగా మారి దేశం దాటిన నగదును తేవడం పోలీసులకు సవాల్‌గామారుతోంది. క్రిప్టో రూపంలో లావాదేవీలు నిర్వహించాక వాటి ఆనవాళ్లు గుర్తించటం తేలిక కాదంటున్నారు.

ఈనాడు, హైదరాబాద్

గుర్తించేదెలా..

బయటకు పంపేదెలా?



ఇటీవల నగర పోలీసులు అరెస్ట్ చేసిన నైజీరియన్లు

• నగరంలో అక్రమంగా విదేశీయుల మకాం
• డ్రగ్స్ స్మగ్లింగ్, సైబర్ నేరాల్లో వారిదే హవా

సైబర్‌మోసాలు, వ్యభిచార కార్యకలాపాలు, నకిలీ యాప్‌లు, డ్రగ్స్ రవాణా అన్నింటా విదేశీయులే ప్రధాన సూత్రధారులు. జైలుకు పంపితే బయటకు రాగానే మళ్లీ అదే దందా. బలవంతంగా వారిని స్వదేశానికి పంపేద్దామంటే నగరంలో ఎక్కడ మకాం వేశారో పసిగట్టడం సమస్యగా మారింది. నకిలీ పాస్‌పోర్టులు, పేర్లతో తిరుగుతున్నారు. వ్యాపార, పర్యాటక, ఎడ్యుకేషన్ వీసాలపై నైజీరియన్లు దేశంలోకి ప్రవేశించి ముంబయి, దిల్లీ, పుణె, హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో తిష్టవేస్తున్నారు. ఇటీవలే హెచ్‌న్యూ పోలీసులు కరడుగట్టిన డ్రగ్ స్మగ్లర్‌ను బలవంతంగా అతడి దేశానికి చేరవేశారు. ఇందుకు 4 నెలలు పట్టాయి. 10 ఏళ్లుగా వివిధ నగరాలు తిరుగుతూ ఏమార్చుతున్న ఇతడి అసలు పేరు గుర్తించేందుకు నగర పోలీసులు ఎంతగానో శ్రమించారు.

పోలీసులను ఏమార్చేందుకు

మూడేళ్లలో డ్రగ్స్ సరఫరా కేసుల్లో 31 మంది విదేశీయులను నగర పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో 90 శాతం మంది నైజీరియన్లే. గోవా, ముంబయి, బెంగళూరు నుంచి నగరానికి కొకైన్, హెరాయిన్, ఎల్ఎస్‌డీ బ్లాట్స్‌ను చేరవేస్తున్న 10 మంది డ్రగ్‌డాన్‌లను పోలీసులు కట్టడి చేశారు. వీరి వీసా, పాస్‌పోర్టు గడువు తీరినా ఇక్కడే ఉంటున్నారు. పోలీసుల తనిఖీల్లో పట్టుబడకుండా నకిలీ గుర్తింపుకార్డులతో దర్జాగా తిరుగుతున్నారు. నిత్యం ప్రాంతాలు మార్చుతూ ఏమార్చుతున్నట్టు ఓ పోలీసు అధికారి తెలిపారు. వివిధ శాఖల మధ్య సమన్వయలోపం అక్రమంగా ఉంటున్న విదేశీయులకు అస్త్రంగా మారిందన్నారు. బంజారాహిల్స్, టోలిచౌకి, బండ్లగూడజాగీర్, బాలాపూర్, బార్కస్, మాసబ్‌ట్యాంక్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాల్లో మకాం వేస్తున్నట్టు పోలీసులు నిర్ధారించారు. పగటి వేళల్లో వివిధ ప్రాంతాలు తిరుగుతూ రాత్రివేళకు గూటికి చేరుతున్నారు. తాము ఉంటున్న నివాసాల బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని కొత్తవాళ్ల కదలికలు, పోలీసుల తనిఖీలను గమనిస్తూ తప్పించుకుంటున్నట్టు సైబరాబాద్ పోలీసు అధికారి తెలిపారు.

ఈనాడు, హైదరాబాద్

చూపు లేకున్నా కృషి ఉంది



నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండలం, ముష్టిపల్లి గ్రామానికి చెందిన మల్లేశం (26) పుట్టుకతోనే చూపులేని దివ్యాంగుడు. చూపు లేకున్నా అవలీలగా రోజుకు రెండు ప్లాస్టిక్ బుట్టలు అల్లుతాడు. గద్వాల్ అంధుల పాఠశాలలో 10 వరకు చదువుకున్నాడు. సికింద్రాబాద్‌లో ఇంటర్, డిగ్రీని రికార్డింగ్ ద్వారా పాఠాలు వింటూ పూర్తి చేశాడు. తమ గ్రామంలో హోప్ ఫర్ స్పందన సంస్థ ఏర్పాటు చేయించిన దుకాణంలో బుట్టలు విక్రయిస్తున్నాడు. తల్లి బాలమ్మ (67), దివ్యాంగురాలైన భార్య మానస(23)లను పోషిస్తూ కుటుంబానికి ఆధారంగా మారాడు. హైదరాబాద్ నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో జరుగుతున్న ఎగ్జిబిషన్లో బుట్టలు అల్లుతూ.. చూపు లేకున్నా కృషి ఉంటే చాలని చెబుతున్నాడు మల్లేశం.

ఇనుమడించిన గాంధీ రూపం



హైదరాబాద్ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు, చిత్రకారుడు రమణారెడ్డి స్టీల్‌తో రూపొందించిన గాంధీ మహాత్ముడి శిల్పం ఇది. మాదాపూర్ స్టేట్ ఆర్ట్ గ్యాలరీ ప్రవేశ ద్వారం వద్ద కొలువుదీరిన శిల్పం ఒకవైపు కర్రతో నడుస్తూ... మరోవైపు తీక్షణంగా చూస్తున్నట్లున్న ప్రతి రూపం చూపరులను విశేషంగా ఆకట్టుకొంటోంది.

అనాథ యువతికి వివాహం



వధూవరులతో మత పెద్దలు

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: బుద్వేల్‌లోని అల్ఫోన్సా కరుణాలయంలో ఆశ్రయం పొందుతున్న అనాథ యువతి వివాహం బుధవారం అట్టహాసంగా జరిగింది. 2002లో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో సంవత్సరం వయసున్న క్రిష్టినాను రైల్వేపోలీసులు గుర్తించి అల్ఫోన్సాలో చేర్పించారు. అప్పటి నుంచి అక్కడే ఉన్న ఆమె ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్య, శామీర్‌పేటలో హైస్కూలు చదువు, కేరళలో ఇంటర్ చదివిందని నిర్వాహకుడు థామస్ తెలిపారు. క్రిష్టినాకు శామీర్‌పేట్‌కు చెందిన బొమ్మ వికాస్‌తో వివాహం జరిపించారు.

సామాజిక చైతన్యం పెంచే చిత్రాలు రావాలి



లఘు చిత్రాన్ని విడుదల చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

గన్‌ఫౌండ్రి, న్యూస్‌టుడే: ప్రజల్లో సామాజిక చైతన్యం కల్పించే లఘు చిత్రాలు రూపొందించాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతపై నగర విద్యార్థిని స్ఫూర్తి థియావేదుల రూపొందించిన 'టుమారో విల్ నాట్ టేక్ కేర్ ఆఫ్ ఇట్‌సెల్ఫ్' లఘు చిత్రాన్ని బుధవారం రాత్రి నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విడుదల చేశారు. దర్శకుడు కోన వెంకట్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

మేడిపల్లి (బోడుప్పల్), న్యూస్‌టుడే: రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి రూ.8 లక్షలు కొట్టేసిన ముగ్గుర్ని మేడిపల్లి పోలీసులు బుధవారం రిమాండ్‌కు తరలించారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. మేడిపల్లి ఓం విహార్ కాలనీకి చెందిన గోపాల్ భార్య శ్రావణి (28)కి ఉద్యోగం ఇప్పిస్తామని వనస్థలిపురానికి చెందిన బూసి ప్రవీణ్‌సాయి (35), శాలిబండకు చెందిన కిరణ్‌కుమార్‌రెడ్డి(32), ఈసీఐఎల్‌కు చెందిన వంచ ప్రవీణ్‌రెడ్డి(35), వేణు, సంజీవ్ రూ.8 లక్షలు తీసుకున్నారు. నకిలీ నియామక పత్రాన్నిచ్చారు. గోపాల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ప్రవీణ్‌సాయి, కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని కారు, 3 ఫోన్లు సీజ్ చేశారు.

హైదరాబాద్‌లోకి సముద్రపు గంజాయి

● వేర్వేరు కేసుల్లో నలుగురి అరెస్టు



వివరాలు తెలుపుతున్న డీసీపీ చంద్రమోహన్

ఆసిఫ్‌నగర్: విదేశాల నుంచి దేశంలోకి అక్రమంగా చేరిన సముద్రపు గంజాయిని సౌత్‌వెస్ట్‌జోన్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వేర్వేరు కేసుల్లో నలుగురు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్టు చేశారు. బుధవారం మెహిదీపట్నంలోని సౌత్‌వెస్ట్‌జోన్ డీసీపీ కార్యాలయంలో అదనపు డీసీపీ ఏ.శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్లు బాలస్వామి, వెంకటేశ్వర్లు, రాంబాబుతో కలిసి డీసీపీ జి.చంద్రమోహన్ మీడియాకు వివరాలు వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన అనాస్ అహ్మద్(24) బీపీవోలో సీనియర్ అసోసియేట్, ఇర్ఫాన్ రాజు(20) హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థి. పార్ట్‌టైమ్ పనికోసం ముంబయిలో గంజాయి డాన్ ఫర్హాన్‌ను కలిశారు. కెనడా, ఫిలిప్పైన్స్ తదితర దేశాల నుంచి ముంబయికి చేరే సముద్రపు గంజాయిని ఫర్హాన్ సేకరించేవాడు. అనాస్, ఇర్ఫాన్‌లను ఏజెంట్లుగా నియమించుకున్నాడు. మల్లేపల్లికి చెందిన సయ్యద్ అబ్దుల్లా(32) అనాస్ అహ్మద్ వివరాలు సేకరించాడు. వారి ద్వారా సముద్రపు గంజాయిని కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించాలని పథకం వేశాడు. ముంబయి నుంచి ఇద్దరు గతనెల 30న వచ్చినట్టు సమాచారం అందుకున్న పోలీసులు అనాస్ అహ్మద్, ఇర్ఫాన్‌రాజుతోపాటు సయ్యద్ అబ్దుల్లాను అరెస్ట్ చేశారు. రూ.30లక్షల గంజాయి, 5ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

హ్యాష్ ఆయిల్ తీసుకొచ్చి: ఒడిశాకు చెందిన గోవర్ధన్ ఐదేళ్లుగా గంజాయి స్మగ్లర్ మనోజ్‌తో కలిసి హైదరాబాద్, విశాఖపట్నం ప్రాంతాలకు గంజాయి, హ్యాష్ ఆయిల్ సరఫరా చేస్తున్నాడు. ఐదురోజుల క్రితం 2 కిలోల హ్యాష్ ఆయిల్‌తో నగరానికి వచ్చాడు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు గుడిమల్కాపూర్ సాయిబాబా ఆలయం వద్ద గోవర్ధన్‌ను అరెస్ట్ చేశారు.

మకాం మారుస్తూ.. సిమ్ కార్డులు మార్చుతూ

దొరకని గంజాయి వ్యాపారి అరుణబాయి



అబిడ్స్: ధూల్‌పేటలో గంజాయి విక్రేతలకు ప్రధాన సరఫరాదారు అంగూరీబాయి అలియాస్ అరుణబాయి ఆబ్కారీ, పోలీసు శాఖలకు చిక్కకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఆమెపై ఆబ్కారీ స్టేషన్‌లో 14 కేసులు ఉన్నాయి. ధూల్‌పేటలో ఆబ్కారీ శాఖ ప్రత్యేక డ్రైవ్ మొదలుపెట్టి రెండు నెలలు పూర్తయ్యింది. ఇప్పటి వరకు పేరుమోసిన గంజాయి విక్రేతలతో పాటు గంజాయితో సంబంధం కలిగిన వారిపై 43 కేసులు నమోదు చేశారు. 134 మందిని అరెస్టు చేశారు. అందులో సుమారు 25మంది బెయిలుపై బయటకు వచ్చారు. వంద మంది వరకు చంచల్‌గూడ జైలులోనే ఊచలు లెక్కిస్తున్నారు. ఇవన్నీ ఒకవైపు కాగా.. అరుణ భాయి కోసం ఆబ్కారీ అధికారులు గాలించని ప్రాంతమంటూ లేదు. ధూల్‌పేటతో పాటు శివారు ప్రాంతాల్లో ఆశ్రయం పొందుతోందన్న విశ్వసనీయ సమాచారంతో అధికారులు అత్తాపూర్, అలీజాపూర్, కుమ్మర్‌వాడీ, చేవెళ్ల, కొల్లూరు తదితర చోట్ల గాలిస్తున్నారు. వారం క్రితం కుమ్మర్‌వాడీలో ఉంటున్న సమీప బంధువు ఇంటికి వచ్చినట్లు సమాచారం అందడంతో ఆబ్కారీ బృందం అక్కడికి వెళ్లేసరికి తప్పించుకుంది. అప్పర్ ధూల్‌పేట బలరాం గల్లీ యతీంఖానాకి చెందిన ఆమె రోజుకో ప్రాంతం.. సిమ్ కార్డు మారుస్తూ తప్పించుకుంటున్న ఆమె కోర్టులో సైతం ముందస్తు బెయిలు కోసం వేసిన పిటిషన్లకు కౌంటర్లు దాఖలు చేస్తూనే ఉన్నామని ఓ అధికారి తెలిపారు.

842 ఎన్‌డీపీఎస్ కేసులు.. 1445 మంది అరెస్టు

ఈనాడు– హైదరాబాద్: మాదక ద్రవ్యాలు, గంజాయి రవాణా చేసిన ఘటనల్లో జనవరి నుంచి సెప్టెంబరు వరకూ ఎన్‌డీపీఎస్ చట్టం కింద 842 కేసులు నమోదు చేసి 1445 మందిని అరెస్టు చేశామని ఆబ్కారీ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్‌రెడ్డి తెలిపారు. 5214 కిలోల గంజాయి పట్టుబడిందన్నారు. ఒక్క సెప్టెంబరులోనే 191 మందిని అరెస్టు చేసి 95 కేసులు నమోదు చేశామని బుధవారం ఓ ప్రకటనలో వివరించారు. ఆబ్కారీ శాఖ సీఐలు, నిఘా విభాగం సిబ్బంది మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకోవడంలో సఫలీకృతమవుతున్నారన్నారు. ఆపరేషన్ ధూల్‌పేటలో 134 మందిని అరెస్టు చేసి 715 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

ఈ ఏడాది స్వాధీనాలివీ (కిలోల్లో)

గంజాయి	5214
హ్యాష్ ఆయిల్	7.35
గంజాయి చాక్లెట్లు	72.66
ఆల్ప్రాజోలం	16.65
ఆల్ప్రాజోలం టాబ్లెట్లు	10.67
డైజోఫాం	1.52

గంజాయి మొక్కలు 663, ఓపీఎం, పాపీస్ట్రా, హెరాయిన్, ఎండీఎంఏ, ఎల్ఎస్‌డీ బ్లాట్స్, తదితర మాదక ద్రవ్యాలు ఉన్నాయి.



ఎరుపంటే అందరికీ ప్రేమంట

విప్రో సర్కిల్ వద్ద ఓ ట్రాఫిక్ సిగ్నల్‌లోని ఎరుపు రంగు లైటు ఇలా హృదయ ఆకారంలో వెలుగుతూ ఆకట్టుకుంది. అటుగా వెళ్తున్న ప్రేమికులు సిగ్నల్ వద్ద సెల్ఫీలు దిగుతూ కనిపించారు.

ఆలోచనే కాదు.. మేధో హక్కులపైనా బోధన

ఈనాడు, హైదరాబాద్



సైన్స్, ఇంజినీరింగ్ విద్యార్థులకు ఓయూలో ప్రత్యేక కోర్సులు

న్యాయశాస్త్ర విద్యార్థులకు మాత్రమే పరిమితమైన మేధో హక్కుల పరిరక్షణ, పేటెంట్ హక్కుల సబ్జెక్టులను సైన్స్, ఇంజినీరింగ్ విద్యార్థులకూ ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాయశాస్త్ర కళాశాల నేర్పిస్తోంది. సృజనాత్మక ఆవిష్కరణలు, కొత్త వస్తువులు, యంత్రాలు, పరికరాలను వినూత్న పద్ధతుల్లో తయారు చేస్తున్న విద్యార్థులు, ఆచార్యులకు ఇది ఎంతో ఉపకరిస్తోంది. దీనికి అదనంగా విశ్వవిద్యాలయాల్లో ఆచార్యులు, విద్యార్థులు నిర్వహిస్తున్న పరిశోధనలకు మేధో హక్కుల పరిరక్షణ, పేటెంట్లపై రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి(కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ) సాయమందిస్తోంది. న్యాయపరమైన అంశాలను తెలిపేందుకు, వారి ద్వారానే పేటెంట్ హక్కులకు దరఖాస్తులు చేయించేందుకు శిక్షణ ఇస్తోంది. కేంద్ర డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం నిధులు సమకూర్చుతోంది. ఏటా ఒక్కో వర్సిటీ నుంచి 3 పేటెంట్లు, 2 ట్రేడ్ మార్కు హక్కులు దరఖాస్తు చేసేలా రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి ప్రతినిధులు సాంకేతిక సహకారాన్ని అందించనున్నారు. పరిశోధనలపై పేటెంట్ హక్కులు, బహుళజాతి సంస్థలు రూపొందించిన సాఫ్ట్‌వేర్‌కు నకలు సృష్టించడం వంటి వాటిని నేర్చుకునేందుకు వీలుగా ఓయూ 'ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్' కోర్సును ప్రవేశపెట్టింది. సైన్స్, ఇంజినీరింగ్ విద్యార్థులకు మూడు, నాలుగు సెమిస్టర్లలో ప్రత్యేకంగా ఈ కోర్సు నేర్చుకుంటే సరిపోతుంది.

ఉన్నత కొలువులు

డిగ్రీ, ఇంజినీరింగ్ విభాగాల్లో మేధో పరిరక్షణ కోర్సును నేర్చుకుంటే బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలతోపాటు సొంతంగా ఉపాధి అవకాశాలను సృష్టించుకోవచ్చు. ఐటీ సంస్థలకు కన్సల్టెంట్లుగా ఉండొచ్చు..

పేటెంట్లతోపాటు జియోగ్రాఫికల్ ఇండికేషన్



కాపీరైట్లు, మేధో చౌర్యానికి అడ్డుకట్ట వేసేందుకు పేటెంట్లతో పాటు జియోగ్రాఫికల్ ఇండికేషన్‌పై విద్యార్థులకు మరింత అవగాహన కలుగుతోంది. జనవిశ్వాస్ చట్టంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల మార్పులు చేసింది. పేటెంట్ హక్కులున్న కంపెనీల వస్తువులను పోలిన వస్తువులను తయారు చేస్తే రూ.కోట్లలో జరిమానా విధించేందు అవకాశాలున్నాయి. ఈ శిక్షణతో భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా సృజనాత్మక సూచీ(ఇన్నోవేషన్ ఇండెక్స్)లో మన దేశానికి మెరుగైన ర్యాంకు లభిస్తుంది. **- ప్రొఫెసర్ జీబీరెడ్డి, సీనియర్ ప్రొఫెసర్, ఉస్మానియా న్యాయశాస్త్ర కళాశాల**

రైళ్లు, స్టేషన్లను పరిశుభ్రంగా ఉంచుకుందాం



సఫాయిమిత్రను సన్మానిస్తున్న రైల్వే జీఎం అరుణ్‌కుమార్‌జైన్

కాచిగూడ, న్యూస్‌టుడే: రైళ్లు, రైల్వే స్టేషన్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రయాణికులను దమ రైల్వే జీఎం అరుణ్‌కుమార్‌జైన్ కోరారు. బుధవారం స్వచ్ఛభారత్ దివస్‌ను పురస్కరించుకుని కాచిగూడ స్టేషన్‌లో అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. సఫాయి మిత్రలను సన్మానించిన అనంతరం వివిధ పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. అదనపు జీఎం నీరజ్ అగర్వాల్, ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ మధుసూదన్‌రావు, ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ జీఆర్ఎస్ రావు, ఆర్ఎస్‌పీ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రదీప్‌కుమార్, హైదరాబాద్ డివిజనల్ మేనేజర్ లోకేష్ విష్ణోయ్ పాల్గొన్నారు.

చికెన్ ధరలు

ఫాంరేటు	110–00
రిటైల్	132–00
డ్రెస్డ్	191–00
స్కిన్‌లెస్	218–00

పారిస్ ఫ్యాషన్ వీక్‌లో నగర డిజైనర్



తాను రూపొందించిన లెహంగా ధరించిన మోడల్స్‌తో స్వాతిరెడ్డి

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: పారిస్ ఫ్యాషన్ వీక్-2024లో జూబ్లీహిల్స్‌కు చెందిన ఫ్యాషన్ డిజైనర్ స్వాతిరెడ్డి మెరిశారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని స్వాతిరెడ్డి డిజైనర్ స్టూడియోలో ఆమె మాట్లాడారు. ఆసియా యూరోపియన్ ఫ్యాషన్ వీక్(ఏఈఎఫ్‌డబ్ల్యూ) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ ఫ్యాషన్ వేదికపై మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ఆధునికతను మేళవించి రూపొందించిన లెహంగాలను మోడల్స్ ప్రదర్శించారన్నారు. భారత్ తరుపున పారిస్ వేదికపై పాల్గొనే అవకాశం రావడం గొప్ప అనుభూతిని మిగిల్చిందని పేర్కొన్నారు.

ఇలా వెళ్లనేల.. పిల్లలతో ఆటలేల?



నగరంలో బైకుపై ఒక్కరు క్షేమంగా ప్రయాణించడమే గగనం. అలాంటిది నలుగురు పిల్లలను ఇలా బైకుపై ప్రమాదకరంగా కూర్చోబెట్టుకుని రోడ్డుపై ప్రయాణిస్తూ ట్రాఫిక్‌లో ఆగిన ఓ ద్విచక్ర వాహనదారుడు లంగర్‌హౌస్‌లో కనిపించాడు

ఫ్రాంక్‌ఫర్ట్ విమాన సర్వీస్ రద్దు

శంషాబాద్, న్యూస్‌టుడే: శంషాబాద్ నుంచి బుధవారం వేకువజామున ఫ్రాంక్‌ఫర్ట్(జర్మనీ)కు వెళ్లాల్సిన లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ సర్వీస్ రద్దు అయినట్లు ఎయిర్‌పోర్ట్ అధికారులు పేర్కొన్నారు. ఎయిర్ స్పేస్ సమస్య కారణంగా ఫ్రాంక్‌ఫర్ట్ నుంచి శంషాబాద్‌కు రావాల్సిన లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ ఎల్‌హెచ్- 752 విమానం రాలేదు. ప్రయాణికులకు ముందస్తు సమాచారం అందించారు.



చంచల్‌గూడ జైల్లో గాంధీ జయంతి సందర్భంగా ఖైదీల ఉత్పత్తులను పరిశీలిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, చిత్రంలో జైళ్ల శాఖ డీజీ సౌమ్యమిశ్రా –న్యూస్‌టుడే, చంచల్‌గూడ



బల్దియా ప్రధాన కార్యాలయంలో జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, ఇతర అధికారులు యాదగిరిరావు, కులకర్ణి, రాంబాబు, వేణుగోపాల్ తదితరులు –ఈనాడు, హైదరాబాద్



సికింద్రాబాద్‌లోని పాస్‌పోర్టు ప్రాంతీయ కార్యాలయంలో గాంధీ జయంతి, స్వచ్ఛ భారత్ దివస్ వేడుకల్లో ఆర్పీవో స్నేహజ పాల్గొన్నారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించారు - ఈనాడు, హైదరాబాద్



బంజారాహిల్స్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో గాంధీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు, పార్టీ నేతలు –న్యూస్‌టుడే, బంజారాహిల్స్



ఎల్బీ స్టేడియంలో నివాళులర్పించిన శాట్స్ ఛైర్మన్ శివసేనారెడ్డి తదితరులు. సీఎం కప్ 2024' నిర్వాహణకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. –న్యూస్‌టుడే, నారాయణగూడ

నిర్యాణం

OBITUARY



Smt KP Kamala Devi

wife of Late Sri K.Viswanatham (Retd., Court Officer, Highcourt of Telangana) resident of HNo: 8-3-3/66/P, Road No. 1, Virat Nagar colony, Hyderabad-97, passed on Wednesday 02 Oct,2024 at 6:22 am to reach heavenly abode. She was 86 years old and is survived by four daughters, one son, 10 grandchildren, 9 great grandchildren.

Son: 7396091059, Daughter: 8121667888

Son-in-law: 9246353999


మహాత్ముడికి పుష్పాంజలి



బాపుఘాట్ వద్ద మహాత్మా గాంధీకి నివాళులర్పిస్తున్న లంగర్‌హౌస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు



మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ తదితరులు



సికింద్రాబాద్ ఎంజీ రోడ్‌లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, భారాస ఎమ్మెల్యే శ్రీనివాస్‌యాదవ్



రాచకొండ, సైబరాబాద్ పోలీసు కమిషనరేట్లలో నివాళి అర్పిస్తున్న కమిషనర్లు సుధీర్‌కుమార్, అవినాశ్ మహంతి –న్యూస్‌టుడే, నేరేడ్‌మెట్, రాయదుర్గం



పెద్దకర్మ

మంచితనానికి మారుపేరుగా నిలిచి, కుటుంబ శ్రేయస్సు కొరకు ఎంతో శ్రమించిన మీరు మా నుండి దూరమై దైవ సన్నిధికి చేరినారు. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ.... శోకతప్త హృదయాలతో...

దారబోయిన కుటుంబ సభ్యులు మరియు కుమార్తె - అల్లుడు

కీ॥శే॥ శ్రీమతి దారబోయిన మణిబాయ్ గారు (బాలమణి)

జననం: 15-05-1950 మరణం: 25-09-2024

W/o లేటు దారబోయిన సత్యనారాయణయాదవ్ గారు

కార్యస్థలం: ది. 03-10-2024 గురువారం మధ్యాహ్నం 12:30 ని॥లకు మా స్వగృహము # 12-7-112/14/1, ప్లాట్ నెం.9, కేశవనగర్ కాలనీ, న్యూమెట్టుగూడ, సికింద్రాబాదు నందు పెద్దకర్మ జరుపబడును.

Ph: 9866471794 / 8008123811.



ఏకాదశ దినకర్మ

మంచితనం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తి కల్మషమెరుగని మనిషి, ఆప్యాయత, అనురాగాలను పంచిన మీరు మా నుండి దూరమైనప్పటికీ మీ జ్ఞాపకాలు మరువలేకున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

ఇట్లు

కొమిరెల్లి కుటుంబసభ్యులు (తల్లిగారు) & గుబ్బం కుటుంబ సభ్యులు మల్లారి కుటుంబ సభ్యులు

కీ॥శే॥ గుబ్బం హేమలత గారు

మరణం తేది: 23-9-2024

W/o.లేట్ గుబ్బం శ్రీనివాస్‌రెడ్డి & D/o. Late : K.S. Reddy

అలియాబాద్-HYD.

కార్యస్థలం: తేది: 3-10-2024 గురువారం రోజున మధ్యాహ్నము, కర్మన్‌ఘాట్ నందు దశదిన కార్యక్రమము జరుపబడును.

✆: 9392466891/ 9885542727

అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి

పై సమాచారం సంబంధీకులందరికి చేరాలి ఎలా?

మీ ప్రయత్నానికి ఒక సులభ మార్గం

ఈనాడు లో ప్రకటన ఇవ్వడం ద్వారా మీ సమస్యకు పరిష్కారం లభించును.

GST 5% అదనం

ఈనాడు హైదరాబాద్ సిటీలో కలర్ ప్రకటన రేటు చాలా తక్కువ

99635 22257

L.B.Nagar & Uppal: 90000 15736

Ameerpet, Oldcity & Sec-bad : 80085 97633

Kukatpally : 8008515142

విశ్వవిద్యాలయాల అభివృద్ధికి పంచ సూత్రాలు

- మౌలిక వసతులు.. ఖాళీల భర్తీ, పరిశోధనలకు ప్రాధాన్యం
- వరుస సమావేశాలు నిర్వహించనున్న విద్యా కమిషన్



ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాల అభివృద్ధిపై విద్యా కమిషన్ దృష్టి కేంద్రీకరించింది. వర్సిటీల్లో సమస్యలను పరిష్కరించేందుకు పంచ సూత్రాల ప్రణాళిక రూపొందించింది. మౌలిక వసతులు కల్పన, ఖాళీల భర్తీ, పరిశోధన, అభివృద్ధి.. ఆచార్యులు, విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు, ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలను ప్రాధాన్యాలుగా గుర్తించింది. ఈ మేరకు విద్యా కమిషన్ అధ్యక్షుడు, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో వరుస సమావేశాలు నిర్వహించనున్నారు. తొలుత ఉస్మానియా విశ్వవిద్యాలయం అధికారులతో సమావేశమయ్యారు. పరిపాలన అధికారులు, కళాశాలల ప్రిన్సిపాళ్ల ద్వారా ప్రభుత్వం నుంచి సత్వర సాయం ఏం కావాలో తెలుసుకున్నారు.

ఆచార్యులుంటేనే.. విద్యార్థులు.. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో శాశ్వత నియామకాలు చేపట్టక పదేళ్లు దాటడంతో అన్ని విశ్వవిద్యాలయాల్లో విద్యా ప్రమాణాలు తగ్గుతున్నాయి. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో శాశ్వత ఆచార్యులు, సహ, సహాయ ఆచార్యులు 1290 మంది ఉండాలి. ప్రస్తుతం 340మంది ఉన్నారు. పదేళ్ల నుంచి కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లతోనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్సిటీల్లోనూ ఇలాంటి పరిస్థితులే ఉన్నాయని ఉస్మానియా ఆచార్యులు తెలిపారు.

అభివృద్ధి, పరిశోధనలతో ముందుకు.. విశ్వవిద్యాలయాల అభివృద్ధికి ప్రధాన కారణాలు మౌలిక వసతులు, ఆర్థిక వనరులు, పరిశోధనలే. అభివృద్ధి.. పరిశోధనలతోనే వర్సిటీలు ముందుకు వెళ్తాయి. ప్రభుత్వం నుంచి రూ.60కోట్లకు పైగా బకాయిలు ఉండటంతో ఉస్మానియా అనుబంధ పీజీ కళాశాలల్లో ప్రొఫెసర్లకు వేతనాలకూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేటు సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని పరిశోధనలు నిర్వహిస్తే.. సమస్యల్లో సగం పరిష్కారమవనున్నాయి.

నైపుణ్యాల పెంపుపై దృష్టి.. విద్యార్థులకు కనీస నైపుణ్యాలపై శిక్షణ ఇస్తే ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. మారుతున్న విద్యాబోధన, విస్తృతంగా ప్రాచుర్యమవుతున్న కృత్రిమ మేధ, సైబర్ భద్రత, డేటా సైన్స్ వంటివాటిపై విద్యార్థులకు మరింత అవగాహన పెంచడం అవసరం. ప్రాథమిక విద్య నుంచి డిగ్రీ వరకు కంప్యూటర్, సాఫ్ట్‌వేర్‌లపై పరిచయం, అవగాహన కలిగించే కార్యక్రమాలను తరగతి గదుల్లో నిర్వహిస్తున్నారు. వీటిని అన్ని వర్సిటీల్లో అమలుచేయాలని ప్రణాళిక రూపొందించనున్నారు.

తెలంగాణ సంస్కృతిని చాటేలా బతుకమ్మ ఫొటోల పోటీలు



గోడ పత్రిక ఆవిష్కరిస్తున్న హరికృష్ణ, శేఖర్ తదితరులు

రవీంద్రభారతి, న్యూస్‌టుడే: బతుకమ్మ పండుగ ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ భాష, సాంస్కృతిక శాఖ, సాలార్ జంగ్ మ్యూజియం, సాంస్కృతిక శాఖ- భారత ప్రభుత్వం, సిగ్మా అకాడమీ ఆఫ్ ఫొటోగ్రఫీ సంయుక్త ఆధ్వర్యంలో 'శాప్- బతుకమ్మ ఫొటోగ్రఫీ పోటీలు 2024' నిర్వహిస్తున్నారు. బుధవారం రవీంద్ర భారతి ప్రాంగణంలో 'బతుకమ్మ ఫొటోగ్రఫీ పోటీలు- 2024' గోడ పత్రికను శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణతో కలిసి సిగ్మా అకాడమీ ఛైర్మన్ ఎం.సి.శేఖర్, అకాడమీ కార్యదర్శి కె.జనార్దన్ ఆవిష్కరించారు. తెలంగాణ భాష, సాంస్కృతిక శాఖ ప్రచురించే 'కాఫీ టేబుల్ బుక్'లో విజేతల చిత్రాలను ప్రచురిస్తారు. వివరాలకు 70956 92175, 80080 21075 నంబర్లలో సంప్రదించాలి.

సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో శిక్షణ

గోల్నాక, న్యూస్‌టుడే: సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో అర్హులకు శిక్షణ ఇస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ డైరెక్టర్ విమలారెడ్డి తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తిచేసిన వారు సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్, డిప్లొమా, పీజీ డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ మేనేజ్‌మెంట్, సైబర్ సెక్యూరిటీ ఎథికల్ హ్యాకింగ్, సర్టిఫికెట్ ఇన్ సైబర్ సెక్యూరిటీ కోర్సులకు అర్హులని పేర్కొన్నారు. ఈ నెల 9 లోపు www.nacsindia.org వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 78931 41797.

పీవోడబ్ల్యూ నేతలుగా స్వప్న, భారతి



కోలా స్వప్న, భారతి

నల్లకుంట, న్యూస్‌టుడే: ప్రగతిశీల మహిళా సంఘం(పీవోడబ్ల్యూ) హైదరాబాద్-మేడ్చల్-రంగారెడ్డి జిల్లాల కమిటీ నూతన అధ్యక్షురాలిగా కోలా స్వప్న, ప్రధాన కార్యదర్శిగా భారతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వివరాలను సంఘం జాతీయ కన్వీనర్ సంధ్య బుధవారం వెల్లడించారు. అనంతరం కోలా స్వప్న మాట్లాడుతూ... మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా పోరాటాలు చేపడతామన్నారు.



సొంతూళ్ల బాట

దసరా సందడి మొదలైంది. పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. జనం సొంతూళ్ల బాట పడుతున్నారు. బస్సులు, రైళ్లు కిటకిటలాడుతున్నాయి. బుధవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో కనిపించిన ప్రయాణికుల రద్దీ.



లంగర్ హౌస్ బాపుఘాట్ వద్ద 'రేపటి కోసం నేడు వర్షపు నీటిని నిల్వ చేయండి' పోస్టర్‌ను విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, చిత్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ నేత వీహెచ్, మంత్రి పొంగులేటి, ప్రభుత్వ సలహాదారు కేకే, మేయర్ విజయలక్ష్మి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ శ్రీలతారెడ్డి, కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, సీఎస్ శాంతికుమారి ఉన్నారు.

చేనేత వృత్తిని పరిరక్షించుకోవాలి: మంత్రి



నూలు వడుకుతున్న మంత్రి నాగేశ్వరరావు

అమీర్‌పేట, న్యూస్‌టుడే: భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన చేనేత వృత్తిని పరిరక్షించుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వ టెక్స్‌టైల్స్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో అమీర్‌పేటలోని కమ్మ సంఘం హాల్‌లో 'స్పెషల్ ఈవెంట్ ఎక్స్‌పో' పేరిట ఏర్పాటైన చేనేత వస్త్ర ప్రదర్శనను బుధవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేనేత వృత్తులు కొన్ని రకాల ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయని అయితే ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చేనేత వస్త్రాలకు తగిన మార్కెటింగ్ అవకాశాలు అందించేలా కృషి చేస్తామన్నారు. చేనేత వృత్తి కోసం పాటుపడిన పద్మశ్రీ అవార్డు గ్రహీత అంజయ్య సలహాలు, సూచనలు తీసుకుని చేనేత వస్త్ర పరిశ్రమలను అభివృద్ధిలోకి తీసుకువస్తామన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలు, ప్రాంతాలకు చెందిన చేనేత కళాకారులు తయారు చేసిన వస్త్ర ప్రదర్శన ఈ నెల 15 వరకు కొనసాగుతుందని మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్ వీవర్స్ సర్వీస్ సెంటర్ హెడ్ డా.అరుణ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో కమ్మసంఘం అధ్యక్షులు సీవీరావు, రాష్ట్ర చేనేత వస్త్రశాఖ అదనపు సంచాలకులు వెంకటేషం, శివకుమార్, టి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు ఉపాధ్యాయులకు నైపుణ్య శిక్షణ



ధ్రువపత్రాలను అందుకున్న వారితో మధుసూదన్, రమేష్‌రావు, రాఘవేంద్రరెడ్డి, లతీఫ్, సత్యానంద్

అంబర్‌పేట, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం(ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షుడు సాధుల మధుసూదన్ తెలిపారు. ఈ నెల 2న ప్రారంభమైన శిక్షణ తరగతులు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు 4 వరకు జరుగుతాయన్నారు. 5 నుంచి భౌతిక, జీవ శాస్త్రం బోధించే గురువులకు సంబంధిత తరగతులు ఉంటాయన్నారు. సైన్స్ అకాడమీ, సహాయత ట్రస్ట్, టెక్ మహీంద్ర ఫౌండేషన్ సహకారంతో సైన్స్ ప్రాక్టికల్స్‌పై ఐదు రోజుల శిక్షణను పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులకు బుధవారం అంబర్‌పేటలో ధ్రువపత్రాలను ప్రదానం చేశాక ఆయన మాట్లాడారు. ట్రస్మా ప్రధాన కార్యదర్శి రమేష్‌రావు, కోశాధికారి రాఘవేంద్రరెడ్డి, లతీఫ్, సత్యానంద్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



కుందారం గణేష్‌చారిని సన్మానిస్తున్న భాస్కర్‌చారి, కృష్ణమాచారి తదితరులు

గోల్నాక, న్యూస్‌టుడే: రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్‌ను రూ. వెయ్యి కోట్లతో ఏర్పాటు చేయాలని తెలంగాణ బీసీ కుల సంఘాల ఐకాస ఛైర్మన్ కుందారం గణేష్‌చారి కోరారు. ఎమ్మెల్సీలు సహా కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు తదితర నియమిత పదవుల్లోనూ ప్రాధాన్యం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. బుధవారం నరేంద్రనగర్‌లో విశ్వకర్మ సంఘం 12వ వార్షికోత్సవానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడారు. సంఘం ప్రతినిధులు నాగారం భాస్కర్‌చారి, కృష్ణమాచారి, జగన్, శశిధర్ శిల్పి, ప్రభాకర్, శ్రీహరిచారి, నగేష్, నరేష్, భిక్షపతి పాల్గొన్నారు.





కనువిందుగా కళా ప్రదర్శనలు

సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నాగ్‌పూర్ ఆధ్వర్యంలో ''డివిజినల్ లెవెల్ ఫోక్ ఫెస్టివల్'' పేరిట శిల్పారామంలో ఏర్పాటు చేసిన జానపద కళోత్సవం బుధవారం సాయంత్రం ప్రారంభమైంది. శిల్పారామం ప్రత్యేకాధికారి జి.కిషన్‌రావు, ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా సూపరింటెండెంట్ ఆర్కియాలజిస్ట్ సుమితా ఎస్ కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరై జ్యోతిని వెలిగించి ఉత్సవాన్ని ప్రారంభించారు. –న్యూస్‌టుడే, మాదాపూర్

EENADU Classifieds

BUSINESS SERVICES

PERSONAL CLASSIFIEDS

LOST

I, Banavath Sydulu, S/o. Banavath Mangya lost my original Passport No. Z7513060 on 25.09.2024 while travelling L.B.Nagar to my Home by RTC Bus. If found Pls. Call: 9542072387.

BUSINESS OFFER

Data Editing Software Projects are Available for Outsourcing to Companies with Min. 5 Computers. Ph: 9652438681

Franchise Store @ Sec-bad & Cloud Kitchen Opportunities in & around up Market Areas Avl. with Marketing Support, Low Investment, High Returns, Seriously Call/ W/App. 8889000989.

TENDER

REAL ESTATE

FLAT FOR SALE

MEDCHAL

SECUNDERABAD

266 Sq.Yards W/F AP Text Book Colony Gunrock 200 Sq.Yards N/W/F Kiran Enclave Diamond Point ✆ 9949986656, 9533633010.

SHADNAGAR

Shadnagar Town Villa Plots Rs. 16,500/- Psq.yd Nego. DTCP/ RERA. Bank Loans. 2KM From Bus Stand, Gated Comm. Ph: 9666856378

RAJENDRANAGAR

New 3BHK Flats for Sale in Jay Raj Residency Apartments at Pragati Colony, Mailardevpally, Rajendranagar near Aramghar 'X' Roads, Modern Amenities & Bank Loan Facility Available. OC Received, Good Vastu ✆ 9849010077, 9100015559.

TO LET

COMMERCIAL

Office Space Available for Rent at Hitech City, Ready to occupy with all Amenities. Suitable for Software Companies/ Corporate Offices/ MNC Companies ✆ 8639217185.

KOMPALLY

Flat for Sale Approx 1500x15 Sq.Ft North Facing at Dulapally ✆ 9949986656, 9533633010.

PLOT FOR SALE

GHATKESAR

JOBS

Wanted Female front office Executives for A Reputed Construction company at Kompally. Contact: 9000216443, 9000216448.

Lady Customer Care Executives Wanted for Office Work. Salary: 20 to 30K, Accommodation + Food Free ✆ 96403 36677.

EDUCATION

Business Opportunity meet with India's most trusted Brand.. Work Part/ Full Time. For Insurance Rtd, Professional, Housewife, Teachers & Businessman. Contact: 9440707007

Kotak Group Need Rtd Govt./Pvt, HW, Doctors Tax Con. P/F Jobs 30K pm. V N Chary: 9866311741

New Pragathi Tutorials, Req exp Maths Tutors immediately, Prefferable Near Chikkadpally. Ph: 9100065288, 8008852449.

SECRETARIAT- OFFICE STAFF

Required Office Executive (MS Office Excel Expert) & Data Entry Operators @ forward resume to what'sapp: 9573434333

TOURS AND TRAVELS

గమనిక

MARKETING/ SALES

FACULTY/ TEACHERS

Indo American School, Santoshnagar, Wanted Teachers for High School Maths & Biology. Also Wanted Computer Teacher. ✆ 8121111299.

BOOK YOUR CLASSIFIED

Ad ₹1450/- (5 Lines B/w)

3 Ads Package ₹ 3695/-

7 Ads Package ₹ 8580/-

★ GST 5% Extra

Ph: 040- 23440304, 23318181, Extn: 6422

Through Online

www.eenaduclassifieds.com

(c) eenadu

రెండు పడక గదుల ఇళ్లలో వసతుల కల్పనకు కృషి: ఎమ్మెల్యే


నిర్వాసితులతో మాట్లాడుతున్న అహ్మద్ బలాల

చంచల్‌గూడ: చావుని చంచల్‌గూడ రెండు పడక గదుల ఇళ్లల్లో వసతుల కల్పనకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుంటుందని మలక్‌పేట శాసనసభ్యుడు అహ్మద్ బలాల తెలిపారు. చావుని చంచల్‌గూడ చౌరస్తాలోని రెండు పడక గదుల గృహ సముదాయాన్ని బుధవారం ఆయన జీహెచ్ఎంసీ, జలమండలి, పారిశుద్ధ్యం, హౌసింగ్ బోర్డు తదితర అధికారులు కలిసి పరిశీలించారు. తాగునీరు, ఇతర సమస్యలు పరిష్కరించాలని ఆయా అధికారులను సూచించారు. మలక్‌పేట సర్కిల్ ఉప కమిషనర్ జయంత్, ఆరోగ్యశాఖ అధికారి డా.అనురాధ, జలమండలి అధికారి నవీన్, జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారి మల్లికార్జున్ పాల్గొన్నారు.

ఎల్.బి.నగర్

•ఎల్.బి.నగర్ •మలక్‌పేట

సీఎం సహాయనిధి పేదలకు పెన్నిధి: కాంగ్రెస్


చెక్కు అందజేస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

కర్మన్‌ఘాట్, న్యూస్‌టుడే: సీఎం సహాయనిధి పేదల పెన్నిధి అని కాంగ్రెస్ జీహెచ్ఎంసీ ఫ్లోర్‌లీడర్, కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ పాత గ్రామానికి చెందిన శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం పొందారు. పేద కుటుంబం కావడంతో కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం నుంచి రూ.60వేలు మంజూరు కావడంతో బుధవారం.. అందుకు సంబంధించిన చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి అందజేశారు. నాయకులు శ్రీధర్ గౌడ్, ప్రదీప్‌రెడ్డి, ఆర్మీ శ్రీధర్, రోహిత్‌రెడ్డి, నాయక్ పాల్గొన్నారు.

వాడవాడలా ఎంగిలి పువ్వు

అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు

ఎల్బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల పరిధిలో బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. తొలి రోజు మహిళలు, యువతులు రంగురంగుల పూలతో ఎంగిలి పువ్వు బతుకమ్మలను అందంగా పేర్చారు. 'చిత్తు చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ.. బంగారు బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన' అంటూ ఆలపించిన పాటలతో కాలనీలు మార్మోగాయి. పసుపుతో గౌరమ్మను సిద్ధం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. - న్యూస్‌టుడే యంత్రాంగం


ఎన్సీహెచ్ పార్కు వద్ద కార్పొరేటర్ భాగ్యలక్ష్మి


పీఅండ్‌టీ కాలనీలో..


హయత్‌నగర్ పరిధి మారం అపార్ట్‌మెంట్‌లో..


హయత్‌నగర్ ఎల్లారెడ్డికాలనీలో..


వనస్థలిపురం వినాయక విలేజ్ హోంలో..


హయత్‌నగర్ అయ్యప్పకాలనీలో యువతులు


డీఆర్‌డీఎల్‌కాలనీలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు


మన్సూరాబాద్ పెద్ద చెరువు వద్ద..


గౌతమ్‌నగర్‌లో..


పెద్దఅంబర్‌పేట సాయిసదన్ అపార్ట్‌మెంట్‌లో..


పీఅండ్‌టీకాలనీ సాయి రెసిడెన్సీలో..


ఎల్బీనగర్ అక్షర పాఠశాలలో..


పద్మావతినగర్‌లో..

మేమున్నాం.. మీకు తోడుగా..
ఉ.10 నుంచి మ.1 గంట మధ్య
ఎల్బీనగర్: 76759 19030
మలక్‌పేట: 80085 73284
హయత్‌నగర్: 98336 64897
కర్మన్‌ఘాట్: 94400 32872
బండ్లగూడ: 96034 78579
మూసారాంబాగ్: 79933 00559

న్యూస్‌టుడే, బండ్లగూడ, సైదాబాద్, అక్బర్‌బాగ్

? పది రోజుల కిందట వరకు ఆనంద్ నగర్ చౌరస్తా, బండ్లగూడ చౌరస్తా మధ్య రేడియల్ రోడ్డుపై వీధి దీపాలు వెలగపోయేవి. పలు మార్లు ఫిర్యాదులు చేశాక మరమ్మతులు చేశారు. ఇప్పుడు రాత్రితో పాటు పగలు సైతం వెలుగుతున్నాయి. - కాటేపాక విజయ్, వత్తుల్లగూడ

● టైమర్‌లో సమస్యలు ఉన్నాయి. తక్షణమే మరమ్మతులు పూర్తి చేసి, సమస్యను పరిష్కరిస్తాం. - కోటయ్య, సూపర్‌వైజర్, వీధి దీపాల విభాగం జీహెచ్ఎంసీ

? ప్రొఫెసర్స్ కాలనీలో చెత్త రిక్షా రావడం లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో ఖాళీ ప్రదేశాల్లో చెత్తను పారబోయాల్సి వస్తోంది. -రమాదేవి, ప్రొఫెసర్స్ కాలనీ

● నిత్యం చెత్త సేకరణ రిక్షా వచ్చేలా చర్యలు తీసుకుంటాం. - గోవింద్‌రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి, మలక్‌పేట

? సైదాబాద్-సరూర్‌నగర్ మార్గంలో పలు వాహనాలు అతి వేగం, అజాగ్రత్తగా వెళ్తున్నాయి. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వేగ నియంత్రణ చర్యలు చేపట్టాలి. – ఏంకే అఖిల్, సైదాబాద్

● క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కార చర్యలు చేపడతాం. –నర్సింహానాయక్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, సంతోష్‌నగర్

ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్య



నాగోలు, న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నాగోలు ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కాచిగూడకు చెందిన పుష్పపల్లి జానకీరామ్ (40), సుజాత దంపతులు నాగోలు బండ్లగూడ సమీప కృషీనగర్‌లో అద్దెకుంటున్నారు. జానకీరామ్ డెలివరీ బాయ్‌గా పని చేస్తున్నాడు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. మంగళవారం భార్య, పిల్లలు కాచిగూడలోని సొంతింటికి వెళ్లారు. రాత్రి 8.45 గంటలకు భార్యకు ఫోన్ చేసి తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు చెప్పారు. వెంటనే ఇంటి ఓనర్‌కు సమాచారం ఇవ్వగా, ఆయన వెళ్లి చూసేసరికి ఉరేసుకొని కనిపించాడు. పోలీసులు, 108 సిబ్బంది వచ్చి పరీక్షించగా, అప్పటికే మృతి చెందాడు. నాగోలు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి విక్రయిస్తున్న దంపతుల అరెస్టు

నాగోలు, న్యూస్‌టుడే: గంజాయి విక్రయిస్తున్న దంపతులను ఎల్బీనగర్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. గుంటూరు జిల్లా దుర్గి మండలం మూటుకూరు గ్రామానికి చెందిన యాపర్తి గోపి(25)- ఉమామహేశ్వరి(24) దంపతులు. సులువుగా డబ్బు సంపాదించేందుకు మాచర్లకు చెందిన చల్లా శివనాగరాజు వద్ద గంజాయిని తక్కువ ధరకు కొని హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. నాగోలు జైపూర్ కాలనీకి చెందిన తంగెళ్ల ప్రభుచరణ్(20), ఎరుకల నగేశ్(19)లకు గంజాయి అమ్మేందుకు మంగళవారం సాయంత్రం ఎల్బీనగర్‌కు వచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు దంపతులతో పాటు ఇద్దరు యువకులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 930 గ్రాముల గంజాయి, నాలుగు ఫోన్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు.

గంజాయి విక్రయం.. ఇద్దరి రిమాండ్

బాలాపూర్, న్యూస్‌టుడే: గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను మీర్‌పేట పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ నాగరాజు కథనం ప్రకారం.. కర్మన్‌ఘాట్ నందనవనానికి చెందిన మనీష్ సింగ్ అలియాస్ బెజు సింగ్(48) ఆటోడ్రైవర్. అదే ప్రాంతానికి చెందిన మహమ్మద్ ఖలీల్(30) వృత్తిరీత్యా కూలీ. వీరిద్దరూ జిల్లెలగూడ గాయత్రినగర్‌లో గంజాయి అమ్ముతూ పోలీసులకు పట్టుబడ్డారు. వారివద్ద 1300 గ్రాముల గంజాయి దొరికింది. మంగళ్‌హాట్ సీతారాంపేటకు చెందిన అబెద్‌బిన్ ఖాలీద్ అలియాస్ అబెద్ అలియాస్ లాల (37) వద్ద గంజాయి కొనుగోలు చేసినట్లు తెలిపారు. మనీష్ సింగ్, మహమ్మద్ ఖలీల్‌ను అదుపులోకి తీసుకుని బుధవారం రిమాండ్‌కు తరలించారు. అబెద్ బిన్ ఖాలీద్ పరారీలో ఉన్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

నాగోలు: గాంధీ జయంతిని పురస్కరించుకుని వియ్ మేక్ లెన్స్ సంస్థ ఆధ్వర్యంలో కొత్తపేట తెలంగాణ పార్కులో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. స్థానిక కార్పొరేటర్ పవన్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. డా.నరేశ్, నాయకులు మంచి రాజేశ్, జంగారెడ్డి, రాకేశ్, శ్రవణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మెరుగైన సమాజానికి అహింసామార్గం దోహదం

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్

చంచల్‌గూడ: గాంధీజీ సూచించిన అహింసామార్గం మెరుగైన సమాజానికి దోహదపడుతుందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్‌పాల్ అన్నారు. బుధవారం చంచల్‌గూడ జైల్లో నిర్వహించిన గాంధీ జయంతికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు ఖైదీలు తయారు చేసిన వివిధ ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం జైళ్ల డీజీ డా. సౌమ్య మిశ్రా మాట్లాడుతూ.. దశాబ్దాల తర్వాత జైళ్ల ఖైదీలకు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచినట్లు తెలిపారు. అత్యంత నైపుణ్యం కలిగిన ఖైదీకి నెలకు రూ.200, నైపుణ్యం కలిగిన వారికి రూ.150, సెమీ స్కిల్డ్ వారికి రూ.125, అన్‌స్కిల్డ్ ఖైదీలకు రూ.50 అందుతాయన్నారు. పెట్రోల్‌బంకుల ద్వారా ఏడాదికి రూ.125 కోట్ల వ్యాపారం సాగుతుందన్నారు. ఖైదీలను బ్యారక్‌లకే పరిమితం చేయకుండా, వారిలోని నైపుణ్యాన్ని వెలికితీసి, పునరావాసం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ● మహిళా జైల్లో నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైద్యారోగ్యశాఖ సంచాలకులు రవీంద్రనాయక్, మల్కాజిగిరి ప్రిన్సిపల్, సెషన్స్ కోర్టుల న్యాయమూర్తి బాలభాస్కర్‌రావు హాజరైనట్లు పర్యవేక్షణాధికారి విజయలక్ష్మి శ్రీనాథ్ తెలిపారు.

చిరువ్యాపారులకు న్యాయం చేస్తా: మధుయాష్కీ

వనస్థలిపురం: రైతుబజార్ వద్ద షెడ్లు కోల్పోయిన చిరు వ్యాపారులకు న్యాయం చేస్తామని టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధు యాష్కీ గౌడ్ తెలిపారు. వనస్థలిపురం రైతుబజార్ వద్ద దుకాణాలు తొలగించిన నేపథ్యంలో మంగళవారం రాత్రి ఆయన రైతు బజార్ ప్రాంతాన్ని సందర్శించి చిరువ్యాపారులతో మాట్లాడారు. దుకాణాల తొలగింపుతో రోడ్డున పడ్డామని, జీవనోపాధి కోల్పోయామని చిరువ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. మధు యాష్కీ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కుట్ల నరసింహయాదవ్, స్వర్ణ మాధవి, సామ మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.


మన్సూరాబాద్ ప్రభుత్వాసుపత్రిలో ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి, సామ రంగారెడ్డి తదితరులు


నాగోలుచౌరస్తాలో ఉప్పల శ్రీనివాస్ గుప్తా, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, నాయకులు


గాంధీ మహాత్మునికి నివాళి

ఎల్బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల పరిధిలో బుధవారం వాడవాడలా గాంధీజీకి నివాళులర్పించారు. వనస్థలిపురంలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వరరెడ్డి, బీఎన్‌రెడ్డి నగర్‌లో లచ్చిరెడ్డి, హయత్‌నగర్‌లో నవజీవన్‌రెడ్డి, మన్సూరాబాద్‌లో కొప్పుల నర్సింహారెడ్డి, కొత్తపేటలో పవన్‌కుమార్ తదితరులు నివాళులర్పించారు. ఎన్జీవోస్ కాలనీలో తెదేపా డివిజన్ అధ్యక్షుడు గద్దె విజయ్ నేత ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. భాజపా నాయకులు పలు ప్రాంతాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల రజినీకాంత్ గుప్తా ఆధ్వర్యంలో వనస్థలిపురంలో అన్నదానం చేశారు. లింగోజిగూడ పాత గ్రామంలో కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, కర్మన్‌ఘాట్‌లో భారాస డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజిరెడ్డి, చంపాపేటలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. నాగోలు ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, కాంగ్రెస్ నేత జక్కిడి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్‌లో గాంధీజీ విగ్రహానికి ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- న్యూస్‌టుడే యంత్రాంగం


సైదాబాద్ రెడ్డి బస్తీలో భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, నేతలు

మురుగు.. రహదారిపై పరుగు



ఓల్డ్ మలక్‌పేట మున్సిపల్ కాలనీలో మటన్ మార్కెట్ ఎదురు వీధిలో మురుగు రోడ్డుపైనే పారుతోంది. అపరిశుభ్రత, దుర్వాసనతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి, సమస్య పరిష్కార చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, అక్బర్‌బాగ్

అన్వే ఇన్నోవెంచర్ లిమిటెడ్‌కు జరిమానా

ఈనాడు, హైదరాబాద్: నిబంధనలు వివరించకుండా సభ్యత్వ నమోదు చేపట్టి వినియోగదారుడిని మభ్యపెట్టిన 'అన్వే ఇన్నోవెంచర్ లిమిటెడ్' (డవ్స్ వెకేషన్)కు రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ జరిమానా విధించింది. ఫిర్యాదీకి రూ.1,49,999 రీఫండ్ చేయడంతో పాటు రూ.10వేలు పరిహారం, రూ.5వేలు కేసు ఖర్చులు, 45 రోజుల్లో చెల్లించాలని ఆదేశించింది. మణికొండ ల్యాంకో హిల్స్‌కు చెందిన మయాంక్ సక్సేనా ప్రతివాద సంస్థలో రూ.1,49,999 చెల్లించి హాలిడే మెంబర్‌షిప్ తీసుకున్నారు. నెల రోజుల తర్వాత సభ్యత్వాన్ని ఖరారు చేయడంతో పాటు సంబంధిత నిబంధనలతో డాక్యుమెంట్‌ను పంపింది. నిబంధనలు పొంతన లేకుండా ఉండటంతో విసుగు చెందిన మయాంక్ డబ్బులు రీఫండ్ చేయాలని ప్రతివాద సంస్థను కోరారు. అయితే సభ్యత్వం తీసుకున్న 10 రోజుల్లోగా రద్దు చేసుకునే అవకాశం ఉందని ప్రతివాద సంస్థ, నెల రోజుల తర్వాత సభ్యత్వం ఖరారు చేస్తూ డాక్యుమెంట్ చేతికి అందిందంటూ ఫిర్యాదీ వాదనలు వినిపించారు. ఇరువర్గాల వాదనలు విన్న బెంచ్. ..ఫిర్యాదీ వాదనలతో ఏకీభవిస్తూ తీర్పు వెలువరించింది.

నిర్వాసితులకు ఇళ్లు కేటాయించాలి: సీపీఎం


కూల్చిన ఇంటిని పరిశీలిస్తున్న జూలకంటి రంగారెడ్డి, నేతలు

మూసారాంబాగ్ న్యూస్‌టుడే: మూసీ పరివాహక ప్రాంతంలోని గుడిసెల తొలగింపును సీపీఎం తీవ్రంగా వ్యతిరేకించింది. పార్టీ నగర దక్షిణ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం శంకర్‌నగర్, శాలివాహన నగర్‌లో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి నేతృత్వంలో నాయకులు పర్యటించారు. ఆయా కాలనీల్లో పాదయాత్ర చేపట్టి, బాధితులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. శంకర్‌నగర్‌లో రెండు రోజులు కిందట కూల్చిన ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 50 ఏళ్లుగా నివసిస్తున్న పేదల ఇళ్లను కూల్చడం సరికాదన్నారు. బాధితులందరికీ తక్షణమే రెండు పడక గదుల ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యదర్శి వర్గ సభ్యులు నరసింహారావు, ఎండీ అబ్బాస్, బాలు నాయక్, శ్రవణ్‌కుమార్,కిషన్ జంగయ్య పాల్గొన్నారు.

చెస్ విజేతలు చిద్విలాష్, సంస్కృతి

హైదరాబాద్, ఈనాడు: వారాస్ చెస్ అకాడమీ నిర్వహించిన ఓపెనర్ ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్లో చిద్విలాష్, సంస్కృతి విజేతలుగా నిలిచారు. బుధవారం జరిగిన పోటీల్లో చిద్విలాష్ ఓపెన్ విభాగంలో 6 పాయింట్లతో అగ్రస్థానం సాధించగా.. సంస్కృతి మహిళల విభాగంలో 4.5 పాయింట్లతో టైటిల్ అందుకుంది. అండర్-7 బాలుర విభాగంలో చేతన్ కార్తికేయ (3.5 పాయింట్లు), బాలికల్లో అన్విత పువ్వాల (3).. అండర్-9 బాలుర విభాగంలో వెంకట సాత్విక్ (4), బాలికల్లో అక్షర కళ్యాణి (3).. అండర్-11 బాలికల్లో షాన్ కంది (5), బాలికల్లో శ్రీ వర్షిణి తన్మయి (2.5).. అండర్-13 బాలుర విభాగంలో చల్లా సహర్ష (5), బాలికల్లో సాయి సుశీల (4).. అండర్-15 బాలుర విభాగంలో ప్రణయ్ ఆకుల (5), బాలికల్లో గాదె శరణ్య (3) విజేతలుగా నిలిచారు.

పారిశుద్ధ్య సిబ్బందికి సత్కారాలు


శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న అరుణ

సైదాబాద్: బల్దియా పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తూ.. మలక్‌పేటలో స్వచ్ఛతకు పాటుపడుతున్న సిబ్బంది, పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులను బుధవారం సన్మానించారు. సైదాబాద్ పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలో ఎస్బీహెచ్-ఏ కాలనీ మాధవ నిలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్తకాపు అరుణ హాజరై సన్మానించి అభినందించారు. ఏఎంవోహెచ్ పిల్లి అనురాధ, పారిశుద్ధ్య విభాగం సూపర్‌వైజర్ గోవింద్‌రెడ్డి, జవాన్ నర్సింగ్‌రావు, ఎస్బీహెచ్ కాలనీల సమన్వయకర్త రావికంటి శ్రీనివాస్ తదితరులు సన్మాన గ్రహీతల్లో ఉన్నారు.


పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత


కార్యక్రమంలో నవజీవన్‌రెడ్డి, అధికారులు

హయత్‌నగర్, వనస్థలిపురం: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, అదేవిధంగా భూగర్భ జలాల పరిరక్షణకు ఇంటింటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి సూచించారు. 'సీవరేజ్ పైపులైన్ వ్యర్థాల తొలగింపు- ఇంటింటా ఇంకుడు గుంతల నిర్మాణం' అనే కార్యక్రమాన్ని సుష్మా రైతు బజార్‌లో బుధవారం జలమండలి జీఎం శ్రీనివాస్‌రెడ్డి, డీజీఎం రాజ్‌గోపాల్‌తో కలిసి ప్రారంభించారు. రాజు, శ్రీవాహిని, బాలునాయక్, సంఘీ అశోక్, అరుణ్ పాల్గొన్నారు.

ఏళ్లుగా ఎదురుచూపులు

కర్మన్‌ఘాట్, న్యూస్‌టుడే



నూతన రేషన్ కార్డుల మంజూరుకు దరఖాస్తులు స్వీకరిస్తామని ఇటీవల ప్రభుత్వం చేసిన ప్రకటనతో అర్హులైన పేదల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఇప్పటికే వేలాదిమంది గతంలోనే మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. తాజాగా కొత్త వారు దరఖాస్తులు చేసేందుకు సిద్ధమవుతున్నారు. రేషన్ కార్డు ఆహార భద్రతకే కాకుండా, పలు సంక్షేమ పథకాలకు అర్హతగా పరిగణిస్తున్నారు. అయితే పదేళ్లుగా నూతన రేషన్ కార్డుల జారీ నిలిచిపోయింది. పాత వాటిలో మార్పులు, చేర్పులకు సైతం వీలు లేకుండా పోయింది. కొత్తగా వివాహం చేసుకున్నవారు, చిన్నారుల పేర్ల నమోదు వేలాది మంది ఎదురుచూస్తున్నారు.

ప్రజాపాలనలోనూ దరఖాస్తులు

ఎల్బీనగర్ సర్కిల్ పరిధిలోని సరూర్‌నగర్ మండలంలో ఇప్పటివరకూ 45 వేల మంది రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. నూతన రేషన్ కార్డుల కోసమే కాకుండా కార్డుల్లో పేర్ల చేర్పులు, మార్పులకు పెద్ద ఎత్తున దరఖాస్తు వచ్చాయి. ప్రజా పాలనలోనూ అత్యధికంగా రేషన్ కార్డుల కోసమే వినతులు వచ్చినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఆహార భద్రత కార్డులు లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి, ఉచిత విద్యుత్తు, గ్యాస్ రాయితీలు పొందలేక పోతున్నట్లు పలువురు వాపోతున్నారు. ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులను అయినా పరిశీలించాలని కోరుతున్నారు. రేషన్ కార్డులకు దరఖాస్తుల స్వీకరణపై ఇంకా తమకు ఏవిధమైన ఆదేశాలు అందలేదని ఎల్బీనగర్ ఏఎస్‌వో పుల్లయ్య చెప్పారు. ప్రభుత్వం నుంచి అధికారిక ఆదేశాలు రాగానే, అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

కొత్తపేట భాజపా అధ్యక్షుడు దాస్‌గౌడ్ హఠాన్మరణం

నాగోలు, న్యూస్‌టుడే: కొత్తపేట డివిజన్ భాజపా అధ్యక్షుడు కాట దాస్‌గౌడ్ (65) బుధవారం తెల్లవారుఝామున గుండెపోటుతో మృతిచెందారు. ఆయనకు భార్య, ఓ కుమార్తె, ఓ కుమారుడు ఉన్నారు. కొత్తపేట శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. రంగారెడ్డి అర్బన్ జిల్లా పార్టీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు రంగా నర్సింహాగుప్తా, నాయికోటి పవన్‌కుమార్, ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, వంగా మధుసూదన్‌రెడ్డి, పేరాల శేఖర్‌జీ నివాళులర్పించారు.

ఉత్సాహంగా క్యాన్సర్‌పై అవగాహన నడక

మాదాపూర్, న్యూస్‌టుడే: క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్(ఫ్లో), కిమ్స్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం అవగాహన నడక నిర్వహించారు. కొత్తగూడలోని బొటానికల్ గార్డెన్ నుంచి కొండాపూర్ కిమ్స్ ఆసుపత్రి వరకు ఈ నడక సాగింది. ఫ్లో సభ్యులు తమ కుటుంబసభ్యులతో కలిసి క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం వంటి అంశాలపై అవగాన కల్పిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఫిక్కీ ఛైర్‌పర్సన్ ప్రియాగజ్జర్, కిమ్స్ ఆసుపత్రి వైద్యురాలు శిల్పిరెడ్డి పాల్గొన్నారు.

శరన్నవరాత్రి పూజలు నేటి నుంచి

నాగోలు, అక్బర్‌బాగ్, న్యూస్‌టుడే: దిల్‌సుఖ్‌నగర్ శిరిడీ సాయిబాబా ఆలయం, పల్టన్‌లోని శ్రీహరిహర క్షేత్రంలో నేటి నుంచి 13వ తేదీ వరకు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. నిత్యం ప్రత్యేక పూజలు ఉంటాయని ఆయా ఆలయాల నిర్వాహకులు పేర్కొన్నారు.

కనబడుట లేదు

కకుల్లవరపు ఆకాష్
వయస్సు 32 సం॥లు
మతిస్థిమితం లేక ఇంటి నుండి వెళ్ళిపోయినాడు. ఆచూకీ తెలిసినవారు తెలియపరచగలరు.
తండ్రి: శ్రీకాంత్: 9949220429

(c) eenadu

చార్మినార్

• చార్మినార్ • కార్వాన్ • నాంపల్లి • గోషామహల్ • చాంద్రాయణగుట్ట • యాకుత్‌పుర • బహదూర్‌పుర

కుస్తీ పోటీల్లో బంగారు పతకం



మహసున్ బిన్ అలీ ఖలీఫాను అభినందిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

కేశవగిరి: చైనాలోని హాంకాంగ్ వేదికగా సెప్టెంబరు 29న జరిగిన హాంకాంగ్ చైనా ఇంటర్నేషనల్ రెజ్లింగ్ పోటీల్లో పాతబస్తీ యువకుడు సత్తా చాటాడు. ఫ్రీ స్టైల్ రెజ్లింగ్ 48 కిలోల విభాగంలో బార్కస్‌కు చెందిన మల్లయోధుడు మహసున్ బిన్ అలీ ఖలీఫా మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించాడు. నగరానికి వచ్చిన ఆయన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించారు. ఆలిండియా రాహుల్‌గాంధీ బ్రిగేడ్ కాంగ్రెస్ నగర అధ్యక్షుడు అబ్దుల్లా అల్-ఖురేషి, యువజన కాంగ్రెస్ నేత అబ్దుల రహమాన్ అల్-ఖురేషిలతో కలిసి మహసున్ షబ్బీర్‌అలీని సైతం కలిశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

చాంద్రాయణగుట్ట-8008573324, కార్వాన్-8008573341, నాంపల్లి-8008573338, గోషామహల్-8008573334, యాకుత్‌పుర-8008573307, చార్మినార్-9100581018

న్యూస్‌టుడే, ఐఎస్ సదన్, ఉస్మానియా ఆసుపత్రి

? ఉస్మానియా ఆసుపత్రిలోని ఓపీ మందుల పంపిణీ విభాగం వద్ద 8 కౌంటర్లు అందుబాటులో ఉన్నాయి. హృద్రోగులు, వృద్ధులు అధిక శాతం వస్తుండటంతో ఆయా కేంద్రాల వద్ద రద్దీ నెలకొంది. అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలి. – తుంగారెడ్డి, అఫ్జల్‌గంజ్

✓ అదనంగా మరో నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేసే విషయమై ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రాకేశ్ సహాయ్ దృష్టికి తీసుకెళ్తాం. – డా.ఎండీ.రఫీ, ఆర్ఎంవో, ఉస్మానియా ఆసుపత్రి

? సరస్వతీనగర్ కాలనీ ప్రధాన రహదారిలో స్తంభాలకు ఏర్పాటు చేసిన వీధి దీపాలకు చెట్ల కొమ్మలు అడ్డుగా ఉన్నాయి. వెలుతురు కిందికి ప్రసరించడం లేదు. – బుస్సా శ్రీనివాస్, కాలనీవాసి

✓ పరిశీలించి దీపాలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తాం. – హకీం, వీధి దీపాల పర్యవేక్షణాధికారి

సేవా కార్యక్రమాలతోనే గుర్తింపు



కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, మాజీ కార్పొరేటర్ జితేంద్ర

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: సామాజిక సేవా కార్యక్రమాలతోనే కులసంఘాలకు గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా పేర్కొన్నారు. మహాలయ అమావాస్యను పురస్కరించుకుని లాల్‌దర్వాజా, గౌలిపురా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఛత్రినాక లక్ష్మణేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకం నిర్వహించి, గోశాలలో గోవులకు గ్రాసం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ ప్రారంభించి, మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆలె జితేంద్ర, ఛత్రినాక లక్ష్మణేశ్వరస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ ఎం.దామోదర్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సరాబు సంతోష్‌కుమార్ గుప్తా, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు విశ్వేశ్వరయ్యగుప్తా, చీల రాములు గుప్తా, గుగ్గిల్ల అశోక్‌కుమార్ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గోశాలకు రూ.20వేలు అందజేశారు.

పబ్లిక్ గార్డెన్‌లో వాకర్ల నిరసన



నారాయణగూడ, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం చారిత్రక పబ్లిక్ గార్డెన్ నిర్లక్ష్యంపై పలువురు వాకర్లు నిరసన తెలిపారు. పబ్లిక్ గార్డెన్‌కు గత వైభవాన్ని తీసుకురావాలని, వారసత్వ భవనాలను పునర్ నిర్మించడంతో పాటు పురాతన భవనాలను ఆధునికీకరించాలని వారు డిమాండ్ చేశారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఏసీపీ జావీద్

చార్మినార్, న్యూస్‌టుడే: ఫలక్‌నుమా డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని ఏసీపీ ఎం.ఎ.జావీద్ తెలిపారు. ఫలక్‌నుమా, కాలాపత్తర్, బహదూర్‌పుర ఠాణాల పరిధి రౌడీషీటర్ల కదలికపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. కాలాపత్తర్ పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. కాలాపత్తర్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ ఆసిఫ్, ఎస్సైలు షేక్ సలీం, మౌనిక, మహబూబ్, రామచందర్‌నాయక్‌లతో కలిసి కాలాపత్తర్‌కు చెందిన తొమ్మిది మంది రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.

'మద్దతు కోరేందుకే ఎమ్మెల్యే ఇంటి వద్దకు వచ్చా'



ఇస్మాయిల్

ధూల్‌పేట, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే రాజాసింగ్ మద్దతు కోరేందుకు ఇటీవల ఆయన ఇంటి వద్దకు వచ్చానని... తనకు వేరే ఉద్దేశం లేదని బోరబండకు చెందిన ఇస్మాయిల్ స్పష్టం చేశారు. మంగళ్‌హాట్ పోలీసులు బుధవారం ఇస్మాయిల్ వీడియోను విడుదల చేశారు. యువకుడు మాట్లాడుతూ.. "బోరబండలో స్థానికులతో గొడవ జరిగింది. అక్కడ ఠాణాలో పోలీసులు పిలిపించి వారితో సయోధ్య కుదిర్చారు. వారితో తనకు ప్రమాదం పొంచి ఉంది" అన్నారు. ఎమ్మెల్యే మద్దతు తీసుకునేందుకు ఆరామ్‌ఘర్‌కాలనీలోని ఆయన ఇంటి వద్దకు వచ్చానన్నారు. అదే సమయంలో స్థానికులు తనను పట్టుకొని పోలీసులకు అప్పగించారన్నారు. రాజాసింగ్‌పై దాడి చేసేందుకు వచ్చానంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దన్నారు.

మాదన్నపేటలో అల్లరి మూకలపై కేసు

మాదన్నపేట, న్యూస్‌టుడే: ఛావుని చంచల్‌గూడ చౌరస్తాలోని డబుల్ ఇళ్ల వద్ద గత నెల 29న రాత్రి జరిగిన అల్లర్ల కేసులో మహిళలు, ఇతరులపై కేసు నమోదు చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మాదన్నపేట సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. చాదర్‌ఘాట్ మూసానగర్, రసూల్‌పుర, వినాయకవీధి, శంకర్‌నగర్ నిర్వాసితులు ఛావుని చంచల్‌గూడ డబుల్ ఇళ్లను కేటాయించడంతో మాదన్నపేట ఠాణా పరిధిలో స్థానికులు ఆందోళనకు దిగారు. పలువురు మహిళలు బందోబస్తులో ఉన్న పోలీసులపై వస్తువులు విసురుతూ దాడులకు దిగారు. అర్ధరాత్రి దాటిన తరువాత ఆందోళన విరమింప చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. కొంత మంది శాంతించకుండా ఆందోళన విరమించేందుకు ససేమిరా అనడంతో వారిని మాదన్నపేట ఠాణాకు తరలించి కేసు నమోదు చేశారు. ఆందోళనకు చెందిన ఫొటోలు, వీడియోలను చిత్రీకరిస్తూ.. అల్లర్లకు కారణమైన కలీం అనే వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. కేసు నమోదు చేసిన వ్యక్తి న్యాయవాదిగా తెలిసినట్లు పోలీసులు వెల్లడించారు.

కుమార్తె ఆచూకీకి చర్యలు తీసుకోండి

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: ఐదు నెలల క్రితం కనిపించకుండా పోయిన తన కుమార్తె ఆచూకీ తెలియజేసేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ యువతి తల్లిదండ్రులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి బుధవారం వినతి పత్రం అందజేశారు. పాతబస్తీ మీరాలంమండీ ప్రాంతానికి చెందిన దిలీప్‌ధార కుమార్తె (19) ఏప్రిల్ 29న నుంచి కనిపించకుండా పోయింది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు మీర్‌చౌక్ పోలీసులు మరుసటి రోజు కేసు నమోదు చేశారు. మహారాష్ట్రకు చెందిన షేక్ రెహనా పాషా తీసుకెళ్లాడని వినతిపత్రంలో పేర్కొన్నారు.

గోదాంలో రేషన్ బియ్యం స్వాధీనం

చార్మినార్: రెయిన్‌బజార్ ఠాణా పరిధి అమన్‌నగర్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం, 10 క్వింటాళ్ల గోధుమలను పౌరసరఫరాలశాఖ అధికారులు, పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకులు షఫీక్ పర్వన్‌తో పాటు సలీంపై పోలీసులు కేసు నమోదు చేశారు.

పూల పండగ.. గిరాకీ మెండుగా

కొనుగోలుదారులతో కిక్కిరిసిన గుడిమల్కాపూర్ మార్కెట్



మార్కెట్‌లో కొనుగోలుదారులతో రద్దీ



బతుకమ్మ అలంకరణకు ఉపయోగించే గునుగు, తంగేడు పూలు

న్యూస్‌టుడే, మెహిదీపట్నం: గత 15 రోజులుగా గిరాకీ లేక వెలవెలబోయిన గుడిమల్కాపూర్ మార్కెట్ బుధవారం కొనుగోలుదారులతో కిక్కిరిసిపోయింది. బతుకమ్మ ఉత్సవాలు, గురువారం నుంచి దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజలు మార్కెట్‌కు తరలివచ్చారు. బతుకమ్మ అలంకరణ కోసం గునుగుపూలు, కారం పూలు(రంగురంగుల), తంగేడు, బంతి పూలను ప్రజలు కొనుగోలు చేశారు. పరిగి, శంషాబాద్, షాబాద్, చేవెళ్ల, వికారాబాద్ ప్రాంతాల నుంచి వందలాది రైతులు పూలు తీసుకొచ్చి రూ.50లకు 5 కట్టల చొప్పున గునుగు, రూ.50కి 2-3 కట్టల చొప్పున కారం పూలు, రూ.50 రెండు కట్టల తంగేడు పూలు విక్రయించారు. బంతి కిలో రూ.40 నుంచి రూ.50, చేమంతి రూ.150, గులాబీ రూ.150, లిల్లీ రూ.150-200, మల్లేపూల దండ రూ.150, కనకాంబరాలు కిలో రూ.800 చొప్పున విక్రయించారు. మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి దాదాపు 200 వాహనాల్లో 700-800 టన్నుల బంతి, చేమంతి పూలు గుడిమల్కాపూర్ మార్కెట్‌కు దిగుమతి అయ్యాయి. మార్కెట్‌తో పాటు ప్రధాన రహదారిలోనూ పూల వాహనాలు బారులుతీరాయి. స్థానికంగా పంటలు దెబ్బతిన్నప్పటికీ పొరుగురాష్ట్రాల నుంచి పూలు దిగుమతి కావడంతో ప్రస్తుతం ధరలు స్థిరంగానే ఉన్నాయని దసరా నాటికి కాస్త పెరగొచ్చని మార్కెట్ సీనియర్ ఏజెంట్ మల్లారెడ్డి తెలిపారు.

స్తంభించిన ట్రాఫిక్.. కనిపించని పోలీసులు

బుధవారం ఉదయం 5గంటల నుంచే వినియోగదారులు పెద్ద ఎత్తున తరలిరావడంతో మార్కెట్ ప్రధాన రహదారిలో వాహనాలు బారులు తీరాయి. హోల్‌సేల్ కూరగాయాల మార్కెట్ మొదటి గేటు నుంచి రిటైల్ మార్కెట్ రెండో గేటు వరకు పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పండగల సీజన్‌లో మార్కెట్ రోడ్డులో వన్‌వే విధించి, ట్రాఫిక్‌ను నియంత్రించే పోలీసులు బుధవారం కనిపించలేదు.



మార్కెట్ ప్రధాన రహదారిలో వాహనాలు

శరన్నవరాత్రులకు ఆలయాలు సిద్ధం



న్యూస్‌టుడే, చాంద్రాయణగుట్ట

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు పాతనగరం ముస్తాబైంది. గురువారం నుంచి ఈ నెల 12 వరకు కొనసాగనున్నాయి. అమ్మవారి ఆలయాలను విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. లాల్‌దర్వాజా సింహవాహినీ మహంకాళి దేవాలయం, హరిబౌలి అక్కన్న మాదన్న మహంకాళి మందిరం, ఛత్రినాక ఉమా సహిత లక్ష్మణేశ్వర స్వామి గుడి, మీరాలం మండి మహంకాళేశ్వర దేవాలయం, రక్షపురం ఉమామహేశ్వర దేవాలయం, బేలా మాతేశ్వరి ముత్యాలమ్మ దేవాలయం, సుల్తాన్‌షాహీ జగదాంబ దేవాలయం, ఉప్పుగూడ మహంకాళీ దేవాలయం, గౌలిపుర రాజరాజేశ్వరి దేవి ఆలయం, కందికల్ చిత్రగుప్త దేవాలయం తదితర ఆలయాల్లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. ఆలయకమిటీలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశాయి. గౌలిపుర, లాల్‌దర్వాజా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ కన్యకా పరమేశ్వరి నవరాత్రి ఉత్సవాలు గౌలిపుర కన్యకా పరమేశ్వరి ట్రస్టు భవనంలో నిర్వహించనున్నారు. చందూలాల్ బేలా, గౌలిపుర, ఉప్పుగూడ, లాల్‌దర్వాజా తదితర ప్రాంతాల్లో ఆకర్షణీయంగా దుర్గాదేవి మండపాలు ఏర్పాటు చేశారు గురువారం మండపాల్లో దుర్గాదేవిని విగ్రహాలను ప్రతిష్ఠించడానికి నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు.

బతుకమ్మ పోటీలు.. దాండియా నృత్యాలు

● లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళీ దేవాలయంలో గురువారం కలశస్థాపనతో ఉత్సవాలు ప్రాంభమవుతాయని ఆలయకమిటీ ఛైర్మన్ సి.రాజేందర్ యాదవ్ తెలిపారు. ఈ నెల 7న దాండియా మాతా జాగరణ, 8న దాండియా, 11న బతుకమ్మ, దాండియా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

● సుల్తాన్‌షాహీ జగదాంబ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలను పురస్కరించుకుని నిత్యం శతచండీహోమం, అన్నదానం చేయనున్నట్లు ఛైర్మన్ రాకేశ్ తివారి తెలిపారు. ఈ నెల 5న రంగోళీ, ఆటల పోటీలు, 6న దాండియా, బతుకమ్మ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ నెల 12న బతుకమ్మలు, విచిత్ర వేషధారణల మధ్య గౌలిపురా రామచంద్ర దేవాలయం వరకు అమ్మవారి ఊరేగింపు నిర్వహించనున్నట్లు రాకేశ్ తివారి చెప్పారు.

కూరగాయల ధరలు

మెహిదీపట్నం: రైతుబజార్‌లో (బుధవారం నాటి ధరలు, కిలో రూ.లో) టమాటా 53, వంకాయ 35, బెండకాయ 40 పచ్చిమిర్చి 28, కాకరకాయ 45, బీరకాయ 45, క్యాబేజీ 19, బీన్స్ 70, క్యారెట్ 45, దొండ 40, చిక్కుడుకాయ 55, గోకరకాయ 40, బీట్‌రూట్ 26, క్యాప్సికం 70, ఆలుగడ్డ 39, కీర 23, దోసకాయ 28, సొరకాయ 16, పొట్లకాయ 18, ఉల్లిగడ్డ 50, చామగడ్డ 40.

బాపూ మాట.. బంగారు బాట



పురానాపూల్ చౌరస్తాలో పరమేశ్వరీసింగ్ తదితరులు



ఉస్మానియాలో.. సూపరింటెండెంట్ డా.రాకేశ్ సహాయ్



ఈఎన్‌టీ ఆసుపత్రిలో రాకేశ్ జైస్వాల్



ఫతేదర్వాజాలో.. బహదూర్‌పుర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి రాజేష్‌కుమార్

జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని బుధవారం పాతనగరంలో నిర్వహించారు. పార్టీలు, సంఘాల నేతలు విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ గొప్పతనాన్ని, దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సేవా కార్యక్రమాలు జరిపారు. – న్యూస్‌టుడే, బృందం



మాట్లాడుతున్న ఎస్‌బీఐ సీజీఎం రాజేష్‌కుమార్



టీఎన్జీవో కార్యాలయంలో.. ముజీబ్



కింగ్ కోఠి ఆసుపత్రి ఆవరణలో.. ఓంప్రకాశ్



గౌలిగూడలో.. బోనాల శ్రీనివాస్

వాన నీటి బొట్టును భూగర్భంలోకి పంపించాలి: మంత్రి



ఇంకుడుగుంతలో ఇసుక వేస్తున్న మంత్రి పొన్నం

మెహిదీపట్నం: నగరంలో వర్షపు నీరంతా వృథాగా పోతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి వాన నీటి బొట్టును భూగర్భంలోకి పంపించాల్సిన బాధ్యత పౌరులపై ఉందన్నారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతల నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. 'సీవరేజీ పైపులెన్ల వ్యర్థాల తొలగింపు, ఇంటింటా ఇంకుడు గుంతల నిర్మాణం 90 రోజుల కార్యాచరణ' లో భాగంగా మెహిదీపట్నం సరోజినీదేవి కంటి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతల తవ్వకాన్ని మంత్రి గాంధీ జయంతి సందర్భంగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రోజూ నగరంలో 1950 ఎంఎల్‌డీ మురుగు ఏర్పడుతోందని, నీటి శుద్ధికి రూ. కోట్లు ఖర్చవుతోందన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.మోదిని, నజాఫీ, నీరజా, ఇబ్రహం అలీ తదితరులు పాల్గొన్నారు.

మబ్బులు కాదు.. దోమలకు పొగ



చిత్రాన్ని చూస్తే మబ్బులు నేలను తాకాయి అన్నట్లు ఉంది కదూ.. అలా అనుకుంటే పప్పులో కాలేసినట్లే.. గాంధీ జయంతి సందర్భంగా లంగర్ హౌస్ బాపూఘట్‌కు బుధవారం గవర్నర్, ముఖ్యమంత్రితో పాటు ప్రముఖులు నివాళులర్పించేందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో ఘాట్ చుట్టూ పారిశుద్ధ్య సిబ్బంది దోమల నివారణకు ఫాగింగ్ చేశారు.

ఆగని బస్సులు.. ప్రయాణికుల నిరసన

మెహిదీపట్నం, న్యూస్‌టుడే: లంగర్‌హౌస్‌లోని బాపూఘాట్‌కు సీఎం రాకతో పోలీసులు భారీ భద్రతా చర్యలు చేపట్టారు. బాపూఘాట్ బస్టాప్‌లో ఆర్టీసీ బస్సులు ఆగకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు. బస్సుల కోసం చాలా సేపు నిరీక్షించిన ప్రయాణికులు నిరసన తెలిపారు. ఇక్కడి నుంచి కొంచెం దూరం వెళ్లండి.. అక్కడ బస్సులు ఆగేలా చూస్తామని పోలీసులు ప్రయాణికులకు నచ్చజెప్పినా వినకుండా వారితో వాగ్వాదానికి దిగారు. సీఎం రేవంత్ రెడ్డి గాంధీజీ విగ్రహం వద్దకు రానుండడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంటనే బస్టాప్‌కు చేరుకున్న సౌత్ వెస్ట్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ బాలస్వామి ఆటోలు మాట్లాడి తన సొంత డబ్బులిచ్చి ప్రయాణికులను మరో బస్టాప్‌కు తరలించారు.

చర్చనీయాంశమైన ఫ్లెక్సీల ఏర్పాటు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్వాగతం పలుకుతూ మజ్లిస్ ఎమ్మెల్యేలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చర్చనీయాంశంగా మారాయి. మూసీ తీరంలోని పాతబస్తీకి హైడ్రా వస్తే ఖబడ్దార్ అంటూ పార్టీ ఎమ్మెల్యేలు హెచ్చరికలు చేసిన నేపథ్యంలో బుధవారం లంగర్‌హౌస్ బాపూఘాట్‌కు ముఖ్యమంత్రి వచ్చారు. మాసబ్‌ట్యాంక్ నుంచి లంగర్‌హౌస్ వరకు అటూ అత్తాపూర్ నుంచి మొగల్ కా నాలా వరకు చౌరస్తాల్లో ఫ్లెక్సీలు కట్టారు.

చిత్తు చిత్తుల బొమ్మ.. శివుని ముద్దుల గుమ్మ

న్యూస్‌టుడే, చాంద్రాయణగుట్ట, మెహిదీపట్నం

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు దర్పణం పట్టే బతుకమ్మ సంబరాలు బుధవారం పాతనగరంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. వాడవాడలా బతుకమ్మ పండుగను వైభవంగా నిర్వహించారు. మహాలయ అమావాస్య రోజున ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన సంబరాలు తొమ్మిది రోజుల పాటు కొనసాగి సద్దుల బతుకమ్మతో ముగియనున్నాయి. మహిళలు తంగేడు, గునుగు, బంతి, చేమంతి తదితర పూలతో ఆకర్షణీయంగా బతుకమ్మలను పేర్చి ఇళ్లముందు, కూడళ్లల్లో పెట్టి ఆటలు ఆడారు. గౌలిపుర, ఉప్పుగూడ, చాంద్రాయణగుట్ట, లలితాబాగ్, లాల్‌దర్వాజా, అలియాబాద్, షంషీర్‌గంజ్, బేలా, హరిబౌలి, సుల్తాన్‌షాహీ, రక్షపురంకాలనీ, ఛత్రినాక, పురానాపూల్, దూద్‌బౌలి, బహదూర్‌పుర తదితర ప్రాంతాల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. అనంతరం బావుల్లో నిమజ్జనం చేశారు.



గౌలిపుర బతుకమ్మ బావిలో నిమజ్జనం చేస్తూ..



బాలాగంజ్‌లో బతుకమ్మతో..



మాసబ్‌ట్యాంకులో...



గౌలిపురలో..



ఉప్పుగూడలో..

విశాల్ జాగరణ రేపు

చాంద్రాయణగుట్ట: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం లాల్‌దర్వాజా మేకల బండ నల్లపోచమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మా భగవతీ విశాల్ జాగరణ్ నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీ అధ్యక్షుడు పొన్న వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు.

సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేయండి

సుల్తాన్‌బజార్: సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవని, వాటి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు పేర్కొన్నారు. అమావాస్యను పురస్కరించుకొని బుధవారం కోఠి బ్యాంకు స్ట్రీట్ ఫిరోజ్‌గాంధీ పార్కు లేన్‌లోని అమ్మవారి ఆలయం వద్ద అన్నదానం చేశారు. సేన ప్రతినిధులు శ్రీకాంత్, విఠల్, రవి, ప్రభు, పాండే, ఆశీష్ పాల్గొన్నారు.

సమాజ సేవకు అంకితమవ్వాలి

బేగంబజార్, న్యూస్‌టుడే: సమాజ సేవకు ప్రతి ఒక్కరూ అంకితమవ్వాలని విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి పద్మనాభరెడ్డి అన్నారు. కాస్మోపాలిటన్ ఎంప్లాయీస్ కల్చర్ అసోసియేషన్ వసంతాలను పురస్కరించుకుని బుధవారం జుమ్మేరాత్‌బజార్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు.

దేవాదాయశాఖ ఈవోకు సన్మానం

గోల్కొండ, న్యూస్‌టుడే: గోల్కొండ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన ఘనత జగదాంబిక ఆలయ ఈవో శ్రీనివాసరాజుకు దక్కుతుందని వృత్తి పనివారి సంఘం సలహాదారు, అధ్యక్షుడు రాజువస్తాద్, సాయిబాబాచారి, శివశంకర్‌లు అన్నారు. బుధవారం శ్రీనివాసరాజును సన్మానించారు.

లారీని ఢీకొన్న స్కార్పియో.. ఒకరి దుర్మరణం

జహీరాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ఆగిఉన్న లారీని వెనుక నుంచి స్కార్పియో ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతిచెందిన ఘటన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని మాడిగి సమీపంలో బుధవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం... ముంబయి వైపు వెళ్తున్న స్కార్పియో వాహనం మొగుడంపల్లి మండలం మాడిగి సమీపంలో రోడ్డు పక్కన నిలిపి ఉన్న లారీని వేగంగా ఢీకొట్టింది. స్కార్పియోలో వెనుక కూర్చున్న టోలిచౌకికి చెందిన ఆబేద్ కుర్షిద్(50) అక్కడికక్కడే దుర్మరణం చెందాడు.

మెరుగైన సమాజానికి అహింసామార్గం దోహదం

చంచల్‌గూడ: గాంధీజీ సూచించిన అహింసామార్గం మెరుగైన సమాజానికి దోహదపడుతుందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ అన్నారు. బుధవారం చంచల్‌గూడ జైల్లో నిర్వహించిన గాంధీ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు ఖైదీలు తయారు చేసిన వివిధ ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం జైళ్ల డీజీ డా.సౌమ్య మిశ్రా మాట్లాడుతూ.. దశాబ్దాల తర్వాత జైళ్ల ఖైదీలకు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచినట్లు తెలిపారు. ఇక నుంచి అత్యంత నైపుణ్యం కలిగిన ఖైదీకి నెలకు రూ.200, నైపుణ్యం కలిగిన వారికి రూ.150, సెమీ స్కిల్డ్ వారికి రూ.125, అన్ స్కిల్డ్ ఖైదీలకు రూ.50 అందుతాయన్నారు.

IN THE COURT OF THE HON'BLE XI ADDITIONAL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR
O.S.No.37 OF 2024

BETWEEN:
ARUN JHUPALLY ...Plaintiff
AND
A.JAIPAL REDDY And others ...Defendants

To
07. **Mohammed Bin Omer** S/o. **Omer Bin Abdullah,** Aged about 37 Years, Occ: Business, R/o. 12-2-330/8/3, Mehdipatnam, Hyderabad – 500 028.

NOTICE

The Plaintiff herein had filed the Suit for Declaration and Recovery of Possession against the Defendants herein with regard to Suit Schedule Property. The Hon'ble Court had Ordered for publication of this Notice for appearance of Defendant No.7 and the matter is posted to 15.10.2024. Therefore, you may appear before the Hon'ble XI Additional District Judge, Ranga Reddy District at L.B.Nagar on 15.10.2024 at 10:30 A.M. either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of Law.

Hence, this Notice.
[BY ORDER OF THE COURT]
For
M/s RESU LAW OFFICE,
Advocates.

రాజేంద్రనగర్

•రాజేంద్రనగర్ • షాద్‌నగర్ • చేవెళ్ల

ఇళ్లు ఖాళీచేసే వారికి రూ.25 వేలిస్తాం: ఆర్డీవో

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్, గండిపేట మండలాల పరిధిలో మూసీ రివర్‌బెడ్‌లో ఇళ్లు ఉండి, ఖాళీ చేయాలనుకొనే వారికి రెండు పడక గదుల ఇళ్లను వెంటనే కేటాయిస్తామని ఆర్డీవో వెంకట్‌రెడ్డి తెలిపారు. రూ.25వేల ఆర్థిక సహాయం కూడా అందిస్తామన్నారు. ఆర్డీవో, రాజేంద్రనగర్ రెవెన్యూ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల కేంద్రాల్లో సంప్రదించాలని సూచించారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

శంషాబాద్, న్యూస్‌టుడే: మండల పరిధిలో కొత్తగా 132 కేవీ విద్యుత్తు లైన్ల నిర్మాణం పనుల కారణంగా గురువారం సరఫరాలో అంతరాయం ఉంటుంది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు.. శంకరాపూర్, తొండుపల్లి, సుభాషణ గ్రీన్, కనక్ ప్యాక్టరీ, ఓంకార్ ట్రాన్స్‌పోర్ట్ ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నామని టీజీఎస్ పీడీసీఎల్ శంషాబాద్ ఏడీఈ శ్రీనివాసులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

వారం రోజులుగా నీటి ఇక్కట్లు

జిల్లేడు చౌదరిగూడెం: మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలకు వారం రోజులుగా మిషన్ భగీరథ నీరు సరఫరా సక్రమంగా జరగడం లేదని ఆయా గ్రామాల వాసులు చెబుతున్నారు. నల్లా నుంచి అరకొరగా నీరొస్తోందని, కొన్ని గ్రామాల్లో ఇంటింటికి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఈ విషయమై ఏఈ జయశ్రీని వివరణ కోరేందుకు 'న్యూస్‌టుడే' ప్రయత్నించగా ఆమె స్పందించలేదు.

రాజీవ్ గృహకల్పలోనూ...

కాటేదాన్: మైలార్‌దేవుపల్లి లక్ష్మీగూడలోని పింక్ రాజీవ్ గృహకల్ప సముదాయాల్లో నీటి ఎద్దడితో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఫిర్యాదు చేయగా బుధవారం కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. తాము పడుతున్న కష్టాలపై మహిళలు ఏకరవు పెట్టారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులకు కార్పొరేటర్ సూచించారు.

రాయితీ విత్తనాలు.. రైతుల ఎదురుచూపులు!

ఐదేళ్లుగా నిలిచిన 'శనగ' సరఫరా

చేవెళ్ల గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతికూల పరిస్థితుల కారణంగా ఖరీఫ్‌లో పంట నష్టపోయిన రైతులు, యాసంగి సీజన్‌పై ఆశలు పెట్టుకుంటారు. ఖరీఫ్‌లో నష్టాన్ని రబీ పంటతో అధిగమించాలని భావిస్తారు. కానీ ఈ విషయంలో రైతులకు నిరాశే ఎదురవుతోంది. నాలుగు సంవత్సరాలుగా సబ్సిడీ విత్తనాలు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేటుగా అధిక ధరలకు కొని సాగు చేయాల్సి వస్తోంది. ఈ పరిస్థితి యాసంగిలో శనగ సాగు చేసే రైతులకు భారంగా మారుతోంది. విత్తన సబ్సిడీపై ప్రభుత్వం నుంచి ఆశావహమైన ప్రకటన కోసం వారు ఎదురు చూస్తున్నారు.



ఆరుతడి పంటగా...

నల్లరేగడి భూములు ఎక్కువగా ఉన్న చేవెళ్ల డివిజన్‌తో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఆరుతడి పంటగా శనగ సాగుచేస్తారు. ప్రతి సంవత్సరం అక్టోబరులో సంబంధిత పనులు మొదలవుతాయి. విత్తుకునే సమయంలో కొద్దిపాటి తడి ఉన్నా విత్తు మొలకెత్తుతుంది. చలికాలంలో మంచుతో సాగై మంచి దిగుబడి వచ్చే వీలుండటంతో రైతులు ఈ పంట వైపు మొగ్గు చూపుతుంటారు. గతంలో ప్రభుత్వం 35 శాతం సబ్సిడీతో శనగ విత్తనాలు కర్షకులకు అందించింది. 2020 నుంచి రాయితీ ఇవ్వడం లేదు. మండలానికి ఒకటి రెండు బస్తాలు ఇస్తున్నారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా సబ్సిడీపై కోరినన్ని విత్తనాలు సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

ఈ ఏడాది విస్తీర్ణం పెరిగే అవకాశం

గత సంవత్సరం చేవెళ్ల డివిజన్ పరిధిలోని చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్, షాబాద్ మండలాల్లో రబీ పంటలను 36,339 ఎకరాల్లో సాగుచేశారు. వీటిలో ఆరుతడి పంటలు 19,910 ఎకరాల్లో వేయగా శనగ 4,737 ఎకరాల్లో సాగు చేశారు. ఈ సంవత్సరం 5 వేలకుపైగా ఎకరాల్లో వేసే వీలుందని వ్యవసాయశాఖ అంచనా.

మండలానికి రెండు మూడు బస్తాలు ఇస్తే ఎలా?

గత మూడు సంవత్సరాలుగా రాయితీపై మండలానికి కేవలం రెండు మూడు బస్తాలు మాత్రమే శనగ విత్తనాలు సరఫరా చేస్తున్నారు. డిమాండ్ భారీగా ఉండటంతో వాటిని ఏ రైతుకు ఇవ్వాలో తెలియక మొఖం చాటేయాల్సి వస్తోందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు.

ప్రభుత్వాలు విద్యారంగానికి ప్రాధాన్యం ఇవ్వాలి: ఏఐఎస్ఎఫ్



షాద్‌నగర్ కౌన్సిల్ నూతన కార్యవర్గంతో ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులు

షాద్‌నగర్ న్యూటౌన్, న్యూస్‌టుడే: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల సమస్యలను పరిష్కరించి, విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఫెడరేషన్ షాద్‌నగర్ కౌన్సిల్ సమావేశం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవన్ లో బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... విద్యార్థులకు రావాల్సిన ఫీజు, ఉపకారవేతన బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. అనంతరం షాద్‌నగర్ నూతన కౌన్సిల్ అధ్యక్షుడి గా నరేష్, కార్యదర్శిగా విజయ్, ఉపాధ్యక్షులుగా రమేష్ , పూజ, సహాయకార్యదర్శులుగా తరుణ్, నందిని, కోశాధికారిగా సాయి ఎన్నికయ్యారు. ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు క్రాంతి, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వంశీ వర్ధన్‌రెడ్డి, పవన్ చౌహన్, ఆకాష్ అరుణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

108 సిబ్బంది సేవలు ప్రశంసనీయం



సన్మానం అందుకున్న వారితో రంగరాజన్, విశ్వకర్మ సంఘం ప్రతినిధులు

మొయినాబాద్, న్యూస్‌టుడే: ఆపద సమయంలో 108 సేవలు ఎనలేనివని, సిబ్బంది అభినందనీయులని చిలుకూరు బాలాజీ దేవాలయం అర్చకుడు సీఎస్ రంగరాజన్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో 108 సిబ్బందికి సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సంఘం అధ్యక్షులు సంతోష్ కుమార్ చారి, నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

కోళ్ల దాణా తయారీ పరిశ్రమ ప్రారంభం

షాద్‌నగర్: ఎక్కడ పడితే అక్కడ పేరుకుపోయే వ్యర్థాలకు కొత్త అర్థం చెబుతూ ముందుకు సాగుదామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్‌నగర్ మండల కేంద్రంలో వర్మి కంపోస్టు ప్రాసెసింగ్ యూనిట్ పురపాలిక ఆధ్వర్యంలో ఏర్పాటైంది. కూరగాయలు, ఇతర వ్యర్థాల నుంచి కోళ్ల దాణాను తయారు చేసే ఈ పరిశ్రమను ఎమ్మెల్యే ప్రారంభించారు. మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, కమిషనర్ వెంకన్న, కౌన్సిలర్లు, పలువురు నేతలు పాల్గొన్నారు.

మహాత్ముడి మార్గం.. మానవాళికి అనుసరణీయం

జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని బుధవారం రాజేంద్రనగర్, చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లోని పట్టణాలు, గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు, స్థానికులు ఈ వేడుకలో పాల్గొని నివాళులర్పించారు. ఆ మహనీయుడి మాటలు, చేతలు మానవాళికి ఆదర్శం, అనుసరణీయమని ఈ సందర్భంగా ప్రసంగించిన వక్తలు పేర్కొన్నారు. వాటి ద్వారా సమాజానికి మేలు జరుగుతుందన్నారు. -న్యూస్‌టుడే బృందం



షాద్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు



చేవెళ్లలో ఎమ్మెల్యే యాదయ్య



నందిగామలో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి తదితరులు



షాబాద్‌లో వివిధ పార్టీల నాయకులు



మొయినాబాద్‌లో కాంగ్రెస్ శ్రేణులు



కాకునూరులో విగ్రహం వద్ద స్థానిక నాయకులు



తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీలో డిప్యూటీ డైరెక్టర్ సునీతామోహన్, ఇతర అధికారులు



నార్సింగి కూడలిలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు

పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం



సత్కరిస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర, చిత్రంలో మేయర్ లత

బండ్లగూడజాగీర్: పారిశుద్ధ్య కార్మికుల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని బండ్లగూడజాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎం.లత అన్నారు. బుధవారం హిమాయత్‌సాగర్‌లోని కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికుల సేవలను కొనియాడి సన్మానించారు. అంతకుముందు స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా బైరాగిగూడ నుంచి నార్సింగి మార్గంలో శ్రమదానం నిర్వహించారు. కమిషనర్ శరత్‌చంద్ర, డీఈ యాదయ్య, ఏఈ రాజకుమార్, మేనేజర్ మంజులత, జేఏవో స్వాతి, ఆర్ఐ శివ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మణికొండ పురపాలక కార్యాలయంలో...



కార్మికుల సత్కార కార్యక్రమంలో ఛైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, అధికారులు

మణికొండ: మణికొండ పురపాలక కార్యాలయంలో బుధవారం మహాత్మాగాంధీ చిత్రపటానికి ఛైర్మన్ కస్తూరి నరేందర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శానిటేషన్ విభాగంలో ఉత్తమంగా పనిచేసిన కార్మికులను సన్మానించి వారికి దుస్తులను పంపిణీ చేశారు. వైస్ ఛైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, కమిషనర్ ప్రదీప్‌కుమార్, మేనేజర్ శ్రీధర్, డిప్యూటీ ఈఈ శివసాయి తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడజాగీర్‌కు నిధుల మంజూరులో వివక్ష: భారాస

బండ్లగూడజాగీర్: నిధుల మంజూరులో వివక్ష చూపుతున్నారని భారాస బండ్లగూడజాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజు ఆరోపించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని నార్సింగి, మణికొండ, శంషాబాద్ పురపాలికల్లో రోడ్ల నిర్మాణానికి హెచ్ఆర్‌డీసీఎల్ నిధులు మంజూరు చేసి.. బండ్లగూడజాగీర్‌కు మాత్రం మొండిచేయి చూపారని విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ. . ఎమ్మెల్యేగా ప్రకాశ్‌గౌడ్ అన్ని ప్రాంతాలను సమానంగా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. సమావేశంలో పలువురు భారాస నాయకులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE : AT VIKARABAD
OS.No. 264 OF 2020

BETWEEN:
Smt.Venkatapuram Bakkamma and another. ...Plaintiff
AND
Boini Ramulu and others. ...Defendants

NOTICE

To,
Sri. Malkangari Ram Reddy
S/o, Late. Narayan Reddy, Age: 65 Years, Occ: Retd.Employee, R/o. Palgutta (V), Chevella (M), Rangareddy (D).

Take Notice that the Plaintiffs filed the suit for partition and separate possession against you and others vide OS.No. 264 of 2020 along with IA.No. 478 of 2020 in OS No. 264 of 2020 on the file of Hon'ble Prl.Junior Civil Judge at:Vilkarabad . The above said suit and Interim Application stands posted to on 17-10-2024 at 10.30 AM for your appearance either in person or through an advocate before said court. If you fail to appear on the said date and time before the said court the Hon'ble Court will decide case.

// BY ORDER OF THE COURT //
Sd/- K.ANJANEYULU & V.VENKATESH, Advocates,
Sangareddy. Cell No.7981770411

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింటు, తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ సర్కిల్, జి.హెచ్.ఎం.సి. పరిధి, అత్తాపూర్ గ్రామం, తేజస్విని నగర్‌వద్ద 100 చ.అ. నిర్మిత విస్తీర్ణం (ఎ.సి.సి.)తో, 211.50 చ.మీ.లకు సమానమైన లేదా 253 చ.గ. విస్తీర్ణంగల ప్లాట్ నెం.16 నందు మున్సిపల్ నెం. 4-6-90/2/బి/3/2, (పిటిఐఎన్ నెం.1060436180) గల ఇంటి అన్ని కొనుగోలు కొరకు దాని చట్టబద్ధ యజమాని మరియు స్వాధీనదారు అయిన శ్రీమతి కాశీబాయి పాటిల్ భర్త శ్రీ బాలాజీ పాటిల్‌తో విక్రయ ఒప్పందం కుదుర్చుకున్నారు మరియు బయానా పాక్షిక అమ్మకం ప్రతిఫలముగా ఆమెకు గణనీయమైన సొమ్మును కూడా చెల్లించారు. దీని సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.17, దక్షిణం: ప్లాట్ నెం.15, తూర్పు: ప్లాట్ నెం.23 మరియు పడమర: 25-0 వెడల్పు రోడ్డు. ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తులకు పైనతెలిపిన ఆస్తిమీద ఏదేని క్లెయిమ్, హక్కు, ప్రయోజనం, టైటిల్ మరియు ఆక్షేపణలు ఉన్నట్లయితే, వారు ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి (5) ఐదు రోజుల్లోగా అన్ని సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారును సంప్రదించవచ్చును, లేనియెడల షెడ్యూలు ప్రకారం సదరు అమ్మకం వ్యవహారం పూర్తిచేసుకోబడుతుంది మరియు ఆతర్వాత ఎట్టి ఆక్షేపణ అంగీకరించబడదు.

సం/- మెసర్స్ దేవి కిషన్, అనిల్ కుమార్ రెడ్డి, అడ్వొకేట్స్
కార్యాలయం: 21-7-196, భగవాన్ దేవి ఆసుపత్రి ప్రక్కన, చార్‌కమాన్, హైదరాబాద్.
సెల్ నెం. 9966133043.

SRS
బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియచేయునది ఏమనగా మా క్లయింట్ Mr. Sridhar Babu Kulkarni, S/o Mr. Ushakanth Kulkarni, Aged about 41 Years, Occupation: Employee, H.No: 102, Accurate Wind Chimes, Block H, Flat H102, Opp. Chaitanya College, Narsingi, Hyderabad-500089, K.V. Rangareddy గారు దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి Open Plot Ac.5.20 Gnts or 25168 Sq.Yrds or 21,043.65 Square Meters; in Survey No. 284, Situated at Puppalguda Village, Gandipet Mandal, Ranga Reddy Dist, Telangana-500089 bounded by: North: Existing Road, South: Nala, East: Land in Sy. No. 280 and Sy.No. 281, West: Part of Land in Sy. No. 284 హద్దులు కలిగిన స్థలంలో నిర్మితమైన Flat No.1003, Block - B, 2318 Sft (East Facing) (Car Parking Slot(s) alloted 2No(s)) in Project "Sunshine Destino" Situated in Survey No. 284, Puppalaguda, Manikonda, Hyderabad, R.R. District, Telangana కొనుగోలు చేసుకొనుటకు నిర్ణయించుకొని, నా క్లయింట్‌కు ఇచ్చిన సమాచారం ప్రకారం మంచి నమ్మకంతో విక్రయ ఒప్పంద పత్రం కుదుర్చుకొని ఉన్నారు. తదుపరి కావున యావన్మందికి తెలియచేయునది ఏమనగా సదరు షెడ్యూల్ ఆస్తిపై ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు, క్రయములు, కోర్టు జప్తులు, హక్కులు వున్నయెడల ఈ ప్రకటన తేదీ నుండి 10 రోజుల లోపుగా తగు ఆధారములతో క్రింది అడ్రస్సును సంప్రదించగలరు. తదుపరి ఇట్టి గడువు తర్వాత వచ్చు ఆక్షేపణలు నా క్లయింట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అడ్డుకొన జాలవు.

(RA) SRI V.K.G.N. RAO, Smt. A.CHAITHANYA, Smt. P.PARAMESHWARI, Advocates
323, సెక్రటేరియట్ హిల్స్, నేక్నాంపూర్, రంగారెడ్డి జిల్లా, ఫోన్: 7095464547.

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client Sri. Lingam Naveen Kumar S/o. Lingam Bashaiah, Aged about: 36 years, Occ: Business, R/o. H.No. 2-55, Narkhoda Village, Shamshabad Mandal, Ranga Reddy District, entered into an agreement of sale with legal heirs of original Owner Late Rajendra Lasma Goud Chepuri i.e., (I) Ms. Sahitya Rajendra Chepuri, (II) Smt. Swapna Rajendra Chepuri, (III) Ms. Keerthana Rajendra Chepuri, (IV) Mr. Rohith Rajendra Chepuri, all are R/o. Hanuman Chaya Building no. 104, Tilaknagar, Road No. 503, "B" Bombay-89., to purchase All that piece and parcel of the land bearing Plot No. 191, admeasuring 200 Sq.yards or 167.36 Sq.Mtrs, in Survey Nos. 19/20, 19/22, 19/23, 19/25, 19/26 and 19/48, Situated at "Lakshmi Meridian City", Ammapally Village, Shamshabad Mandal, Ranga Reddy District, with bounded by NORTH: Plot No. 190: SOUTH: Plot No. 192, EAST: 40-0' ft. Wide Road, WEST: Plot No. 230 and my client paid part sale consideration to the said owners. So, if any person(s) has got any claim, right, interest, objections of whatsoever nature over the above said property may contact the undersigned within 7 days along with documents in support of their claim, failing which my client shall complete the sale transaction, thereafter no objections will be entertained.

L.SANTOSH KUMAR
ADVOCATE (AP/1829/12)
Flat No. G1, 1st Floor, Sri Balaji Residency, New Green City, Budwel Village, Rajendranagar Ranga Reddy - 500030., 9490559795.

దివ్యాంగుల పింఛన్ పెంచాలని డిమాండ్

బాగ్‌లింగంపల్లి: దివ్యాంగుల పింఛన్ పెంపునకు ప్రభుత్వం సత్వరమే చర్యలు చేపట్టాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ- సీపీఎం అనుబంధ సంఘం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం చిక్కడపల్లిలోని వేదిక కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జరిగింది. వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య మాట్లాడుతూ పింఛన్ రూ.6వేలకు పెంచాలని, ఎన్నికల వేళ ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు.

అన్వే ఇన్నోవెంచర్ లిమిటెడ్‌కు వినియోగదారుల కమిషన్ జరిమానా

ఈనాడు, హైదరాబాద్: నిబంధనలు వివరించకుండా సభ్యత్వ నమోదు చేపట్టి వినియోగదారుడిని మభ్యపెట్టిన 'అన్వే ఇన్నోవెంచర్ లిమిటెడ్ (డవ్స్ వెకేషన్)కు రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ జరిమానా విధించింది. ఫిర్యాదీకి రూ.1,49,999 రిఫండ్ చేయడంతో పాటు రూ.10వేలు పరిహారం, రూ.5వేలు కేసు ఖర్చులు, 45 రోజుల్లో చెల్లించాలని ఆదేశించింది. మణికొండ ల్యాంకోహిల్స్‌కు చెందిన మయాంక్ సక్సేనా ప్రతివాద సంస్థలో రూ.1,49,999 చెల్లించి హాలిడే మెంబర్‌షిప్ తీసుకున్నారు. నెల తర్వాత సభ్యత్వాన్ని ఖరారు చేయడంతో పాటు సంబంధిత నిబంధనలతో డాక్యుమెంట్‌ను పంపింది. నిబంధనలు పొంతన లేకుండా ఉండటంతో విసుగు చెందిన మయాంక్ డబ్బులు తిరిగి ఇవ్వాలని ప్రతివాద సంస్థను కోరారు. సభ్యత్వం తీసుకున్న 10 రోజుల్లోగా రద్దు చేసుకునే అవకాశం ఉందని ప్రతివాద సంస్థ, నెల తర్వాత సభ్యత్వం ఖరారు చేస్తూ డాక్యుమెంట్ చేతికి అందిందంటూ ఫిర్యాదీ వాదనలు వినిపించారు. ఇరువర్గాల వాదనలు విన్న బెంచ్...ఫిర్యాదీ వాదనలతో ఏకీభవిస్తూ తీర్పు వెలువరించింది.

శంషాబాద్‌లో కార్మికుడి అదృశ్యం

శంషాబాద్, న్యూస్‌టుడే: శంషాబాద్ మండల పరిధిలో ఓ కార్మికుడు అదృశ్యమైయ్యాడు. శంషాబాద్ పోలీసులు తెలిపిన ప్రకారం.. ఊటుపల్లికి చెందిన కోట నరేశ్-గ్లోరియా దంపతులు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గత నెల 24న దంపతులు గొడవపడ్డారు. మరుసటి రోజు పనుల కోసం బయటకు వెళ్లిన నరేశ్ తిరిగి ఇంటికి రాలేదు. అతని స్నేహితుడికి ఫోన్ చేసి నేను ఇంటికి వెళ్లను. నా పిల్లలను చూసుకో, నా టీ స్టాల్ అమ్మి అప్పులు తీర్చాలని చెప్పి కనిపించకుండా పోయాడు. భార్య ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సాఫ్ట్‌వేర్ ఇంజినీరు ఆత్మహత్య



అశ్వాపురం, న్యూస్‌టుడే: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంటకు చెందిన పులిసాని మహేశ్‌రెడ్డి(34) హైదరాబాద్‌లో బుధవారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నార్సింగ్ పోలీసుస్టేషన్ పరిధిలో ఈ సంఘటన చోటుచేసుకుంది. మహేశ్‌రెడ్డి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా పనిచేస్తున్నారు. ఆయనకు భార్య, నాలుగేళ్ల కుమార్తె, ఏడాది కుమారుడు ఉన్నారు. ఆదివారం కుమారుడి తొలి పుట్టిన రోజు వేడుకలను మొండికుంటలో తన తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సోమవారం ఇక్కడి నుంచి బయలుదేరి వెళ్లారు. వెళ్లిన రెండో రోజే అతని మృతదేహం గ్రామానికి తిరిగి రావడంతో గ్రామంలో విషాదం అలముకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలోనే మహేశ్‌రెడ్డి ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం.

రోడ్డు ప్రమాదంలో తాపీ మేస్త్రీ మృతి

శంషాబాద్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో తాపీ మేస్త్రీ దుర్మరణం పాలైన సంఘటన శంషాబాద్ మున్సిపల్ పరిధి సాతంరాయి బస్టాప్ వద్ద బుధవారం చోటుచేసుకుంది. ఆర్జీఐఏ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అంబేడ్కర్ కోనసీమ జిల్లా, అల్లావిరం వాసి సత్యనారాయణ(58) ఉపాధి కోసం కొంతకాలం క్రితం శంషాబాద్ వచ్చాడు. తాపీ మేస్త్రీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సాతంరాయిలోని బంధువుల వద్దకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో జాతీయ రహదారిని దాటుతుండగా, శంషాబాద్ నుంచి వేగంగా వచ్చిన ఓ ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతడిని ఉస్మానియా ఆసపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



దారిపై ఇలా.. రాళ్లు పోస్తే ఎలా?

మండల కేంద్రంలోని శివారు ప్రాంతాల్లో రోడ్లపై గుంతలను పూడ్చడానికి నిర్మాణ వ్యర్థాలు తరలించి ఇష్టారాజ్యంగా పోశారు. ఒకవైపు రోడ్డుపై ఉన్న గుంతలతో వాహనదారులు ఇబ్బంది పడుతుంటే మరోవైపు పెద్దసైజులో ఉన్న వ్యర్థాలను అడ్డదిడ్డంగా పోయడంతో ఇక్కట్లు అధికమయ్యాయి. చీకటి వేళ ప్రమాదాలు జరిగే ఆస్కారం లేకపోలేదు.

– న్యూస్‌టుడే, జిల్లేడుచౌదరిగూడెం

శిథిల భవనాలు.. ప్రమాదాలకు నిలయాలు



మున్సిపల్ కార్యాలయం వద్ద కూలడానికి సిద్ధంగా ఉన్న కట్టడాలు



ఆర్జీఐఏ ఠాణా సమీపంలో బాల్కనీ కూలిన ఓ వాణిజ్య సముదాయ భవనం

శంషాబాద్, న్యూస్‌టుడే: శంషాబాద్‌లో శిథిలావస్థకు చేరిన పాత భవనాలు కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇటీవల భారీ వర్షాలు కురుస్తుండటంతో నానుతున్న ఆ నిర్మాణాలతో ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత నెలలో ఆర్జీఐఏ ఠాణా వద్ద శిథిలావస్థకు చేరిన ఓ వాణిజ్య సముదాయ పాత భవనం బాల్కనీ కూలి ద్విచక్ర వాహనాలపై పడింది. అదృష్టవశాత్తు అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. భవనానికి మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యం చేసిన యజమానిపై ఆర్జీఐఏ ఠాణా పోలీసులు కేసు నమోదు చేశారు. ఇలాంటి భవనాలు పట్టణంలో పదుల సంఖ్యలో ఉన్నా అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. ప్రమాదాలు జరగకముందే స్పందించి కూల్చివేయాలని కోరుతున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు మాట్లాడుతూ.. శంషాబాద్‌లో ఇటీవలే కొన్ని శిథిల భవనాలను గుర్తించి కూల్చివేయించామన్నారు. మరికొన్నింటి యజమానులకు నోటీసులు అందజేసి మరమ్మతులు చేయించుకోవాలని సూచించినట్లు తెలిపారు.

పూల పండగ మొదలాయే

ఊరూరా బతుకమ్మ వేడుకల సందడి మొదలైంది. బుధవారం ఎంగిలి పూల బతుకమ్మ సంబురాలను మహిళలు వైభవంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో గౌరమ్మను పేర్చి ఆట పాటలతో సందడి చేశారు. ఎక్కడ చూసినా కోలాహలం కనిపించింది. – న్యూస్‌టుడే బృందం



చేవెళ్లలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కోకాపేట అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో



షాద్‌నగర్ శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయంలో..



మణికొండ అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని మహాత్మాగాంధీ పార్కులో..



మొయినాబాద్‌లోని ఆలయ ఆవరణలో..



ఉప్పర్‌పల్లి తులీప్ మిడోస్ అపార్ట్‌మెంట్‌లో

(c) eenadu

మహేశ్వరం

•మహేశ్వరం •ఇబ్రహీంపట్నం •కల్వకుర్తి

అసంపూర్తిగా వదిలి.. ప్రమాదాలు మిగిల్చి



ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల సమీపంలో కాలనీలకు చెందిన నాలుగు రోడ్లు ఒకేచోట కలిసే కూడలి వద్ద పనులు అసంపూర్తిగా వదిలేశారు. మ్యాన్‌హోల్ ఉండటంతో అక్కడ రోడ్డు పనులు పూర్తి చేయలేదు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. పనులు పూర్తి చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.
– న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం

పేద విద్యార్థులకు తోడ్పాటు

మీర్‌పేట, న్యూస్‌టుడే: మీర్‌పేటలో గాయత్రీ సేవా సంఘం సర్వసభ్య సమావేశం ఎస్‌వీఆర్‌కాలనీ కమ్యూనిటీ భవనంలో బుధవారం జరిగింది. సమావేశంలో సంస్కృత పండితుడు బాపు సుబ్రమణ్య శ్రవణ్‌కుమార్‌ను సన్మానించారు. సంఘం తరఫున 15 మంది అర్హులైన పేద బ్రాహ్మణ విద్యార్థులకు రూ.1.10 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సీతారామరాజు శివరామప్రసాద్, ఉపాధ్యక్షులు ఆకెళ్ల వెంకట సత్యనారాయణ మూర్తి, రామచంద్రరావు పాల్గొన్నారు.



మీర్‌పేటలో విద్యార్థికి చెక్కు అందజేస్తున్న గాయత్రీ సేవా సంఘం ప్రతినిధులు

'బలవంతపు మత మార్పిడిలకు పాల్పడితే సహించం'

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: స్కిల్డ్ డెవలప్‌మెంట్ పేరుతో హిందూ యువకులను కొందరు బలవంతపు మతమార్పిడిలకు పాల్పడుతున్నారని.. ఇలా చేస్తే సహించేదిలేదని హిందూ వాహిని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, న్యాయ విభాగం ఇంఛార్జి విశ్వప్రసాద్ హెచ్చరించారు. బుధవారం సాయంత్రం ఇబ్రహీంపట్నంలో వీహెచ్‌పీ, ఆర్‌ఎస్‌ఎస్, హిందూవాహిని సంఘాల నాయకులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. ఇబ్రహీంపట్నంలో కొన్ని ఇంజినీరింగ్ కళాశాలలో ప్రతి శని, ఆదివారాల్లో మతమార్పిడి సంఘటనలు జరుగుతున్నాయని.. వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించినట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో హిందూవాహిని న్యాయవిభాగం రాష్ట్ర కో కన్వీనర్ గురువయ్య, ఆర్‌ఎస్‌ఎస్ సంఘాల నాయకులు నార్ల అంజన్‌రెడ్డి, కృష్ణ, అభిషేక్‌రెడ్డి, వినయ్, శ్రీధర్, శివకుమార్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఆదిభట్ల, న్యూస్‌టుడే: గిరిజన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే రామ్‌చందర్ నాయక్ తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులను బుధవారం తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బొంగుళూరులో సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్, ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, గిరిజన టీచర్స్ సంఘం అధ్యక్షులు సపావట్ హరికిషన్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆగిన శ్మశానవాటికల ఆధునికీకరణ

- రూ.కోట్లు మంజూరైనా పూర్తికాని పనులు

మీర్‌పేట, బాలాపూర్, న్యూస్‌టుడే: మరుభూములను ఆధునికీకరించి సకల సౌకర్యాలు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యం కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో నీరుగారుతోంది. దశాబ్దాలుగా కనీస వసతులు లేని శ్మశానాలను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలనేది పాలకుల సంకల్పం. అందుకు అనుగుణంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో శ్మశానాల అభివృద్ధికి రెండేళ్ల క్రితం నిధులు మంజూరయ్యాయి. ఆ తర్వాత టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు పనులు అప్పగించారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో పనులు మధ్యలోనే ఆగిపోయాయి. కనీస వసతుల కోసం ప్రజలు ఎదురు చూడాల్సిన దుస్థితి మీర్‌పేట, బడంగ్‌పేట కార్పొరేషన్లలో నెలకొంది.



గుర్రంగూడలో దహనవాటిక..



మీర్‌పేటలోని సిర్లాహిల్స్‌లో..

పనులు ప్రారంభించి పట్టించుకోలేదు..

రెండు శ్మశానవాటికల ఆధునికీకరణకూ స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. సిర్లాహిల్స్ శ్మశానవాటికలో పనులు ప్రారంభించారు. కొన్ని పనులు పూర్తి చేసి మధ్యలోనే వదిలేశారు. సాయినగర్ శ్మశానవాటికలో పనులు ప్రారంభించలేదు. ఈ విషయంపై మీర్‌పేట మున్సిపల్ ఏఈ శ్రీనివాసులు మాట్లాడుతూ.. సంబంధిత గుత్తేదారుకు బిల్లులు రాలేదని పనులు నిలిపివేసినట్లు తెలిపారు.

◆ గుర్రంగూడ శ్మశానవాటిక పరిస్థితి దయనీయంగా ఉంది. సర్వే నెం 92లో 3.2 ఎకరాల్లో విస్తరించిన ఈ శ్మశానవాటికలో అంతిమ సంస్కారాల కోసం వచ్చే మహిళలు స్నానాలు చేయడానికి రెండు బాత్‌రూమ్స్ మినహా ఇతర సౌకర్యాలు లేవు. వాటిని కూడా ఇద్దరు కార్పొరేటర్లు సొంత ఖర్చుతో నిర్మించారు. ఇక్కడకు వెళ్లే ప్రధాన రహదారి సరిగ్గా లేదు. దీంతో అంతిమ సంస్కారాల కోసం ఇక్కడికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న సాహెబ్‌నగర్ శ్మశానవాటికకు వెళ్తున్నారు.

◆ రెండేళ్ల క్రితం గుర్రంగూడ శ్మశానవాటిక అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.35 లక్షలు మంజూరు చేసినా పనులు ప్రారంభం కాలేదు. మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, నల్లా కనెక్షన్ లేదు. నీళ్ల కుండీ లేదు. బడంగ్‌పేట, నాదర్‌గుల్‌లోని శ్మశానవాటికల్లోనూ కనీస వసతులు లేవని స్థానికులు వాపోతున్నారు. అధికారులు, నేతలు స్పందించి అసంపూర్తి పనులు పూర్తిచేయించాలని కోరుతున్నారు.

రూ.రెండు కోట్లతో అభివృద్ధి పనులు..

మీర్‌పేట పరిధిలోని పెద్దచెరువు పక్కన ఉన్న సిర్లాహిల్స్ కాలనీ శ్మశానవాటిక, జిల్లెలగూడ సాయినగర్ శ్మశానవాటికల్లో వసతుల కల్పనకు రూ.కోటి చొప్పున కేటాయించారు. ఈ నిధులతో ఆయా శ్మశానాల్లో వసతులు కల్పించి ఉద్యానాలుగా తీర్చిదిద్దాలనేది లక్ష్యం. ఇందులో భాగంగా ప్రహరీ నిర్మిస్తారు. వివిధ రకాల పూల మొక్కలు పెంచి పరిసరాలను పచ్చదనంతో నింపుతారు. జనాభా ప్రాతిపదికన మరుగుదొడ్లు, స్నానపు గదులు తదితర వసతులు కల్పిస్తారు. రాత్రి సమయంలో సైతం అంతిమ సంస్కారాలు నిర్వహించడానికి అనువుగా విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

మహేశ్వరం 80085 73290
ఇబ్రహీంపట్నం 80085 73295
ఆమన్‌గల్, కడ్తాల్ 98481 98888
ఉ.10 నుంచి మధ్యాహ్నం 1 గంట మధ్య మాత్రమే

పెద్దఅంబర్‌పేట్, ఇబ్రహీంపట్నం, తుర్కయంజాల్, ఆర్కేపురం, న్యూస్‌టుడే:

? కుంట్లూర్ చౌరస్తా నుంచి కుత్బుల్లాపూర్ గ్రామం వరకూ సింగిల్ రోడ్డు కావడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు విస్తరించాలి. –వీరస్వామి, కుత్బుల్లాపూర్

✓ రోడ్డు పరిశీలించి విస్తరణకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతాం. నిధులు వస్తే పనులు చేపడతాం. –గుర్రం ఇంద్ర సేనారెడ్డి, ఏఈ పంచాయతీరాజ్, అబ్దుల్లాపూర్‌మెట్టు మండలం

? ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం గ్రామానికి కృష్ణా తాగునీరు సరఫరా కావట్లేదు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.
– హనుమంతురావు, రాజకీయ నాయకులు, దండుమైలారం

✓ సమస్య పరిశీలించి పరిష్కరిస్తాం.
– రూప, ఏఈ, మిషన్ భగీరథ ఇబ్రహీంపట్నం

?సాగర్ రహదారి ఇంజాపూర్ నుంచి హయత్‌నగర్ వెళ్లే రోడ్డు ఆకడమిక్ హైట్స్ పాఠశాల వద్ద గోతులమయంగా తయారైంది.
–రమేష్, వాహనదారుడు

✓ మా దృష్టికి వచ్చింది. మరమ్మతు పనులు చేస్తాం.
–వినోద్ కుమార్, ఏఈ, ఆర్‌అండ్‌బీ

? టెలిఫోన్ కాలనీలో దోమల బెడద ఎక్కువగా ఉంది.– కోటి, టెలిఫోన్ కాలనీ

✓ ఫాగింగ్ చేపడతాం – సుజాత, సరూర్‌నగర్ డీసీ

బాలాపూర్, కందుకూరు, న్యూస్‌టుడే:

? బాలాపూర్‌లోని శ్రీసాయినగర్ కాలనీలో మ్యాన్‌హోల్ శిథిలమైంది. ప్రమాదకరంగా ఉంది. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. – కె.సతీష్, శ్రీసాయినగర్, బాలాపూర్

✓ మ్యాన్‌హోల్‌ను బాగు చేయిస్తాం.
– వినీల్‌కుమార్‌గౌడ్, ఏఈ, బడంగ్‌పేట

? కందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెళ్లే దారిలో పైపులు తెచ్చి పెట్టారు. భూగర్భ మురుగు కాలువ పనులు చేయట్లేదు.
– రమేశ్, కందుకూరు

✓ పనులు పూర్తి చేసేలా చర్యలు చేపడతాం.– సరిత, ఎంపీడీఓ, కందుకూరు

స్పందనకు వందనం

అబ్దుల్లాపూర్‌మెట్: కవాడిపల్లి ప్రధాన రహదారి పక్కన మురుగు సమస్యను మేమున్నాం.. మీకు తోడుగా.. ద్వారా 'ఈనాడు' వెలుగులోకి తెచ్చింది. దీనికి పంచాయతీ కార్యదర్శి రమేష్ స్పందించారు. మురుగు సమస్యను పరిష్కరించారు.

గాంధీజీ కలలను సాకారం చేద్దాం



కొంగరకలాన్ కలెక్టరేట్‌లో కలెక్టర్ కె.శశాంక జాతిపిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిత్రంలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, సిబ్బంది



ఇబ్రహీంపట్నం శేరిగూడలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు



ఆమనగల్లులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



మీర్‌పేటలో మేయర్ దుర్గదీప్‌లాల్

ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, ఆమనగల్లు, కడ్తాల్, మీర్‌పేట, ఆదిభట్ల, పెద్దఅంబర్‌పేట్, తుర్కయంజాల్, యాచారం, తలకొండపల్లి, అబ్దుల్లాపూర్‌మెట్, కందుకూరు, న్యూస్‌టుడే: మహాత్మ గాంధీ కలలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ ఆయన అనుసరించిన మార్గంలో నడవాలని పలువురు నేతలు తెలిపారు. అనంతరం మహాత్ముడు విగ్రహాలకు బుధవారం పూల మాలలు వేసి నివాళి అర్పించారు. మహాత్మా గాంధీ సేవలను కొనియాడారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆయాప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కొన్నిచోట్ల శ్రమదానం, ర్యాలీలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



కడ్తాల్‌లో క్షీరాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



యాచారంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు



కడ్తాల్‌లో కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ ప్రత్యేక అధికారిణి పద్మకౌశిక్



రాయపోల్‌లో భాజపా నాయకులు



ఆమనగల్లులో ఛైర్మన్ రాంపాల్‌నాయక్



పెద్దఅంబర్‌పేట్‌లో ..



చిన్నరావిరాలలో



అబ్దుల్లాపూర్‌మెట్‌లో..

'జనాభా ప్రకారం రిజర్వేషన్ ఇవ్వాలి'

మహేశ్వరం, న్యూస్‌టుడే: జనాభా ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ఇవ్వాలని ఆ సంఘ అధ్యక్షులు పల్నాటి నరేష్ అన్నారు. బుధవారం నాగారంలో ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రాజు, నవీన్, వెంకటేష్, శ్రీకాంత్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

బాలకృష్ణ కుటుంబాన్ని ఆదుకుంటాం

మంచాల, న్యూస్‌టుడే: ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఏఆర్ కానిస్టేబుల్ బాలకృష్ణ గౌడ్ కుటుంబాన్ని ఆదుకుంటామని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. బుధవారం మంచాలలోని బాలకృష్ణ గౌడ్ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో సీఐ బాబ్యానాయక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రక్తదాన, కంటి వైద్య శిబిరాలు

లోయపల్లి(మంచాల): మనమంతా ఒక్కటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో లోయపల్లి ఉన్నత పాఠశాలలో రక్తదాన, కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. శిబిరంలో ఫౌండేషన్ ఛైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు, సీఐ బాబ్యా నాయక్ నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీకి కుర్చీల వితరణ

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: ముకునూరులో అంగన్‌వాడీ కేంద్రానికి దాత ప్రవీణ్ కుర్చీలు అందించారు. విద్యార్థులకు స్థానికుడు శేఖర్ బూట్లు అందించారు. పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్.. దాతలను అభినందించారు.

4న జాబ్‌మేళా

ఇబ్రహీంపట్నం: ఫాక్స్‌కాన్‌లో ఉద్యోగాల కోసం ఈనెల 4న ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వద్ద జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఛైర్‌పర్సన్ కప్పరి స్రవంతి, కమిషనర్ రవీంద్రసాగర్ చెప్పారు. పది, ఇంటర్, డిగ్రీ చదివిన వారు హాజరు కావాలన్నారు.

కార్మికులతోనే శుభ్రత సాధ్యం

బాలాపూర్: పారిశుద్ధ్య కార్మికులతోనే శుభ్రత సాధ్యమవుతుందని బడంగ్‌పేట మేయర్ చిగురింత పారిజాత తెలిపారు. బడంగ్‌పేటలో కమిషనర్ రఘు, డిప్యూటీ మేయర్ శేఖర్, కార్పొరేటర్లతో కలిసి కార్మికులను సన్మానించారు.

కార్మికులకు సత్కారం

మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: బాపూజీ జయంతిని పురస్కరించుకొని తుక్కుగూడ పురపాలికతో పాటు మహేశ్వరం గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులను కమిషనర్ వెంకట్రామ్, ఎంపీడీవో శైలజారెడ్డి, పురపాలక ఛైర్‌పర్సన్ హేమలత, వైస్‌ఛైర్మన్ వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు ఘనంగా సత్కరించారు. ఇబ్రహీంపట్నం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కృష్ణా వాటర్ పైప్‌లైన్ రోడ్డులో క్లబ్ సభ్యులు, స్థానికులు శ్రమదానం చేశారు.

ఘనంగా కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం

తుర్కయంజాల్, న్యూస్‌టుడే: కుల వివక్ష పోరాట సమితి (కేవీపీఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఆ సమితి నాయకులు ఘనంగా నిర్వహించారు. తుర్కయంజాల్ పట్టణం రాగన్నగూడలోని కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యాలయం వద్ద సమితి రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ.. జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు మస్కు ప్రకాష్ కారత్, కాడిగల్ల భాస్కర్, బోడ సామేల్, యాదయ్య పాల్గొన్నారు.



రాగన్నగూడలో జెండా ఆవిష్కరిస్తున్న నేతలు

కెమెరాల ఏర్పాటుకు సహకారం

తలకొండపల్లి, న్యూస్‌టుడే: తలకొండపల్లి మండల కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం పలువురు నాయకులు, వ్యాపారులు బుధవారం ఎస్సై శ్రీకాంత్‌కు విరాళాలు అందించారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్ రూ.లక్ష అందించారు. కటికేల శేఖర్‌యాదవ్, మోహన్‌రెడ్డి, జోతయ్య, రవిగౌడ్, కృష్ణ, రవీందర్, బాలకృష్ణ, అనిల్, మహేశ్, యాదగిరి తదితరులు విరాళాలు అందించారు.

పూల పండగ.. మది నిండుగా

వైభవంగా బతుకమ్మ సంబరాలు ప్రారంభం

మహేశ్వరం, ఆమనగల్లు, కడ్తాల్, తుర్కయంజాల్, అబ్దుల్లాపూర్‌మెట్, మంచాల, ఆర్కేపురం, ఇబ్రహీంపట్నం, కందుకూరు, బాలాపూర్, న్యూస్‌టుడే: తెలంగాణ సంస్కృతి సంప్రదాయలకు అద్దం పట్టేలా ఎంగిలి పూల బతుకమ్మ సంబురాలను బుధవారం మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు.



మహేశ్వరం శివగంగ రాజరాజేశ్వరస్వామి ఆలయం వద్ద..



అబ్దుల్లాపూర్‌లో..



గుంతపల్లిలోని అవంతి గ్రూప్ కళాశాలల వద్ద..



మనగల్లులో



అల్కాపురి కాలనీలో...



ఆమనగల్లులో



నాదర్‌గుల్‌లో...




ఇబ్రహీంపట్నంలో



కడ్తాల్‌లో



కడ్తాల్‌లో



రాగన్నగూడ పరిధి పాటిగూడలో

పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

పెద్దఅంబర్‌పేట్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని నాగోల్ పోలీసు ఠాణా సీఐ సుధీర్‌కృష్ణ అన్నారు. ఆర్కేనగర్‌లోని అంబేడ్కర్ చౌరస్తాలో మంగళవారం రాత్రి అవగాహన సదస్సు నిర్వర్తించారు. ఈ సందర్భంగా సీఐ సుధీర్‌కృష్ణ మాట్లాడారు. డ్రగ్స్ అమ్మకాలు, వినియోగంపై అనుమానం వస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మండల కోటేశ్వర్‌రావు, బిక్షపతి, లింగంగౌడ్, గాదె శేఖర్, గడ్డం లింగయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రమదానంతో పరిసరాలు పరిశుభ్రం

ఆదిభట్ల, తలకొండపల్లి, న్యూస్‌టుడే: గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదిభట్లలో ఛైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి శ్రమదానం నిర్వహించారు. పేరుకుపోయిన చెత్త తొలగించారు. కార్యక్రమంలో కమిషనర్ వైస్‌ఛైర్మన్ కమాండ్ల యాదగిరి, కమిషనర్ బాలకృష్ణ అధికారులు పాల్గొన్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలో బుధవారం ఎంపీడీవో శ్రీకాంత్, ఎస్సై శ్రీకాంత్ శ్రమదానం చేశారు.

భూగర్భ జలాలను కాపాడుకోవాలి

సరూర్‌నగర్, న్యూస్‌టుడే: భూగర్భ జలాలను కాపాడుకోవాలని జలమండలి సీజీఎం నాగేందర్ అన్నారు. జలమండలి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం సరూర్‌నగర్ విక్టోరియా మెమోరియల్ పాఠశాల ఆవరణలో ఇంకుడుగుంతలకు మరమ్మతులు చేయించారు. కార్యక్రమంలో జలమండలి జీఎం బలరామరాజు సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఛైర్మన్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

భాజపా సభ్యత్వాల నమోదు

తలకొండపల్లి, న్యూస్‌టుడే: తలకొండపల్లి మండల కేంద్రంలో బుధవారం భాజపా సభ్యత్వాల నమోదును ఆ పార్టీ నేత అనిల్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో గణేశ్, మహేశ్, శ్రీను, బిక్షపతి, మధు, రాజు, సురేందర్, కృష్ణ పాల్గొన్నారు.

5న రైతు ధర్నా

కందుకూరు, న్యూస్‌టుడే: ఈనెల 5న భారాస ఆధ్వర్యంలో కందుకూరులో ధర్నా నిర్వహిస్తున్నట్లు భారాస పార్టీ మండల అధ్యక్షుడు జయేందర్ తెలిపారు. బుధవారం కందుకూరులో భారాస ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

స్నేహితుడి కుటుంబానికి సాయం

కందుకూరు, న్యూస్‌టుడే: లేమూరు ఉన్నత పాఠశాలలో కలిసి చదివిన స్నేహితుడు గుర్వి శేఖర్ ఇటీవల మృతి చెందాడు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలున్నారు. మిత్రుడిని కోల్పోయిన విషయం తెలుసుకున్న 2007-08లో పదో తరగతి పూర్తి చేసిన స్నేహితులు.. రూ.లక్ష సాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో బాలకృష్ణ, శ్రీనివాస్, కృష, శ్రీశైలం, నరేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి అమ్ముతున్న ఇద్దరి అరెస్టు

బాలాపూర్: గంజాయి అమ్ముతున్న ఇద్దరిని మీర్‌పేట పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ నాగరాజు కథనం ప్రకారం.. కర్మన్‌ఘాట్ నందనవనానికి చెందిన మనీష్ సింగ్ అలియాస్ బెజు సింగ్(48) ఆటోడ్రైవర్. అదే ప్రాంతానికి చెందిన మహమ్మద్ ఖలీల్(30) వృత్తిరీత్యా కూలీ. వీరిద్దరూ జిల్లెలగూడ గాయత్రినగర్‌లో గంజాయి అమ్ముతూ పోలీసులకు పట్టుబడ్డారు. వారివద్ద 1300 గ్రాముల గంజాయి దొరికింది. మంగళ్‌హాట్ సీతారాంపేటకు చెందిన అబెద్‌బిన్ ఖాలీద్ అలియాస్ అబెద్ అలియాస్ లాల(37) వద్ద గంజాయి కొనుగోలు చేసినట్లు తెలిపారు. మనీష్ సింగ్, మహమ్మద్ ఖలీల్‌ను అదుపులోకి తీసుకుని బుధవారం రిమాండ్‌కు తరలించారు. అబెద్ బిన్ ఖాలీద్ పరారీలో ఉన్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

KVK COLLEGE OF PHARMACY

Best option for best Students

Surmaiguda (V), Lashkarguda (P), Near Ramoji Film City, Abdullapurmet (M), R.R.(Dist.), Hyderabad, Telangana State-501512.
(Approved by AICTE & PCI, Affiliated to JNTUH)
Contact No. 6302454123 Website: www.kvkpharma.ac.in
Counselling Codes: B.Pharmacy & Pharm.D. - KVKP., M.Pharm & Pharm.D (PB.) - KVKP1

Admission Notification for 'B' Category Seats 2024-25

Course	B.Pharm	Pharm.D.	Pharm.D. (PB.)	M.Pharmacy Pharmaceutics	M.Pharmacy Pharmaceutical Analysis	M.Pharmacy Industrial Pharmacy	M.Pharmacy Regulatory Affairs	M.Pharmacy Pharmacy Practice
Intake	100	30	10	15	15	15	15	15
Convener	70	21	7	11	11	11	11	11
B-Category Seats	30	9	3	4	4	4	4	4

Applications are invited for admission into above Courses under 'B' Category seats for the Academic Year 2024-25 in the prescribed format available at Institution. The eligibility and admissions will be as per the Guidelines of TGCHE - Govt. of Telangana.
Sd/- Secretary / Correspondent

సికింద్రాబాద్

•సికింద్రాబాద్ • కంటోన్మెంట్ • సనత్‌నగర్

అల్వాల్ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

అల్వాల్, న్యూస్‌టుడే: (బుధవారం నాటి..కిలో రూ.లో) టమాటా 53, వంగ 28, బెండ 40, పచ్చిమిర్చి 28, కాలిఫ్లవర్ 23, క్యాబేజీ 19, క్యారెట్ 45, దొండ 35, ఆలు 39, ఉల్లి 49, సొర 19, పొట్ల 19, బీన్స్ 70, గోరుచిక్కుడు 55, చిక్కుడు 55, దోస 28, బీర 45, కాకర 45, చామగడ్డ 35, కీర 40, క్యాప్సికం 70, బీట్‌రూట్ 26, కందగడ్డ 55, చిలకడదుంప 55, మామిడి 65, మునగ 80, ముల్లంగి 7(ఒకటి).

ఎర్రగడ్డ.. అమీర్‌పేట, న్యూస్‌టుడే: టమాటా 53, నల్ల వంకాయ 35, పొడుగు వంకాయ 28, బెండ 40, పచ్చిమిర్చి 28, బజ్జి మిర్చి 70, క్యాప్సికం 70, పచ్చకాకర 45, పందిరిబీర 45, క్యాబేజీ 19, క్యారెట్ 45, దొండ 35, గుండుబీన్స్ 70, గింజ చిక్కుడు 55, గోకరకాయ 40, కీర 23, దోస 28, బీట్‌రూట్ 26, ఉల్లి 45, ఆలు 39, చామ 40, మొరంగడ్డ 35, కంద 55, గోబీ 23, సొర 19, పొట్లకాయ 18, అరటి 9, మునగ 6, మామిడి 60, ముల్లంగి 6, ఉల్లిపొరక 65, వేరుశనగ 50, నిమ్మకాయలు(డజన్) 45, అల్లం(కోహిర్) 160, అల్లం(తెల్లది) 160, వెల్లుల్లి 320.

ఈ ఏడాది పుట్టిన రోజు వేడుకలకు దూరం: తలసాని


మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్

సనత్‌నగర్: ఈ ఏడాది తాను పుట్టిన రోజు వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కార్యకర్తలకు వెల్లడించారు. బుధవారం వెస్ట్ మారేడుపల్లిలో భారాస పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. తన సోదరుడు తలసాని శంకర్‌యాదవ్‌ను కోల్పోయిన సందర్భంగా ఈనెల 6న ఎటువంటి వేడుకలు నిర్వహించడం లేదన్నారు. ఆ రోజు తాను అందుబాటులో ఉండనని, కార్యకర్తలెవరూ రావద్దని అభ్యర్థించారు. దేవీ నవరాత్రోత్సవాలు, బతుకమ్మ వేడుకల సందర్భంగా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్లు కొలను లక్ష్మి, మహేశ్వరి, హేమలత, మాజీ కార్పొరేటర్లు శేషుకుమారి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

విట్టీ లీక్స్ పుస్తకం ఆవిష్కరించిన సీఎం


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, చిత్రంలో మంత్రి పొంగులేటి, పాత్రికేయుడు సాయి శేఖర్

ఈనాడు, హైదరాబాద్: సీనియర్ పాత్రికేయుడు సాయి శేఖర్ రచించిన విట్టీ లీక్స్ పుస్తకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. 1988 నుంచి పాత్రికేయుడిగా తన అనుభవాలతో ఈ పుస్తకాన్ని రచించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు


బస్తీ వాసులతో మాట్లాడుతున్న శ్రీలతశోభన్‌రెడ్డి

లాలాపేట: బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఉప మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. మంగళవారం మాణికేశ్వరి నగర్‌లో పలు చెత్త వేసే ప్రదేశాలను పరిశీలించారు. గతంలో డంపర్ బిన్నులు లేకున్నా చెత్తను వేస్తూ అపరిశుభ్రంగా తయారు చెస్తున్నారన్నారు. ఇక ముందు ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. వాటిని జీహెచ్‌ఎంసీ అధికారులు పర్యవేక్షించి కేసులు పెడతారని వివరించారు.

శంకుస్థాపన చేసి.. పనులను మరిచి

అటకెక్కిన 35 పడకల ఆసుపత్రి నిర్మాణం

అడ్డగుట్ట, న్యూస్‌టుడే: ప్రజల సౌకర్యార్థం అడ్డగుట్టలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూల్చివేసి అదే స్థలంలో పెద్దదిగా 35 పడకల ఆసుపత్రి నిర్మిస్తామని పేదలకు ఆశ చూపారు. అంతలోనే నిరాశపరిచారు. గత సంవత్సరం ఎన్నికల ముందు రూ.13కోట్ల వ్యయంతో 35 పడకల సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి నిర్మాణం పనులకు ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ శిలాఫలకం వేశారు. ఇక్క మధ్యలోనే పెద్ద ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని ఇక సుమారంలోని గాంధీ ఆసుపత్రికి వెళ్లవలసిన అవసరం లేదని ఆశపడిన ప్రజలకు నిరాశే మిగిలింది.


శిలాఫలకం

రోజుకు 100 మంది వరకు రోగులు

సుమారు 30 ఏళ్ల క్రితం ప్రభుత్వ అధికారులు పేదల ఆరోగ్యార్థం అడ్డగుట్ట నడిబొడ్డున ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి (యూపీహెచ్‌సీ)ని ఏర్పాటు చేశారు. అడ్డగుట్ట, పీఎస్‌నగర్, ఇస్మాయిల్‌నగర్ తదితర ప్రాంతాల నుంచి మహిళలు, వృద్ధులు, గర్భిణులు, బాలింతలు, పురుషులు ప్రతి రోజు 100 మందికి పైగా ఇక్కడికి వస్తారు. ఆసుపత్రిలో బీపీ, షుగర్, టీబీ, థైరాయిడ్, హిమోగ్లోబిన్ తదితర పరీక్షలు ఉచితంగా చేస్తారు. చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు, గర్భిణులకు పోషక విలువలు పెంచే మందులు వైద్యులు అందజేస్తారు. స్థానికంగా ఆసుపత్రి నిర్మాణం పట్ల స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేద ప్రజలు కోరుతున్నారు.

ఇన్‌ఛార్జి వైద్యుడితోనే కొనసాగుతోంది..

సుమారు 3 నెలల క్రితం ఇక్కడ విధులు నిర్వర్తించిన వైద్యులు సాయిశంకర్ బదిలీపై సంగారెడ్డి కందిలోని ఆసుపత్రికి వెళ్లిపోయారు. నాటి నుంచి ఆసుపత్రికి ఇన్‌ఛార్జి వైద్యులు కాసర్ల వీరు విధులు నిర్వర్తిస్తున్నారు. అధికంగా రోగులు వచ్చే ఈ ఆసుపత్రికి వైద్యుడిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

పనులు మొదలయ్యేల కృషి చేస్తా: పద్మారావు గౌడ్, ఎమ్మెల్యే

ప్రభుత్వం మారడంతో నిధుల సమీకరణకు కొంత ఆటంకం ఏర్పడింది. త్వరలో ఆసుపత్రి నిర్మాణ పనులు మొదలయ్యేలా కృషి చేస్తాను.

అమీర్‌పేట ప్రభుత్వాసుపత్రికి కాయకల్ప అవార్డులు


అవార్డు వచ్చిన సందర్భంగా ఆసుపత్రి వద్ద వైద్య సిబ్బంది

అమీర్‌పేట, న్యూస్‌టుడే: అమీర్‌పేటలోని 50 పడకల ప్రభుత్వాసుపత్రికి కాయకల్ప అవార్డులు దక్కాయి. కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు ఇటీవల నగరంలోని ఆసుపత్రుల పనితీరును పరిశీలించారు. ఈ క్రమంలో అమీర్‌పేట ఆసుపత్రికి కాయకల్ప ఎకో ఫ్రెండ్లీ అవార్డుతో పాటు కమ్మెన్‌డేషన్ అవార్డు దక్కింది. ఎకో ఫ్రెండ్లీ అవార్డుకు రూ.5లక్షలు, కమ్మెన్డేషన్‌కు రూ.లక్ష బహుమతి ఆసుపత్రికి త్వరలో అందుతుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ రవూఫ్, సివిల్ సర్జన్ ఆర్ఎంఒ డా.వినాయక్ తెలిపారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: కాకాగూడ బాలాజీకాలనీలోని గాలిపోచమ్మ దేవాలయ వార్షికోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలలో స్థానిక నేతలతోపాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

● న్యూబోయిన్‌పల్లి చిన్నతోకట్టలోని కట్టమైసమ్మ దేవాలయంలో అమావాస్యను పురస్కరించుకొని నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని బోర్డు మాజీ సభ్యుడు పాండుయాదవ్ ప్రారంభించారు. క్రాంతి, సాయి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ. 10 నుంచి మ. 1 గంట మధ్య
సికింద్రాబాద్: 8008573368
కంటోన్మెంట్: 8008573361
సనత్‌నగర్: 8008573356

మారేడుపల్లి, న్యూస్‌టుడే:

? మహేంద్రహిల్స్‌లోని త్రిమూర్తి, ధనలక్ష్మి, రవి కాలనీల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. – మూర్తి, త్రిమూర్తి కాలనీ

✓ సిబ్బందితో మాట్లాడి చర్యలు తీసుకుంటాం. – రామకృష్ణ, బోర్డు నామినేటెడ్ మెంబర్

లంబాడీల ఐక్య వేదిక జోనల్ కో-ఆర్డినేటర్ నియామకం



సంజీవరెడ్డినగర్, న్యూస్‌టుడే: లంబాడీల ఐక్య వేదిక(లైవ్) గోల్కొండ జోన్(జీహెచ్ఎంసీ లిమిట్) లైవ్ జోనల్ కోఆర్డినేటర్‌గా ఎస్సార్‌నగర్ బాపూనగర్ బంజారా బస్తీకి చెందిన రమావత్ కృష్ణకుమార్ నాయక్ నియమితులయ్యారు. లంబాడీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్‌కుమార్ జాదవ్ సూచన మేరకు రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ జాదవ్ రమేష్‌నాయక్ నియామక పత్రాన్ని తనకు అందజేసినట్లు కృష్ణకుమార్ బుధవారం తెలిపారు. లంబాడీల సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని వెల్లడించారు.

ఆకర్షణీయంగా అమ్మవారి మండపాలు

అడ్డగుట్ట, న్యూస్‌టుడే: శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నేటి నుంచి ప్రారంభమవుతున్నాయి. అమ్మవారికి పూజలు చేయడానికి నిర్వాహకులు ఆకర్షణీయంగా మండపాలన ఏర్పాటు చేశారు. అడ్డగుట్టలోని కమ్యూనిటీహాల్ సమీపంలో, తుకారం గేట్ రీయో పాయింట్ రహదారి పక్కన ఏర్పాటైన అమ్మవారి మండపాలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి.


అడ్డగుట్ట కమ్యూనిటీ హాల్ సమీపంలో..


తుకారం గేట్ రియో పాయింట్ వద్ద..

పారా సెయిలింగ్‌లో శిక్షణ పొందిన ఎన్‌సీసీ క్యాడెట్లు



కంటోన్మెంట్, న్యూస్‌టుడే: పారా సెయిలింగ్ ఎన్‌సీసీ క్యాడెట్ల శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడమే కాకుండా వారిలో మానసిక ధైర్యాన్ని నింపుతుందని ఎన్‌సీసీ హైదరాబాద్ గ్రూప్ కమాండర్, కల్నల్ అనిల్ అన్నారు. సికింద్రాబాద్ ఆర్మీ ఆర్డ్‌నెన్స్ కార్ప్స్(ఏఓసీ) సెంటర్‌కు సంబంధించిన ఆర్మీ అడ్వెంచర్ వింగ్ పరేడ్ మైదానంలో నిర్వహిస్తున్న పారా సెయిలింగ్‌లో ఎన్‌సీసీ హైదరాబాద్ గ్రూప్ ఎక్సెల్ క్యాడెట్లు శిక్షణ పొందుతున్నారు. శిక్షణ పొందడంవల్ల క్యాడెట్లలో నాయకత్వ లక్షణాలు, నిర్ణయాలను తీసుకోవడం, భయాన్ని అధిగమించడం వంటి జీవన నైపుణ్యాలు పెంపొందుతాయని తెలిపారు.



బల్కంపేట దేవస్థానంలో దసరా ఉత్సవాలు నేటి నుంచి

సంజీవరెడ్డినగర్, న్యూస్‌టుడే: బల్కంపేటలో అమ్మవారి కల్యాణం తరువాత దసరా దేవీ శరన్నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఎల్లమ్మను రోజుకో అలంకరణతో సుందరంగా తీర్చిదిద్దుతారు. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవస్థానం ఈఓ బి.కృష్ణ తెలిపారు. ఆలయం బయట విద్యుత్ బోర్డులతో ప్రత్యేకంగా రూపొందించిన అమ్మవారి చిత్రపటాలతో పాటు దేవాలయానికి విద్యుత్ దీపాలంకరణ చేశామన్నారు.

బంగారు.. బతుకమ్మ.. ఉయ్యాలో


జెక్‌కాలనీ 2వ వీధిలో..


పూజలు చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

సనత్‌నగర్, న్యూస్‌టుడే: సనత్‌నగర్‌లోని జెక్‌కాలనీలో బతుకమ్మ సంబరాలు ప్రారంభమయ్యాయి. బతుకమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 2వ వీధిలోని చింతిరెడ్డి నివాస్ వద్ద వేడుకలు నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ప్రత్యేక పూజలు చేశారు. కాలనీలోని వివిధ అపార్ట్‌మెంట్లకు చెందిన మహిళలు ఆడిపాడారు. కమిటీ అధ్యక్షులు, చింతిరెడ్డి ప్రభ, ప్రధాన కార్యదర్శి ఎస్.అన్నపూర్ణ, ప్రతినిధులు లంకా హైమావతి తదితరులు పాల్గొన్నారు. వేడుకల ప్రారంభోత్సవానికి కార్పొరేటర్ కొలను లక్ష్మి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డా.కోట నీలిమ హాజరయ్యారు.


బీకేగూడ జయభారతి పాఠశాల చౌరస్తాలో..

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: న్యూబోయిన్‌పల్లి సీతారాంపురంలోని సీఎంఆర్ హై స్కూల్‌లో బుధవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకలు ఆద్యంతం సందడిగా సాగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ పూలతో బతుకమ్మలను అందంగా తీర్చిదిద్దారు. సీఎంఆర్ విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి సీహెచ్ గోపాల్‌రెడ్డి పాల్గొని, డైరెక్టర్ ఎస్‌కే రెడ్డితో కలిసి పూజలు చేశారు. స్టార్ ఫౌండేషన్ అధ్యక్షురాలు లతారెడ్డి, సీఎంఆర్ హై స్కూల్, అంతర్జాతీయ పాఠశాలల ప్రిన్సిపాళ్లు నాగేశ్వరి, లిజే బెనిడెక్ట్ పాల్గొన్నారు.

సంజీవరెడ్డినగర్, న్యూస్‌టుడే: బీకేగూడ జయభారతి పాఠశాల చౌరస్తాలో స్థానిక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో మహిళలు ఆటపాటలతో అలరించారు. స్థానిక కాలనీలకు చెందిన మహిళలు తరలివచ్చారు.

భారతీయ కళామహోత్సవానికి పోటెత్తిన సందర్శకులు


మేఘాలయ గిరిజన నృత్యం

బొల్లారం, న్యూస్‌టుడే: బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో నిర్వహిస్తున్న భారతీయ కళామహోత్సవానికి బుధవారం ప్రజలు పోటెత్తారు. సెలవు రోజు కావడంతో 15వేలకు పైగా సందర్శకులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఈశాన్య రాష్ట్ర అభివృద్ధి, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జానపద, శాస్త్రీయ, గిరిజన నృత్యాలు అలరించాయి. సందర్శకులు గంటలకొద్దీ ఆయా ప్రదర్శనలు తిలకించి నిలయంలోని ఆహ్లాదాన్ని ఆస్వాదించారు. స్వచ్ఛ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.

ఉత్సాహంగా 'స్వచ్ఛతా హీ సేవ' ముగింపు వేడుకలు


చిన్నారుల భరతనాట్యం

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమం ముగింపు వేడుకలను బుధవారం సిఖ్ రోడ్డులోని ఇంపీరియల్ గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బోర్డు సీఈవో మధుకర్‌నాయక్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గతనెల 17న ప్రారంభించిన స్వచ్ఛతా హీ సేవలో భాగంగా మారథాన్, అవగాహన సదస్సులు, పోటీలతోపాటు నిర్వహించిన వివిధ కార్యక్రమాలు విజయవంతం అయ్యాయని పేర్కొన్నారు. ప్రజలను ఎక్కువగా భాగస్వాములను చేశామని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. జాయింట్ సీఈవో పల్లవి విజయవంశీ, బోర్డు ఆరోగ్య విభాగాధిపతి దేవేందర్, పారిశుద్ధ్య విభాగాధిపతి ఆకుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు మహాత్మాగాంధీ


పార్క్ లైన్.. శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే తలసాని

సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లో మహాత్మాగాంధీ జయంతిని నిర్వహించారు. రాజకీయ నాయకులు, అధికారులు, అధ్యాపకులు ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహనీయుడు జాతిపిత అని వక్తలు కొనియాడారు. – న్యూస్‌టుడే, బృందం


పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన జంపనప్రతాప్


ఈఎస్ఐ వద్ద దుప్పట్లు ఇస్తున్న శ్రీమాతా సేవా సమితి ప్రతినిధులు


శివాజీనగర్‌లో.. కార్పొరేటర్ లక్ష్మి, నాయకులు


ఎంజీ రోడ్డు.. టీపీసీసీ కార్యదర్శి కోట నీలిమ, నేతలు



శాంతిర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, జిల్లా ఛీఫ్ కమిషనర్ కె.వి.దేవదత్


నివాళులు అర్పిస్తున్న తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీనివాస్


రైల్వేస్టేషన్ పరిసరాలను ఊడుస్తున్న రైల్వే పోలీసులు

సంఘసేవలో వాసవీక్లబ్

సంజీవరెడ్డినగర్, న్యూస్‌టుడే: సంఘసేవలో వాసవీ క్లబ్ హైదరాబాద్ ఎప్పుడూ ముందుంటుందని వీసిహెచ్ పాస్ట్ ప్రెసిడెంట్ పంపాటి జ్ఞానచందర్ చెప్పారు. విద్య, వైద్యం వంటివి పేదలకు అందించడంతో పాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించి బాధితులను, పేదలను ఆదుకోవడంలో ప్రతినిధులు తమవంతు కృషి చేస్తున్నారన్నారు. వాసవీ క్లబ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో బల్కంపేట మహంకాళి దేవాలయం వద్ద వాసవీ అమావాస్య సందర్భంగా బుధవారం పెద్దఎత్తున నిర్వహించిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ ప్రతినిధులు దయాకర్, జె.చంద్రశేఖర్, గౌరీశంకర్ గుప్తా, బల్కంపేట సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

అమీర్‌పేట, న్యూస్‌టుడే: అనుమానాస్పద స్థితిలో కడుపులో కత్తి దిగి, ఆసుపత్రికి చేరిన ఓ యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఎస్సార్‌నగర్ ఠాణా పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బల్కంపేటకు చెందిన సర్దార్ గురుప్రీత్ సింగ్(26) సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేసి ఇటీవల మానేశాడు. ఈ నేపథ్యంలో బుధవారం అర్ధరాత్రి అమీర్‌పేట గురుద్వారా బస్తీలో నివాసం ఉండే గురుప్రీత్ పెద్ద నాన్న కుమారుడు బల్బీర్‌సింగ్ ఇంటికి వెళ్లాడు. తెల్లవారు జామున బంధువులు మృతుడి తండ్రి భగత్‌సింగ్‌కు ఫోన్ చేసిన కడుపులో కత్తి గుచ్చుకుపోవడంతో పై నుంచి మూడో అంతస్తు మెట్లవద్ద పడి గాయపడ్డాడని, స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించామని చెప్పారు. చికిత్స పొందుతూ యువకుడు ఉదయం మృతి చెందాడు. ఈ మేరకు తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సార్‌నగర్ ఏసీపీ వెంకటరమణ తెలిపారు.

కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్యాయత్నం

కార్ఖానా: కుటుంబ కలహాలతో ఓ మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన కార్ఖానా ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. సీఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. బోయిన్‌పల్లి మహాత్మనగర్‌కు చెందిన సుష్మితరెడ్డి ఉద్యోగిణి. మంగళవారం రాత్రి ఆమె పనిచేసే కార్యాలయంలో పురుగుల మందు తాగింది. గమనించిన తోటి ఉద్యోగులు పోలీసులకు సమాచారం అందించి, చికిత్స నిమిత్తం సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం మహిళ పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు పోలీసులు తెలిపారు. గత కొంత కాలంగా సుష్మితరెడ్డికి ఆమె భర్తకు మధ్య తరచూ తగాదాలు జరుగుతున్నాయని అందుకే ఇలా చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

60 కిలోల గంజాయి తరలిస్తున్న యువకుల అరెస్ట్

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: రైల్లో 60కేజీల గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులను సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులతో కలిసి ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. ఉత్తరప్రదేశ్ నివాసి సైదులు, వెస్ట్‌బెంగాల్‌కు చెందిన సుమన్‌సేన్, ఎండీ సోహెల్ బతుకు దెరువు కోసం విశాఖపట్నానికి వెళ్లారు. గంజాయి తరలించే కూలీలు రాకపోవడంతో ఆకాష్ అనే వ్యక్తి ఆ ముగ్గురిని రూ.10వేలు ఇస్తామని తెలియజేయడంతో సికింద్రాబాద్‌లో గంజాయిని అప్పగించేందుకు అంగీకరించారు. దీంతో 60కేజీల గంజాయి ప్యాకెట్లను బ్యాగుల్లో పెట్టుకుని గోదావరి ఎక్స్‌ప్రెస్ రైల్లో బయలుదేరారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు బుధవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ రాగానే అదుపులోకి తీసుకుని గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో కూలీ డబ్బులకు ఆశపడి వచ్చినట్లుగా అంగీకరించారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లుగా ఎస్టీఎఫ్ టీమ్ లీడర్ ప్రదీప్‌రావు తెలిపారు.

8 తులాల నగలు చోరీ

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్తున్న వ్యక్తి సూట్‌కేసులోని నగలు చోరీకి గురయ్యాయి. జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం... కొమరం భీమ్, కాగజ్‌నగర్‌కు చెందిన ఎండీ వసీం కుటుంబసభ్యులతో కలిసి మంగళవారం బీదర్ ఇంటర్‌సిటీ రైల్లో సికింద్రాబాద్‌కు బయలుదేరాడు. ప్రయాణ సమయంలో లగేజీని ర్యాక్‌లో ఉంచాడు. సాయంత్రం రైలు నల్గొండ రైల్వేస్టేషన్‌కు వద్దకు వచ్చినప్పుడు సూట్‌కేసును పరిశీలించగా కట్ చేసి ఉన్నట్లుగా గుర్తించాడు. అందులో 8తులాల నగలు పెట్టిన బాక్స్ కనిపించలేదు. దీంతో పంక్షన్‌కు వెళ్లి తిరిగి బుధవారం రైల్వేస్టేషన్‌కు వచ్చిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసుకుని కేసును నల్గొండ జీఆర్పీ పోలీసులకు బదిలీ చేస్తున్నారు.

దంపతులుగా వచ్చి.. బైక్‌ల దొంగతనం

రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే: దంపతులుగా వచ్చి ద్వి చక్ర వాహనాలు దొంగతనం చేసి జల్సాలకు అలవాటు పడిన భార్యాభర్తతోపాటు మరొకరిని పోలీసులు అరెస్టు చేశారు. కొల్లూరు సీఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ లాలాగూడకు చెందిన హరీశ్ గత నెల 26న ద్విచక్ర వాహనంపై తెల్లాపూర్‌కు వచ్చారు. అల్పాహారం తినేందుకు వెళ్లి హోటల్ వద్ద ద్విచక్ర వాహనాన్ని నిలిపారు. తిరిగొచ్చేసరికి వాహనం కనిపించకపోవడంతో కొల్లూరు ఠాణాలో ఫిర్యాదు చేశారు. పోలీసులు మంగళవారం కొల్లూరులో వాహనాల తనిఖీ చేపట్టారు. మోకిల ఠాణా పరిధి ఇంద్రారెడ్డి నగర్‌కు చెందిన భానుప్రసాద్ ఆయన భార్య కీర్తనతో కలిసి దొంగతనం చేసిన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గుర్తించి పట్టుకున్నారు. విచారణలో భానుప్రసాద్, కీర్తనతోపాటు అతని స్నేహితుడు సేలం సాయిలు కొల్లూరు, బోయగూడ, భువనగిరి, విద్యానగర్, కాజీపేట, జనగాం, కుషాయిగూడ ప్రాంతాల్లో 14 ద్వి చక్ర వాహనాలను దొంగతనం చేసినట్లు అంగీకరించారు. వాటిని సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండల కేంద్రానికి చెందిన కరుణాకర్ అనే వ్యక్తికి విక్రయించినట్లు తెలిపారు. ఆ డబ్బులతో జల్సాలు చేసుకున్నట్లు వివరించారు. పోలీసులు 9 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. భానుప్రసాద్, కీర్తన, కరుణాకర్‌లపై కేసు నమోదు చేసుకుని ముగ్గురిని బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మరో వ్యక్తి సాయి పరారీలో ఉన్నాడు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE CUM IV M.M. MEDCHAL MALKAJGIRI DISTRICT AT: UPPAL/ L.B.NAGAR
O.S.No. 132 OF: 2022

Between:
Smt. Bommapalli @ E. Seetha Rajya Lakxmi ...Plaintiff
And
Sri. G. Bal Narsimha (Died Per Lrs) & others ... Defendants

To.
D2. Smt. K. Jyothi, W/o. K.Sadanand, Aged about: 62 years, Occ: Lecturer, R/o. H.No.22, Lepakshi Colony, West Marredpally, Secunderabad - 500 026.
D5. Sri. Enishetty Murali, S/o.Shankaraiah, Aged about: 51 years, Occ. Business, R/o. Cheekati Mamidi Village, Bommalaramaram Mandal, Yadadri - Bhuvanagiri District.
D7. Little Flower Degree College, under the Management of Rajiv Educational Society. Situated at H.No.3-10-5/6, Tirumalgiri. Secunderabad.

Please take notice in the above said suit **O.S. No. 132 OF 2022** has been filed by the Plaintiff against you, for Suit For Declaration praying the Hon'ble Court to declare the alleged registered sale deeds are null and void and not binding on the plaintiff. The Hon'ble Court has posted the said matter to **Dated: 21-10-2024,** for your appearance. Being a Defendant No.2, 5 & 7 to the said suit if you have any objections in this regard please appear before the Hon'ble Prl Junior Civil Judge Cum IV M.M. Medchal Malkajgiri District. At L.B.,Nagar by **10.30 A.M. on 21-10-2024** by person or through your counsel failing which the matter shall be decided in your absence basing on the merits of the case.

SUIT SCHEDULE PROPERTY

All that the agricultural land in Sy No. 841 totally admeasuring Ac 12-29 gts, Situated at Edulabad Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District. Old Ranga Reddy District, Telangana State as **bounded by: NORTH:** Agricultural land of Sy No. 838, **SOUTH:** Agricultural land of Sy No. 839, **EAST:** Agricultural land of Sy No. 838 & 840, **WEST:** Agricultural land of Sy No. 354 of Korremula Village.

Sd/- **M. RAMA SITA,** Advocate
H.No. 3-2-106, Road No. 4. Satavahana Nagar Colony, L.B. Nagar, Hyderabad-500074. **Cell: 9949098172**

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE CUM IV M.M. MEDCHAL MALKAJGIRI DISTRICT AT: UPPAL/ L.B.NAGAR
I.A. No. 69 OF: 2022
IN
O.S.No. 132 OF: 2022

Between:
Smt. Bommapalli @ E. Seetha Rajya Lakxmi ...Petitioner/Plaintiff
And
Sri. G. Bal Narsimha (Died Per Lrs) & others ...Respondents/Defendants

To.
R2. Smt. K. Jyothi, W/o. K.Sadanand, Aged about: 62 years, Occ: Lecturer, R/o. H.No.22, Lepakshi Colony, West Marredpally, Secunderabad - 500 026.
R5. Sri. Enishetty Murali, S/o.Shankaraiah, Aged about: 51 years, Occ. Business, R/o. Cheekati Mamidi Village, Bommalaramaram Mandal, Yadadri - Bhuvanagiri District.
R7. Little Flower Degree College, under the Management of Rajiv Educational Society, Situated at H.No. 3-10-5/6, Tirumalgiri. Secunderabad.

Please take notice in the above **I.A. No. 69 OF: 2022 IN O.S. No. 132 OF 2022** has been filed by the Plaintiff for Suit For Declaration praying the Hon'ble Court to declare the alleged registered sale deeds are null and void and not binding on the plaintiff against you, along with suit the petitioner / plaintiff filed the I.A. No. 69 OF: 2022 for not to alienate the petition schedule properties till disposal of the suit. The Hon'ble Court has posted the said I.A. to **Dated: 21-10-2024,** for your appearance. Being a respondents / defendants No.2. 5 & 7 to the said I.A. & suit if you have any objections in this regard please appear before the Hon ble Prl Junior Civil Judge Cum IV M.M. Medchal Malkajgiri District, At L.B.,Nagar by **10.30 A.M. on 21-10-2024** by person or through your counsel failing which the matter shall be decided in your absence basing on the merits of the case.

PETIITON SCHEDULE PROPERTY

All that the agricultural land in Sy No. 841 totally admeasuring Ac 12-29 gts, Situated at Edulabad Village, Ghatkesar Mandal. Medchal - Malakjgiri District, Old Ranga Reddy District, Telangana State as **bounded by: NORTH:** Agricultural land of Sy No. 838, **SOUTH:** Agricultural land of Sy No. 839, **EAST:** Agricultural land of Sy No. 838 & 840, **WEST** Agricultural land of Sy No. 354 of Korremula Village.

Sd/- **M. RAMA SITA,** Advocate
H.No. 3-2-106, Road No. 4. Satavahana Nagar Colony, L.B. Nagar, Hyderabad-500074. **Cell: 9949098172**

(c) eenadu

అల్వాల్ రైతుబజార్లో కూరగాయల ధరలు

అల్వాల్, న్యూస్‌టుడే: (బుధవారం నాటివి.. కిలో రూ.లో) టమాటా 53, వంగ 28, బెండ 40, పచ్చిమిర్చి 28, కాలీఫ్లవర్ 19, క్యాబేజీ 19, క్యారెట్ 45, దొండ 35, ఆలు 39, ఉల్లి 49, సొర 19, పొట్ల 19, బీన్స్ 70, గోరుచిక్కుడు 35, చిక్కుడు 55, దోస 28, బీర 45, కాకర 45, చామ గడ్డ 35, కీర 40, క్యాప్సికం 70, బీట్‌రూట్ 26, కందగడ్డ 55, చిలకడదుంప 35, మామిడి 65, మునగ 80, ముల్లంగి 7(ఒకటి).

రామకృష్ణాపురంలో..

డిఫెన్స్‌కాలనీ, న్యూస్‌టుడే: టమాట కిలో రూ.55, వంగ 35, బెండ 40, పచ్చిమిర్చి 28, కాకర 45, బీర 45, క్యాబేజీ 19, బీన్స్ 70, క్యారెట్ 45, దొండ 40, చిక్కుడు 55, క్యాప్సికం 70, ఆలు 39, కీర 23, దోస 28, చామగడ్డ 40, అరటి 9, బీట్‌రూట్ 26,చిలకడదుంప 35.

మల్కాజిగిరి

ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించాలి

మౌలాలి, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జయంతి, స్వచ్ఛతా హీ సేవ ముగింపు కార్యక్రమంలో భాగంగా బుధవారం మౌలాలి డివిజన్ పరిధిలోని గీతానగర్‌లో పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూట్యూబర్ లక్ష్మీ లావణ్య, డీసీ రాజు, కార్పొరేటర్ గున్నాల సునీత హాజరయ్యారు. మహాత్ముడు స్వచ్ఛతకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవారని.. ఆయన బాటలో మనం నడవాల్సి ఉందని సూచించారు. స్వచ్ఛతను కొరుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. వైద్యాధికారి మంజుల, సూపర్‌వైజర్లు శ్రీనివాస్, నాగరాజు గీతానగర్ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో కార్పొరేటర్ గున్నాల సునీత, అధికారులు

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

ఉప్పల్, న్యూస్‌టుడే: చెడు వ్యసనాలకు, జల్సాలకు బానిసై దొంగగా మారి వివిధ ఓ యువకుడు కటకటాలపాలైన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఏసీపీ చక్రపాణి కథనం ప్రకారం.. అంబర్‌పేటలోని ప్రేమ్‌నగర్‌కు చెందిన ముదావత్ శంకర్ కూరగాయల వ్యాపారి. చెడు వ్యసనాలకు, జల్సాలకు బానిసయ్యాడు. దొంగతనాలను వృత్తిగా ఎంచుకున్నాడు. హైదరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలోని పలు స్టేషన్లలో కేసులున్నాయి. జైలుకు వెళ్లి వచ్చినా తీరు మారలేదు. ఇటీవల జైలు నుంచి వచ్చాక ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోనూ ద్విచక్ర వాహనాలను చోరీ చేసి తప్పించుకు తిరుగుతున్నాడు. శంకర్‌ను బుధవారం అరెస్టు చేసి అతడి నుంచి రూ.1.20 లక్షల విలువైన రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

దివ్యాంగుల పింఛను పెంచాలి

బాగ్‌లింగంపల్లి: దివ్యాంగుల పింఛన్ పెంపు దిశగా సత్వరం చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం చిక్కడపల్లిలోని వేదిక రాష్ట్ర కార్యాలయంలో.. ఎన్‌పీఆర్‌డీ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య మాట్లాడుతూ.. ఎన్నికల వేళ దివ్యాంగులకు ఇచ్చిన హామీలను సత్వరం నెరవేర్చాలని కోరారు.

ధరల మంట.. దళారీలతో తంటా

అల్వాల్, న్యూస్‌టుడే: అల్వాల్ రైతుబజార్లో జరిగే అమ్మకాల ధరల్లో వ్యత్యాసం భారీగా ఉంటోంది. మార్కెట్ కమిటీ నిర్దేశించిన రేట్లకు మించి విక్రయాలు జరుపుతున్నారు. అందుబాటులో ఉండే ధరలకే కూరగాయల విక్రయం చాలన్నది రైతుబజార్ల ఏర్పాటు లక్ష్యం. కంటోన్మెంట్, అల్వాల్ ప్రజలను దృష్టిలో ఉంచుకుని రెండు దశాబ్దాల క్రితం దీన్ని ప్రారంభించారు. దాదాపు సంవత్సర కాలంగా రైతుబజార్లో అమ్మకాల తీరుపై వినియోగదారులు బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. రైతుల ముసుగులో పలువురు దళారులు, సంఘాల పేరుతో కొందరు వ్యక్తులు తిష్ఠ వేయడమే కారణమన్న ఫిర్యాదులున్నాయి. బయటి వారంతా మార్కెటింగ్ శాఖ సూచించిన ధరల కంటే అధికంగా విక్రయిస్తున్నారు.

రైతుబజార్లో ఇష్టానుసారంగా కూరగాయల విక్రయాలు

70 శాతం రైతులు ఉండాలి

సాధారణంగా ప్రతి రైతుబజార్లో 70 శాతం దుకాణాలను రైతులకే కేటాయిస్తారు. మిగతా దుకాణాలను స్వయం సహాయక సంఘాలు, దివ్యాంగులు, ప్రభుత్వ ఏజెన్సీలకు ఇవ్వాల్సి ఉంటుంది. అల్వాల్‌లో శామీర్‌పేట, మేడ్చల్, ములుగు మండలాల నుంచి గుర్తింపు పొందిన వ్యాపారులు ఉన్నారు. తమ దిగుబడులను రైతులే నేరుగా రైతుబజార్లలో విక్రయించాలి. కానీ అధిక శాతం బోయిన్‌పల్లి మార్కెట్‌పైనే ఆధారపడుతూ వ్యాపారం చేస్తున్నారు. దళారులను చాలావరకు నివారించామని అధికారులు చెబుతున్నా పూర్తిగా అరికట్టలేకపోయారన్న విమర్శలు ఉన్నాయి.



అల్వాల్ రైతుబజార్

కిలోకు రూ.10కు పైనే బాదుడు

బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ నిర్ణయించిన ధరలకు అల్వాల్‌లో కూరగాయలు విక్రయించాల్సి ఉంటుంది. దిగుబడి, నాణ్యత, రవాణా ఖర్చులు పోను రైతు ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని ధరలు నిర్ణయిస్తారు. కొన్ని సార్లు నాణ్యత కలిగిన రకానికి అధికంగా, నాణ్యత లేని వాటికి తక్కువ ధరలు కేటాయిస్తారు. ప్రతిరోజూ వచ్చే సమాచారం ఆధారంగా సూచిక బోర్డులపై ధరలు వేస్తారు. వ్యాపారి వద్ద ఉండే బోర్డుపైనా ధరలు ఉంటాయి. కానీ కిలోకు రూ.5నుంచి రూ.15 వరకు అధికంగా వేసుకుని అమ్మకాలు చేస్తున్నారు. బోర్డుపై ధర వేరేగా ఉంది కదా అని ఎవరైనా ప్రశ్నిస్తే కొందరు కొనుగోలుదారులతో గొడవ పడుతున్నారు. సిబ్బందికి ఫిర్యాదు చేస్తున్నా స్పందన ఉండటం లేదని వాపోతున్నారు. రికార్డుల్లో చూపించుకునేందుకు అధికారులు అప్పుడప్పుడు జరిమానాలు వేసి చేతులు దులుపుకొంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

అల్వాల్ రైతు బజారులో..	
గుర్తింపు ఉన్న విక్రయదారుల సంఖ్య	355
గ్రూపు సంఘాల సభ్యులు	30
ప్రతిరోజు విక్రయిస్తున్నవారి సంఖ్య	140నుంచి 170
నిత్యం వచ్చే వినియోగదారులు	5వేల నుంచి 6వేలు
విక్రయించే కూరగాయలు	350 క్వింటాళ్లు

తనిఖీలు ముమ్మరం చేస్తాం..

–వెంకన్న, కార్యదర్శి, మార్కెటింగ్‌శాఖ

అధిక ధరలపై ఇక నుంచి పర్యవేక్షణ పెంచుతాం. అర్హత కార్డులు మండల కార్యాలయాల్లో క్షేత్ర స్థాయిలో పరిశీలన అనంతరం జారీ అవుతాయి. దళారులను గుర్తించేలా తనిఖీలు ఉంటాయి. నేరుగా తమకు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం.

మేమున్నాం.. మీకు తోడుగా..

మల్కాజిగిరి:80085 73378, అల్వాల్: 93911 06395
వినాయక్‌నగర్: 98498 60095, మౌలాలి: 80089 02818
గౌతంనగర్: 93475 56399 డిఫెన్స్‌కాలనీ: 84990 06641

మల్కాజిగిరి, నేరేడ్‌మెట్, గౌతంనగర్, డిఫెన్స్‌కాలనీ, న్యూస్‌టుడే:

? మల్కాజిగిరి విష్ణుపురి ఎక్స్‌టెన్షన్ కాలనీలో రహదారులను శుభ్రం చేయటం లేదు. చెత్తకుప్పలు తీయటం లేదు. – తేజేశ్వర్‌రావు, కాలనీవాసి

✓ సమస్యను పరిశీలించి రహదారులు శుభ్రం చేయించి చెత్తకుప్పలు తొలగిస్తాం. – శ్రీనివాస్, పర్యవేక్షకుడు, సర్కిల్ పారిశుద్ధ్య విభాగం

? దీనదయాళ్‌నగర్‌లో చాలా రోజులుగా విద్యుత్తు దీపాలు నిరంతరాయంగా వెలుగుతున్నాయి. ఎంతో విద్యుత్తు వృథా అవుతోంది. – కృష్ణ, దీనదయాళ్‌నగర్

✓ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – వెంకటేష్, విద్యుత్తు దీపాల నిర్వహణ అధికారి

? గౌతంనగర్ డివిజన్ చిన్మయ్‌మార్గ్‌లో రోజుల తరబడి చెత్త నిల్వలు తరలించక పోవడంతో దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. – సునీత, చిన్మయ్‌మార్గ్



✓ చెత్తను తక్షణమే డంపింగ్ యార్డుకు తరలిస్తాం. – నాగరాజు, పారిశుద్ధ్య నిర్వహణ సూపర్‌వైజర్

? నేరేడ్‌మెట్ డివిజన్ పరిధి జేజే నగర్ ప్రధాన మార్గంలో రోడ్డు పక్కన చెత్త చెదారం పేరుకుపోయింది. అపరిశుభ్రతతో ఇబ్బందులు పడుతున్నాం. – డేవిడ్, జేజే నగర్

✓ పరిశీలించి చెత్త చెదారాన్ని డంపింగ్ యార్డుకు తరలిస్తాం. –నాగరాజు, పారిశుద్ధ్య అధికారి

ఇళ్లలోని చెత్తను రిక్షాల్లోనే వేయండి

నేరేడ్‌మెట్, న్యూస్‌టుడే: ప్రజలు తమ ఇళ్లలో సేకరించిన చెత్తను రోడ్లపై కాకుండా ఇంటికి వచ్చే మున్సిపల్ రిక్షాల్లోనే వేయాలని కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్ కోరారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం పెద్దచెరువు, సఫిల్‌గూడ మిని ట్యాంక్‌బండ్ లేక్ పార్కులో పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి రోడ్లు శుభ్రం చేశారు. కార్మికులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంహెచ్‌వో మంజుల, బాలమణి, నాగరాజ్, చారి పాల్గొన్నారు.

భాజపా సభ్యత్వ నమోదుకు మంచి స్పందన

అల్వాల్, న్యూస్‌టుడే: జిల్లాలో భాజపా సభ్యత్వ నమోదుకు మంచి స్పందన లభిస్తుందని ఆ పార్టీజిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి అన్నారు. బుధవారం ఓల్డ్‌అల్వాల్‌లోని పోచమ్మబస్తీ/భూదేవినగర్‌లో చేపట్టిన సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించారు. ఇప్పటికే పెద్ద మొత్తంలో పార్టీ సభ్యత్వ నమోదును పూర్తి చేసినట్లు తెలిపారు. బూత్ వారీగా బాధ్యతలు తీసుకున్న నేతలు లక్ష్యాలను పూర్తి చేయాలని కోరారు. కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సభ్యత్వ నమోదు చేయాలన్నారు. మోయినుజాత, వెంకటేశ్, మల్లికార్జున్, ప్రదీప్, పద్మిని తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో సదుపాయాలు కల్పించండి

అల్వాల్, న్యూస్‌టుడే: బొల్లారంలోని హిందూ శ్మశాన వాటికలో సదుపాయాలు కల్పించాలని ఆ వాటిక అభివృద్ధి కమిటీ విజ్ఞప్తి చేసింది. కమిటీ ప్రధాన కార్యదర్శి అశోక్‌కుమార్ నాయకత్వంలో సర్కిల్ ఉపకమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. సర్కిల్ మొత్తంలో అతిపెద్ద శ్మశానవాటిక అని.. ఇటీవల వర్షాలకు ప్రహరీ కూలిపోయిందన్నారు. దహనవాటికల వద్ద పైకాధూరాన్ని లేకపోవడంతో బురదగా మారుతోందన్నారు. చేతిపంపు పనిచేయటం లేదన్నారు. పూజారుల నిర్బంధంలో జాప్యం జరుగుతోందన్నారు. రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారాస నేత కాంగ్రెస్‌లో చేరిక

గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్ జయగిరి లక్ష్మీ నర్సింహస్వామి నగర్‌కు చెందిన భారాస సీనియర్ నాయకుడు సాధు పరమేష్ తన అనుచరులతో కలిసి బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మల్కాజిగిరిలోని జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పార్టీ కండువా కప్పి ఆయన్ని, అనుచరులను పార్టీలోకి ఆహ్వానించారు. బీ-బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్, నాగరాజు, బీకే శ్రీనివాస్, వెంకటేష్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.



పరమేష్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

అన్న ప్రసాద వితరణ

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: మహాలయపక్ష అమావాస్యను పురస్కరించుకుని తూర్పు ఆనంద్‌బాగ్ డివిజన్ వెంకటేశ్వరనగర్‌లోని రామచంద్రస్వామి మఠంలో మఠ్తి చెందిన తమవారికి సార్వత్రిక పిండ ప్రదానాలు చేశారు. ఈ సందర్భంగా ఇక్కడ 600 మంది భక్తులకు ప్రసాద వితరణ చేసినట్లు మఠం మేనేజర్, అష్టోత్తర మండలి సభ్యులు తెలిపారు.

చెస్ విజేతలు చిద్విలాష్, సంస్కృతి

హైదరాబాద్, ఈనాడు: వారాస్ చెస్ అకాడమీ నిర్వహించిన ఓపెన్ ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్లో చిద్విలాష్, సంస్కృతి విజేతలుగా నిలిచారు. బుధవారం జరిగిన పోటీల్లో చిద్విలాష్ ఓపెన్ విభాగంలో 6 పాయింట్లతో అగ్రస్థానం సాధించగా.. సంస్కృతి మహిళల విభాగంలో 4.5 పాయింట్లతో టైటిల్ అందుకుంది. అండర్-7 బాలుర విభాగంలో చేతన్ కార్తికేయ (3.5 పాయింట్లు), బాలికల్లో అన్విత పువ్వాల (3).. అండర్-9 బాలుర విభాగంలో వెంకట సాత్విక్ (4), బాలికల్లో అక్షర కళ్యాణి (3).. అండర్-11 బాలికల్లో పాన్ కంది (5), బాలికల్లో శ్రీ వర్షిత తన్మయి (2.5) విజేతలుగా నిలిచారు.

సత్యం శాంతి.. సన్మార్గానికి క్రాంతి



గాంధీపార్కులో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తదితరులు



క్యాంపు కార్యాలయంలో గాంధీజీ చిత్రపటం వద్ద ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్

ఘనంగా మహాత్ముడికి నివాళులు

అల్వాల్, మల్కాజిగిరి, డిఫెన్స్ కాలనీ, గౌతంనగర్, న్యూస్‌టుడే: మహాత్ముడి ఆశయ సాధనకు అంతా కృషి చేయాలని, ఆయన అడుగుజాడల్లో పయనించాలని పలువురు నేతలు పేర్కొన్నారు. సత్యం, శాంతిని ఆయుధాలుగా చేసుకున్నారని.. ఆయన పాటించిన ఆదర్శాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని అన్నారు. మహాత్ముడు పరిశుభ్రతకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవారని.. మనమంతా దానిని పాటించాలని పలువురు సూచించారు. గాంధీ జయంతి సందర్భంగా విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శ్రమదానం చేసి రోడ్లను శుభ్రం చేశారు. పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. ● మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కార్పొరేటర్ జితేంద్రనాథ్‌తో కలిసి మచ్చబొల్లారంలో పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. శ్రమదానం చేసి రోడ్లను శుభ్రం చేశారు. మల్కాజిగిరి గాంధీపార్కులో కాంగ్రెస్ నేతలతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ● వెంకటాపురంలో కార్పొరేటర్ సబిత పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. ● ఈసేవ కూడలిలో గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని తెలంగాణ ఉద్యమకారుల పోరం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పోరం ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, హనుమంతరావు పాల్గొన్నారు. ● మల్కాజిగిరి గాంధీపార్కులో భారాస నేతలు నివాళులర్పించారు. కార్పొరేటర్ సునీత, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్ పాల్గొన్నారు. ● గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతయాదవ్ ఏకలవ్యనగర్‌లో నివాళులర్పించారు. రాముయాదవ్, కావలి శ్రీను, నర్సింగరావు, శ్రీరాంయాదవ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



అల్వాల్‌లో కార్పొరేటర్ విజయశాంతి



వెంకటాపురంలో కార్పొరేటర్ సబిత



మల్కాజిగిరిలో భారాస నేతలు

అమరుల ఆశయాలు కొనసాగిద్దాం: ఎంపీ

నాగారం: అమరులైన వారి ఆత్మ శాంతించాలంటే వారి ఆశయాలను కొనసాగించాలని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. బుధవారం పితృఅమావాస్య దినాన్ని పురస్కరించుకొని వయోవృద్ధుల సంస్థరణ దినోత్సవాన్ని దమ్మాయిగూడ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సభకు ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరయ్యారు.

శిల్పారామంలో చేనేత హస్తకళా ప్రదర్శన

ఉప్పల్: బతుకమ్మ, దసరా ఉత్సవాలను పురస్కరించుకుని ఉప్పల్‌లోని శిల్పారామంలో ప్రత్యేక కార్యక్రమాలు బుధవారం ప్రారంభమయ్యాయి. చేనేత హస్తకళా ప్రదర్శనను శిల్పారామం జనరల్ మేనేజర్ నర్సింహులు ప్రారంభించారు. శిల్పారామంలో ఏసీ ఇంజినీర్ లింగయ్య, ఈఈలు అంజిరెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

మహాత్ముని బోధనలు అనుసరణీయం

కాప్రా: మహాత్ముని బోధనలను మానవాళి అనుసరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బాలభాస్కర్‌రావు పేర్కొన్నారు. బుధవారం చర్లపల్లి కేంద్ర కారాగారంలో జరిగిన ఖైదీల సంక్షేమ దినోత్సవం, గాంధీ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. న్యాయమూర్తి కె.పట్టాభిరామారావుతో కలిసి మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రాష్ట్ర జైళ్లశాఖ ఐజీ డా.రాజేశ్ మాట్లాడారు.

జూలో వన్యప్రాణి సప్తాహ కార్యక్రమం

చార్మినార్: వన్యప్రాణుల సంరక్షణ స్ఫూర్తి కల్పించేలా బుధవారం నెహ్రూ జూ పార్కులో వన్యప్రాణి సప్తాహ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. విద్యార్థులకు పోటీలు నిర్వహించి జూ క్యూరేటర్ డా.సునీల్ ఎస్.హిరేమత్ బహుమతులు అందజేశారు. కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో జూ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

సమాజ సేవకు అంకితమవ్వాలి

బేగంబజార్, న్యూస్‌టుడే: సమాజ సేవకు ప్రతి ఒక్కరూ అంకితమవ్వాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి పద్మనాభరెడ్డి అన్నారు. కాస్మొపాలిటన్ ఎంప్లాయిస్ కల్చరల్ అసోసియేషన్ వసంతాలను పురస్కరించుకుని బుధవారం జుమ్మేరాత్‌బజార్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. సమాజంలో పేదరిక నిర్మూలనకు సంఘటితంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

గాంధీనగర్: రోజురోజుకూ అధికమవుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని టెలికమ్యూనికేషన్ శాఖ రాష్ట్ర కంట్రోలర్ అనిత మహదేవ్ కోరారు. గుర్తుతెలియని ఫోన్‌నంబర్ల నుంచి వచ్చే లింకులపై క్లిక్ చేయొద్దన్నారు. డిజిటల్ భద్రత, సురక్షిత తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.



పుస్తకం ఆవిష్కరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో మంత్రి పొంగులేటి, పాత్రికేయుడు సాయి శేఖర్

విట్టీ లీక్స్ పుస్తకం ఆవిష్కరించిన సీఎం

ఈనాడు– హైదరాబాద్: సీనియర్ పాత్రికేయుడు సాయి శేఖర్ రచించిన విట్టీ లీక్స్ పుస్తకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. 1988 నుంచి పాత్రికేయుడిగా తన అనుభవాలతో ఈ పుస్తకాన్ని రచించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.


డంపింగ్ యార్డుకు చెత్త తరలింపు

స్పందనకు వందనం

డిఫెన్స్‌కాలనీ, న్యూస్‌టుడే: యాప్రాల్ చిన్న కంచెగా ప్రధాన మార్గంలో రోడ్డు పక్కన చెత్తాచెదారం పేరుకుపోయి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను 'ఈనాడు మీ తోడు' ద్వారా జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య అధికారి దృష్టికి తీసుకెళ్లడంతో ఆ ప్రదేశాన్ని శుభ్రం చేసి చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డుకు తరలించారు.

పండగకు ఊరెళ్తున్నారా?.. ఇల్లు జాగ్రత్త

నేరేడ్‌మెట్: దసరా పండుగకు ఊరెళ్తున్న ప్రజలు తమ ఇళ్లలో దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నేరేడ్‌మెట్ సీఐ సందీప్‌కుమార్ ప్రజలను కోరారు. చాలా రోజుల వరకు ఇళ్లకు తాళం వేసి వెళ్లే వారి గృహాలను దొంగలు టార్గెట్ చేసే అవకాశం ఉందన్నారు. పలు సూచనలు చేశారు. 'ఊరు వెళ్లేవారు స్థానిక పోలీసులకు, బంధువులకు, పక్కింట్లో ఉండే విశ్వసనీయమైన వారికి సమాచారం ఇవ్వాలి. ఇంటి ప్రధాన గేటుకు బయట నుంచి తాళం వేయొద్దు. గేటు లోపలి నుంచి గడియ వేయాలి. ముందు రూములో లైటు నిరంతరం వెలిగేలా ఏర్పాటు చేసుకోవాలి. ఇంటి ప్రధాన గుమ్మం బయట చెప్పులు కనిపించేలా ఉంచాలి. పాల ప్యాకెట్, న్యూస్ పేపర్ వాళ్లకు రావద్దని చెప్పాలి. ఇంట్లో బంగారు నగలు, నగదు ఎట్టి పరిస్థితిలో ఉంచకూడదు. ఇంట్లో ఉన్న సీసీ కెమెరాల్ని చరవాణికి అనుసంధానం చేసుకుని పరిశీలించుకోవాలి. కాలనీలో ఉన్న సీసీ కెమెరాలు పనిచేసేలా చూసుకోవాలి. దొంగతనం జరిగినట్లు అనుమానం వస్తే 100 నంబరుకు లేదా 871266 2666 లేదా 8712662111 నంబర్లకు కాల్‌చేసి సమాచారం ఇవ్వాలి'అని పేర్కొన్నారు.



సీఐ సందీప్‌కుమార్

మా బతుకు సూడమ్మ ఉయ్యాలో..

అల్వాల్, న్యూస్‌టుడే: అల్వాల్‌లో బతుకమ్మ వేడుకలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. వివిధ బస్తీ, కాలనీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని బతుకమ్మలతో సందడి చేశారు. ఆటపాటలతో మహిళలు ఆకట్టుకున్నారు. అనంతరం స్థానిక కొలనుల్లో నిమజ్జనం చేశారు. కార్పొరేటర్ విజయశాంతి బతుకమ్మతో ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.



బతుకమ్మలతో కార్పొరేటర్ విజయశాంతి తదితరులు

గౌతంనగర్, న్యూస్‌టుడే: బతుకును ఇచ్చే అమ్మవారిని మదిలో తలుచుకుంటూ మగువలు బతుకమ్మ ఆడిపాడారు. గౌతంనగర్ సామాజిక భవనంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మా బతుకు సూడమ్మ ఉయ్యాలో..సల్లంగ కాపాడు ఉయ్యాలో.. అంటూ ఆటపాటలతో హోరెత్తించారు. యమునాపాండే, పార్వతి పాల్గొన్నారు.



గౌతంనగర్ సామాజిక భవనం వద్ద ..

నవరాత్రులు.. ఆలయాల ముస్తాబు

గౌతంనగర్, న్యూస్‌టుడే: దేవి నవరాత్రులు భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు గౌతంనగర్ డివిజన్ పరిధిలోని అమ్మవారి ఆలయాలు ముస్తాబయ్యాయి. గురువారం నుంచి ఈనెల 12 వరకు నవరాత్రి ఉత్సవాలను వైభవంగా జరిపేందుకు ఆయా ఆలయ కమిటీలు సన్నద్ధమయ్యాయి. అమ్మవారిని రోజుకో రూపంలో కొలుస్తూ విశేష పూజలు, కుంకుమార్చనలు, పుష్పలంకరణ తదితర కార్యక్రమాలను కనుల పండువగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

నేటి నుంచి దసరా సంబరాలు ప్రారంభం



గౌతంనగర్ దుర్గాభవాని ఆలయ ముఖద్వారం



దుర్గాభవాని అమ్మవారు



జగత్ ప్రసూతిక అలంకరణలో శారదాంబ

9 రోజులు 9 రూపాలు..

నవరాత్రుల సందర్భంగా ఆలయాలను రంగులు వేయడంతో పాటు విద్యుత్తు దీపాలతో అలంకరించి కొత్త సొగసులు తీసుకొచ్చారు. గౌతంనగర్ రైల్వేగేటు సమీపంలోని దుర్గాభవాని ఆలయం, సంతోషినగర్‌లోని దుర్గాభవాని ఆలయాలు ఇప్పటికే కొత్త శోభ సంతరించుకున్నాయి. దుర్గాభవాని ఆలయంలోని అమ్మవారి విగ్రహాన్ని 2007లో విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్రస్వామి పర్యవేక్షణలో ప్రతిష్ఠించారు. దుర్గాభవాని ఆలయంలో గురువారం అమ్మవారు బాలాత్రిపుర సుందరీదేవి, 4న పార్వతి, 5న గాయత్రి, 6న అన్నపూర్ణ, 7న లలిత, 8న మహాలక్ష్మి, 9న సరస్వతి, 10న దుర్గ, 11న మహిషాసురమర్దిని, 12న రాజరాజేశ్వరీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

శృంగేరీ శంకర మఠంలో మహాభిషేకం

డిఫెన్స్‌కాలనీ: శృంగేరీ శంకర మఠం సైనిక్‌పురి, విజయ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శారదాంబ మూలవిరాట్టుకు 108 కలశ అష్టోత్తర మహాభిషేకం చేపట్టారు. అనంతరం అమ్మవారు హరిద్రాలంకరణ తదనంతరం జగత్ ప్రసూతిక అలంకరణలో శారదాంబ దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

గంజాయి మొక్కలు పెంచుతున్న యువకుడి అరెస్టు

గౌతంనగర్, న్యూస్‌టుడే: రైల్వే ట్రాక్ పక్కన గంజాయి మొక్కలు పెంచుతున్న యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మల్కాజిగిరి సీఐ సత్యనారాయణ బుధవారం తెలిపిన వివరాల ప్రకారం.. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పశ్చిమ ఆనంద్‌బాగ్‌కు చెందిన వెంకటరాజు(19) గతంలో కారు డ్రైవర్‌గా పనిచేసేవాడు. కాలికి దెబ్బ తగలడంతో కొంత కాలంగా ఖాళీగా ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో ఆనంద్‌బాగ్ రైల్వే ట్రాక్ సమీపంలో నాలుగు గంజాయి మొక్కలు పెంచుతున్నాడు. బుధవారం రైల్వేట్రాక్ సమీపంలోని సాయిబాబా ఆలయం వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా విషయం వెలుగులోకి వచ్చింది. నాలుగు మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. అతనికి గంజాయి విత్తులు ఎలా వచ్చాయి, ఎప్పటి నుంచి గంజాయి తాగుతున్నాడు.. ఎవరి వద్ద కొంటున్నాడనే విషయాలు తెలుసుకునేందుకు అంశాలపై దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.



వెంకటరాజు



గంజాయి మొక్కలు

B.Ed ADMISSION NOTIFICATION 2024-25
Management Seats are available ('B' Category Seats)
ELIGIBILITY CRITERIA: Bachelor Degree (BA, B.Com, B.Sc, BCA, BBM, BBA, with 50% Marks Bachelor in Engineering or Technology with 55% Marks with or without Entrance Qualified.
(Note: Eligibility as per TSCHE/ Ed-CET 2024 Norms)
Apply on or before: 08.10.2024
MRK COLLEGE OF EDUCATION (B.Ed)
Plot No.11 & 12 JJ Nagar Yapral Malkajgiri Medchal.
Contact: 9885990311

(c) eenadu

'స్టాఫ్ నర్స్ ఉద్యోగాల్లో ఏఎన్ఎంలకు ప్రాధాన్యమివ్వాలి'

రాంనగర్, న్యూస్‌టుడే: స్టాఫ్ నర్స్ ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ విడుదలచేసిన నోటిఫికేషన్‌లో.. ప్రస్తుతం ఒప్పంద విధానంలో ఏఎన్ఎంలుగా విధులు నిర్వహిస్తున్న వారికి వెయిటేజ్ ఇవ్వాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్(టీయూఎంహెచ్ఈయూ) రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు భూపాల్ డిమాండ్ చేశారు. సంబంధిత ఏఎన్ఎంలంతా జీఎన్ఎం, స్టాఫ్ నర్స్‌కోర్సులను పూర్తిచేశారని గుర్తు చేశారు. బుధవారం ముషీరాబాద్ గోల్కొండ చౌరస్తాలోని నగర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. సుమారు 17 ఏళ్లుగా ఒప్పంద పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలంతా తమ ఉద్యోగాల క్రమబద్ధీకరణకు ఎదురు చూస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో గత నెలలో వెలువరించిన నోటిఫికేషన్‌లో కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు ప్రాధాన్యమివ్వాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షుడు కుమార స్వామి, కార్యదర్శి కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్

• ముషీరాబాద్ • అంబర్‌పేట

అలరించిన కూచిపూడి నృత్యాలు



బాగ్‌లింగంపల్లి: కూచిపూడి నృత్యాలతో విద్యార్థినులు అలరించారు. బుధవారం రాత్రి సుందరయ్య కళానిలయంలో.. కోవిద ఆర్ట్స్, కల్చరల్ అకాడమీ, చినుకు కల్చరల్ సొసైటీ సంస్థల సంయుక్తాధ్వర్యంలో 'శ్రావణ సమ్మోహన నృత్య నీరాజనం' జరిగింది. తొలుత కార్యక్రమాన్ని కోవిద అకాడమీ సంస్థ డైరెక్టర్ డా.జి.అనూహ్యారెడ్డి, సినీ నటులు శ్యామ్‌కల్యాణ్, రాజీవ్‌సిద్ధార్థ్, చినుకు సంస్థ చీఫ్ ఎగ్జామినర్ పీవీ జానకీదేవి, అధ్యక్షుడు పీఎన్ మూర్తి, నవీన్‌కృష్ణ గోశాలతో కలిసి ప్రారంభించారు. అనంతరం కూచిపూడి నృత్య గురువులకు జ్ఞాపికలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఉత్తమ నృత్య ప్రదర్శనలిచ్చిన విద్యార్థులనూ అభినందించారు.

ఆయుష్మాన్ భారత్‌తో పేదల జీవితాల్లో వెలుగులు



బీపీ పరీక్ష చేయించుకుంటున్న లక్ష్మణ్

రాంనగర్, న్యూస్‌టుడే: ప్రధాని నరేంద్ర మోదీ.. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రవేశపెట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపారని రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ అన్నారు. 70 ఏళ్లు పైబడిన వారికి రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. భాజపా సీనియర్ నేతలు శేషసాయి, సాయికృష్ణ యాదవ్‌ల ఆధ్వర్యంలో బుధవారం అడిక్‌మెట్‌లో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపును పైడి రాకేశ్‌రెడ్డి(పీఆర్ఆర్) ఫౌండేషన్ డైరెక్టర్ సుచరితరెడ్డితో కలిసి ప్రారంభించారు. 9స్టార్ హెల్త్‌కేర్, జీజీ ఛారిటీ సంయుక్తంగా నిర్వహించిన శిబిరంలో వైద్య పరీక్షల నిర్వహణతోపాటు అవసరమైనవారికి మందులను ఉచితంగా అందజేశారు. జీజీ ఛారిటీ ఆసుపత్రి ఛైర్మన్ గంగాధర్‌గుప్తా పాల్గొన్నారు.

వయోవృద్ధులను కాపాడుకోవాలి..

లయన్స్ క్లబ్, ఏవీ కళాశాల సంయుక్తాధ్వర్యంలో ఏవీ కళాశాలలో 21వ వయోవృద్ధుల దినోత్సవంతోపాటు మెగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. దీన్ని ఎంపీ కె.లక్ష్మణ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్సీ కోదండరాంలు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వయోవృద్ధులను కాపాడుకోవడంతో పాటు గౌరవించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. లయన్స్ క్లబ్ సభ్యులు సునీల్‌కుమార్, కోటేశ్వరరావు, సూర్యప్రకాశ్, రమణ, నర్సింహరాజు, ప్రవీణ్ పాల్గొన్నారు.

అహింసామూర్తి.. సదా స్మరామి



అంబర్‌పేట గాంధీ విగ్రహం వద్ద ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, వెంకటరెడ్డి, శ్రీరాములు



కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావు, జ్ఞానేశ్వర్‌గౌడ్, కృష్ణాగౌడ్, శ్రీధర్‌గౌడ్



అంబర్‌పేట అసెంబ్లీ ఆర్యవైశ్య సంఘం నేతలు



శివసేన నేతలు సుదర్శన్, గణేష్ తదితరులు



భాజపా నేతలు ఆనంద్‌గౌడ్, నాగభూషణం, యశ్వంత్, దయాకర్‌యాదవ్, కృష్ణముదిరాజ్



ముషీరాబాద్ బాపూజీనగర్‌లోని విగ్రహానికి నివాళులర్పిస్తూ..



గాంధీనగర్‌లో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, జైసింహ



బల్దియా పారిశుద్ధ్య కార్మికులతో గాంధీనగర్ కార్పొరేటర్ పావని

ముషీరాబాద్, గాంధీనగర్, రాంనగర్, బాగ్‌లింగంపల్లి, నల్లకుంట, విద్యానగర్, అంబర్‌పేట, గోల్నాక, కాచిగూడ, న్యూస్‌టుడే: జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలకు అనుగుణంగా యువత ముందుకు సాగాలని వక్తలు కోరారు. గాంధీజీ జయంతి వేడుకలను బుధవారం ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్ముడి చిత్రపటాలు, విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ ప్రముఖులు, నేతలు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారంతా మాట్లాడుతూ.. అహింసా మార్గంలో పోరాటం చేపట్టి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువతరం ముందుకు సాగాలని సూచించారు. ఆయన అందించిన సేవలనూ కొనియాడారు.



తిలక్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కిరణ్‌కుమార్



నర్సింహబస్తీలో చిత్రపటం వద్ద కాంగ్రెస్ నేతలు కట్టెల సుభాష్, హరినాథ్‌రెడ్డి, అజయ్ కుమార్, లక్ష్మణ్



దోమలగూడలోని తెదేపా నగర కార్యాలయంలో నేతలు సాయిబాబా, కిషోర్ తదితరులు



డీడీ కాలనీలో భాజపా నేతలు పి.గోవర్ధన్‌రెడ్డి, పాండురంగయ్య, జగన్, కృష్ణాగౌడ్

మేమున్నాం.. మీకు తోడుగా..

ముషీరాబాద్	8008573400
రాంనగర్	8008573395
అంబర్‌పేట	8008573390
నల్లకుంట	8008573389

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే:

? బాగ్‌లింగంపల్లిలోని భగత్‌సింగ్‌నగర్, లంబాడిబస్తీలను అనుసంధానించే మట్టి రోడ్డు గుంతలుగా మారడంతో వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం ఉన్న మార్గం స్థానంలో సీసీ రోడ్డు నిర్మించండి. –కల్యాణ్, లంబాడిబస్తీ

✓ క్షేత్రస్థాయిలో పరిశీలించాక సీసీ రోడ్డు నిర్మాణంపై దృష్టిసారిస్తాం. – మురళి, ఏఈ, బల్దియా ఇంజినీరింగ్ విభాగం

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ: ఎమ్మెల్యే

నల్లకుంట, న్యూస్‌టుడే: కాలనీలు, బస్తీల్లోని ప్రజా సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే.. 90 రోజుల వ్యవధిలోగా వాటిని పరిష్కరించేలా చర్యలు చేపడతామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. జలమండలి ఆధ్వర్యంలో '90 రోజుల ప్రత్యేక కార్యాచరణ' కార్యక్రమాన్ని కార్పొరేటర్ అమృతతో కలిసి బుధవారం న్యూనల్లకుంటలో ఆయన ప్రారంభించారు. దీనిలోభాగంగా డ్రైనేజీ కాలువల్లో వ్యర్థాల తొలగింపు, మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు, ఇంకుడు గుంతల నిర్మాణం, పునరుద్ధరణ.. తదితర పనులను చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జలమండలి అధికారి రోహిత్, భారాస, భాజపా నేతలు పాల్గొన్నారు.

5న బతుకమ్మ సంబరాలు



మంత్రి సీతక్కను సన్మానిస్తున్న సుజాత, ప్రసన్న, విజయలక్ష్మి, వాసంతి, కావ్య

కాచిగూడ: బంగారు బతుకమ్మ సంబరాలను ఈ నెల 5న నిర్వహిస్తున్నట్లు వాసవి బంధన్ గ్లోబల్ ఫౌండేషన్ వనితా విభాగం తెలిపింది. బుధవారం వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కల్వ సుజాత, మడిపడిగ రాజు, ప్రతినిధులు ప్రసన్న, నీల విజయలక్ష్మి, వాసంతి, కావ్య, శ్రీలత, సారిక తదితరులు మంత్రి సీతక్కను వేడుకలకు ఆహ్వానించి సన్మానించారు.

బర్కత్‌పురలో నేటి నుంచి నవరాత్రి వేడుకలు

బర్కత్‌పుర: జై భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బర్కత్‌పుర చమన్ వద్ద 33వ విశాల్ నవరాత్రి మహోత్సవ వేడుకలను ఈ నెల 3 నుంచి 12 వరకు నిర్వహించనున్నారు. బుధవారం మండపం వద్ద అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ విగ్, టి.రఘునాథ్‌రావు, సుధాకర్‌రావు, ఎ.సూర్యప్రకాష్ సింగ్, పి.సురేష్ తదితరులు మాట్లాడారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు పూజ, సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు అన్నదానం ఉంటాయని తెలిపారు.

సాహిత్య పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం

గాంధీనగర్, న్యూస్‌టుడే: విమల సాహితీ సమితి ఆధ్వర్యంలో బుధవారం ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని సిటీ కల్చరల్ సెంటర్‌లో లిటరరీ క్వెస్ట్-సాహిత్య క్విజ్ పోటీలను నిర్వహించారు. కందుకూరి వీరేశలింగం, కొలకలూరి ఇనాక్‌ల సాహిత్యం, కవిత్వం, కథలు, నవలు, విమర్శలు తదితర అంశాలపై క్విజ్ ప్రశ్నలను అడిగారు. తెలుగు రాష్ట్రాల నుంచి సాహితీవేత్తలు పాల్గొన్నారు. పోటీల్లో ప్రథమ బహుమతి కళాగోపాల్ బృందం, ద్వితీయ బహుమతి భీమా శ్రీనివాసరావు టీం, తృతీయ బహుమతిని చేపూరి కుమార్, కోగంటి ఉషారాణిల బృందం గెలుచుకుంది. తొలుత 30మంది కవులతో కవిసమ్మేళనాన్ని నిర్వహించారు. సమితి అధ్యక్షుడు జెల్ది విద్యాధర్, ప్రముఖులు బిక్కి కృష్ణ, రాధాకుసుమ, పెద్దూరి వెంకటదాసు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పింఛన్ పెంచాలి: ఎన్‌పీఆర్‌డీ

బాగ్‌లింగంపల్లి: దివ్యాంగుల పింఛన్ పెంపు దిశగా సత్వరం చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం చిక్కడపల్లిలోని వేదిక రాష్ట్ర కార్యాలయంలో.. ఎన్‌పీఆర్‌డీ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య మాట్లాడుతూ.. ఎన్నికల వేళ దివ్యాంగులకు ఇచ్చిన హామీలను సత్వరం నెరవేర్చాలని కోరారు. ప్రస్తుతం వారికి చెల్లిస్తున్న పింఛన్ మొత్తాన్ని రూ.6 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. నేతలు శశికళ, వెంకటేశ్, చంద్రమోహన్, రమేశ్, మల్లేష్ పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్య

నాగోలు: ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నాగోలు ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం. . కాచిగూడకు చెందిన పుష్పపల్లి జానకీరామ్ (40), సుజాత దంపతులు నాగోలు బండ్లగూడ సమీప కృషీనగర్‌లో అద్దెకుంటున్నారు. జానకీరామ్ డెలివరీ బాయ్‌గా పని చేస్తున్నాడు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. మంగళవారం భార్య, పిల్లలు కాచిగూడలోని సొంతింటికి వెళ్లారు. రాత్రి 8.45 గంటలకు భార్యకు ఫోన్ చేసి తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు చెప్పారు. వెంటనే ఇంటి ఓనర్‌కు సమాచారం ఇవ్వగా, ఆయన వెళ్లి చూసేసరికి ఉరేసుకొని కనిపించాడు. పోలీసులు, 108 సిబ్బంది వచ్చి పరీక్షించగా, అప్పటికే మృతి చెందాడు. నాగోలు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కుళ్లినస్థితిలో మహిళ మృతదేహం స్వాధీనం

కాచిగూడ: కుళ్లిన స్థితిలో ఓ మహిళ మృతదేహాన్ని కాచిగూడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. . 50-55 ఏళ్ల మధ్య వయసు కలిగిన గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని బుధవారం రైల్వే ప్రాంతీయ శిక్షణ కేంద్రం షెడ్డులో స్వాధీనం చేసుకున్నారు. మృతురాలి వివరాలు తెలియరాలేదని, కేసు దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

గాంధీనగర్: విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసినవారికి గుర్తింపు లభిస్తుందని గాంధీనగర్ కార్పొరేటర్ పావని అన్నారు. బుధవారం గాంధీజయంతి సందర్భంగా జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య విభాగంలో ఉత్తమ సేవలందించిన కార్మికులను ఆమె శాలువాలతో సన్మానించి మాట్లాడారు. అనంతరం 'స్వచ్ఛతాహీ సేవా' అవగాహన ర్యాలీ నిర్వహించారు. భాజపా సికింద్రాబాద్ పార్లమెంట్ సంయుక్త కన్వీనర్ వినయ్‌కుమార్, జీహెచ్ఎంసీ సర్కిల్-15 ఉప కమిషనర్ ఖాదర్ మొహియుద్దీన్, ఏఎంవోహెచ్ డా.ప్రవీణ పాల్గొన్నారు.

నల్లకుంట: స్వచ్ఛతా దివస్‌లోభాగంగా జీహెచ్ఎంసీ అంబర్‌పేట సర్కిల్ పరిధి న్యూనల్లకుంట రైల్వేబ్రిడ్జి వద్ద పరిసరాలు శుభ్రం చేశారు. అనంతరం కార్పొరేటర్ అమృత, అంబర్‌పేట సర్కిల్ డీసీ మారుతీ దివాకర్, వైద్యాధికారి డాక్టర్ హేమలత, మున్సిపల్ సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడారు.

విద్యానగర్: బాగ్‌అంబర్‌పేట డివిజన్ రెడ్ బిల్డింగ్ చౌరస్తా, పరిసరాల్లో విధులు నిర్వహించే మహిళా పారిశుద్ధ్య కార్మికులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ శాలువాలతో సన్మానించారు. జీహెచ్ఎంసీ ఏఎంవోహెచ్ డా. హేమలత ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత ఆయా ప్రాంతాలను కార్మికులు శుభ్రం చేసి ముగ్గులు వేశారు. అనంతరం వారితో కలిసి బతుకమ్మ ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్, నేతలు బి.వెంకట్‌రెడ్డి, చంద్రమోహన్, శ్రీను పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

గాంధీనగర్: రోజురోజుకూ అధికమవుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని టెలీకమ్యూనికేషన్ శాఖ తెలంగాణ రాష్ట్ర కంట్రోలర్ అనిత మహదాస్ కోరారు. గుర్తుతెలియని ఫోన్‌నంబర్ల నుంచి వచ్చే లింకులపై క్లిక్ చేయొద్దన్నారు. బుధవారం సచ్ఛతా దినోత్సవం, మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా టెలీ కమ్యూనికేషన్ శాఖ తెలంగాణ సర్కిల్ ఆధ్వర్యంలో చిక్కడపల్లిలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో డిజిటల్ భద్రత, సురక్షపై తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. సైబర్ నేరాలకు సంబంధించి అనుమానాలంటే పోలీసులను సంప్రదించాలని సూచించారు. జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు, పోస్టల్, బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు, కూరగాయలు, పండ్లు, ఇతర వ్యాపారాలు నిర్వహిస్తున్న మహిళలకు అవగాహన కల్పించారు. తొలుత 'స్వచ్ఛతాహీ సేవా' ర్యాలీ నిర్వహించారు. అధికారులు సంపార్, ప్రతిభ కందేలా, భాను తదితరులు పాల్గొన్నారు.

కుల అసమానతలు రూపుమాపాలి: కేవీపీఎస్

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: కుల అసమానతలను రూపుమాపాల్సిన అవసరముందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు అన్నారు. కేవీపీఎస్ సంఘం 26వ వసంతాన్ని పురస్కరించుకుని బుధవారం చిక్కడపల్లిలో జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజంలో వేళ్లూనుకున్న కులవివక్ష, అంటరానితనం నిర్మూలన కోసం తమ సంఘం అనేక పోరాటాలు చేపట్టిందని గుర్తు చేశారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్‌నాయక్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేశ్, నేతలు చెన్నయ్య, రమేశ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

మూసీ బాధితులకు అండగా ఉంటాం: కేంద్ర మంత్రి



పాదయాత్రలో కిషన్‌రెడ్డి, భాజపా నేతలు

గోల్నాక, న్యూస్‌టుడే: మూసీ నది పరీవాహక ప్రాంతంలోని బాధితులకు తాము అండగా ఉంటామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి హామీనిచ్చారు. బుధవారం స్థానిక అంబేద్కర్‌నగర్, కమలానగర్ మీదుగా తులసీరాంనగర్ లంక వరకు.. బాధితుల ఓదార్పు యాత్రను ఆయన చేపట్టారు. ఈ క్రమంలో దారి పొడవునా ప్రజలు ముఖ్యంగా మహిళలు కేంద్రమంత్రికి తమ గోడు వెళ్లబోసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఇళ్లను కూల్చేస్తే.. ఎక్కడికెళ్లాలంటూ కన్నీరుమున్నీరయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కిషన్‌రెడ్డి వెంట మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్, కార్పొరేటర్ ఉమారాణి, నేతలు రవీందర్‌గౌడ్, ఆనంద్‌గౌడ్, రమేష్‌యాదవ్, కృష్ణాగౌడ్, నాగభూషణంచారి, యశ్వంత్, వెంకటస్వామి గౌడ్, ఎస్ఎస్‌రెడ్డి, సుభాష్‌పటేల్, క్షీర్‌సాగర్, ఈశ్వర్, తిరుపతిగుప్త ఉన్నారు.

కార్పొరేట్‌కు అప్పగించే కుట్ర: సీపీఎం



బాధితులతో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి, సీపీఎం నేతలు

గోల్నాక: మూసీ పరివాహక ప్రాంతాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని సీపీఎం సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. ఏళ్లుగా ఇక్కడ నివసించే పేదల ఇళ్లను కూల్చి మాల్స్, షాపింగ్ కాంప్లెక్స్‌లను నిర్మిస్తారా? అంటూ మండిపడ్డారు. బుధవారం కృష్ణానగర్, తులసీనగర్ లంకలో పర్యటించి బాధితులను పరామర్శించాక ఆయన మాట్లాడారు. సుందరీకరణ ప్రాజెక్టు పేరిట పేదలకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. నేతలు నర్సింహారావు, శ్రీనివాస్, మహేందర్, రాములు, సుబ్బారావు, సోమయ్య, షబానా, వరలక్ష్మి, అఖిల్, లలిత, రయీస్ పాల్గొన్నారు.

తీరొక్కపూలు తెచ్చి.. అందంగా పేర్చి



భోలక్‌పూర్ పద్మశాలి కాలనీలో..



బర్కత్‌పుర హౌసింగ్ బోర్డు కాలనీలో



బాగ్‌లింగంపల్లిలోని అచ్చయ్యనగర్ బస్తీలో ..



నల్లకుంటలో నీటి తొట్టిలో నిమజ్జనం చేస్తూ..



విద్యానగర్ సాయిబాబా కమాన్ వద్ద..



రాంనగర్ ప్రాంతంలో..

ముషీరాబాద్, బాగ్‌లింగంపల్లి, నల్లకుంట, బర్కత్‌పుర, విద్యానగర్, న్యూస్‌టుడే: బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ప్రకృతినే ఆరాధ్య దైవంగా కొలుస్తూ తీరొక్క పూలతో అందంగా బతుకమ్మలను ఒక్కదగ్గర చేర్చి మహిళలంతా లయబద్ధంగా ఉత్సాహంగా ఆడిపాడారు. ప్రకృతి పులకరించేలా ఆడబిడ్డలంతా ఎంగిలిపూల బతుకమ్మను ఆడిపాడి సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలచే బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మను బుధవారం రాత్రి ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలు, బస్తీలు, అపార్ట్‌మెంట్‌లు, ఆయా కూడళ్ల వద్ద మహిళలు, యువతులు, చిన్నారులంతా సంప్రదాయబద్ధంగా రంగు రంగుల బతుకమ్మలతో తరలివచ్చి ఆడిపాడి సందడి చేశారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు సైతం పాల్గొని సందడి చేశారు.

'మతస్వేచ్ఛ హక్కు కాలరాసేందుకే వక్ఫ్ సవరణ బిల్లు'



ధర్నాచౌక్‌లో సయ్యద్ అజీజ్‌పాషా, మునీర్ పటేల్ తదితరులు

రాంనగర్, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన మతస్వేచ్ఛ హక్కును కాలరాసేందుకే కేంద్రంలోని భాజపా ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లు-2024ను తీసుకొచ్చిందని సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యద్ అజీజ్‌పాషా ఆరోపించారు. సంబంధిత బిల్లును ఆమోదానికి లోక్‌సభలో ప్రవేశపెట్టాక ప్రతిపక్షం నుంచి ఎదురుదెబ్బ తగిలిన తర్వాత.. దాన్ని సంయుక్త పార్లమెంటరీ కమిటీకి ప్రతిపాదించడం సిగ్గుచేటన్నారు. వక్ఫ్ సవరణ బిల్లును తక్షణం ఉపసంహరించుకోవాలని కోరుతూ బుధవారం తంజీమ్ ఏ ఇన్సాఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. వక్ఫ్ చట్టానికి ప్రతిపాదించిన సవరణలు ముస్లింల ప్రయోజనాలకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో తంజీమ్ ఏ ఇన్సాఫ్ రాష్ట్ర కార్యదర్శి మునీర్ పటేల్, నగర కార్యదర్శి మహ్మద్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

దంపతులుగా వచ్చి.. బైక్‌ల దొంగతనం

రామచంద్రాపురం రూరల్: దంపతులుగా వచ్చి ద్వి చక్ర వాహనాలు దొంగతనం చేసి జల్సాలకు అలవాటు పడిన భార్యాభర్తతోపాటు మరొకరిని పోలీసులు అరెస్టు చేశారు. కొల్లూరు సీఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ లాలాగూడకు చెందిన హరీశ్ గత నెల 26న ద్విచక్ర వాహనంపై తెల్లాపూర్‌కు వచ్చారు. అల్పాహారం తినేందుకు వెళ్లి హోటల్ వద్ద ద్విచక్ర వాహనాన్ని నిలిపారు. తిరిగొచ్చేసరికి వాహనం కనిపించకపోవడంతో కొల్లూరు ఠాణాలో ఫిర్యాదు చేశారు. పోలీసులు మంగళవారం కొల్లూరులో వాహనాల తనిఖీ చేపట్టారు. మోకిల ఠాణా పరిధి ఇంద్రారెడ్డి నగర్‌కు చెందిన భానుప్రసాద్ ఆయన భార్య కీర్తనతో కలిసి దొంగతనం చేసిన ద్విచక్రవాహనంపై వెళ్తుండగా గుర్తించి పట్టుకున్నారు. విచారణలో భానుప్రసాద్, కీర్తనతోపాటు అతని స్నేహితుడు సేలం సాయిలు కొల్లూరు, బోయగూడ, భువనగిరి, విద్యానగర్, కుషాయిగూడ ప్రాంతాల్లో 14 ద్విచక్ర వాహనాలను దొంగతనం చేసినట్లు అంగీకరించారు. వాటిని సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలానికి చెందిన కరుణాకర్ అనే వ్యక్తికి విక్రయించినట్లు తెలిపారు. ఆ డబ్బులతో జల్సాలు చేసుకున్నట్లు వివరించారు. పోలీసులు 9 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. భానుప్రసాద్, కీర్తన, కరుణాకర్‌లపై కేసు నమోదు చేసుకుని ముగ్గురిని బుధవారం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు.

అధ్వానంగా దారులు.. రాకపోకలకు అవస్థలు



రాజాడీలక్స్ చౌరస్తా- సాగర్‌లాల్ ఆసుపత్రి మార్గంలో మురుగు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ముషీరాబాద్ నియోజకవర్గం పరిధిలో పలుచోట్ల రోడ్లు అధ్వానంగా మారాయి. కొన్నాళ్లుగా కురుస్తున్న వర్షాలకు పోటెత్తిన వరదనీటికి తోడు మురుగు సైతం ఉధృతంగా ప్రవహించడంతో తారు కొట్టుకుపోయి ఎక్కడికక్కడ రోడ్లపై గుంతలు పడి ప్రమాదకరంగా మారాయి. సకాలంలో మరమ్మతులు చేపట్టకపోవడంతో.. ఆయా మార్గాలపై రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. సంబంధిత శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా.. ఫలితం లేకుండా పోయిందని వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మురుగు ప్రవాహంతో తటాకంగా..

ముషీరాబాద్ ప్రధాన రహదారిలోని రాజా డీలక్స్ చౌరస్తా సమీపంలో ఉన్న జలమండలికి చెందిన డ్రైనేజీ మ్యాన్‌హోల్ తరచూ పొంగిపొర్లుతోంది. అనంతరం అక్కడి నుంచి మురుగు దిగువకు ప్రవహిస్తూ సాగర్‌లాల్ ఆసుపత్రి సమీపంలో నిలిచి చిన్నపాటి చెరువును తలపిస్తోంది. దీంతో రోడ్డుపై తారు కొట్టుకపోయి గుంతలు పడి అధ్వానంగా మారింది. గోల్కొండ క్రాస్‌రోడ్డు నుంచి ఎంబీ చర్చి వెళ్లే ప్రాంతంలోనూ ఇదేతరహా పరిస్థితి నెలకొంది. వాటితో పాటు ముషీరాబాద్, గాంధీనగర్, అడిక్‌మెట్ తదితర డివిజన్లలోని అంతర్గత రోడ్లపైనా రాకపోకలు సాగించేలేని పరిస్థితి ప్రస్తుతం నెలకొంది.

తవ్వేసి.. వదిలేసి..: వివిధ రకాల పైపులైన్‌ల నిర్మాణానికి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఇటీవల జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు వేర్వేరుగా రోడ్లను తవ్వి పనులు చేపట్టారు. అవి పూర్తయిన అనంతరం కూడా మట్టితో పూడ్చి ప్యాచ్‌వర్క్ చేపట్టకుండానే వదిలేశారు. దీంతో వర్షాలకు మట్టికొట్టుకుపోయి వాటిపై గుంతలు దర్శనమిస్తున్నాయి. ఆర్టీసీ క్రాస్‌రోడ్డు నుంచి జవహర్‌నగర్ మధ్య మాత్రం పైపులైన్ పనులు కొనసాగుతున్నాయి. పనులు పూర్తయిన ప్రాంతాల్లోని రహదారులకైనా మరమ్మతులను విస్మరించడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రోడ్లను పరిశీలించి.. మరమ్మతులు చేపట్టేలా చొరవచూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



రాంనగర్ బాప్టిస్టు చర్చి సమీపంలో ప్యాచ్‌వర్క్ వేయకపోవడంతో.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE CUM IV M.M. MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: UPPAL/ L.B.NAGAR
O.S. No. 186 OF 2023

Between:
Smt. Bommapalli @ E. Seetha Rajya Lakxmi ...Plaintiff
And
Sri. K. Sanjeeva & others ...Defendant
To.
D3. Sri. Bijili Yadaiah, S/o. Late B. Chinna Sailu, Aged about: 65 years, Occ. Govt Service, R/o H.No. 2-2-73/2/3, Amberpet, Hyderabad - 500013.

Please take notice in the above said suit O.S. No. 186 OF 2023 has been filed by the Plaintiff against you, for Suit For Declaration praying the Hon'ble Court to declare the alleged registered sale deeds are null and void and not binding on the plaintiff. The Hon'ble Court has posted the said matter to Dated: 21-10-2024, for your appearance. Being a Defendant No.3 to the said suit if you have any objections in this regard please appear before the Hon'ble Prl Junior Civil Judge Cum IV M.M. Medchal Malkajgiri District. At L.B.Nagar by 10.30 A.M. on 21-10-2024 by person or through your counsel failing which the matter shall be decided in your absence basing on the merits of the case.

SUIT SCHEDULE PROPERTY

All that the land total admeasuring Ac. 1-11 gts. comprising of an extent of Ac. 0-18 gts. in Sy. No. 866 and Ac. 0-33 gts. in Sy. No. 878 Situated at Edulabad Village. Ghatkesar Mandal, Medchal Malakjgiri District. Telangana State, and bounded by: Item No.1 covered by sale Deed No. 509 of 1995: Ac. 0-08 gts. in Sy.No.878 & Ac. 0-05 gts. in Sy. No. 866: North: Sy. No. 878/part, South: Sy. No. 866, East: Neighbors land, West: Land of Vishwanatham. Item No.2 covered by Sale Deed No. 510 of 1995: Ac. 0-13 gts. in Sy.No.866/ part: North: Sy. No. 866, South: Land of S. Eshwaraiah, East: Sy. No. 867, West: Land of Ch.Ramulu. Item No.3 covered by Sale Deed No. 497 of 1995: Ac. 0-25 gts. in Sy. No.878: North: Owners land, South: Land of Bijili Yadaiah, East: Land of Kummari Bikshapathi, West: Land of Besta Eeraiah.

Sd/- M. RAMA SITA, Advocate
H.No. 3-2-106, Road No.4, Satavahana Nagar Colony, L.B. Nagar, Hyderabad-500074. Ph: 9949098172

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE CUM IV M.M. MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: UPPAL/ L.B.NAGAR
I.A. No: 64 OF: 2023 IN O.S.No.186 OF: 2023

Between:
Smt. Bommapalli @ E. Seetha Rajya Lakxmi ...Petitioners/Plaintiffs
And
Sri. K. Sanjeeva & others ...Respondents/Defendants
To.
R3. Sri. Bijili Yadaiah, S/o. Late B. Chinna Sailu, Aged about: 65 years, Occ. Govt Service, R/o H.No. 2-2-73/2/3, Amberpet, Hyderabad-500013.

Please take notice in the above I.A. No. 64/2023 in O.S. No. 186 OF 2023 has been filed by the Petitioner/Plaintiff against, for Suit For Declaration praying the Hon'ble Court to declare the alleged registered sale deeds are null and void and not binding on the plaintiff. And I.A. No. 64/2023 filed for not to alienate the petition schedule properties in favour of third parties till disposal of the suit. The Hon'ble Court has posted the said matter to Dated: 21-10-2024, for your appearance. Being a Defendant No.3 to the said suit if you have any objections in this regard please appear before the Hon'ble Prl Junior Civil Judge Cum IV M.M. Medchal Malkajgiri District, At L.B.Nagar by 10.30 A.M. on 21-10-2024 by person or through your counsel failing which the matter shall be decided in your absence basing on the merits of the case.

SUIT SCHEDULE PROPERTY

All that the land total admeasuring Ac. 1-11 gts. comprising of an extent of Ac. 0-18 gts. in Sy. No. 866 and Ac. 0-33 gts. in Sy. No. 878 Situated at Edulabad Village, Ghatkesar Mandal, Medchal - Malakjgiri District. Telangana State, and bounded by:
Item No.1 covered by sale deed No. 509 of 1995: Ac. 0-08 gts. in Sy.No.878 & Ac. 0-05 gts. in Sy.No.866: North: Sy. No. 878/part; South: Sy. No. 866; East: Neighbors land; West: Land of Vishwanatham.
Item No.2 covered by sale deed No. 510 of 1995: Ac. 0-12 gts. in Sy.No.866/part: North: Sy. No. 866; South: Land of S. Eshwaraiah; East: Sy. No. 867; West: Land of Ch.Ramulu.
Item No.3 covered by sale deed No. 497 of 1995: Ac. 0-25 gts. in Sy.No.878: North: Owners land; South: Land of Bijili Yadaiah; East: Land of Kummari Bikshapath; West: Land of Besta Eeraiah.

Sd/- M. RAMA SITA, Advocate
H.No. 3-2-106, Road No.4, Satavahana Nagar Colony, L.B. Nagar, Hyderabad-500074. Ph: 9949098172

(c) eenadu

ఎన్‌జీఆర్ఐ పాత్ర కీలకం

హబ్సిగూడ, న్యూస్‌టుడే: భూగర్భ జలాల అన్వేషణలో జాతీయ భూభౌతిక పరిశోధన సంస్థ(ఎన్‌జీఆర్ఐ) పాత్ర కీలకమని పుణెకు చెందిన సీఎస్ఆర్ విక్రాంత్ డైరెక్టర్ జనరల్ డా. శేఖర్ సి మాండే అన్నారు. 2047నాటికి (విక్షిత్ భారత్) అభివృద్ధి చెందిన భారతదేశంగా ఎదగడానికి ఎన్‌జీఆర్ఐ సంస్థ ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. బుధవారం హబ్సిగూడలోని జాతీయ భూభౌతిక పరిశోధన సంస్థ(ఎన్‌జీఆర్ఐ)లో హిందీ దివస్, ఎన్‌జీఆర్ఐ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డా. ప్రకాష్‌కుమార్, డా.అజయ్ మాంగ్రిక్, సీనియర్ ప్రిన్సిపల్ డా.దేవేందర్ కుమార్ పాల్గొన్నారు.



సదస్సులో వక్తలు

ఉప్పల్

•ఉప్పల్ •మేడ్చల్

జలవనరులు మాయమైపోయాయి..!

పల్లె కాస్త పట్టణం.. ఆపై నగరమయ్యింది..భూముల ధరలు అంతకంతకూ పెరిగిపోయాయి. చివరికి కంచె చేను మేసినట్టు...భూములను కాపాడాల్సిన రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులే కొంతమంది కబ్జాదారులకు ధారాదత్తం చేశారు. తలా కొంచెం వెనకేసుకొని తప్పు చేసి తప్పించుకున్నారు. ఇప్పుడు వాటిని కొనుగోలు చేసిన పేద, మధ్యతరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వాళ్లు కొనుగోలు చేసిన భూములు నాడు కుంటలు, చెరువు శిఖాలని కొంతమంది హైడ్రాలాంటి విభాగాలకు ఫిర్యాదులు చేశారు. వాటి మూలాల్లోకి అధికారులు వెళ్తున్నారు.

- 7 కుంటలు.. 60 ఎకరాలు కబ్జా
- నేతలే సూత్రధారులు
- ఇంటి యజమానుల్లో దడ





పులి చెరువుకుంట ప్రాంతం..

పీర్జాదిగూడలో..

- పులిచెరువు కుంట: 4 ఎకరాల విస్తీర్ణం, పూర్తిగా కనుమరుగయ్యింది.
- పర్వతాపూర్ పోచమ్మకుంట: 10ఎకరాలు. 2.5 ఎకరాలు మిగిలి ఉంది.

నిజాం కాలం నాటి గొలుసుకుంటలు బోడుప్పల్, పీర్జాదిగూడ నగర పాలికల్లో అన్యాక్రాంతమయ్యాయి. చెరువులకు అనుసంధానంగా ఉన్న కుంటల్ని పథకం ప్రకారం మాయం చేసినా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు వాటివైపు చూడకపోవడంతో సుమారు 60 ఎకరాలపైనే స్థలాలు కనిపించకుండాపోయాయి. గొలుసు కట్టుగా ఉండే కుంటల్ని భూ యజమానులు ప్రైవేట్ సర్వేనంబర్లతో పూర్తిగా కబ్జాలు చేసి ఆనవాళ్లు సైతం మాయం చేశారు.

బోడుప్పల్‌లో..

నీటి వనరుల్లోకంట విస్తీర్ణం 9 ఎకరాలు. పరిస్థితి పూర్తిగా కను మరుగైపోయింది.

- చెన్నాయికుంట, 11 ఎకరాలుంది. రుతుపవనాల సమయంలో నీటితో కళకళలాడేది.. ఎక్కడుందో తెలియని పరిస్థితి.. దీని ఆనవాళ్లు లేవు.
- పటేల్‌కుంట, విస్తీర్ణం 7 ఎకరాలుంది. ఈ కుంట ఎక్కడుందో తెలియదు
- చాకలి గుండి విస్తీర్ణం: 3 ఎకరాలు, గజం స్థలం లేదు





చెంగిచర్ల పోచమ్మకుంట

చెంగిచర్ల పోచమ్మకుంట: 16 ఎకరాలు చెరువు చుట్టూరా ఉన్న 12 ఎకరాల స్థలాలు కబ్జాదారుల పరమైపోగా.. 4 ఎకరాలు మిగిలింది.

ఫిర్యాదులు పరిశీలిస్తున్నాం - హసీనా, మేడిపల్లి తహసీల్దార్

ప్రజలు చాలా మంది ఫిర్యాదు చేస్తున్నారు. వాటి ఆధారంగా రికార్డులను చూస్తున్నాం.

నివేదిక సిద్ధం.. - నీటిపారుదల, ఏఈ పరమేష్

బోడుప్పల్,పీర్జాదిగూడలోని గొలుసుకట్టుకుంటలపై ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలిస్తున్నాం. ఉన్నతాధికారులకు నివేదిక సిద్ధం చేస్తున్నాం.

న్యూస్‌టుడే, బోడుప్పల్

భవనం అనుమతులు రద్దు చేయాలని వినతి

పీర్జాదిగూడ (బోడుప్పల్), న్యూస్‌టుడే: పీర్జాదిగూడలో నిర్మిస్తున్న భారీ బహుళ అంతస్తుల భవనం అనుమతులను రద్దు చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ త్రిల్లేశ్వరరావు బుధవారం హెచ్ఎండీఏ అధికారులకు విజ్ఞప్తి చేశారు. 10 మీటర్ల మంచినీటి కాలువలో నిర్మిస్తున్న కట్టడంపై ఉన్నతాధికారుల దృష్టి సారించాలని హెచ్ఎండీఏ కమిషనర్‌కు లేఖ రాశారు. చెరువుకు చెందిన 10 ఎకరాల భూమి కబ్జా అయిందని, రీ సర్వే చేసి అనుమతులు రద్దు చేయాలని నివేదికలో పేర్కొన్నారు.

చేనేత హస్తకళా ప్రదర్శన

ఉప్పల్, న్యూస్‌టుడే: బతుకమ్మ, దసరా ఉత్సవాలను పురస్కరించుకొని ఉప్పల్‌లోని శిల్పారామంలో ప్రత్యేక కార్యక్రమాలు బుధవారం ప్రారంభమయ్యాయి. చేనేత హస్తకళా ప్రదర్శనను శిల్పారామం జనరల్ మేనేజర్ నర్సింహులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం చీఫ్ ఇంజినీర్ లింగయ్య పాల్గొన్నారు.

బొంతు రామ్మోహన్‌ను పరామర్శించిన సీఎం

కాప్రా: మాతృ వియోగంతో ఉన్న మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కుటుంబాన్ని బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరామర్శించారు. రెడ్డికాలనీలోని ఆయన నివాసానికి వచ్చి ఓదార్చారు.



ఉప్పల్‌లో..



కీసరలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, నాయకులు



పోచారంలో ...



ఉప్పల్‌లో డీసీ అంజనేయులు



రాచకొండ కమిషనరేట్‌లో

గాంధీ భావితరాలకు మార్గదర్శి

గాంధీ మహాత్మునికి బుధవారం పలు ప్రాంతాల్లో రాజకీయ, స్వచ్ఛంద సంస్థలు, స్వచ్ఛ కార్మికులు ఘనంగా నివాళి అర్పించారు.



జవహర్‌నగర్‌లో మేయర్ శాంతి తదితరులు

మహాత్ముని బోధనలు అనుసరణీయం



చర్లపల్లిలో పాల్గొన్న న్యాయమూర్తులు బాల భాస్కర్‌రావు, పట్టాభి రామారావు, పి.శ్రీవాణి, డి.కిరణ్‌కుమార్, జీజీ రాజేష్‌లు

కాప్రా, న్యూస్‌టుడే: మహాత్ముని బోధనలను మానవాళి అనుసరించాలని మేడ్చల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బాలభాస్కర్‌రావు పేర్కొన్నారు. బుధవారం చర్లపల్లి కేంద్ర కారాగారంలో జరిగిన ఖైదీల సంక్షేమ దినోత్సవం, గాంధీ జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. న్యాయమూర్తి కె.పట్టాభిరామారావుతో కలిసి మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రాష్ట్ర జైళ్లశాఖ డీజీ వై.రాజేశ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఖైదీల సంక్షేమానికి కృషి చేస్తోందని, ఖైదీలకు ప్రోత్సాహక వేతనాలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఇందులో న్యాయమూర్తులు డి.కిరణ్‌కుమార్, పి.శ్రీదేవిలతో పాటు జైలు పర్యవేక్షణాధికారి జి.రామచంద్రం, అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ. 10 నుంచి మ.1 గంట వరకు

(8008573370 ఉప్పల్) (80085 73372 కాప్రా), (80085 73288 బోడుప్పల్), (98485 99881 ఘట్‌కేసర్), (80960 04937 నాగారం).

న్యూస్‌టుడే:నాగారం, మేడ్చల్ రూరల్, మేడ్చల్

? నాగారం పట్టణ నేతాజీనగర్ ఖాళీ ప్రదేశాల్లో మద్యం బాబులు తాగిన సీసాలను రోడ్డు పక్కనే విచ్చలవిడిగా పడేయడం వల్ల అవి పగిలి బాటసారులకు, వాహనాలకు గుచ్చుకుంటున్నాయి. - సురేష్, నేతాజీనగర్, నాగారం

✓ వారిపై చర్యలు తీసుకుని పోలీసులకు ఫిర్యాదు చేస్తాం.

– రామిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్, నాగారం

? మేడ్చల్ మున్సిపాలిటీ పూడూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ దీపాలు సరిగా వెలగడం లేదు.

– కృష్ణ, పూడూరు

✓ మున్సిపాలిటీ విద్యుత్తు సిబ్బందిని పంపి మరమ్మతు చేయిస్తాం. – నాగిరెడ్డి, కమిషనర్, మేడ్చల్

?.మేడ్చల్ పట్టణంలోని రోడ్డుపై వాహనాలు అడ్డదిడ్డంగా నిలుపుతున్నారు. రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది.- రాకేష్,మేడ్చల్.

✓వాహనాలు నిలుపకుండా చర్యలు తీసుకుంటాం.

- హనుమాన్‌గౌడ్, సీఐ ట్రాఫిక్ మేడ్చల్.

కాలనీవాసుల ధర్నా

కాప్రా: చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు ఉత్తరం వైపు ఉన్న అన్ని రోడ్లను సర్వే చేసి అనుసంధాన రోడ్లను అభివృద్ధి పరచాలని మహాలక్ష్మీనగర్ కాలనీ వాసులు డిమాండ్ చేశారు. బుధవారం మహాలక్ష్మీనగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానికులు రైల్వే టెర్మినల్ వద్ద ధర్నా నిర్వహించారు.

పరివర్తనతోనే మార్పు

కాప్రా, న్యూస్‌టుడే: పరివర్తనతోనే ఖైదీల జీవితంలో మార్పు వస్తుందని చర్లపల్లి ఖైదీల వ్యవసాయక్షేత్రం పర్యవేక్షణాధికారి జి.సమ్మయ్య పేర్కొన్నారు. బుధవారం ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు.

స్వచ్ఛ రిక్షాలు, ట్రాలీల పంపిణీ

కాప్రా, న్యూస్‌టుడే: ప్రజారోగ్యం, మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ కార్మికులపైనే ఉందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కాప్రా సర్కిల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డీసీ జగన్‌తో కలిసి పారిశుద్ధ్య కార్మికులకు కొత్త స్వచ్ఛ రిక్షాలు, చెత్త ట్రాలీలు పంపిణీ చేశారు.

చోరీల నియంత్రణకు చర్యలు

పోచారం(ఘట్‌కేసర్): చోరీల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు పోచారం ఐటీకారిడార్ సీఐ బి.రాజు వర్మ పేర్కొన్నారు. బుధవారం వివిధ కారణాలతో చరవాణులను పోగొట్టుకున్న పది మంది బాధితులకు వాటిని అందజేశారు.

అందరి లక్ష్యం 'చెత్త రహిత హైదరాబాద్'

ఉప్పల్: అందరి లక్ష్యం చెత్త రహిత హైదరాబాద్ కావాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్‌కేశవ్ పాటిల్ పేర్కొన్నారు. ఉప్పల్ రింగురోడ్డులో స్వచ్ఛ హైదరాబాద్‌లో భాగంగా ఏర్పాటు చేసిన 'ఐ లవ్ లిట్టర్ ఫ్రీ హైదరాబాద్'ను జడ్సీ హేమంత్, డీసీ అంజనేయులు ప్రారంభించారు.


నిఘా నేత్రాలు అవసరం

మూడుచింతలపల్లి(శామీర్‌పేట): నిఘా నేత్రాలుంటే గ్రామాల్లో చోరీ జరిగినా వెంటనే పట్టుకోవచ్చని శామీర్‌పేట ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీనాథ్ తెలిపారు. బుధవారం మూడుచింతలపల్లి, జగ్గంగూడలో సీసీ కెమెరాల ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు.

ఎంగిలి పూల బతుకమ్మ సందడి



హబ్సిగూడలో..



అన్నోజిగూడలో..



మేడ్చల్ కిందిబస్తీలో..



జవహర్‌నగర్‌లో..

దసరా సరదా శక్తి నవరత్న అవార్డుల ప్రదానం

ఉప్పల్, న్యూస్‌టుడే: ఉప్పల్‌లోని శిల్పారామంలో దసరా సరదా శక్తి నవరత్న అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలకు బుధవారం 'ఇ-శక్తి ఐ ఫ్లై స్టేషన్' ఆధ్వర్యంలో దసరా సరదా శక్తి నవరత్న అవార్డులను అందచేశారు.



యువత నిర్ణయం ఆదర్శనీయం

శామీర్‌పేట, న్యూస్‌టుడే: జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని దేవరయాంజాల లైఫ్ సేవర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మూడు చోట్ల నిర్వహించిన శిబిరాల్లో 182 మంది దాతల నుంచి రక్తం సేకరించారు. నుంచి సేకరించారు.



తూంకుంట పుర పాలిక ఛైర్మన్ రాజేశ్వర్‌రావు, ఏసీపీ తదితరులు

అమావాస్య.. అన్నదానం

హబ్సిగూడ, న్యూస్‌టుడే: రామంతాపూర్ నల్లపోచమ్మ ఆలయం వద్ద ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమావాస్య అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పాల్గొని భోజనాన్ని వడ్డించారు.



భోజనం వడ్డిస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

దినపత్రిక పంపిణీదారుల సంఘ నేతల నిరసన

కాప్రా: కాప్రాలో ఈసీఐఎల్ 'పేపర్ హాకర్స్ అసోసియేషన్' సభ్యులు బుధవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం హాకర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు. ఇంధన ధరలు పెరిగాయి, నిర్వహణ భారమైయిందని, తమకు వడ్డీలేని రుణాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. తెలంగాణ పేపర్ డిస్ట్రిబ్యూటర్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హాకర్స్ అసోసియేషన్ సభ్యులు జి.శ్రీనివాస్, వెంకటరమణ, రాజు, ప్రభు, నాగరాజు, హమీద్ పాల్గొన్నారు.

అమరుల ఆశయాలను కొనసాగిద్దాం



ఎంపీ, ఎమ్మెల్యేకు జ్ఞాపికను అందజేస్తున్న సంఘ సభ్యులు

నాగారం, న్యూస్‌టుడే: అమరులైన వారి ఆత్మ శాంతించాలంటే వారి ఆశయాలను కొనసాగించాలని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. బుధవారం పితృఅమావాస్య దినాన్ని పురస్కరించుకొని వయోవృద్ధుల సంస్మరణ దినోత్సవాన్ని దమ్మాయిగూడ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సభకు ఎంపీతో పాటు ఎమ్మెల్యే సీహెచ్. మల్లారెడ్డిలు హాజరయ్యారు. ఈ సభలో నాగారం, దమ్మాయిగూడ పుర ఛైర్మన్లు కౌకుట్ల చంద్రారెడ్డి, వసుపతి ప్రణీత, వైస్ ఛైర్మన్ బండారు మల్లేష్ యాదవ్, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణస్వామి, బానయ్యలు పాల్గొన్నారు.



మూసీ నిర్వాసితులకు అండగా ఉంటాం.. ఎమ్మెల్యే

హబ్సిగూడ, న్యూస్‌టుడే: రామంతాపూర్ డివిజన్ కేసీఆర్ నగర్‌లోని మూసీ పరివాహక ప్రాంతాల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం పర్యటించారు.

పోచారం ఠాణా పరిధిలో రెచ్చిపోయిన బైక్ దొంగలు

పోచారం (ఘట్‌కేసర్): వెంకటాపూరానికి చెందిన నీరుడి జ్ఞానేశ్వర్(37) గత నెల 30న కంపెనీ ఆవరణలో పార్కింగ్ చేస్తే కనిపించలేదు. చౌదరిగూడ కాకతీయకాలనీకి చెందిన మురళిగణేష్(26) గతనెల 25న ఇంటి ముందు ద్విచక్రవాహనాన్ని నిలిపితే పోయింది.ఇద్దరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

తక్కువ ధరకు బంగారం విక్రయిస్తానని మోసం

ఘట్‌కేసర్: తక్కువ ధరకు బంగారం వస్తుందని నమ్మిన ఓ వ్యక్తి మోసపోయాడు. ఘట్‌కేసర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శివారెడ్డిగూడలో స్టేషనరీ నిర్వహిస్తున్న పవార్ రమేష్ చౌదరి(28) వద్దకు మూడు నెలల క్రితం గుర్తు తెలియని వ్యక్తి వచ్చి తాను దుబాయ్ నుంచి వచ్చానని పరిచయం చేసుకున్నాడు. తక్కువ ధరకు విక్రయిస్తానని చెప్పడంతో 10 తులాలు కావాలని, రూ.3లక్షలు గత నెల 15న చెల్లించాడు. అప్పటి నుంచి ఇవ్వకుండా తప్పించుకోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయ్యింది.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

ఉప్పల్, న్యూస్‌టుడే: చెడు వ్యసనాలకు, జల్సాలకు బానిసై దొంగగా మారి చివరకు ఓ యువకుడు కటకటాలపాలైన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఏసీపీ చక్రపాణి, ఉప్పల్ ఇన్‌స్పెక్టర్లు ఎలక్షన్‌రెడ్డి, రామలింగారెడ్డి కథనం ప్రకారం. . అంబర్‌పేటలోని ప్రేమ్‌నగర్‌కు చెందిన ముడావత్ శంకర్ కూరగాయల వ్యాపారి. గత కొన్నేళ్లుగా చెడు వ్యసనాలకు, జల్సాలకు బానిసయ్యాడు. శంకర్ దొంగతనాలను వృత్తిగా ఎంచుకున్నాడు. హైదరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలోని పలు స్టేషన్లల్లో కేసులున్నాయి. ఇటీవల జైలు నుంచి వచ్చాక ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోనూ ద్విచక్ర వాహనాలను చోరీ చేసి తప్పించుకు తిరుగుతున్నాడు. శంకర్‌ను బుధవారం అరెస్టు చేసి అతడి నుంచి రూ.1.20 లక్షల విలువైన రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

హత్య కేసు ఛేదన

ఉప్పల్, న్యూస్‌టుడే: అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన కూలీ కేసును ఉప్పల్ పోలీసులు ఛేదించారు. అనారోగ్యంతో కాదు.. హత్యగా ఆధారాలతో గుర్తించారు. బుధవారం మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా సల్లంపల్లి గ్రామానికి చెందిన బ్యాగరి లాలయ్య(40)రోజువారి కూలీ. మద్యం తాగి వచ్చి ఉప్పల్ మెట్రో రైలు స్టేషన్ కింద పడుకునేవాడు. గత నెల 23న మెట్రో స్టేషన్ కింద లాలయ్య అపస్మారక స్థితిలో ఉండటాన్ని గుర్తించిన పోలీసులు గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ 27న మృతి చెందాడు. దర్యాప్తు చేయడంతో లాలయ్యది హత్యగా తేలింది. కుమ్మరిగూడకు చెందిన బెల్లి రమేష్(37) రోజు వారి కూలీనే. వీరిద్దరి మధ్య పలుమార్లు గొడవలు జరిగాయి. 23న లాలయ్యను రమేష్ తీవ్రంగా కొట్టి అక్కడి నుంచి వెళ్లిపోయినట్టుగా సీసీటీవీ ఆధారంగా పోలీసులు గుర్తించారు. శవ పరీక్షలోనూ నిర్ధారణ అయింది. రమేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

బెదిరించిన వ్యక్తిపై కేసు

మేడిపల్లి (బోడుప్పల్): బోడుప్పల్ అల్మాస్‌కుంట బఫర్ జోన్‌లో నిర్మాణాలపై బుధవారం బోడుప్పల్ మత్స్యకార సంఘం ప్రతినిధి బోయిన సురేష్ పరిశీలించి తిరిగి వెళుతుండగా ప్రవీణ్‌యాదవ్ దుర్భాషలాడుతూ అంతు చూస్తానని బెదిరింపులకు దిగినట్లు ఫిర్యాదు చేయడంతో పోలీసులు అతనిపై కేసు నమోదు చేశారు.

B.Ed ADMISSION NOTIFICATION 2024-25
Management Seats are available ('B' Category Seats)
ELIGIBILITY CRITERIA: Bachelor Degree (BA, B.Com, B.Sc, BCA, BBM, BBA, with 50% Marks Bachelor in Engineering or Technology with 55% Marks with or without Entrance Qualified.
(Note: Eligibility as per TSCHE/ Ed-CET 2024 Norms)
Apply on or before: 08.10.2024
St. AGNES COLLEGE OF EDUCATION (B.Ed)
Gundla Pochampally (Near Rly. Station), Medchal.
Contact: 9346973689, 7032642009

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE CUM IV M.M.MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: UPPAL/ L.B.NAGAR
O.S.No. 184 of 2023
Between:
Smt. Bommapalli @ E. Seetha Rajya lakxmi ...Plaintiff
And
Smt. Madaboina Anjamma ...Defendant
To.
Smt. Madaboina Anjamma W/o. M. Nagaiah, Aged about: 68 years, Occ: House Wife, R/o. Edulabad Village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District.
Please take notice in the above said suit O.S. No. 184 OF 2023 has been filed by the Plaintiff against you, for Suit For Declaration praying the Hon'ble Court to declare the alleged registered sale deed bearing Document No. 1976 of 1990 dated: 08- 03-1990, registered at SRO / Uppal executed by Late B. Ramprasad in favour of you is null and void, non-est in the eye of law and not binding on the plaintiff. The Hon'ble Court has posted the said matter to Dated: 21-10-2024, for your appearance. Being a defendant to the said suit if you have any objections in this regard please appear before the Hon'ble Prl Junior Civil Judge Cum IV M.M. Medchal Malkajgiri District. At L.B.,Nagar by 10.30 A.M. on 21-10-2024 by person or through your counsel failing which the matter shall be decided in your absence basing on the merits of the case.
SUIT SCHEDULE PROPERTY
All that the land total admeasuring Ac. 0-34 gts. in Sy. No. 960 Situated at Edulabad Village, Ghatkesar Mandal, Medchal - Malakjgiri District, Telangana State, and bounded by: North: Land of M. Ramaiah, South: Land of B. Pochaiah, East: Canal, West: Land of M. Ramaiah.
Sd/- M. RAMA SITA, Advocate
H.No. 3-2-106, Road No.4, Satavahana Nagar Colony, L.B.Nagar, Hyderabad-500074.
Ph: 9949098172

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE CUM IV M.M.MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: UPPAL/ L.B.NAGAR
I.A. No. 63 of 2023
IN
O.S.No. 184 of 2023
Between:
Smt. Bommapalli @ E. Seetha Rajya lakxmi ...Plaintiff
And
Smt. Madaboina Anjamma ...Defendant
To.
Smt. Madaboina Anjamma W/o. M. Nagaiah, Aged about: 68 years, Occ: House Wife, R/o. Edulabad Village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District.
Please take notice in the I.A. No. 63 OF 2023 in O.S. No. 184 OF 2023 has been filed by the Petitioner / Plaintiff against you. The Suit is For Declaration praying the Hon'ble Court to declare the alleged registered sale deed bearing document No. 1976 of 1990 dated: 08-03-1990, registered at SRO / Uppal executed by Late B. Ramprasad in favour of you is null and void, non-est in the eye of law and not binding on the plaintiff. It further state that along with suit the petitioner/plaintiff filed an I.A. No. 63/2023 against you praying that restrain the respondent / Defendant from alienating the petition Schedule Property in favour of third parties till disposal of the suit. The Hon'ble Court has posted the said I.A. to Dated: 21-10-2024, for your appearance. Being a respondent / defendant to the said I.A. If you have any objections in this regard please appear before the Hon'ble Prl Junior Civil Judge Cum IV M.M. Medchal Malkajgiri District, At L.B..Nagar by 10.30 A.M. on 21-10-2024 by person or through your counsel failing which the matter shall be decided in your absence basing on the merits of the case.
PETITION SCHEDULE PROPERTY
All that the land total admeasuring Ac. 0-34 gts. in Sy. No. 960 Situated at Edulabad Village, Ghatkesar Mandal, Medchal - Malakjgiri District, Telangana State, and bounded by: North: Land of M. Ramaiah, South: Land of B. Pochaiah, East: Canal, West: Land of M. Ramaiah.
Sd/- M. RAMA SITA, Advocate
H.No. 3-2-106, Road No.4, Satavahana Nagar Colony, L.B.Nagar, Hyderabad-500074.
Ph: 9949098172

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE CUM IV M.M. MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: UPPAL/ LB.NAGAR
O.S. No: 178 OF: 2023
Between:
Smt. Bommapalli @ E. Seetha Rajya Lakxmi. ...Plaintiff
And
Bijili Satyanarayana, S/o. B. Narsimha & Others ...Defendants
To.
D1. Bijili Satyanarayana S/o B. Narsimha, Aged about: 52 years, Occ. Govt Service, R/o. Edulabad (V), Ghatkesar (M), Medchal-Malkajgiri District.
D2. B. Murali Krishna S/o B.Narasimha, Aged about: 41 years, Occ: Business R/o. Edulabad (V), Ghatkesar (M), Medchal - Malkajgiri District.
D6. Ranga Balaiah, S/o. Late Jangaiah, Aged about 62 years, Occ. Business, R/o. H.No.49-128/16/E, Plot No.34/A, Kalpana Society, Ganesh Nagar, Near Amma Bhagvan Temple, Chintal, HMT Township, Hyderabad.
Please take notice in the above said suit O.S. No. 178 OF 2023 has been filed by the Plaintiffs, praying the Hon'ble Court to Suit For Declaration to declare the Registered Sale Deeds bearing Document Nos. 759 of 1995 Dated: 24-08-1995 & Consequential Registered Sale Deeds Bearing Document Nos. 1785 of 2002 Dated 09-03-2002, 1786 of 2002 Dated 09-03-2022, 1788 of 2002 Dated 09-03-2002 & AGPA Bearing Document No. 3023 Of 2020 Dated 09-06-2020 As Null And Void And Not Binding on The Plaintiff The Hon'ble Court has posted the said matter to Dated: 21-10-2024. If you have any objections in this regard please appear before the Hon'ble Prl Junior Civil Judge Cum IV MM Medchal- Malkajgiri District Court, at L.B.Nagar by 10.30 A.M. on 21-10-2024 by person or through your counsel failing which the matter shall be decided in your absence basing on the merits of the case.
SUIT SCHEDULE PROPERTY
All that the land bearing Sy.Nos. 883 admeasuring Ac.0-33 gts. and Ac. 0-32 gts. in Sy.No. 884 total admeasuring Ac.1-25 gts Situated at Edulabad Village. Ghatkesar Mandal. Medchal-Malakjgiri District, Telangana State, and bounded by: North: Land of Gondegoni Mallaiah South: Sy.No. 885 and 886, East: Land of Gudepu Anjaneyulu West: Sy.No.878.
Sd/- M. RAMA SITA, Advocate
H.No. 3-2-106, Road No.4, Satavahana Nagar Colony, L.B. Nagar, Hyderabad-500074. Ph: 9949098172

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE CUM IV M.M. MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: UPPAL/L.B.NAGAR
IA.No. 60 OF: 2023
IN
O.S. No: 178 OF: 2023
Between:
Smt. Bommapalli @ E. Seetha Rajya Lakxmi. ...Petitioner/Plaintiff
And
Bijili Satyanarayana. S/o. B. Narsimha & Others ...Respondents/Defendants
To.
R1. Bijili Satyanarayana S/o B. Narsimha, Aged about: 52 years, Occ. Govt Service, R/o. Edulabad (V), Ghatkesar (M), Medchal-Malkajgiri District.
R2. B. Murali Krishna S/o B.Narasimha, Aged about: 41 years, Occ: Business, R/o. Edulabad (V), Ghatkesar (M), Medchal -Malkajgiri District.
R6. Ranga Balaiah, S/o. Late Jangaiah, Aged about 62 years, Occ. Business, R/o. H.No.49-128/16/E, Plot No.34/A. Kalpana Society, Ganesh Nagar, Near Amma Bhagvan Temple, Chintal, HMT Township, Hyderabad.
Please take notice in the above I.A.No. 60 OF: 2023 in O.S. No. 178 OF 2023 has been filed by the Petitioners / Plaintiffs, For Declaration to declare the Registered Sale Deeds & Consequential Registered Sale as Null And Void and not binding on the plaintiff. And I.A. No. 60/2023 is filed for not alienate the petition schedule property in favour of third parties till disposal of the suit. The Hon'ble Court has posted the said I.A.No. 60/2023 to Dated: 21- 10-2024. If you have any objections in this regard please appear before the Hon'ble Prl. Junior Civil Judge Cum IV MM Medchal-Malkajgiri District Court, at L.B.Nagar by 10.30 A.M. on 21-10-2024 by person or through your counsel failing which the matter shall be decided in your absence basing on the merits of the case.
PETITION SCHEDULE PROPERTY
All that the land bearing Sy.Nos. 883 admeasuring Ac.0-33 gts. and Ac. 0-32 gts. in Sy.No. 884 total admeasuring Ac.1-25 gts. Situated at Edulabad Village, Ghatkesar Mandal. Medchal-Malakjgiri District, Telangana State, and bounded by: North: Land of Gondegoni Mallaiah; South: Sy.No. 885 and 886; East: Land of Gudepu Anjaneyulu; West: Sy.No.878.
Sd/- M. RAMA SITA, Advocate
H.No. 3-2-106, Road No.4, Satavahana Nagar Colony, L.B. Nagar, Hyderabad-500074. Ph: 9949098172

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE CUM IV M.M. MEDCHAL - MALKAJGIRI DISTRICT AT: UPPAL / L.B.NAGAR
O.S.No. 131 OF 2022
Between:
Smt. Bommapalli @ E. Seetha Rajya Lakxmi ...Plaintiff
And
SMT. Poosa Shobha & others ...Defendants
To.
D7. V. Venkatesh, S/o. Yellaiah, Aged about 60 years, Occ. Business, R/o. H.No.4-63, Nacharam Village, Uppal Mandal, Medchal - Malkajgiri District.
Please take notice in the above said suit O.S. No. 131 OF 2022 has been filed by the Plaintiff against you, for Suit For Declaration praying the Hon'ble Court to declare the alleged registered sale deeds are null and void and not binding on the plaintiff. The Hon'ble Court has posted the said matter to Dated: 21-10-2024, for your appearance. Being a Defendant No.7 to the said suit if you have any objections in this regard please appear before the Hon'ble Prl Junior Civil Judge Cum IV M.M. Medchal Malkajgiri District, At L.B.,Nagar by 10.30 A.M. on 21-10-2024 by person or through your counsel failing which the matter shall be decided in your absence basing on the merits of the case.
SUIT SCHEDULE PROPERTY
All that the agricultural land admeasuring Ac. 7-23 gts. in Sy. No.907 Situated at Edulabad Village, Ghatkesar Mandal, Medchal - Malakjgiri District, Old Ranga Reddy District, Telangana State:
Boundaries of Item No.1
Ac. 0-23 gts. covered by registered sale deed No. 3440 of 1996:
EAST: Part of Sy.No.907; WEST: Sy. Nos. 908 & 909; NORTH: Road to Ambedkar community hall; SOUTH: J. Vittal Rao land.
Boundaries of Item No.2
Ac. 2-00 gts. covered by registered sale deed No. 3441 of 1996:
EAST: B. Laxmaiah land; WEST: Part of Sy.No.907; NORTH: Road to Ambedkar community hall; SOUTH: J. Vittal Rao land.
Boundaries of Item No.3
Ac. 2-00 gts. covered by registered sale deed No. 3442 of 1996:
EAST: Part of Sy.No.907; WEST: Part of Sy.No.907; NORTH: Road to Ambedkar community hall, SOUTH: J. Vittal Rao land.
Boundaries of Item No.4
Ac. 3-00 gts. covered by registered sale deed No. 3443 of 1996:
EAST: Part of Sy.No.907, WEST: Part of Sy.No.909, NORTH: Road to Ambedkar community hall, SOUTH: J. Vittal Rao land.
Sd/- M. RAMA SITA, Advocate
H.No. 3-2-106, Road No. 4. Satavahana Nagar Colony, L.B. Nagar, Hyderabad-500074, Ph: 9949098172

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE CUM IV M.M. MEDCHAL - MALKAJGIRI DISTRICT AT: UPPAL / L.B.NAGAR
I.A.No. 74 OF 2022
IN
O.S.No. 131 OF 2022
Between:
Smt. Bommapalli @ E. Seetha Rajya Lakxmi ...Petitioner / Plaintiff
And
SMT. Poosa Shobha & others ...Respondents / Defendants
To.
R7. V. Venkatesh, S/o. Yellaiah, Aged about 60 years, Occ. Business, R/o. H.No.4-63, Nacharam Village, Uppal Mandal, Medchal - Malkajgiri District.
Please take notice in the above I.A. No. 74 OF 2022 in O.S. No. 131 OF 2022 has been filed by the Plaintiff against you, for Suit For Declaration praying the Hon'ble Court to declare the alleged registered sale deeds are null and void and not binding on the plaintiff. And I.A. No. 74 OF 2022 is filed for not alienate the petition schedule property in favour of third parties till disposal of the suit, and The Hon'ble Court has posted the said matter to Dated: 21-10-2024. for your appearance. Being a Respondent / Defendant No.7 to the said IA & suit if you have any objections in this regard please appear before the Hon'ble Prl Junior Civil Judge Cum IV M.M. Medchal Malkajgiri District. At L.B.,Nagar by 10.30 A.M. on 21-10-2024 by person or through your counsel failing which the matter shall be decided in your absence basing on the merits of the case.
PETITION SCHEDULE PROPERTY
All that the agricultural land admeasuring Ac. 7-23 gts. in Sy. No.907 Situated at Edulabad Village, Ghatkesar Mandal, Medchal - Malakjgiri District, Old Ranga Reddy District, Telangana State:
Boundaries of Item No.1
Ac. 0-23 gts. covered by registered sale deed No. 3440 of 1996:
EAST: Part of Sy.No.907; WEST: Sy. Nos. 908 & 909; NORTH: Road to Ambedkar community hall; SOUTH: J. Vittal Rao land.
Boundaries of Item No.2
Ac. 2-00 gts. covered by registered sale deed No. 3441 of 1996:
EAST: B. Laxmaiah land; WEST: Part of Sy.No.907; NORTH: Road to Ambedkar community hall; SOUTH: J. Vittal Rao land.
Boundaries of Item No.3
Ac. 2-00 gts. covered by registered sale deed No. 3442 of 1996:
EAST: Part of Sy.No.907; WEST: Part of Sy.No.907; NORTH: Road to Ambedkar community hall, SOUTH: J. Vittal Rao land.
Boundaries of Item No.4
Ac. 3-00 gts. covered by registered sale deed No. 3443 of 1996:
EAST: Part of Sy.No.907, WEST: Part of Sy.No.909, NORTH: Road to Ambedkar community hall, SOUTH: J. Vittal Rao land.
Sd/- M. RAMA SITA, Advocate
H.No. 3-2-106, Road No. 4. Satavahana Nagar Colony, L.B. Nagar, Hyderabad-500074, Ph: 9949098172

(c) eenadu